18-08Pg1exHMNWJQEBPR:Layout 1 1/1/02 6:18 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం f: fb.com/vaartha

PUBLISHED FROM VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM


18-8-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 199, పేజీలు : 14 వెల : 6.50

నోటిఫికేషన్‌కు ముందే బిజెపి అభ్యర్థుల జాబితా 5లో

దూసుకొస్తున్న కార్చిచ్చు: ఖాళీ అవుతున్న నగరం

## నలుగురు రెవెన్యూ ఉద్యోగుల సస్పెన్షన్

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు:** భూ ఆక్రమాలకు పాల్పడిన నలుగురు రెవెన్యూ అధికారులపై కలెక్టర్ సస్పెండ్ వేశారు. ప్రకాశం జిల్లా మద్రిపూడి మండలం పొన్నూరులో 14సర్వేనెంబర్‌లో ఉన్న 150ఎకరాల ఉమ్మడిఒరవడి బీడు భూమి ఉంది. విజయవాడ బెంగుళూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణం చేపడుతున్న నేపథ్యంలో ఈ భూమిపై ఆ గ్రామ వీఆర్వో శివారెడ్డి కన్ను పడింది. పక్కా ప్రణాళికతో ఆ భూమిపై ఉన్న 28మంది హక్కుదారులకు గాను 91మంది వారసులను వీరికి ఆ భూమిపై హక్కులు కల్పిస్తూ అన్‌లైన్ చేయించారు. ఆన్‌లైన్ చేసిన మరుసటి రోజే విఆర్వో శివారెడ్డి తన కుటుంబసభ్యుల పేర్లతో రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో గ్రామంలో అలజడి రేగింది. సర్వేడివిజన్ చేసి ప్లాట్ విభజన చేసి ఏకపక్షంగా గ్రీన్‌పీల్డ్ హైవేకి ఇరువైపులా ≫2



ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ వేరవుతున్న దృశ్యాలు

# అందనున్న చందమామ!

### చంద్రయాన్-3లో కీలకఘట్టం సక్సెస్

### మాడ్యూల్ నుంచి వేరు పడిన ల్యాండర్

### ఇక 23న చంద్రునిపై దిగడమే

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 17 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత శాస్త్రవేత్తలు చంద్రుని ధ్రువంపై పరిశోధనలు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నారు. శ్రీహరికోట నుంచి జూలై 14న ప్రయోగించిన చంద్రయాన్-3 ఉపగ్రహం ప్రయాణంలో గురువారం మధ్యాహ్నం కీలక ఘట్టం విజయవంతం అయ్యింది. ఇప్పటికే చంద్రుని కక్ష్యలో పరిభ్రమించి జాబిల్లికి అతి తక్కువ దూరంలో ఉన్న చంద్రయాన్-3 తుది ఘట్టానికి చేరువలో ఈనెల 23న సాఫ్ట్ ల్యాండింగ్‌కు సిద్ధమవుతోంది. గురువారం మధ్యాహ్నం ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ విజయవంతంగావేరుపడింది. బెంగళూరులోని మిషన్ ఆపరేషన్ కాంప్లెక్స్, ≫2

## గ్రూప్-1లో 111పోస్టులకు 110మంది ఎంపిక

### స్పోర్ట్స్‌కోటాకు మరో పోస్టు

### గ్రూప్-1, 2 పోస్టులకు త్వరలో పరీక్షలు: గౌతమ్ సవాంగ్

**విజయవాడ,ఆగస్టు 17,ప్రభాతవార్త,ప్రతినిధి:** గ్రూప్-1 తుది ఫలితాలను ఏపీపీఎస్సీ గురువారం ప్రకటించింది. విజయవాడలోని ఏపీపీఎస్సీ కార్యాలయంలో రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ ఛైర్మన్ గౌతమ్ సవాంగ్ గ్రూప్-1 ఉద్యోగాలకు ఎంపికైన ఫలితాలను విడుదల చేసారు ఈ ఫలితాల్లో భానుశ్రీలక్ష్మీప్రత్యూష(బిఎ ఎక నామిక్స్ ఢిల్లీ యూనివర్శిటి), భూమిరెడ్డి శివాని (అనంతపురం), కంబాలకుంట లక్ష్మీప్రసన్న, కె. ప్రవీణ్ కుమార్‌రెడ్డి(అనంతపురం జెఎన్‌టియు), భానుప్రకాష్‌రెడ్డి(కృష్ణావిశ్వవిద్యాలయం)లు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్ధ, పంచమ ర్యాంకులు సాధించారు. గ్రూప్-1లో మొత్తం ఖాళీగా ఉన్న 110 పోస్టులకుగాను మెయిన్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారి ఫలితాలను గౌతమ్ సవాంగ్ వెల్లడిస్తూ ఈ పోస్టులకు నోటిఫికేషన్ నుంచి ఫలితాలను వెల్లడించే వరకు పూర్తి పారదర్శకతను పాటించినట్లు గౌతమ్‌సవాంగ్ తెలిపారు. అతి తక్కువ సమయంలో వివాదాలకు అవకాశం ఇవ్వకుండా పరీ



క్షలు నిర్వహించి, ఫలితాల వరకు పకడ్బందిగా చర్యలు తీసుకున్నారు. గత ఏడాది సెప్టెంబర్ 30న 111 పోస్టులకి నోటిఫికేషన్ విడుదల చేసామన్నారు. జనవరి 9న ప్రిలిమ్స్ నిర్వహించామన్నారు, కేవలంలో 19 రోజుల్లో అంటే జనవరి27 ప్రిలిమ్స్ ఫలితాలు విడుదల వెల్లడి చేసామన్నారు. ప్రిలిమ్స్‌కి 86వేల మంది హాజరయ్యారు. 6,455 మంది మెయిన్స్‌కి ≫2

# త్వరలో మరో ఫిషింగ్ హార్బర్



### పురోగతిలో రామాయపట్నం పోర్టు, సెప్టెంబరు కల్లా డ్రెడ్జింగ్, రెక్లిమేషన్ పనులు పూర్తి

### తొలిదశలో రూ.1,522.8 కోట్లతో నిర్మిస్తున్న జువ్వలదిన్నె, నిజాంపట్టణం, మచిలీపట్టణం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్లు

### సమీక్ష నిర్వహించిన సిఎం జగన్

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొత్త మరో ఫిషింగ్ హార్బరును నిర్మిస్తు న్నట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో పోర్టులు, హార్బర్లపై సమీక్షను నిర్వహించారు. ప్రస్తుతం నిర్మిస్తున్న 4 పోర్టులు, 10 పిషింగ్ హార్బర్ల పనుల నిర్మాణ ప్రగతి, నిధుల కేటాయింపు తదితరంశాలపై సీఎం జగన్ సమగ్ర సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటికే రెండు దశల్లో తొమ్మిది షిషింగ్ హార్బర్లు నిర్మి స్తున్నా మన్నారు. తాజా 10వ ఫిషింగ్ హార్బర్ నిర్మా ణానికి చర్యలు తీసుకున్నామన్నారు. శ్రీ కాకుళం జిల్లా వజ్రపు కొత్తూరు మండలం మంచి నీళ్ళ పేట వద్ద ఈ హార్బర్‌ను ఏపీ మారిటైమ్ బోర్డు నిర్మిస్తుందన్నారు. రాష్ట్రంలో సుదీర్ఘ సముద్ర తీర ప్రాంతం 974 కిలో మీటర్లు మేరకు విస్తరించి ఉన్న 555 మత్స్యకార గ్రామాలకు చెందిన 6.3లక్షల మంది మత్స్యకార కుటుంబాలకు స్దానికంగానే ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం రూ.3,520 కోట్లుతో తొమి ్మది ఫిషింగ్ హార్బర్లును నిర్మిస్తుందని సీఎం వైఎస్ జగన్ వివరించారు. ఇందులో తొలిదశలో రూ.1,522.8 కోట్లతో నిర్మిస్తున్న జువ్వల దిన్నె, నిజాంపట్టణం, మచిలీపట్టణం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల పనులు శరవేగంగా సాగుతున్నాయన్నారు. ఈ నాలుగు హార్భర్లును వచ్చే డిసెంబరు నాటికి అందుబాటులోకి తీసుకుని రావాలని రాష్ట్రప్రభుత్వ లక్ష్యంగా నిర్దేశించుకుందన్నారు. రెండో దశలో రూ.1.997.77 కోట్లుతో నిర్మిస్తున్న బుడగట్లపాలెం, పూడిమడక, ≫2

## ముగిసిన 100కు పైగా కార్పొరేషన్ చైర్మన్ల పదవీ కాలం

3లో

# నడకమార్గంలో మరో చిరుత 'బందీ'!



### 50రోజుల్లో మూడు చిరుతలు పట్టివేత

### 'ఆపరేషన్ చిరుత' కొనసాగింపు

**తిరుమల,ఆగస్టు 17ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల కొండకు శేషాచలం అటవీప్రాంతంలో ఉన్న కాలి నడకమార్గాల్లో తరచూ చిరుతలు సంచరిస్తూ భక్తులపై దాడిచేయడం, ఏకంగా చంపితినడం వంటి దారుణాలకు పాల్పడుతున్న వాటిని పట్టి వేయడానికి తిరుమల తిరుపతి దేవస్థానం 'ఆపరేషన్ చిరుత' మొదలుపెట్టింది. ఈ నిరంతర నిఘాలో కాలినడక మార్గాల ప్రాంతాల సమీపంలో సంచరించే చిరుతలు, ఎలుగుబంట్లను పట్టివేసేందుకు 300 వరకు సిసి కెమెరాలు ఏర్పాటుచేసి వాటి కదలికలను గమనిస్తున్నారు. తాజాగా బుధవారం అర్ధరాత్రి మరో చిరుత లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలోని అటవీప్రాంతంలో సంచరించే సమయంలో అక్కడ ఉంచిన బోనులో బంధీ అయింది. ఇప్పటివరకు ఆపరేషన్ చిరుతలో మొదటిసారి జూన్ 24వతేదీ చిరుత పట్టుబడగా, రెండవ చిరుత ఆగస్టు 14వతేదీ , మూడవచిరుత బుధవారం అర్ధరాత్రి బోనుకు జిక్కాయి. టిటిడి, అటవీశాఖ, పోలీసుశాఖలు సంయుక్తంగా చేపట్టిన ఈ పట్టివేతలో బంధీ అయిన చిరుతలను తిరుపతి జూకు తరలిస్తున్నారు. గురువారం ఉదయం చిరుతపులి బోనులో చిక్కిన సంఘటనాస్థలాన్ని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, విజిఒ బాలిరెడ్డి, డిఎఫ్ఓ శ్రీనివాసులు సందర్శించారు. చిరుతలు భక్తులపై దాడి చేయడకుండా చూడటానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

**భక్తులభద్రత కోసం ఆపరేషన్ చిరుత!:** దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానకి వచ్చే కాలినడక భక్తుల దృష్ట్యా ఆపరేషన్ చిరుతను కొనసాగిస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి పునరుద్ఘాటించారు. తిరుమల నడకదారిలో చిరుత బోనులో బందీ అయింది. టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో కలిసి ఆయన గురువారం ఉదయం ఆ ప్రాంతాన్ని పరిశీలించి అటవీశాఖ అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. తిరుమల అటవీ ప్రాంతంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కార్యచరణ రూపొందించి అమలు చేస్తామన్నారు. బోనులో చిక్కిన చిరుత మగ చిరుతగా అధికా రులు నిర్ధారించారన్నారు. భక్తులకు భద్రత ≫2

## గంగవరం పోర్టు వద్ద హైటెన్షన్

### తొలగించిన ఉద్యోగులను తక్షణం తీసుకోవాలని డిమాండ్

**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త :** అదాని గంగవరం పోర్టువద్ద గురువారం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అదాని గంగవరం పోర్టులో తొలగించిన ఉద్యోగులను తక్షణం విధుల్లోకి తీసుకోవడంతో పాటు అక్కడ పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.36వేలు చెల్లించాలని కార్మిక సంఘం నేతలు పోర్టు ముట్టడికి పిలుపునిచ్చిన క్రమంలో పోర్టువైపుకు ఎవరూ రాకుండా పోలీసులు భారీగా మోహరించారు. అదాని పోర్టు పరిసర ప్రాంతాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఇప్పటికే పోర్టు ప్రధాన ద్వారం వద్దకు కార్మికులు, కార్మిక సంఘం నేతలు భారీగా చేరుకున్నారు. పెద్దఎత్తున తరలివచ్చిన కార్మికులను నిలువరించేందుకు ముందుగానే గేటుకు ఇరువైపులా ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. కార్మికులు తమ కుటుంబాలతో కలిసి ఇనుపకంచెను దాటుకుని ముట్టడికి ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కార్మికులకు పోలీసులకు మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ దాడుల్లో దాదాపు పది మంది పోలీసులతో పాటు పలువురుకార్మికులకు కూడా గాయాలయ్యాయి. ≫2



గురువారం ఆలమూరు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న మహిళలతో మాట్లాడుతున్న చంద్రబాబు

# టిడిపి వస్తే మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం

### చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆలమూరు, ఆగష్టు 17, ప్రభాతవార్త:** రానున్న తమ తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తున్నామని అందులో భాగంగా మినీ మ్యా నిఫెస్టోలో సూపర్‌సిక్స్ పథకాల్లో భాగంగా ప్రకటించిన మహాశక్తి పథకం ద్వారా రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మహిళలకు హామీ ఇచ్చారు. డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో తెలుగుదేశంపార్టీ చేపట్టిన భవిష్యత్‌కు గ్యారెంటీ ప్రచార కార్య ≫2





హిమాచల్‌ప్రదేశ్‌లో వరదలకు రైల్వే మార్గం కొట్టుకుపోగా గాలిలో వేలాడుతున్న ట్రాక్

## వరదలతో హిమాచల్‌లో వేలాడుతున్న రైలు ట్రాక్‌లు

**సిమ్లా, ఆగస్టు17:** ప్రకృతి అందాలకు నెలవైన హిమాచల్ ప్రదేశ్ వరదలకు విలవిలలాడుతోంది. ప్రముఖ పర్యాటక ప్రాంతాలు కళ తప్పాయి. ముఖ్యంగా సిమ్లా సమ్మర్ హిల్ ప్రాంతంలో ప్రముఖ రైల్వే మార్గం అంతా కొట్టుకుపోవడంతో ట్రాక్‌లు గాల్లో వేలాడుతూ కనిపిస్తున్నాయి. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలు, వరదలు అక్కడి చాలా ప్రాంతాల్లో ఆస్తి, ప్రాణ నష్టం పెద్ద ఎత్తున నమోదవు తోంది. ఈ రైల్వే ట్రాక్‌ను కేవలం దేశ రైలు నెట్‌వర్క్‌లో భాగంగా కాకుండా, స్థానికులు తమ చిరకాల గుర్తులుగా చూస్తుంటారు. ఈ రైల్వే లైను కల్కా నుంచి సిమ్లా వరకు విస్తరించి ఉంది. యునెస్కో ప్రపంచ వారసత్వ సంపదల్లో ఇది కూడా ఒకటి. దీన్ని టాయ్ ట్రైన్ ట్రాక్ అని కూడా పిలుస్తారు. వందేళ్లకు పైగా చరిత్ర ఉంది. ఈ రైలు మార్గం 96 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. కల్కా నుంచి మొదలై సిమ్లా చేరుకుంటుంది. ఈ మార్గంలో ఎన్నో పర్వతాలను అది దాటుతూ వెళుతుంది. మొత్తం ఆయిదు గంటలపాటు ఈ ప్రయాణం కొనసాగుతుంది. దెబ్బతిన్న రైలు ట్రాక్ పునరుద్ధరణ పనులను రైల్వేశాఖ చేపట్టింది. వరదలు, ప్రకృతి విపత్తుల వల్ల హిమాచల్ ప్రదేశ్‌లో ఇప్పటికే 60 మందికిపైగా ప్రాణాలు కోల్పోగా, రూ.10వేల కోట్లకు పైగా ఆస్తినష్టం వాటిల్లింది.

# అందనున్న చందమామ!

ఇస్రో టెలిమెట్రి ట్రాకింగ్ అండ్ కమాండ్ నెట్‌వర్క్, బైలాలులోని ఇండియన్ డీప్ స్పేస్ నెట్‌వర్క్‌లో ఉన్న భూకేంద్రం నుంచి ఈ ఉపగ్రహాన్ని సరైన దిశలో మళ్లించారు. ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి ల్యాండర్ మాడ్యూల్ విజయవంతంగా విడిపోయినట్లు ఇస్రో ప్రకటించింది. తదుపరి రెండు మార్లు విడిపోయిన ల్యాండర్‌ను చంద్రుని వద్దకు చేర్చి ఈ నెల 23న సాయంత్రం 5.47 గంటలకు జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు ప్రణాళికలు సిద్ధం చేసి ఉన్నారు. ఇదిలావుంటే ఈ నెల 23న సాఫ్ట్ ల్యాండింగ్ జరిగిన తర్వాత ల్యాండర్ నుంచి జారుడు బంద వంటి ర్యాంప్ ద్వారా రోవర్ దిగి చంద్రునిపై పరిశోధనలు ప్రారంభిస్తుంది. రోవర్‌ఇచ్చిన సంకేతాలతో ల్యాండర్ భూకేంద్రంలోని శాస్త్రవేత్తలకు చంద్రుని రహస్యాలను విప్పి చెబుతుంది. ఈ ప్రక్రియ కోసం కోట్లాది మంది ఆశతో ఎదురు చూస్తున్నారు. చంద్రయాన్ ప్రయోగాల్లో భారత్ ఇప్పటికే రెండుమార్లు పాక్షిక విజయాలను సాధించి ఉంది. ఈ సారి నూటికి నూరుశాతం ఫలితం తెచ్చేందుకు ఇస్రో శాస్త్రవేత్తలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ చంద్రయాన్-3 ప్రయోగాన్ని చేపట్టారు. రాకెట్ ప్రయోగం భూకక్ష్యలో పరిభ్రమించడం, చంద్రుని కక్ష్యలో తిరగడం, అత్యంత క్షేమంగా మాడ్యూల్ నుంచి ల్యాండర్ విడిపోవడం వంటి ఘట్టాలన్నీ విజయవంతం కావడంతో ఈ చివరి ఘట్టం కూడా ఖచ్చితంగా సక్సెస్ సాధిస్తుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. చంద్రునిపై పరిశోధనలు చేసే ల్యాండర్, రోవర్‌లను భద్రంగా తనలో ఇముడ్చుకొని వెళ్లి చంద్రుని దగ్గరలో గురువారం మధ్యాహ్నం చేర్చిన ప్రొపల్షన్ మాడ్యూల్ కూడా మరికొంతకాలం చంద్ర పరిశోధనలకు సాయపడుతుంది. ల్యాండర్, రోవర్‌లు కేవలం 14 రోజుల పాటు మాత్రమే చంద్రునిపై పరిశోధనలు చేస్తే ప్రొపల్షన్ మాడ్యూల్ మాత్రం చంద్ర కక్ష్యలో పరిభ్రమిస్తూ కొన్నినెలలపాటు లేదా కొన్నేళ్లపాటు ఇస్రోశాస్త్రవేత్తలకు అంతరిక్ష సమాచారం అందిస్తూం దనితెలుస్తోంది. దానిలోని అత్యంత శక్తివంతమైనపరికరాలు అంతరిక్ష పరిశోధనలకు సాయపడనున్నాయి.

**ఇస్రోలో ఇనుమడించిన ఉత్సాహం**

భారత అంతరిక్ష పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తల్లో గురువారం చంద్రయాన్-3 కీలకఘట్టం విజయవంతం కావడంతో ఉత్సాహం ఇనుమడించింది. ఇస్రో ప్రధానకార్యాలయంఉన్న బెంగళూరుతో పాటు చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని తయారు చేసిన యూఆర్ రావు శాటిలైట్ సెంటర్ ఈ ఉపగ్రహాన్ని ఎల్‌వీఎం3 ఎం4 రాకెట్ ద్వారా ప్రయోగించిన సతీష్‌ధవన్ స్పేస్ సెంటర్ శ్రీహరికోట, ఎల్‌పీఎస్‌సీ, విఎస్‌ఎస్‌సీ తదితర కేంద్రాల శాస్త్రవేత్తలు కూడా ఈ విజయాన్ని ఆస్వాదిస్తున్నారు. ఇక ఎటువంటి అవాంతరాలు లేకుండా ల్యాండర్, రోవర్‌తో సహా జాబిల్లి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగడం తథ్యమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలావుంటే శుక్రవారం సాయంత్రం చంద్రయాన్-3కి సంబంధించిన మరో రైజింగ్ ఆపరేషన్ ఉంటుందని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు.



గురువారం గంగవరం పోర్టు వద్ద కార్మికులను అడ్డుకుంటున్న పోలీసులు

# గంగవరం పోర్టు వద్ద హైటెన్షన్

వలువురు మహిళలు కళ్లు తిరిగి పడి పోయారు. గాజువాక సిఐ కాలికి ముళ్ల కంచె దిగగా ఇద్దరు కానిస్టేబుళ్లకు తలకి తీవ్ర గాయా లయ్యాయి. పోర్టువద్ద బారికేడ్లు పెట్టి మరీ పోలీసులు అదుపు చేసుందుకు యత్నిస్తున్నారు. కార్మికులు చేపట్టే బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. గంగవరం పోర్టు కార్మికుల అంశంపై గతంలో వలుమార్లు జిల్లా కలెక్టర్లతో పాటు వలువురు అధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశాల్లో అఃలపక్ష కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. కార్మికుల డిమాండ్లను పలుమార్లు అధికార్లు ముందుంచి నప్పటికీ బుధవారం జరిగిన ఉద్రిక్త పరిస్థితుల నేపధ్యంలో కలెక్టర్ మల్లికార్జున ఆదేశాల మేరకు స్వయంగా ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ సంఘటన స్థలికి చేరుకుని కార్మికుల డిమాండ్లపై చర్చించారు. వివిధ అంశాలను కార్మిక సంఘాల ముందుంచారు. ఆ చర్చలు నేపథ్యంలో కార్మిక సంఘాలు ఏ నిర్ణయం తీసుకుంటాయో తెలి యాల్సి ఉంది. కాగా, గంగవరం పోర్టు గేట్ వద్ద మాత్రం హైటెన్షన్ కొనసాగుతోంది.

## ఉద్యోగుల సస్పెన్షన్

తన అనువాయులకు దీంట్లో వీఆర్వో అన ర్హుల పేర్లు చేర్చి అర్హులైన వారికి ఆన్‌లైన్ చేయ కుండా ఇబ్బంది పెడుతున్నారని పలువురు రైతు లు స్థానిక ఎమ్మెల్యే డోలా వీరాంజనేయస్వామి ఆధ్వర్యంలో కలెక్టర్ దినేష్‌కుమార్‌ను కలిసి ఫిర్యాదుచేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కనిగిరి ఆర్డీవో అజయ్‌కుమార్ విచారణ జరిపి నివేదికను కలెక్టర్‌కు అందజేశారు. ఈ నేపథ్యం లో జిల్లా కలెక్టర్ భూమి ఆన్‌లైన్ వ్యవహారంలో సంబంధం ఉన్న తహసీల్దార్, డిప్యూటీ తహసీ ల్దార్‌జగదీశ్వరరావు,సీనియర్ అసిస్టెంట్ శేషా చలం,వీఆర్వో శివారెడ్డిలను సస్పెండ్ చేస్తూ ఉత్వర్వులు జారీ చేశారు.

## నడకమార్గంలో మరో చిరుత 'బందీ'!

కల్పిస్తూనే నడకమార్గంలోకి వచ్చే చిరుతలను బంధించే కార్యక్రమంనిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. **అటవీశాఖ అధికారుల ప్రతిపాదనలతోనే ఊతకర్ర:** నడకమార్గంలో తిరుమలకు వచ్చే భక్తుల రక్షణకోసం అటవీశాఖ అధికారుల ప్రతిపాదన,సూచనల మేరకే చేతి కర్రలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు ఛైర్మన్ కరుణాకరరెడ్డి తెలిపారు.శేషాచలం అడవిలో నడకమార్గాల్లో300 సిసి కెమెరాలు ఏర్పాటుచేశామని, మరో 200 కెమెరాలు ఏర్పాటు చేస్తామని ఆయన చెప్పారు. కర్రలు ఇచ్చి టిటిడి చేతులు దులుపుకుంది అని సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేయడం సమంజసం కాదని అన్నారు.

**అటవీశాఖ పనితీరు భేష్:** తిరుమల నడక మార్గంలో భక్తుల భద్రత విషయంలో నిర్విరామ పనిచేస్తున్న అటవీ శాఖ సిబ్బందిని ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ప్రశంసించారు. అటవీశాఖ సిబ్బంది పనితీరు అద్భుతంగా ఉందని ఆయిదు రోజుల్లో రెండు చిరుతలను బంధించడమే వారి పనితీరుకు నిదర్శనమని ప్రశంసనీయన్నారు. సీసీ కెమెరాలు ఆధారంగానే అధికారులు చిరుత సంచారాన్ని గుర్తించి ,నిర్దేశిత ప్రాంతంలో బోన్లు ఏర్పాటు చేశారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం సమీపంలోని 500 మీటర్ల పరిధి లో రెండు చిరుతలు సంచరిస్తున్నట్లు ఈ నెల 13న గుర్తించగా 14న గురువారం తెల్లవారుజామున చిరుతలు బోనులో పడ్డాయి.

**ఎలుగుబంటి తప్పించుకుంది:** తిరుమల కాలినడక మార్గాన బుధవారం లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద సంచరిస్తున్న ఎలుగుబంటి ఫారెస్ట్ అధికారుల చేతికి చిక్కి జారుకుంది. చిన్నారి లక్షిత పై దాడి ఘటనలో చిరుతపులితోపాటు ఎలుగుబంటిపై కూడా అనుమానాలు వ్యక్తపరిచిన నేపథ్యంలో ఫారెస్ట్ అధికారులు దానిని కూడా బంధించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఎలాగైనా ఎలుగుబంటిని బం ధించి జూపార్కుకు తరలిస్తామని టిటిడి ఇఒ ధర్మారెడ్డి తెలిపారు.

## గ్రూప్-1లో 111పోస్టులకు

### 110మంది ఎంపిక

అర్హత సాధించారు. జూన్ 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు మెయిన్ పరీక్ష నిర్వహిం చాం.16 విభాగాలకు చెందిన 111 పోస్టులకి గాను 220 మంది అర్హత సాధించారు. ఆగస్ట్2వ తేది నుంచి 11 వరకు ఇంటర్వ్యూలు నిర్వహిం చామన్నారు. తర్వాత 111 పోస్టులకుగాను 110 మందిని ఎంపిక చేసామన్నారు. స్పోర్ట్స్ కోర్సులో ఒక పోస్టును త్వరలో భర్తీ చేస్తామ న్నారు. ఈ మౌఖిక పరీక్షలో విజేతల ఫలితాలు నేడు విడుదల చేసామన్నారు. త్వరలోనే సిల బస్‌లోను. విధానంలో కొన్ని మార్పులతో గ్రూప్-1, గ్రూప్-2 ఏపీపీ ఎస్సీ పరీక్షలు నిర్వ హిస్తామన్నారు.

# త్వరలో మరో ఫిషింగ్ హార్బర్

కొత్తపట్టణం, బియ్యపుతిప్ప, వోడరేవు షిషింగ్ హార్బర్లు పనులు మొదలైనట్లు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా వజ్రపు కొత్తూరు మండలం మంచి నీళ్ళ పేట వద్ద ఈ హార్బర్‌ను ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారా నిర్మించడానికి ముందు అక్కడి స్ధానిక మత్స్యకారులు తమకు హార్బర్‌పై తమకు వినతిని అందించారన్నారు. వారి అభ్యర్ధనను అనుసరించి 2019 సెప్టెంబర్6న ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు శంకుస్ధాపన సందర్భంలో వారికి ఇచ్చిన హామీని అనుసరించి ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారా హార్బరును నిర్మించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. పీఎం మత్స్య సంపద యోజన పథకం కింద మంచినీళ్ళ పేట వద్ద హార్బర్ నిర్మాణానికి ఏపీ మారిటైమ్ బోర్డు ద్వారా కేంద్రానికి ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. మొత్తంగా రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్న 10 ఫిషింగ్ హార్బర్ల ద్వారా ప్రత్యక్షంగా. పరోక్షంగా లక్షమందికి ఉపాధి లభిస్తుందన్నారు. వీటికి అదనంగా పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా నేలటూరు వద్ద అదానీ గ్రూపు సుమారు రూ.25.85 కోట్లతో ఫిషింగ్ జెట్టీని నిర్మిస్తోంది. చిన్నపడవలు, ఇంజిన్ బోట్లు నిలుపుకోవడానికి. చేపలు ఆరబెట్టుకునేందుకు రూ.10కోట్లు వ్యయంతో హార్బర్ల వద్ద ఫిష్ ల్యాండర్లు నిర్మాణం చేసేందుకు అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. ఫిషింగ్ హార్బర్ల వద్ద పెద్ద బోట్లు నిలుపుకునేందుకు బెర్తలు,. జెట్టీలు నిర్మాణం చేస్తున్నామన్నారు. చేపల స్టోరేజీకి అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఇందుకు నిర్మాణ ఖర్చు రూ.150కోట్లు వరకు ఉంటుందన్నారు. ఇక్కడ ఆగే బోట్లు సముద్రంలో చాలా దూరం వెళ్తాయన్నారు. వీటిని మిని పోర్టులుగాను పరిగణించ వచ్చునన్నారు. పోర్టులను ఆసరాగా చేసుకుని అనుబంధ పారిశ్రామికాభివృద్ధికి పెద్ద పీటవేయాలనే లక్ష్యంతో కార్యచరణను రూపొందించినట్లు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. విశాఖ పట్టణం- చెన్నయి ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఇప్పటికే ఉన్న పారిశ్రామిక నోడల్స్‌ను అభివృద్ధి చేస్తామన్నారు. దీంతో పాటుగా మచిలీపట్టణం, దొనకొండ, రామయపట్నం నోడ్‌లను కుడా ఏర్పాటు చేయాలన్న అధికారుల ప్రతిపాదనలను ఆమోదించినట్లు తెలిపారు. అదే దిశలో మూలలంక-భావనపాడు నోడ్‌ను అభివృద్ధి చేయాలన్నారు. నోడల్ ఏర్పాటు, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు, ఇతరంశాలకు సంబంధించిన అధ్యయనానికి ఇద్దరు లేదా ముగ్గురు ఐఎఎస్ అధికారులతో ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఈలకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రతి జిల్లాలో రెండు క్లస్టర్లు చొప్పున ఎంఎస్‌ఎంఈల నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. పరిశ్రమలు ప్రారంభం కావడమే ముఖ్యం కాదని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. వాటిని నిలబెట్టేందుకు అన్ని విధాలుగా ప్రభుత్వపరమైన చేయూతను అందివ్వాలన్నారు. దేశంలో ఎంఎస్‌ఎంఈలపై మన రాష్ట్రం దృష్టి పెట్టినట్లుగా మరే రాష్ట్రం దృష్టి పెట్టలేదన్నారు. ఎంఎస్‌ఎంఈ కార్పోరేషన్‌ను క్రియాశీలకంగా చేయాలన్నారు. ఇతర దేశాల్లో కుండా ఎంఎస్‌ఎంఈల పనితీరుపై పరిశీలన ఉండాలన్నారు. వాటికి ఏపీ ఒక వేదికగా నిలవాలన్నారు. పోర్టుల అనుసంధాన పరిశ్రమలపై ఏర్పాటు చేసే అధికార బృందమే విదేశాల్లో ఎంఎస్‌ఎంఈల రంగంలో అనుసరిస్తున్న విధానాలపై మంచి విధానాలను పరిశీలించాలన్నారు. ఎంఎస్‌ఎంఈ పార్కుల నిర్వాహణ విధులను పరిశీలించాలన్నారు. వాటిని మన రాష్ట్రంలో అమలు చేయాలన్నారు. రామాయపట్నం పోర్టులో 2024 నాటికి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా పనులు వేగంగా జరుగుతున్నాయని సమావేశంలో సీఎం జగన్‌కు వివరించారు. రామాయపట్టణం పోర్టు పనుల ప్రగతిపై అధికారులు సీఎం జగన్‌కు నివేదికను అందించారు. ఇప్పటికే సౌత్ బ్రేక్ వాటర్, నార్త్ బ్రేక్ వాటర్ పనులు దాదాపుగా పూర్తయ్యాయని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. సెప్టెంబరు కల్లా డ్రెడ్జింగ్, రెక్లిమేషన్ పనులు పూర్తవుతాయని తెలిపారు., మచిలీపట్టణం పోర్టు పనులు .మొదటి విడుతలో నిర్మించనున్న జువ్వలదిన్నె. నిజాంపట్టణం, మచిలీపట్టణం, ఉప్పాడ పిషింగ్ హారబ్బర్ల పనుల పురోగతి మరింత వేగవంతంగా ఉండాలన్నారు. ఇప్పటికే ఫిషింగ్ హార్బర్లు 56శాతం నుంచి 82శాతం వరకు పూర్తి కావొచ్చాయని తెలిపారు. రెండో దశలో నిర్మించనున్న ఫిషింగ్ హారబ్బర్లు, పిష్ ల్యాండ్ సెంటర్ల నిర్మాణంపై శ్రద్ధ పెట్టాలన్నారు. రాష్ట్రానికి మంజూరైన బల్ డ్రగ్ పార్కు ఏర్పాటు చర్యలు ముమ్మరం కావాలన్నారు. ఇందులో కంపెనీలు పెట్టేందుకు ఇప్పటికే మేజర్ ఫార్మా కంపెనీల నుంచి ప్రతిపాదనలు వచ్చినట్లు సమావేశంలో అధికారులు వివరించారు. డిసెంబరు నాటికి రాష్ట్రంలో పూర్తి స్ధాయిలో ఇంటర్నెట్ వినియోగాన్ని అమలులోకి తీసుకుని వస్తాయన్నారు. అప్పటి కల్లా అన్ని గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, పాఠశాలలు వీటన్నింటికి కుడా ఫైబర్ అనుసంధానం చేసే సౌకర్యం కల్పించాలన్నారు. 5జీ సేవలను గ్రామాలకు చేరవేయడంలో ఏపీఎస్ఎఫ్ఎల్ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. దీని కోసం టెలికాం దిగ్గజాలతో కలిసి పనిచేస్తున్నామని అధికారులు తెలిపారు. డిజిటల్ లైబ్రరీలు గ్రామాల్లో విప్లవాత్మక మార్పులకు దారి తీస్తాయన్నారు. వైఎస్సార్ జిల్లా వేల్పులలో ఏర్పాటు చేసిన డిజిటల్ లైబ్రరీ ద్వారా సుమారు 30 మంది అక్కడ నుంచి ఐటీ ఉద్యోగాలు చేస్తున్న విషయాన్ని సీఎం జగన్ ప్రస్తావించారు. రాష్ట్ర వ్యాప్తంగా డిజిటల్ లైబ్రరీలు వస్తే ,యువకులు వర్క్ ఫ్రం హోం విధానంలో సొంత గ్రామాల నుంచి మెరుగైన ఉద్యోగాలు చేసుకునే అవకాశం ఏర్పడుతుందన్నారు. తాను తరచుగా చెబుతున్నట్లు రాష్ట్రంలో ఎంఎస్‌ఎంఈలకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. ప్రతి జిల్లాలో రెండు క్లస్టర్లు చొప్పున ఎంఎస్‌ఎంఈల నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం, పెట్టుబడులు, మౌలిక వసతులశాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ ప్రధానకార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహరరెడ్డి, ఆర్ధికశాఖ కార్యదర్శి ఎన్,గుల్జార్, పరిశ్రమలు, వాణిజ్యశాఖ కార్యదర్శి యువరాజ్, ఏపీఐఐసీ వీసీ అండ్ ఎండీ ప్రవీణ్‌కుమార్, ఫిషరీష్ కమిషనర్ కె.కన్నబాబు వివిధ పోర్టుల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఆర్టీసీలో ఉచిత ప్రయాణం

క్రమంలో భాగంగా కొత్తపేట నియోజకవర్గం ఆలమూరులో ఆర్టీసీబస్సులో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రయాణం చేశారు. ఈ సందర్భంగా బస్సులో ప్రయాణిస్తున్న మహిళల తో మాట్లాడారు. ఆకాశాన్ని తాకిన నిత్యవసర వస్తువుల ధరలు, ప్రభుత్వ పన్నులతో జీవనం భారం అయ్యిందని తమ ఆవేదనను చంద్రబాబు వద్ద మహిళలు వ్యక్తపరిచారు. విద్యుత్ బిల్లులు వేలల్లో వస్తున్నాయని, ఆ బిల్లులు తీవ్ర భారంగా మారాయన్నారు. టిడిపి పార్టీ ప్రకటించిన ఉచిత బస్సు ప్రయాణంపై హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు మాట్లాడుతూరానున్నది మన ప్రభు త్వమేనని పార్టీ అధికారంలోకి వచ్చాక మహిళలకు పూర్తి సంక్షేమ పథకాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

### వారం - వర్జ్యం

**18-8-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ

విదియ సా.05-21; పుబ్బ రా.09-38

వర్జ్యం తె.05-31 ల

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

### వార్తాఫలం

**మేషం:** రుణాలు చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**వృషభం:** స్త్రీలకు శుభ యోగం. ఆర్థికంగా ఆశించిన ఫలితాలుంటాయి.

**మిథునం:** ఖర్చులు అధికం. అనుకున్నది సాధించలేకపోవచ్చు, ఓర్పు వహించండి.

**కర్కాటకం:** ఉద్యోగులకు బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**సింహం;** పనివత్తిడి. చోర భయం పొంచి వుంది, జాగ్రత్తలు పాటించండి.

**కన్య:** ఖర్చులు అధికం. పనుల్లో ప్రతికూలతలుంటాయి.

**తుల:** ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది. కుటుంబ సౌఖ్యం. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**వృశ్చికం:** వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం. కొత్త విషయాలు తెలుసుకుంటారు.

**ధనుస్సు:** ధన లాభం. స్త్రీలకు శుభ యోగం. కుటుంబ సౌఖ్యం.

**మకరం:** ప్రశాంతత లభిస్తుంది. వృత్తి ఉద్యోగులకు సంతోషంగా గడుస్తుంది.

**కుంభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఆర్థికంగా బాగుంటుంది.

**మీనం:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. స్త్రీలకు సమస్యలుంటాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## టిడిపి ప్రభుత్వంతోనే సర్పంచ్‌లకు హక్కులు, గౌరవం

### నిధుల కోసం సర్పంచ్‌ల పోరాటంతో జగన్ పారిపోవాలి: చంద్రబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, ఆగష్టు 17, ప్రభాతవార్త:** స్థానిక సంస్థలకు ప్రత్యేక అధికారాలున్నాయి..సర్పంచ్, ఎంపిటిసి, జడ్పిటిసిలు పంచాయతీ రాజ్ వ్యవస్థలో చాలా కీలకం. ప్రధానమంత్రికి, ముఖ్యమంత్రికి ఉన్నట్టే స్థానికంగా సర్పంచ్‌లకు కూడా రాజ్యాంగం కొన్ని అధికారాలు ఇచ్చింది. మనదేశంలో మూడంచెల పరిపాలన ఉంది. ఒకటి కేంద్రప్రభుత్వం. అది నిర్వహించే వ్యవహారాలు. రెండోది రాష్ట్ర ప్రభుత్వం. దాని పరిపాలన. మూడోది గ్రామం. స్థానిక సర్పంచ్ చేసే పనులు. గ్రామాల్లో స్వయం పరిపాలన ఎంత బలంగా ఉంటే.. గ్రామాలు అంత త్వరితగతిన అభివృద్ధి చెంది స్వయం సమృద్ధి సాధిస్తాయని మహాత్మాగాంధీ చెప్పారని, అటువంటి పంచాయతీరాజ్ వ్యవస్థను ఈ సైకో ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు విమర్శించారు. భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మండపేటలో పంచాయతీరాజ్ వ్యవస్థ దుస్థితిపై సర్పంచ్‌లతో నిర్వహించిన సమావేశానికి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సర్పంచ్‌ల కోసం పంచాయతీరాజ్ ఛోరం ఒకటి ఏర్పాటు చేశారన్నారు. మా పార్టీ నాయకుడు బాబూ రాజేంద్రప్రసాద్ ఎప్పటి నుంచో సర్పంచ్‌ల హక్కుల కోసం పోరాడుతున్నారన్నారు.

2002లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు సర్పంచ్‌లకు 64 అధికారాలిచ్చానని తెలిపారు. చెక్ పవర్‌తో పాటు రూ.3వేల ఆన్ రోరియం, రెవెన్యూ అధికారాలు కొన్ని సర్పంచ్‌లకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 5కోట్లల జనాభా ఉంటే, 3.50 కోట్ల మంది గ్రామీణ ప్రాంతాల్లోనే ఉంటున్నారని అంత జనాభాను పరిపాలించడానికి 12,920 మంది సర్పంచ్‌లతో పంచాయతీలు ఏర్పాటు చేసుకున్నామన్నారు. పార్టీలకు అతీతంగా సర్పంచ్‌లు పనిచేయాలని, సర్పంచ్‌లు అందరూ ఒకే తాటిపై నిలవాలన్నారు. మీరంతా ఈ ప్రభుత్వ బాధితులేనన్న విషయం విస్మరించకండి అంటూ వివరించారు. పిచ్చి పనులతో సమాజాన్ని, రాష్ట్రాన్ని నాశనం చేసే వారిని ఎవరినీ వదిలిపెట్టనని చంద్రబాబు తీవ్ర స్వరంతో హెచ్చరించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు వేగుళ్ళ జోగేశ్వరరావు, రెడ్డి, అనంతలక్ష్మి, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:17/08/23

DAY - SINGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 826613
2nd Prize Rs.7000/- 27816
3rd Prize Rs.3500/-
08284 11450 16294 23910 34354
41483 43661 67056 80367 95407
4th Prize Rs.200/-
1705 2245 2542 6289 6543 6732 7141
7999 9034 9619
5th Prize Rs.100/-
1382 1532 1662 2979 4657 5178 5846
6371 6564 7868
6th Prize Rs.50/-
0219 2347 3602 5810 7344 8454 9309
0392 2394 3743 5821 7422 8506 9326
0427 2439 3747 6099 7439 8576 9338
0540 2793 3780 6141 7564 8621 9340
0734 2807 3909 6214 7575 8627 9616
0856 2818 3926 6699 7628 8713 9700
0918 2851 4197 6708 7734 8748 9762
1271 2918 4430 6746 7833 8840 9864
1298 2956 4976 6758 7841 8892 9866
1329 3042 5015 6768 7996 8930 9872
1439 3068 5018 6913 8163 8981
1487 3091 5147 6957 8210 9021
1511 3110 5576 7208 8229 9065
1601 3338 5677 7309 8244 9103
2261 3370 5711 7333 8304 9267

DAY - KUIL SERIES Dr No:200
1st Prize Rs.100000/- 312534
2nd Prize Rs.7000/- 42421
3rd Prize Rs.3500/-
11736 16297 16682 18043 20787
25786 69999 74145 74538 95168
4th Prize Rs.200/-
1134 1721 2495 5371 6456 6463 7094
7503 8021 9983
5th Prize Rs.100/-
1703 2526 2697 5259 5716 6012 6644
7349 8897 9309
6th Prize Rs.50/-
0027 1421 2921 4794 6301 7521 9279
0059 1449 2975 4849 6649 7536 9341
0140 1661 3087 4900 6662 7709 9351
0173 1973 3107 5392 6717 7770 9368
0224 1975 3156 5513 6848 7791 9519
0260 2025 3186 5550 6880 7901 9528
0309 2035 3536 5929 6949 8049 9635
0521 2192 3587 5997 6962 8169 9704
0666 2308 3779 6036 6968 8768 9775
0685 2406 4069 6121 7055 8774 9873
0709 2410 4297 6132 7086 8925
0774 2794 4328 6213 7197 9035
0838 2868 4375 6225 7232 9098
0882 2881 4480 6266 7306 9140
1388 2882 4735 6270 7335 9201

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:17/08/23

DAY - ROSA SERIES Dr No:200
1st Prize Rs.100000/- 149586
2nd Prize Rs.7000/- 03043
3rd Prize Rs.3500/-
03276 05784 08303 12082 19339
27626 36492 49428 70311 93202
4th Prize Rs.200/-
0525 0883 1740 1849 1970 4346 7973
8447 8684 9141
5th Prize Rs.100/-
2240 3523 4174 7014 7041 8632 8668
9219 9529 9862
6th Prize Rs.50/-
0038 1243 2999 4221 5381 7038 8801
0052 1322 3000 4222 5566 7053 8812
0113 1411 3041 4273 5632 7096 9025
0216 1555 3083 4537 5646 7123 9165
0248 1641 3101 4579 6043 7409 9198
0522 1891 3129 4614 6044 7570 9277
0540 1967 3144 4618 6242 7578 9368
0669 2169 3310 4620 6306 7639 9514
0764 2222 3362 4780 6559 7828 9758
0833 2366 3502 4880 6589 7834 9851
0838 2683 3803 4889 6653 7906
0858 2755 3930 5152 6735 8207
0990 2777 4046 5271 6881 8530
1105 2882 4131 5367 6990 8601
1171 2896 4194 5370 7009 8707

DAY - DEAR SERIES Dr No:200
1st Prize Rs.100000/- 275291
2nd Prize Rs.7000/- 10371
3rd Prize Rs.3500/-
15130 21478 30206 32089 34923
43912 57875 58665 96845 99151
4th Prize Rs.200/-
0634 0839 3542 6620 7736 7985 7988
8591 9021 9961
5th Prize Rs.100/-
0659 1022 1409 1609 3504 4442 7659
8032 8515 9225
6th Prize Rs.50/-
0176 1097 2190 4400 5712 7267 8802
0261 1116 2263 4660 5719 7288 8883
0317 1117 2273 4730 6391 7328 8915
0492 1151 2586 4762 6400 7464 9126
0528 1206 2644 4883 6488 7531 9468
0534 1280 2831 5005 6498 7688 9579
0567 1415 2940 5212 6519 7711 9599
0577 1660 3047 5218 6651 7830 9607
0621 1747 3104 5371 6722 7870 9667
0667 1926 3482 5450 6745 7885 9752
0684 1964 3569 5488 6874 8023
0823 2067 3593 5506 6880 8351
0880 2070 3698 5513 6931 8362
0964 2081 3714 5528 7097 8550
1013 2121 4141 5652 7249 8657

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:17/08/23

DAY - THANGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 476485
2nd Prize Rs.7000/- 77046
3rd Prize Rs.3500/-
01238 29988 35676 35991 36218
45091 54509 75001 76742 87113
4th Prize Rs.200/-
0767 0803 1213 3827 3841 7001 7713
7941 8790 9030
5th Prize Rs.100/-
3149 3427 4416 5087 5912 7259 7539
7926 9019 9334
6th Prize Rs.50/-
0027 1665 3377 4769 6163 7695 9224
0037 1666 3428 4936 6184 7715 9288
0082 1790 3569 4948 6347 7757 9372
0116 1901 3736 5002 6615 8009 9431
0349 2138 3760 5062 6663 8071 9452
0479 2233 3795 5180 6816 8258 9510
0503 2417 3879 5295 7040 8310 9752
0567 2505 3945 5450 7079 8612 9765
0698 2572 4034 5655 7230 8640 9818
0732 2707 4059 5733 7383 8645 9905
0748 2719 4346 5739 7408 8851
0849 2808 4370 5795 7502 8903
1296 2920 4470 5806 7524 8911
1368 2989 4495 6002 7547 9099
1405 3286 4503 6025 7661 9137

DAY - VAIRAM SERIES Dr No:59
1st Prize Rs.50000/- 193827
2nd Prize Rs.7000/- 84584
3rd Prize Rs.3500/-
05512 26616 34826 47775 55506
65095 86950 89744 95785 99122
4th Prize Rs.200/-
1926 3086 4592 4745 7103 7427 7930
8639 8691 8918
5th Prize Rs.100/-
0431 1362 1648 3619 4704 5285 5547
7074 7221 7611
6th Prize Rs.50/-
0319 1770 3461 4856 5945 7320 8804
0320 1809 3526 4860 6207 7467 8833
0464 1848 3657 4977 6208 7480 9278
0700 2107 3692 5023 6241 7491 9418
0705 2283 3720 5226 6286 7619 9539
0929 2533 3769 5304 6297 7814 9625
1057 2725 3968 5347 6686 7882 9633
1101 2828 4035 5443 6693 7909 9765
1123 2864 4154 5464 6719 8035 9817
1140 3073 4217 5483 6757 8153 9977
1313 3154 4419 5612 6842 8285
1328 3173 4420 5656 6987 8598
1408 3327 4517 5741 7085 8682
1467 3402 4625 5777 7290 8719
1584 3427 4774 5895 7297 8747

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:17/08/23

DAY - NALLANERAM SERIES Dr No:200
1st Prize Rs.50000/- 486905
2nd Prize Rs.7000/- 03135
3rd Prize Rs.3500/-
03993 14946 16470 34178 57163
59057 64573 66806 80255 84290
4th Prize Rs.200/-
0849 1938 2817 3482 3975 4250 6059
6872 7910 8911
5th Prize Rs.100/-
0773 1820 2902 3161 3286 3422 4961
8194 9545 9888
6th Prize Rs.50/-
0171 2079 3752 5208 6031 7373 8874
0186 2402 3862 5240 6248 7376 8899
0579 2519 3931 5267 6276 7419 9015
0709 2586 3947 5280 6431 7427 9065
0832 2732 4000 5342 6434 7544 9188
1034 2736 4082 5407 6608 7590 9482
1318 2786 4198 5427 6704 7740 9557
1400 2861 4298 5428 6710 7890 9664
1470 2942 4318 5480 6726 7968 9857
1724 3061 4324 5576 6764 7982 9987
1814 3179 4502 5646 6949 8327
1992 3241 4621 5844 7117 8381
2031 3301 4798 5878 7235 8563
2044 3433 5036 5910 7307 8598
2078 3662 5204 5984 7366 8630

DAY - MANI SERIES Dr No:59
1st Prize Rs.50000/- 436332
2nd Prize Rs.7000/- 52318
3rd Prize Rs.3500/-
19213 24926 41074 49795 57084
59707 80407 87554 89594 89924
4th Prize Rs.200/-
2448 3942 5277 5699 6796 6858 7853
8895 9745 9910
5th Prize Rs.100/-
0731 0757 1273 3556 3635 4765 7620
8769 8856 9909
6th Prize Rs.50/-
0036 1818 2766 4039 5568 7600 9446
0156 1820 3000 4087 6092 7856 9495
0190 1844 3057 4128 6175 7969 9680
0242 1862 3081 4275 6179 7999 9739
0512 1963 3134 4343 6444 8042 9763
0530 2000 3313 4485 6454 8050 9798
0624 2036 3327 4515 6474 8283 9846
0641 2046 3594 4568 6506 8322 9885
1013 2150 3621 4569 6602 8374 9954
1014 2177 3638 4799 6743 8419 9994
1163 2178 3667 5026 6763 8675
1188 2272 3732 5029 6968 8929
1460 2607 3776 5068 7468 9002
1711 2625 3797 5225 7560 9040
1752 2738 3939 5404 7568 9416

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:17/08/23

DAY - KUMARAN SERIES Dr No:200
1st Prize Rs.50000/- 137133
2nd Prize Rs.7000/- 33975
3rd Prize Rs.3500/-
05593 10529 12718 16110 27779
34400 69011 69975 90649 97358
4th Prize Rs.200/-
0087 0503 0842 3385 4692 7049 7309
7750 8449 8792
5th Prize Rs.100/-
3277 3521 4577 6189 6606 7931 8489
8872 9528 9915
6th Prize Rs.50/-
0270 1883 3414 4546 6125 7431 9147
0434 1913 3420 4663 6341 7580 9148
0460 1977 3486 4818 6390 7822 9227
0516 1978 3654 4853 6478 7852 9233
0784 2015 3823 4909 6776 7930 9412
0834 2181 3848 4985 6826 7969 9414
0843 2336 3882 5299 6849 8328 9649
0988 2505 3906 5408 7007 8468 9668
1109 2521 3979 5604 7139 8480 9703
1215 2583 4124 5652 7166 8619 9771
1246 2719 4162 5827 7170 8652
1284 2991 4325 5936 7240 8754
1344 3118 4376 5972 7254 8790
1570 3280 4449 5993 7322 8958
1658 3342 4528 6096 7326 8980

DAY - VISHNU SERIES Dr No:200
1st Prize Rs.50000/- 138952
2nd Prize Rs.7000/- 54549
3rd Prize Rs.3500/-
43002 43693 51965 53161 61991
66748 81155 82988 87120 87730
4th Prize Rs.200/-
0234 0399 1628 1816 2994 4723 4725
6915 8391 8974
5th Prize Rs.100/-
0685 1491 4039 5493 5987 7315 9301
9595 9695 9916
6th Prize Rs.50/-
0011 1355 3209 4699 5934 7383 8753
0044 1389 3247 4708 5995 7527 8850
0087 1700 3341 4718 6011 7601 8985
0263 1727 3421 4810 6290 7756 9052
0487 1787 3509 4864 6327 7847 9105
0586 1799 3522 4946 6366 7867 9547
0759 1838 3681 5046 6392 7919 9581
0779 1857 3832 5195 6756 7943 9633
0849 2025 3908 5243 6770 7970 9663
0958 2324 3971 5246 6802 8098 9788
0968 2615 4046 5308 6880 8140
1133 2842 4148 5390 6887 8369
1180 2890 4276 5452 7054 8380
1257 3049 4538 5648 7260 8464
1302 3153 4678 5901 7270 8702

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:17/08/23

SWARNALAXMI SERIES Dr No:200
1st Prize Rs.50000/- 859927
2nd Prize Rs.7000/- 94621
3rd Prize Rs.3500/-
15922 26209 37300 48701 59136
59541 61418 72509 83343 83724
4th Prize Rs.200/-
0628 2512 2556 3142 3146 4397 5701
6041 6139 8966
5th Prize Rs.100/-
1677 2667 5123 6293 6319 6668 7211
7940 8528 9212
6th Prize Rs.50/-
0110 1329 2259 4041 5473 6925 8909
0296 1385 2394 4075 5504 7072 8936
0459 1448 2838 4178 5550 7356 8950
0505 1583 2879 4302 5577 7366 9358
0530 1746 2997 4423 5788 7849 9365
0664 1833 3030 4515 5816 7860 9620
0755 1878 3126 4622 5818 7955 9625
0862 1934 3134 4669 6298 8035 9697
0877 1984 3208 4757 6349 8063 9859
0881 2044 3364 4800 6455 8141 9991
0915 2049 3429 4832 6479 8309
0992 2097 3645 4863 6630 8354
1083 2109 3679 5083 6631 8569
1121 2115 3840 5347 6758 8635
1125 2140 4024 5362 6921 8829

DAY - LION SERIES Dr No:59
1st Prize Rs.50000/- 214225
2nd Prize Rs.7000/- 82277
3rd Prize Rs.3500/-
14736 25905 36661 47301 58175
58721 69737 71252 82784 93710
4th Prize Rs.200/-
0046 0797 1208 1863 2365 5040 5062
5977 6735 8931
5th Prize Rs.100/-
0116 1275 1608 2258 2936 3923 5240
6328 7231 8812
6th Prize Rs.50/-
0014 1168 2794 4137 5455 6931 8651
0124 1296 2812 4142 5476 6946 8802
0194 1317 2823 4281 5538 6961 8836
0212 1321 3064 4391 5673 7243 9411
0224 1375 3073 4628 5943 7601 9494
0542 1578 3078 4650 6075 7653 9497
0548 1586 3135 4658 6161 7744 9603
0694 1660 3249 4754 6173 7810 9705
0743 1669 3684 4827 6512 7819 9725
0751 1849 3861 4848 6529 7954 9974
0914 1865 3906 4961 6662 8146
0916 2068 3953 4992 6670 8217
1007 2308 3988 5150 6778 8219
1101 2634 4025 5156 6822 8333
1160 2752 4083 5450 6896 8431

# నందిగామలో పలు విగ్రహాల తొలిగింపుతో ఉద్రిక్తత

## మాజీ మంత్రి దేవినేని ఉమ, మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య సహా పలువురు టిడిపి నేతల గృహనిర్బంధం

**విజయవాడ,ఆగస్టు 17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపాలిటీ అధికారులు రోడ్డు విస్తరణలో భాగంగా స్థానిక గాంధీ సెంటర్‌లోని విగ్రహాలన్నింటిని తొలగించారు.గురువారం వేకువ జామున వీటిని తొలగించారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్యను నందిగామలోని ఆమె ఇంట్లోనే,మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును గొల్లపూడిలోని ఆయన ఇంట్లో గృహనిర్బంధం చేశారు.నందిగామ మెయిన్ రోడ్డువిస్తరణ పనులను మున్సిపాలిటీ చేపట్టింది. ఇందులో భాగంగా నాలుగు రోడ్ల కూడలిలోని ఎన్టీఆర్, అంబేద్కర్,రాజీవ్‌గాంధీ,దేవినేని వెంకటరమణ, ఎన్టీఆర్, గుర్రం జాషువా, భగత్ సింగ్ విగ్రహాలను తొలగించాలని నిర్ణయించింది.దీనిపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. తొలగించిన విగ్రహాలన్నింటిని మెయిన్‌రోడ్డుపైనే ప్రభుత్వాస్పత్రి పక్కగా భారీ కుడ్యంపై వరుసగా లాజర్, ఫ్లెడ్ లైటింగ్ మధ్య ఏర్పాటు చేయాలని మున్సిపాలిటి ప్రతిపాదించింది.అంతేకాకుండా 30అడుగుల గాంధీ విగ్రహాన్ని కూడలి మధ్యగా ఫౌంటెన్ సదుపాయంతో ఏర్పాటుకు నిర్ణయించింది.ఈ క్రమంలో గాంధీ విగ్రహాన్ని తొలిగించడాన్ని వ్యతిరేకిస్తూ పట్టణానికి చెందిన తెలుగుదేశం నేతొకరు హైకోర్టు ఆశ్రయించారు.విగ్రహం తొలిగింపుపై హైకోర్టు స్టే ఇచ్చింది.ఈ క్రమంలో తాజాగా హైకోర్టు స్టేను ఎత్తివేసింది.దీంతో బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత 1గంట మూడు గంటల నడుమ మున్సిపాలిటీ తొలిగించింది.ఈ విగ్రహాలను మున్సిపాలిటీ ఆవరణలో ముసుగులు కప్పి ఉంచారు.ఈ క్రమంలో టీడీపీ కార్యకర్తలు విషయం తెలుసుకుని, గాంధీ సెంటర్‌కు చేరుకుని ఆందోళనకు ఉపక్రమించారు.వారి చర్యలను పోలీసులు అడ్డుకున్నారు.దీంతో ఇరువర్గాల నడుమ వాగ్వాదం చోటు చేసుకుంది.ఈ నేపథ్యంలో తొలగించిన మహనీయుల విగ్రహాలను మున్సిపాలిటీ ఆవరణలో టాయిలెట్ల పక్కన వేసారంటూ గృహనిర్బంధం నుంచి పోలీసులు అడ్డుకుంటున్నా,కార్యకర్తలతో కలిసి తంగిరాల సౌమ్య ముందుకు దూసుకుని వచ్చారు.

ఆమె ప్రయత్నాన్ని పోలీసులు అడ్డు కోవడంతో రోడ్డుపైనే బైఠాయించారు.దీంతో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు.ఈ పరిణామాల నడుమ నాలుగురోడ్ల కూడలిలో ప్రత్యేక వలయాన్ని ఏర్పాటు చేసి,పోలీసులు బందోబస్తు చేపట్టారు.విగ్రహాల తొలి గింపుపై నందిగామ మున్సిపాలిటీ కమిషనర్ డాక్టర్ జయ రామ్ మాట్లాడుతూ తాము విగ్రహాలను తొలగించి, రోడ్డు పక్కగా ఏర్పాటు చేస్తున్నామన్నారు.దీని వలన పట్టణంలో ట్రాఫిక్కు దశాబ్దాల ఉన్న ట్రాఫిక్ ఇబ్బంది తొలగు తుందన్నారు. కోర్టు నుంచి క్లియరెన్స్ లభించిన తరువాతనే విగ్రహాలను తొలిగించామన్నారు.ప్రజా సౌలభ్యం కోసం తీసుకున్న ఈ నిర్ణయం వలన ఎవ్వరి మనోభావాలను దెబ్బతీయలేద న్నారు.ఈ అంశాన్ని రాజకీయం చేయడం మంచిది కాదన్నారు.



నందిగామలో విగ్రహాలను తొలిగిస్తున్న దృశ్యం

# సీనియర్ పాత్రికేయుడు కృష్ణారావు కన్నుమూత

## నేడు మహాప్రస్థానంలో అంత్యక్రియలు



కృష్ణారావు(ఫైల్)

**హైదరాబాద్, ఆగస్టు 17 ప్రభాతవార్త:** సీనియర్ పాత్రికేయుడు, ప్రముఖ రాజకీయ విశ్లేషకులు సిహెచ్‌విఎం కృష్ణారావు (64) కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం గోపన్నపల్లి, జర్నలిస్టుకాలనీ లోని తననివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య లక్ష్మితోపాటు కుమారుడు, కుమార్తె ఉన్నారు.నాలుగు దశాబ్దాల పాటు సుదీర్ఘంగా జర్నలిజం రంగంలో కొనసాగడం ఈ రంగంపై ఆయనకు ఉన్న అంచలంచమైన అంకితభావానికి నిదర్శనం. కృష్ణారావు 1975లో ఒక స్టింగర్‌గా జర్నలిజం కేరీర్ ప్రారంభించారు. ఆ తర్వాత క్రమంగా ఈ రంగంలో రాణించారు. ఈనాడు, ఆంధ్రప్రభ, ఆంధ్రభూమి, దక్కన్ క్రానికల్, దిన్యూ ఇండియన్ ఎక్స్ ప్రెస్‌తో సహా ఆంగ్ల, తెలుగు దినపత్రికలపై చెరగని ముద్ర వేశారు. దెక్కన్ క్రానికల్‌లో న్యూస్ బూరో చీఫ్‌గా ఆయన 18యేళ్లకు పైగా పనిచేశారు. కృష్ణారావును తన ప్రియమైన వారు 'బాబాయ్' అని ముద్దుగా పిలిచేవారు.కృష్ణారావు మృతిపై మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, గవర్నర్ బండారుదత్తాత్రేయ, తెలంగాణ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, టిడిపి జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తదితరులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సమకాలీన అంశాలపై లోతైన విశ్లేషణలు చేసే కృష్ణారావుది నాలుగు దశాబ్దాల పాత్రికేయ ప్రస్థానం అని వివరించారు. ఆయన మరణం మీడియా రంగానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.కాగా కృష్ణారావు అంత్యక్రియలు శుక్రవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సామూహిక వరలక్ష్మీవ్రత వేదిక మార్పు

# బ్రహ్మగుడి వద్ద ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 17 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్న వరదరాజస్వామి ఆలయ ప్రాంగణంలో గతంలో నిర్వహించే సామూహిక వరలక్ష్మి వ్రతం నిర్వహణను ఈ ఏడాది బ్రహ్మగుడి ఆవరణలో నిర్వహించుటకు నిర్ణయించినట్లు ఆలయాధికారి వికె సాగర్‌బాబు గురువారం ప్రకటించారు. ప్రస్తుతం వరదరాజస్వామి ఆలయ జీర్ణోద్ధారణ, పునర్నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నందువల్ల మహిళ మనోభావాలకు అనుగుణంగా ఆలయం తరఫున సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని ఆలయానికి సమీపంలోని బ్రహ్మగుడి వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఇందుకు సంబంధించి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించినట్లు వివరించారు.ఈ నెల 25న సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించుటకు దేవస్థానం నిర్ణయించింది. గతంలో ఇక్కడ ఉన్న కళ్యాణ మండపంలో నిర్వహించే వారు. ప్రస్తుతం ఆలయ పరిసరాలు జీర్ణోద్ధారణ కార్యక్రమాలు చేపట్టారు. దాంతో ఎక్కడ నిర్వహిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో అధికారులు, ధర్మకర్తల మండలి చర్చించిన మీదట బ్రహ్మగుడి ఆలయ ప్రాంగణంలో నిర్వహించుటకు తీర్మానించారు. ఇక్కడ ప్రత్యేకంగా చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని సూచించారు. వచ్చిన మహిళా భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయూలని ఆదేశించారు. ఇది పూర్తిగా మహిళలతో కూడుకున్న పూజా కార్యక్ర మాలు, అంతేకాక మహిళా భక్తుల మనోభావాలకు సంబంధించిన పూజలు కాబట్టి ఎలాంటి ఇబ్బందులుండరాదని సూచించారు. మహిళ భక్తుల భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నారు.కాబట్టి వారిమనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మహిళలకు వాయనాలు ఇస్తారని చైర్మెన్ అధికారులకు వివరించారు.



సమూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించే బ్రహ్మగుడి ఆవరణ

**మంచినిర్ణయం:** శ్రీకాళహస్తీశ్వరాలయం ప్రతి ఏడాది శ్రావణం మాసంలో నిర్వహించే సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని రెండవ శుక్రవారం నిర్వహించటం ఆనవాయితి. వేలాది మంది మహిళలు పాల్గొనే ఈ కార్యక్రమాలను శ్రీకాళహస్తీశ్వరాలయానికి సమీపంలోని బ్రహ్మగుడి ఆవరణలో నిర్వహించుటకు చక్కటి వేదికను ఏర్పాటు చేస్తున్నారు. పట్టణంలోని మహిళలలే కాకుండా చుట్టుపక్కల గ్రామాలనుంచి వేలాది మంది మహిళలు పాల్గొంటారు.దేవాదాయశాఖ ఓ మంచి నిర్ణయం తీసుకొని కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఈ సదవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఇఓ సాగర్‌బాబు కోరారు.

# గురువుకు ప్రత్యేక పూజలు,హోమాలు,

**శ్రీకాళహస్తి,ఆగస్టు 17 ప్రభాతవార్త:** చదువుల గురువు గురుదక్షిణామూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని చెన్నై రోడ్డులో వెలసిన సాయిబాబా,కర్నాలవీధిలో బాబాగుడిలో భక్తులు బాబా విగ్రహానికి విశేష సేవలు, పాలాభిషేకాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు,అభిషేకాలు, అలంకారాలు నిర్వ హించారు. భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**విశేషాలంకరణలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు, హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్య క్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు.ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఓ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్ఓ వెంకటస్వామి, నాగభూషణం నాయక్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు,అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.



శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న గురుదక్షిణామూర్తి ఉత్సవం దృశ్యం

# టిటిడి సర్వర్ల భద్రతకు సైబర్‌సెక్యూరిటీ వింగ్

## అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రం వద్ద అదనంగా మరో నాలుగులేన్లు

## మూడంచెల భద్రత వ్యవస్థ మరింత బలోపేతం



**తిరుమల,ఆగస్టు 17 ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ భద్రతను మరింత బలోపేతం చేస్తూ రాష్ట్రహోమ్‌శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రపంచంలోనే పెద్ద ధార్మికసంస్థ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంతోబాటు లక్షలాదిమంది భక్తుల భద్రతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీని ఉపయోగించుకుంటూ అధునాతన సిసి కెమెరాలను ఏర్పాటుచేసేలా నిర్ణయించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తీర్మానించారు. తిరుమలకొండకు ప్రధాన ముఖప్రవేశద్వారం తిరుపతి అలిపిరిలోని సప్తగిరి తనిఖీకేంద్రం వద్ద అదనంగా మరో నాలుగులేన్లు, అదనంగా వాహనాల తనిఖీ స్కానర్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారు. తిరుమల ఆలయం భద్రత, భక్తుల రక్షణ విషయంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ నిఘావర్గాలకు చెందిన ఉన్నతాధికారులు రాష్ట్ర హోమ్‌శాఖ ముఖ్యకార్యదర్శి హరీష్‌కుమార్‌గుప్త, ఐఎస్‌డబ్ల్యు ఐజి శశిధర్‌రెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, తిరుమల అదనపు ఎస్‌పి మునిరామయ్య, తిరుపతి అదనపు ఎస్‌పిలు కులశేఖర్, రాజేంద్ర, ఏఆర్ లక్ష్మీనారాయణరెడ్డి, టిటిడి విజిఒలు బాలిరెడ్డి ,గిరిధర్, సిఐలు పి. జగన్మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్ పాల్గొన్నారు. తిరుమలలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం క్రైమ్ ఐడి పార్టీలను బృందాలుగా ఏర్పాటుచేసి జేబు దొంగతనాలు, చిన్నపిల్లల కిడ్నాప్ వంటి నేరాలు జరగకుండా ముందస్తు సమాచార వ్యవస్థను బలోపేతం చేసుకుని నేరస్తుల కదలికలను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తెలుసుకుని కట్టడి చేయాలన్నారు. మారుతున్న కాలానుగుణంగా ప్రపంచంలోనే అత్యున్నత ప్రమాణాలు ఉన్న టెక్నాలజీ సహాయంలో పటిష్టమైన భద్రతను ఏర్పాటుచేసే ప్రయత్నం ఈ సమీక్షా సమావేశం ముఖ్యఉద్దేశ్యమని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. తిరుమలపరిపాలనలో దర్శన టిక్కెట్ల దగ్గరనుండి అద్దె గదుల వరకు ప్రతి ఒక్క విభాగం భక్తుల యొక్క ఆధార్‌కార్డు డేటా అనుసరణ సంధానించబడిందన్నారు.కావున సైబర్ అటాక్స్ జరగకుండా, భక్తుల విలువైన సమాచారాన్ని గోప్యంగా ఉంచుటకు నిపుణులతో ప్రత్యేక సైబర్‌విభాగం టిటిడి విజిలెన్స్ పపర్యవేక్షణలో ఉండాలన్నారు. తిరుమల ఆలయ మాఢవీధుల్లో 24/7 యాక్సెస్ కంట్రోల్ ఉండే విధంగా ఏర్పాటు చేస్తూ అవసరమైన బిడి టీమ్, సాయుధ దళాలను ఏర్పాటుచేయాలని, మూడంచెల భద్రత వ్యవస్థలో ఆలయ మాఢవీధుల్లో ఆయుధాలతో పటిష్టమైన భద్రతను ఏర్పాటుచేయాలన్నారు. తిరుమలలో ఉత్తరభారతదేశం నుండి వచ్చి ఇక్కడ కార్మికులుగా, రోజువారీ కూలీలుగా ఉన్నారని, వారికి అలవాటుగా ఉన్న వాటిని తిరుమలకు తీసుకురాకుండా కఠినంగా వ్యవహరించాలన్నారు. సిసికెమెరాలు,కమాండ్ కంట్రోల్ వ్యవస్థ ద్వారా ధృఢమైన భౌతిక భద్రత, సైబర్ సెక్యూరిటీలను ఏర్పాటుచేసే ప్రయత్నాలు మొదలయ్యాయి.

# ముగిసిన 100కుపైగా కార్పొరేషన్ చైర్మన్ల పదవీకాలం

**విజయవాడ,ఆగస్టు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వివిధ కార్పోరేషన్లు,అకాడమీల చైర్మన్‌ల పదవి కాలం ముగిసింది.ఆయా కార్పోరేషన్లు ,అకాడమీలకు నూతన బోర్డు మెంబర్లు, కొత్త చైర్మన్లును నియమించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నది.ఇప్పటికే ఈ పదవుల నియామకం గురించి సీఎం జగన్మోహనరెడ్డి ఉన్నత స్థాయి అధికారులు,ప్రభుత్వ సలహాదారులతో సీఎం జగన్ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.ఈ నెలలోనే కొత్త చైర్మన్లును,బోర్డు మెంబర్లను ఏపీ ప్రభుత్వం నియమించనున్నది.టీటీడీ బోర్డు మెంబర్లను కుడా ఈ నెలలోనే సీఎం జగన్ ఖరారు చేయనున్నారు.శుక్రవారం ఈ అంశంపై పార్టీ ముఖ్య నాయకులతో భేటీ అయ్యే అవకాశముంది.ఆతరువాత ముఖ్యమైన కార్పొరేషన్లు,అకాడమీ చైర్మన్ల పదవులు ప్రకటించే అవకాశం, కొన్ని కార్పొరేషన్లుకు పదవీ కాలం పొడిగించే అవకాశం ఉంది.



# శ్రీవారి బ్రహ్మోత్సవాలకు వివిధ రాష్ట్రాల కళాబృందాలతో ప్రదర్శన

## టిటిడి జెఇఓ సదాభార్గవి

**తిరుమల,ఆగస్టు 17 ప్రభాతవార్తప్రతినిధి:** ఈ ఏడాది అధికమాసం రావడంతో ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలు, నవరాత్రిబ్రహ్మోత్సవాల్లో స్వామివారి వాహనసేవలలో దేశంలోని వివిధ రాష్ట్రాల కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటుచేయాలని టిటిడి జెఇఓ సదాభార్గవి అధికారులను ఆదేశించారు. తిరుపతి పద్మావతి అతిధి భవనంలో గురువారం సాయంత్రం ఆమె అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం జెఇఓ సదాభార్గవి మాట్లాడుతూ 2023 శ్రీవారి వార్షిక ,నవరాత్రి బ్రహ్మోత్సవాలలో భక్తులను విశేషంగా అలంరించేలా ప్రముఖ కళాకారులతో సంగీత, సాంస్కృతిక ,ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలలోని ఉత్తమ కళా బృందాలకు స్వామివారి వాహనసేవలలో ప్రదర్శనలు ఇచ్చేందుకు ఆహ్వానించాలన్నారు. తిరుమల నాదనీరజనం వేదిక,ఆస్థాన మండపంలో ఏర్పాటుచేసే కార్యక్రమాలు అత్యద్భుతంగా ఉండాలన్నారు. తిరుపతిలోని మహతి కళాక్షేత్రం, అన్నమాచార్య కళామందిరం, రామచంద్ర పుష్కరిణి వద్ద ఏర్పాటు చేసే భక్త సంగీత కార్యక్రమాలు పురప్రజలను ఆకట్టుకునేలా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా రవాణా,వసతి సౌకర్యాలు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని చేప్పారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా వెనుకబడిన పేదవర్గాలకు స్వామివారి దర్శనభాగ్యం కల్పించేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లు చేయాలని డిపిపి అధికారులను జెఈవో ఆదేశించారు. ఈ సమావేశంలో డిపిపి ప్రోగ్రామింగ్ అధికారి రాజగోపాలరావు, డిపిపి కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసులు, దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేకాధికారి ఆనంద తీర్థాచార్యులు, అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు విభీషణ శర్మ ,టిటిడి పిఆర్ఒ డాక్టర్ తలారి రవి తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ 151పైనే వైఎస్సార్సీకి సీట్లు

## 2024 తరువాత లోకేష్‌కు భవిష్యత్ ఉండదు

## ఐదు జిల్లాల పార్టీ కోర్డినేటర్ విజయసాయి

**బాపట్ల ఆగస్టు17,ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ క్షేత్రస్థాయిలో బలంగా ఉందని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసిపి పార్టీకి గతంలో కంటే 151 సీట్లు పైగానే విజయం సాధించి అధికారాన్ని మరలా చేజిక్కించుకుంటుందని ఐదు జిల్లాలో వైసిపి కో ఆర్డినేటర్ ,రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తెలిపారు. పట్టణంలో గత రెండు రోజులుగా బాపట్ల జిల్లాలోని 6 నియోజకవర్గాల నాయకులతో సమీక్షా సమావేశాలు నిర్వహించారు.అనంతరం గురువారం గౌతమ్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 6 నియోజకవర్గాల నాయకులు,స్థానిక సంస్థల నాయకులతో సమావేశం నిర్వహించిన తరువాత క్షేత్రస్థాయిలో వైసిపికి పూర్తి బలం ఉందన్నారు. గతంలో సాధించిన 151 సీట్ల కంటే ఎక్కు స్థానాలు సాధించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ నాలుగేళ్ళ పాలనలో రాష్ట్రంలోని 87 శాతం మంది ప్రజలు కులమతాలకు అతీ తంగా ఏదోఒక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందారన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడును ప్రజలు నమ్మె పరిస్థితి లేదన్నారు. బాబు ప్రతి రాజకీయ పార్టీతో పొత్తు పెట్టుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. బాబు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా వైసిపి సింగల్‌గానే పోటీలో ఉండి విజయం సాధిస్తుందన్నారు.బాపట్ల నియోజకవర్గం ,బాపట్ల జిల్లా చాలా క్లిష్టమైన జిల్లా గతంలో అద్దంకి,పర్చూరు.రెపల్లే చీరాల నియోజకవర్గాల్లో వైసిపి ఓటమి చెందిన విషయం తెలిసిందేనన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో అందరితో మాట్లాడి సమన్వయం చేసి పార్టీ అన్ని స్థానాల్లో గెలుపుకు సిద్ధంగా ఉన్నామన్నారు. బాబు సింహం అని చెప్పుకుంటున్నారు. కాని బాబు గర్జించే స్థితిలో లేరన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే దొంగల పార్టీ,డెకాయిట్‌ల పార్టీ అన్నారు. పోలీసుల పైనే దాడి చేయించిన ఘనత టిడిపికే దక్కుతుందన్నారు. ఎపిలో బాబుకు స్థిర నివాసం లేదు అటువంటి వ్యక్తి ,పార్టీని ఎన్నుకోవడం అవసరమా అని ప్రశ్నించారు. బాబు 2020 విజన్ అని అది అయిపోయింది.తరువాత విజన్ 2047 అంటున్నాడు అప్పటికి చంద్రబాబు చరిత్ర ముగుస్తుందన్నారు. బాబు అతని కుమారు లోకేష్‌లు పూనకం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ప్రస్తుతం సర్వేల ప్రకారం 25 ఎంపి స్థానాలకు 24గాని25 గాని స్థానాలు వైసిపి కైవసం చేసుకుంటుందని తేలిందన్నారు. 2024 తరువాత టిడిపి అంతర్ధానమవుతుందన్నారు. తరువాత లోకేష్‌కు భవిష్యత్ లేదన్నారు. బాపట్ల నియోజకవర్గంలో రెడ్డి సామాజిక వర్గం అసంతృప్తిగా ఉందని అడిగిన ప్రశ్నకు సమాధానం దాటవేశారు.రెడ్డి సామాజిక వర్గానికి రెడ్డి భవనం మాత్రమే అడిగారన్నారు. అదే విధంగా ఎస్సీ సామాజిక వర్గం నాయకులు క్రిష్టియన్ భవనం మరమత్తులకు నిధులు కేటాయించాలని కోరగా తన ఎంపి నిధుల నుంచి రూ.25లక్షలను మంజూరు చేయడం జరిగిందన్నారు. పట్టణంలో మార్కెట్ వద్దగల ముస్లీం షాధీఖానా అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. ప్రస్తుతం ఆరు నియోజకవర్గాలలో పార్టీ అభ్యర్థుల సీట్లను ఎవ్వరికి ఖరారు చేయలేదని సోషల్ మీడియాలో వస్తున్న కధనాలను నమ్మవద్దన్నారు. పార్టీ సీట్లు కేటాయించే అధికారం వైఎస్ జగన్‌కే ఉందన్నారు. బాపట్ల ఎంపి నందిగామ సురేష్ బాపట్లలో ఏ కార్యక్రమానికి రావడంలేదని రావద్దని పార్టీ అదేశాలు ఏమైనా ఉన్నాయ అని అడిగిన ప్రశ్నకు అటువంటిది ఏమి లేదని ఆయన ఎంపి ఎక్కడైనా ,ఎప్పుడైనా రావచ్చునని ఆయనను రావద్దనే అధికారం ఏవ్వరికి లేదన్నారు. ఏదైనా కార్యక్రమం ఏర్పాటు చేస్తే ఎంపి తప్పక వస్తాడని ఆయన చెప్పడం విషేషం.ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ,రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి మేరుగ నాగార్జున,చీరాల పార్టీ ఇన్‌చార్జ్ కరణం బలరాం లు పాల్గొన్నారు.




గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

# మంత్రి పెద్దిరెడ్డి శబరిమలయాత్ర పూర్తి:తండ్రివెంట తనయుడు ఎంపి మిధున్



శబరిమలలో అయప్పస్వామి ఆలయం వద్ద పదునెట్టాంబడి ఎక్కిన తరువాత దర్శనానికి వెడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**పుంగనూరు,ఆగస్టు 17 ప్రభాతవార్త :** ఏటారెండుసార్లు అయ్యప్పమాల ధరించి శబరిమలయాత్రకు వెళ్ళే రాష్ట్ర అటవీ పర్యావరణ,శస్త్రసాంకేతిక,ఇంధన, భూగర్భగనుల శాఖల మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి గురువారం మధ్యాహ్నం శబరిమలలో శ్రీఅయ్యప్పస్వామి దర్శనం చేసుకున్నారు.ఈసందర్భంగా ఆయనకు కేరళ రాష్ట్ర ప్రభుత్వంతో పాటూ ఆలయ అధికారులు ఆలయగౌరవమర్యాలతో ఆయనను సత్కరించారు. ఆయన వెంట మంత్రి తనయుడు,రాజంపేట ఎంపి మిధున్‌రెడ్డి, చిత్తూరు ఎంపి రెడ్డెప్ప,జడ్పీచైర్మన్ గోవిందప్పగారి శ్రీనివాసులు తదితరులు ఆయన వెంట ఉన్నారు.ఏటా రెండుసార్లు అయప్ప మాల ధరించే ఆచారాన్ని ఆయన గత మూడు దశాబ్దాలుగా సాగిస్తున్నారు. అయప్పస్వామివారి మీద ఉన్న అత్యంత భక్తితో ఆయన చిత్తూరుజిల్లా సదుం మండలంలోని ఎర్రాతివారిపల్లిలోని తన స్వగృహానికి సమీపానే, శబరిమల తరహాలో అతిపెద్ది అయ్యప్పస్వామివారి ఆలయాన్ని నిర్మించారు. సాక్షాత్తు శబరిమల అయప్పస్వామి ఆలయమే తమకు దగ్గరగా రావడంతో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్,కర్నాటక,తమిళనాడు ప్రాంతాలకు చెందిన అయ్యప్పభక్తులు సదుంవద్దగల అయ్యప్పస్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని,దీక్ష విరమిస్తారు. శబరిమలకు చెందిన పూజారుల వంశస్తులే ఇక్కడి ఆలయంలో స్వామివారికి కైంకర్యాలు చేస్తారు. ఇలా ఏటా కఠిన నియమాలతో అయ్యప్పమాల ధరించే మంత్రి పెద్దిరెడ్డి వెంట ఏటా శబరిమలకు రాష్ట్ర నలుమూలల నుంచి కొన్ని వందల మంది అనుచరులు అయ్యప్పమాల ధరించి వెడుతారు. మంత్రి బాటలో అయ్యప్పమాల ధరిస్తూ, ఏటా శబరిమలకు వెళ్ళడం రాయలసీమలో ముఖ్యంగా చిత్తూరుజిల్లాలో పెద్దిరెడ్డి అనుచరులకు సర్వసాధారణం, అయితే, తండ్రి అయ్యప్పదీక్ష విరమించే సందర్భంగా ఏటా ఆయనతో పాటూ శబరిమలకు ఎంపి మిధున్‌రెడ్డి కొన్ని ఏళ్ళుగా పాటిస్తున్న సాంప్రదాయం. అయ్యప్పమాల ధరించకపోయినా, ఎంపి మిధున్‌రెడ్డి సివిల్‌స్వామిగా తండ్రి అడుగులో అడుగేస్తూ, ఆయన వెంట శబరిమల యాత్ర పూర్తి చేస్తారు. మంత్రి శబరిలమ యాత్ర సందర్భంగా చెంగనూరుకు వెళ్ళేందుకు కొన్ని వందల మంది ఆయన వెంట రావడం ఏటా సంప్రదాయం కావడంతో రెండుబోగీల రిజర్వేషన్ ఏర్పాటవుతుంది. చెంగనూరు నుంచి పంబమీదుగా ఆయన గురువారం శబరిమల చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.మంత్రి శనివారం జిల్లాకు చేరనున్నట్లు తెలిసింది.

# పుంగనూరు అల్లర్లు చంద్రబాబు కుట్ర: ముస్సిపల్ ఛైర్మన్ అలీంబాషా

**పుంగనూరు,ఆగస్టు 17 ప్రభాతవార్త :** ఈనెల 4న పుంగనూరులో చంద్రబాబు రోడ్‌షో సందర్భంగా జరిగిన అల్లర్లకుట్రలో ప్రధాన పాత్ర మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,తెదేపా ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డిలదేనని మున్సిపల్ ఛైర్మన్ అలీం బాషా ఆరోపించారు. గురవారం ఈమేరకు పట్టణంలో వైకాపా పార్టీనాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. చంద్రబాబు రోడ్‌షో సందర్భంగా అల్లర్లు,కాల్పులకు తెరలేపాలని,తద్వారా సానుభూతి పొందాలనే ప్లాన్ ముందస్తుగా వేసుకుని తీవ్రభయాందోళనలు సృష్టించి తెలుగుదేశం పార్టీ చర్యలకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. మంత్రిపెద్దిరెడ్డి ఎదుగుదల చూడలేక పోవడంతో పాటూ పుంగనూరు నుంచి సానుభూతి సాధించేందుకు పోలీసులు కాల్పులు జరిపేలా రెచ్చగొట్టాలని సార్ ప్రణాళిక సిద్ధం చేశారని,దీనిని చల్లాబాబు పాటించారన్నారు. ఇటువంటి దారుణసంఘటనలకు పాల్పడుతున్న తెలుగుదేశం నాయకులను బహిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు,కార్యకర్తలు ,కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర టువీలర్ దొంగల అరెస్ట్

**శాంతిపురం, ఆగస్టు 17 ప్రభాతవార్త:** ఆంధ్ర,కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో పలుచోట్ల ద్విచక్రవాహనాల చోరీకి పాల్పడిన ఇద్దరు అంతరాష్ట్ర దొంగలను అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి తెలిపారు. గురువారం రాళ్లబూదుగూరు పోలీస స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. రాళ్లబూదుగూరు బిసి కాలనీకి చెందిన చాంద్‌బాషా కుమారుడు ఫరూక్ (27), సుబ్రమణ్యం కుమారుడు ప్రకాష్ (26)లు గత కొంతకాలంగా రాళ్లబూదుగూరు, గుడుపల్లె, కర్ణాటక, తమిళనాడులోని పలు ప్రాంతాల్లో 26 ద్విచక్రవాహనాలను చోరీ చేశారన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ
No.PSOC-II/25/e-aution/1/2023-24 ట్రయల్ ఈ-వేలం ప్రకటన తేది: 16.08.2023
ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే అనే ప్రాతిపదికన ఉప్పల్ మరియు కరీంనగర్ నందు గల పనికి రాని మెటీరియల్ / టైర్లు / టైర్ మెటీరియల్ మొదలగు 56 లాట్ల ట్రయల్ ఈ-వేలం 30.08.2023న M/s NCDEX e Markets Ltd, Hyderabad వారిచే నిర్వహించబడును.
ఇతర వివరములకు www.neml.in (ఫోన్ నెం.8121156977 & 7569819838) మరియు TSRTC వెబ్‌సైట్ "https://tsrtc.telangana.gov.in" (Tenders) ను చూడగలరు.
సం/- చీఫ్ కంట్రోలర్ ఆఫ్ స్టోర్స్
DIPR.No.5438-PP/CL/Advt/1/2023-24, తేది: 17.08.2023

భారత ప్రభుత్వం
కమ్యూనికేషన్స్ మంత్రిత్వశాఖ
కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ వారి కార్యాలయము
ఆంధ్రప్రదేశ్ సర్కిల్, రెండవ ఫ్లోర్, మైక్రోవేవ్ బిల్డింగ్,
పి & టి గాంధీ కాలనీ, ఎం.జి.రోడ్, విజయవాడ-520010
టెలిఫోన్: 0866-2484047, టోల్ ఫ్రీ: 1800-425-4405, తేది: 31.07.2023
పత్రికా ప్రకటన
టెలికాంశాఖ, ఆంధ్రప్రదేశ్ సర్కిల్- '28వ త్రైమాసిక పింఛను అదాలత్'
ఆంధ్రప్రదేశ్ టెలికాంశాఖ యొక్క పింఛనుదారుల కొరకు '28వ త్రైమాసిక పింఛను అదాలత్' తేది: 13.09.2023 (బుధవారం) 11.00గం. నుండి 13.30గం. వరకు అంతర్జాల సామాజిక మాధ్యమము ద్వారా నిర్వహించబడును. కావున, టెలికాంశాఖ మరియు బి.ఎస్.ఎన్.ఎల్. పింఛనుదారులు తమ పింఛను మరియు తత్సంబంధిత సమస్యలను లిఖితపూర్వకంగా తేది: 25.08.2023 (శుక్రవారం)లోపు అకౌంట్స్ ఆఫీసర్ (పెన్షన్), ఆంధ్రప్రదేశ్ సర్కిల్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్, మైక్రోవేవ్ బిల్డింగ్, పి & టి గాంధీ కాలనీ, ఎం.జి.రోడ్, విజయవాడ- 520010కు లేదా ఈ-మెయిల్ ద్వారా ccavja.ap.dot@gov.in నకు పంపవలెను. గడువు తరువాత అందిన అర్జీలు పింఛను అదాలత్ ముందు ఉంచబడవు. కేవలం పింఛనుదారుల నుండి వచ్చే అర్జీలు మాత్రమే అదాలత్‌నకు స్వీకరించబడును.
పింఛనుదారులు తమ అర్జీలలో వారి పింఛను పేమెంట్ ఆర్డర్ నంబరు, పదవీ విరమణ తేదీ, యూనిట్ మరియు తమ మొబైల్ నంబరును విధిగా వ్రాయవలెను. అర్జీపై మరియు అర్జీ పంపు కవరు మీద '28వ త్రైమాసిక పింఛను అదాలత్' అని విధిగా వ్రాయవలెను.
సం/- జాయింట్ కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్
కంట్రోలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అకౌంట్స్ కార్యాలయం,
ఆంధ్రప్రదేశ్ సర్కిల్, విజయవాడ.
CBC 06255/12/0003/2324

18-8Pg4 :Layout 1 1/1/02 6:21 AM Page 1



వార్త

ఖర్చుపెట్టాక బాధపడే బదులు,
ఖర్చుపెట్టడానికి ముందు పడే బాధను
బడ్జెట్ అంటారు.

-వాల్

# పాలకుల ఫీట్లు.. ప్రజల పాట్లు

ప్రజలు తమకోసం తాము ఎన్నుకునేదే ప్రజాస్వామ్య ప్రభుత్వం. దాని లక్ష్యం ప్రజాసంక్షేమం. సంక్షేమం అంటే తిండి, గుడ్డ,గూడే కాదు వాటితోపాటు వైద్యం,విద్య, భద్రత తదితర అంశాలు ఎన్నోకలిసి ఉన్నాయి. ప్రజలందరికి జీవించే హక్కు ప్రసాదించింది మన రాజ్యాంగం. సాధ్యమైనంతవరకు ప్రజల కష్టనష్టాలకు గురికాకుండా రాజ్యాంగ పరిధిలో వ్యవహరిస్తూ సేవలు అందించాల్సిన గురుతర బాధ్యత ప్రజాపాలకులపై ఉంది. కానీ ఆ విధులు త్రికరణ శుద్ధిగా నిర్వహించడంలో పాలకులు ఏనాటి నుంచో విఫలమవుతున్నారు. ఈ పార్టీ, ఆపార్టీ అనికాదు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా తేడా పెద్దగా కన్పించడం లేదు. ప్రజాసమస్యలపై ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గొంతెత్తి కేకలు వేసి నిరసనలు,ఆందోళన కార్యక్రమాలతో రోడ్లెక్కిన నేతలే అధికారంలోకి రాగానే స్వరం మారుస్తున్నారు. సమాజమైనా, వ్యవస్థ అయినా దేశమైనా ప్రజారంజకంగా పురోగామించాలంటే సమర్థవంతమైన నాయకత్వం అవసరమనేది నిర్వివాదం. మరెన్ని వనరులున్నా, మరెంత సాంకేతికపరిజ్ఞానం అందుబాటులో ఉన్నా వాటిని ప్రజా అవసరాలకు త్రికరణశుద్ధిగా రాజకీయాలకు అతీతంగా తీర్చిదిద్దే సామర్థ్యం ఉన్న నాయకత్వం లభిస్తేనే అభ్యున్నతికి బాటలు పడతాయి. భారత్‌లో తిరుగులేని నాయకుడిగా ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించుకుంటారని ఊహించిన ఎన్డీయే ప్రభుత్వం ఎందుకోఏమో రానురాను అందుకు విరుద్ధంగా పయనిస్తున్నదేమోననిపిస్తున్నది. పెద్దనోట్ల దగ్గర నుంచి వ్యవసాయ చట్టాల వరకు తప్పటడుగులు పడుతున్నాయనే విమర్శలు కొట్టివేయలేం.అసలు పెద్దనోట్ల రద్దు ఏమేరకు ఎవరికి మేలు చేశాయేమోకానీ సన్నమధ్యతరగతి ప్రజలు ఆనాడుపడిన ఇబ్బందులు అన్నీఇన్నీకావు. నేటికీ ఆ ప్రభావం బ్యాంకులపై పడుతున్నది. పాలకులు ఏ పథకాలు, ఏసంస్కరణలు చేపట్టినా అవి ఏ మేరకు ఎంతమంది ప్రజలకు ఉపయోగపడతాయి? అమలులో ఉన్న సాధకబాధకాలు ముందుగా అధ్యయనం చేసి అడుగులు వేయాలి. కానీ అలాకాకుండా ఏసి రూమ్‌ల్లో కూర్చొని కొందరు ఆలోచనలకు అనుగుణంగా ముందువెనుక అంచనా వేయకుండా చేపడితే ఫలితాలు దారుణంగా ఉంటాయి. పెద్దనోట్ల విషయంలో కానీ, సాగునీటి చట్టం విషయంలో కూడా అవే పరిణామాలు చోటు చేసుకున్నాయి. గతంలో ఎన్నడూలేని విధంగా రైతులు ఆ చట్టాలకు వ్యతిరేకంగా ఏకంగా యేడాదికిపైగా సమ్మె చేశారు. చివరకు చట్టాలను ఉపసంహారించుకుంటే తప్ప సమ్మెను విరమించలేదు. ఇప్పుడు అదుపు లేకుండా పెరుగుతున్న ధరల ప్రభావంకూడా పాలక పెద్దలపై పడక తప్పదు. ముఖ్యంగా పెట్రోల్, డీజిల్ పెరుగుదల అన్ని రంగాలపై పడుతున్నది. ఇదేదో ఎసివాహనాల్లో తిరిగే వారికి సంబంధించింది అనుకుంటే పొరపాటు. అసలు వాస్తవంగా ఈ ధరలు ఎంత పెరిగినా, ఉన్న డబ్బును ఎలా ఖర్చుపెట్టుకోవాలనే తర్జనపడే నల్లధనస్వాములకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు. బీదాబిక్కి మధ్యతరగతి ప్రజలు ఇబ్బందిపడుతున్నారనేది పాలకులకు తెలియంది కాదు. చమురు ధరల పెంపు సామాన్యుడి ఆర్థిక పరిస్థితిపై దెబ్బకొడుతున్నది. ప్రజారవాణా సంస్థ పరిస్థితి మరింత దారుణంగా తయారయ్యే అవకాశాలు కన్పిస్తున్నాయి. రోడ్డు రవాణా సంస్థలను ప్రభుత్వాల్లో కలిపినా కావడి ఎన్నివంకలు తిరిగినా ఇంటికి చేరినట్లే ఈ నష్టాలన్నీ చివరకు ప్రజలు మోయాల్సివస్తుందనేది కాదనలేని వాస్తవం. ఇక డీజిల్, పెట్రోల్ పెంపు వ్యవసాయరంగంపై కూడా తీవ్రంగా చూపుతున్నది. ఒకపక్క వ్యవసాయాన్ని ప్రధానంగా కూలీల సమస్యను పరిష్కరించేందుకు యాంత్రీకరణకు ప్రోత్సాహమిస్తూ మరొకపక్క ఇంధనం పెంచడంతో ఆ ప్రభావం రైతులపై పడుతున్నది. గతంలో ట్రాక్టర్‌తో పొలం దున్నేందుకు గంటకు ఆరేడువందలు తీసుకుంటుండగా ఇప్పుడది పన్నెండు, పధ్నాలుగు వందలకు చేరుకున్నది. అయినా గిట్టుబాటు కావడం లేదని ట్రాక్టర్ల యజమానులు వాపోతున్నారు. అంత చెల్లించి సాగు చేస్తే పెట్టుబడి వస్తుందో లేదో అనిరైతులున్నారు. కూరగాయల రైతుల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. కూరగాయల ధరలుపెరగడానికి ఇది కూడా ఒక కారణం. ఇంకొకపక్క నిత్యావసర వస్తువుల ధరలు అందుకోలేనంతగా పెరిగి సామాన్యుడు విలవిల్లాడుతున్నాడు. పెట్రోల్, డీజిల్ ధరల పెంపు అన్నిరంగాల్లో ప్రభావం చూపుతూ బీదాబిక్కి జీవితాలనే కాదు సామాన్యుల జీవితాలను దుర్భరం చేస్తున్నాయి. ఇతర సమస్యల మాట ఎలావున్నా రోజురోజుకు పెరిగిపోతూ ప్రజాజీవితాన్ని నరకప్రాయంగా మారుస్తున్న నిత్యావసర వస్తువుల ధరలను అదుపుపెట్టే ఆలోచన కానీ,ప్రయత్నం కానీ జరగకపోవడం దురదృష్టకరం. ఒకపక్క నిరుపేదలకు కూడా గ్యాస్ అందించాలని ఎంతోకొంత సబ్సిడీ ఇస్తూ మధ్యతరగతి వారికి అందకుండా పెంచుకుంటూపోతున్నారు.1980లో గ్యాస్ ధర యాభైఆరు రూపాయలుంటే 1986 నాటికి ఆరేళ్లలో కేవలం ఆరురూపాయలు మాత్రమే పెరిగింది. ఆ తర్వాత పెంపునకు అదుపులేకుండాపోతున్నది. ప్రస్తుతం రూ.1150లకు దాటిపోయింది. ఇక కిరోసిన్ పరిస్థితి గురించి చెప్పాల్సిన పనిలేదు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు అందాల్సిన కిరోసిన్ ఎలా పెట్రోల్లోకి చేరుకుంటుందో తెలియందికాదు.కిరోసిన్ ధర కూడా సామాన్యులు అందుకోలేనంతగా పెంచేశారు. పప్పుబెల్లాలే కాదు ఉప్పు,మిరపకాయలు కూడా ఇప్పుడే భగ్గుమంటున్నాయి. పండుగ సీజన్ ఆరంభమైంది. ఇక ధరలు మరింత పెరిగే అవకాశాలున్నాయి. పాలకపెద్దలు ఆలోచించాలి. ఏ చట్టాలైనా, సంస్కరణలు అయినా ప్రజలకు ప్రయోజనం చేకూర్చేలా ఉండాలి.దాన్నే ప్రజాప్రభుత్వం అంటారు.

> మానవతలేని శాస్త్ర విజ్ఞానం, నియమనిష్టలు లేని రాజకీయం- ఇవి సామాజిక దురాచారాలు.



మహాత్మాగాంధీ

> మనిషి తన మాటల్ని దాచగలడే కానీ ముఖాన్ని అదుపులో ఉంచుకోలేడు.



చెస్టర్‌ఫీల్డ్

## ప్రజావాక్కు



### ఫెన్సింగ్ వేయాలి

తిరుమల నడక మార్గంలో భక్తులు పయనించాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని వెళ్లాల్సివస్తోంది. ఈ మధ్యచిరుతదాడిలోచిన్నారిప్రాణాలు కోల్పోవడంతో భక్తులుతీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. శ్రీవారి దర్శనం కోసం వెళ్లిన ఓ కుటుంబం బిడ్డనుకోల్పోవడం అత్యంత దారుణమైన విషయం. ఈ ప్రమాదాన్ని దృష్టిలో పెట్టుకొని భక్తుల భద్రత కోసం చేతి కర్రలను ఇవ్వాలని టిటిడీ నిర్ణయం తీసుకోవడం సరైనదికాదు.ఎందుకంటే వన్యప్రాణులపై కర్రలతో దాడి చేయడం నేరం అవుతుంది. మనిషికి ఒకకర్ర ఇస్తే పులి కనపడగానే దాన్ని ధైర్యంగా ఎదుర్కొనేవారెవరు? కర్రను చూసి పులి పారిపోదు. పులిని చూడగానే కర్రలు పట్టుకొన్న భక్తులు పారిపోతారు. భక్తులు భయాందోళనలు వీడి తిరుమల కొండ ఎక్కాలంటే నడకమార్గం ఇరువైపులా ఫెన్సింగ్ ఏర్పాటుచేయాలి. దాంతో భక్తులుకూడా దారికి అటుఇటు వెళ్లకుండా నడుస్తారు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### కాంట్రాక్టు ఉద్యోగులకు కానుక

స్వాతంత్ర్య దినోత్సవ వేళ ఎపిలోని కాంట్రాక్టు ఉద్యోగులకు ప్రభుత్వం చిరస్మరణీయమైన కానుకను ప్రకటించింది. 2014 జూన్ 2వ తేదీకి ముందు నియమితులై ఇప్పటి వరకు కొనసాగుతున్న కాంట్రాక్టు ఉద్యోగులందరి సర్వీసును రెగ్యులర్ చేయాలని నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రభుత్వ జూనియర్,డిగ్రీ, పాలిటెక్నిక్ కాలేజీల్లో పనిచేస్తున్న వేలమంది సర్వీసు రెగ్యులర్ కానుంది. ఈ తాజా నిర్ణయం కాంట్రాక్టు ఉద్యోగుల కుటుంబాలలో వెలుగులు నింపనుంది. కాంట్రాక్టు ఉద్యోగులందరు తమ సర్వీసును రెగ్యులర్ చేయాలని అనేక ఏళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యమంత్రి తాజా నిర్ణయంతో కాంట్రాక్టు ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

-చల్లాచంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### బస్టాప్‌లను ఏర్పాటు చేయాలి

గ్రామాల చివరన ఏకాంతంగా మోడల్ స్కూల్ నిర్మాణాలు చేపట్టడం జరిగింది. ప్రతి మోడల్ స్కూల్ వద్ద విద్యార్థులు ఉపాధ్యాయులు మోడల్ స్కూల్ వద్దకు రోజు వచ్చిపోయే విధంగా ప్రతి మోడల్ స్కూల్ వద్ద బస్‌స్టాప్ ఏర్పాటు చేయాలి. దీనికోసం ఆర్టీసీ, గ్రామపంచాయతీ, మోడల్ స్కూల్ శాఖలు సంయుక్తంగా కృషి చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### 'ధరా భార'తం

రోజూ పెరుగుతున్న నిత్యావసరాల ధరలు సగటు భారతీయుడిని పీల్చిపిప్పి చేస్తున్నాయి. ఆదాయం అలాగే ఉండి, వ్యయం రెట్టింపు అవుతూ ఆర్థిక స్థితిని తలకిందులు చేస్తున్నాయి. ప్రస్తుతం రిటైల్ ద్రవ్యోల్బణం ఏడు శాతాన్ని దాటి పైపైకిపోతుంది.అది నాలుగుశాతంగా ఉండడం ఆర్థికస్థితికి ఆరోగ్యకరం. ముఖ్యంగా పాలు,పప్పులు,ఆహార వస్తువుల ధరలు పెరుగుతూపోవడం ఆందోళనకరం. తిండికోసం వెచ్చించడం పెరగడంవల్ల తక్కువ ఆహారం తీసుకోవడం,దాని వల్ల పోషకాహార లోపం మెల్లగా తలెత్తుతుంది.ఇప్పటికే మానవ అభివృద్ధి సూచీలో భారత్ పరిస్థితిమెరుగ్గా లేదు.మరింతగా దిగజారిపోతుంది. బ్యాంకుల్లో కరెన్సీ లభ్యత, వడ్డీ రేట్లు తగ్గించడం, పెంచడం తరహా ఆర్థిక చర్యల్ని మించి ప్రభుత్వం చేయాల్సిన సమగ్ర కార్యాచరణ చాలానే ఉంది. రానున్న ఖరీఫ్‌లో కూడా పంటలు బాగా వస్తాయన్న ఆశలేదు. వర్షపాతం తక్కువ. ఉష్ణోగ్రతలు ఎక్కువ.దేశానికి అవసరమైన పంటలదిగుబడి,వైవిధ్యంపై దృష్టి పెట్టాలి. సాగుబడికి ఆర్థిక, వైజ్ఞానిక తోడ్పాటు అందించాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### అభివృద్ధికి బాటలు వేయండి

గత మూడున్నర దశాబ్దాలుగా ఏ పాలకుల, ప్రతిపక్షాల నోట విన్నా అభివృద్ధి మాటనే ఊదరగొడుతూ వచ్చారు. నోరు తెరిస్తే అభివృద్ధి పాటనే. ఇప్పుడర్థమయింది ఏమంటే అభివృద్ధి అంటే రాజకీయ వ్యాపారం, విద్యావ్యాపారం, వైద్యవ్యాపారం, సేద్యవ్యాపారం, రవాణా వ్యాపారం, భక్తివ్యాపారం, మంచినీళ్ల వ్యాపారం ఇలా చెప్పుకుంటూపోతే సర్వం వ్యాపారమే. మనిషి పుట్టుక నుండి చావు దాకా అన్నీ వ్యాపారమే. ఇదేనా అభివృద్ధి అని ఊసరవెల్లులు ముక్కుమీద వేలేసుకుంటున్నవి.

-గడీల సుధాకర్ రెడ్డి, హైదరాబాద్

### అడ్డాకూలీలను ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్రంలోని పలు ముఖ్యనగరాల చౌరస్తాలలో అడ్డా కూలీల సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని కూలీలు కోరుతున్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవం రోజు మాత్రమే కార్మికుల గురించి వారి హక్కుల గురించి మాట్లాడి మిగతా రోజుల్లోవారి సమస్యలను విస్మరించడం జరుగుతుంది. కేంద్రంలోనూ,రాష్ట్రంలోనూ కార్మికశాఖ మంత్రులు, అధికారులు కార్యాలయాల్లో కార్మికుల కోసం కొన్నిసంక్షేమ పథకాలను ప్రారంభించి అమలు చేయడం జరుగుతుంది. నిరక్షరాస్యులైన కార్మికులకు చట్టాల గురించి అవగాహన లేదు.

-ఈదునూరి మహేష్, వరంగల్ జిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైతును ఆదుకోకపోతే ఆహార సంక్షోభం తప్పదు!

**వ్యవసాయరంగం దివాలా తీస్తూ సంక్షోభంలో కూరుకుపోతున్న స్థితిలో అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటురాష్ట్ర ప్రభుత్వం కానీ వ్యవసాయ రంగాన్ని రైతులను ఆదుకోవడానికి పూనుకోవడం లేదు. కనీసం ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా జరిగిన నష్టాన్ని కూడా ప్రభుత్వాలవైపు నుంచి భర్తీచేసే స్థితి లేకపోవడంతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడుతున్నారు. సమగ్ర పంటల బీమాపథకాన్ని ప్రవేశపెట్టి నష్ట పోయిన ప్రతి రైతుకు తగిన పరిహారం అందించే బాధ్యత ప్రభు త్వాలదే. రైతులను కాపాడుకోలేకపోతే సమీప భవిష్యత్తులోనే వ్యవసాయం కనుమరుగై తిండి గింజల కొరతను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే అనేక దేశాలలో ఎదురవుతున్న ఆహార సంక్షోభం మనదేశానికి కూడా ఎదురుకాక తప్పదు.**

**గౌని ఐలయ్య**

జులై మాసంలో వచ్చిన భారీ వర్షాలు, వరదల వలన రాష్ట్రం అతలాకుతలమైంది. పట్టణాలు, పల్లెలు జలమయమయ్యాయి. వరంగల్ కార్పొరేషన్ పరిధిలో 85 కాలనీలు నీట మునగడమే కాక వరంగల్ హన్మకొండ లాంటి పట్టణాలు కూడా జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రాష్ట్రంలో ఈ వరదల వలన 21 మంది మరణించారని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించినప్పటికీ వాస్తవ మృతుల సంఖ్య అంతకంటే ఎక్కువగానే ఉంటుంది. పశువుల వందల సంఖ్యలో మృతిచెందాయి. కోళ్ల పెంపకం దారులు, మత్స్య పెంపకం దారులు తీవ్రంగా నష్టపోయారు. రహదారులు, విద్యుత్ వ్యవస్థ దెబ్బతినడంతోపాటు చెరువులు, కుంటలు తెగిపోయాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన ఈ వర్షాల వలన రోజుల తరబడి పంటచేలన్నీ నీట మునిగి పోయి వేసిన పైర్లన్నీ కుళ్లిపోయాయి. కొబ్బరి, అరటి, మామిడి, జామ తదితర పండ్ల తోటలు వరి, పత్తి, అపరాల పంటలు, పప్పు దినుసులు పంటలన్నీ ఈ వరదలకు పనికిరాకుండాపోయాయి. వరద ఉధృతికి లక్షలాది ఎకరాల పంట భూములు కోతకు గురయ్యాయి. పంట భూముల్లో ఇసుక, రాళ్లు, బురద మేటలు వేసి సేద్యానికి పనికిరాకుండా పోయాయి. ఒక్క భూపాలపల్లి, ములుగు జిల్లాలోనే 55వేల ఎకరాలు సేద్యానికి పనికిరాని బీడు భూములుగా మారాయంటే రాష్ట్రంలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.రాష్ట్రంలో రికార్డుస్థాయిలో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల వలన వాగులు, వంకలు అన్ని ఉప్పొంగి వరదలు ముంచెత్తడంతో జరిగిన తీవ్ర నష్టంపై ప్రభుత్వం నుండి ఇంతవరకు ఎలాంటి సహాయ ప్రకటనలు రాలేదు. పంట నష్టం అంచనాలకు సంబంధించి నిర్దిష్ట పరిశీలన కూడా జరగలేదు. ఈ వరదల వలన ఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందనే పైపై అంచనాలు తప్ప పంట నష్టానికి సంబంధించిన వాస్తవ అంచనాలను నేటికీ తయారు చేయలేదు. 15 లక్షల ఎకరాలకుపైగా పంట నష్టం జరిగిందని, భూములు కోతకు గురయ్యాయని లక్షలాది ఎకరాల పంట భూములు పడావుగా మారాయని రైతు సంఘాలు, పత్రికలు ఘోషిస్తున్నా అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు మొత్తుకొంటున్నా రాష్ట్ర ప్రభుత్వం వైపు నుండి ఎలాంటి స్పందన రాకపోవడం గర్హనీయం.ఈ సంవత్సరం మార్చి ఏప్రిల్ నెలల్లో కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వలన కూడా రాష్ట్ర రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. అప్పుడు ముఖ్యమంత్రి గారు నష్టపోయిన ప్రాంతాల్లో పర్యటించి తక్షణసాయంగా ఎకరానికి పదివేల రూపాయల పరిహారాన్ని ప్రకటించారు. మొదటఐదు లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అంచనా వేసినా చివరకు 1,51,000 ఎకరాల్లోనే పంట నష్టం జరిగినట్లు ప్రకటించి 151 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకున్నారు. ప్రకటించిన అరకొర నష్టపరిహారం కూడా ఇంకా పూర్తిస్థాయిలో రైతాంగానికి అందలేదు. దీని నుండి రైతాంగం బయటపడకముందే మళ్లీ జులైలో విరుచుకుపడిన వర్షబీభత్సం రైతాంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసింది. ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా పంటలు నష్టపోయిన రైతాంగాన్ని బీమా పథకాలు, సహాయక చర్యలద్వారా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంటుంది. 2016 నుండి ప్రధానమమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తుంది. 2020 నుండి దీన్ని స్వచ్ఛందంగా అమలు



చేసే విషయాన్ని కేంద్రం రాష్ట్రాలకు వదిలేసింది. పిఎం ఎఫ్బివై పథకం ఇన్సూరెన్స్ కంపెనీలకు తప్ప రైతులకు ఉపయోగపడటం లేదని, రాష్ట్రంలో ఈ పథకాన్ని అమలు చేయబోమని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.ఆంధ్రప్రదేశ్, బీహార్, గుజరాత్, జార్ఖండ్ తదితర రాష్ట్రాలు పిఎంఎఫ్‌బివై పథకాన్ని అమలు చేయకుండా తమ రాష్ట్రాల్లో సొంత పథకాలను ప్రారంభించి అమలు చేస్తున్నాయి. కానీ తెలంగాణ ప్రభుత్వం అటు కేంద్రప్రభుత్వం పిఎంఎఫ్‌బివై పథకాన్ని అమలు చేయకుండా ఇటు సొంత బీమా పథకాన్ని తీసుకురాకుండా రైతాంగాన్ని గాలికి వదిలేసింది. ఫలితంగా రాష్ట్రంలో ఎలాంటి బీమా పథకాలు అమలు కావడం లేదు. గత మార్చి, ఏప్రిల్ వరదల సందర్భంగా ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని దోషిగా నిలబెట్టే విధంగా జరిగిన చర్చను చల్లబర్చడానికి ఎకరానికి పదివేల నష్టపరిహారాన్ని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇప్పుడు వరదల వలన అంతకంటే అనేక రెట్లు నష్టం జరిగినా కనీస నష్టపరిహారం ప్రకటన కూడా రాష్ట్ర ప్రభుత్వం చేయలేదు. వరద ప్రాంతాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు పర్యటనలు చేస్తూ ప్రచార పటాటోపాన్ని ప్రదర్శించడం తప్ప ఎలాంటి సహాయక చర్యలు చేపట్టిందిలేదు. ప్రకృతి విపత్తుల కారణంగా పంటల నష్టం జరిగినప్పుడు ఆ నష్టాన్ని అంచనా వేయడానికి అసంబద్ధమైన విధానాలను రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. పంట నష్టం 33 శాతం కంటే తక్కువ ఉంటే ఆ నష్టాన్ని వ్యవసాయశాఖ అసలు పరిగణనలోకి తీసుకోదు. వారికి ఎలాంటి సాయం కానీ, బీమా కాని వర్తించదు. 33 శాతం నుండి యాభై శాతం వరకు పంట నష్టం జరిగితే ఒక కేటగిరిగా, 50 శాతం కంటే ఎక్కువ నష్టం జరిగితే మరొక కేటగిరిగా పరిగణించి పరిహారాన్ని లెక్క కడతారు. 2015లో విడుదల చేసిన జీవో ప్రకారం ఈ లెక్కలనే నేటికీ అమలు చేస్తున్నారు. గడచిన ఎనిమిదేళ్ల కాలంలో వ్యవసాయ పెట్టుబడులు 100 శాతానికి పైగా పెరిగాయి. రైతుకు కౌలుతో కలుపుకుంటే ఎకరానికి సరాసరి గరిష్ట పెట్టుబడి 75వేల రూపాయల వరకు అవుతుంది. ప్రభుత్వం ఇచ్చే నష్టపరిహారం ఎకరానికి ఐదున్నర వేలకు మించి లేదంటే ఇది ఎంత అసంబద్ధంగా ఉందోఅర్థం చేసుకోవచ్చు. నీటిపారుదల సౌకర్యం ఉన్న వరి, మొక్కజొన్న, సజ్జలు, రాగులు, వేరుశనగ, పొద్దుతిరుగుడు, సోయాబీన్, ఆముదాలు, నువ్వులు, కందులు, మినుములు, పెసలు, శనగలు, పత్తి,చెరుకు పంటలకు నష్టపరిహారం హెక్టారుకు 13,500, పండ్ల తోటలకు హెక్టారుకు 18వేలు ఇవ్వాలని 2015 నాటి జీవోలో పేర్కొన్నారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలను, వ్యవసాయ పెట్టుబడులను పరిగణనలోకి తీసుకొని ఈ పరిహారాన్ని గరిష్టస్థాయికి పెంచాల్సిన అవసరం ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా ఆ జీవోనే నేటికీ అమలు చేస్తున్నారు.ప్రకృతి విపత్తులతో రైతాంగంకునారిల్లుతున్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. పైగా వ్యవసాయాన్ని పండుగలా మార్చామని రాష్ట్ర ప్రభుత్వం చెరువులపై పదేళ్ల పండుగలు నిర్వహిస్తున్నది. రైతుబంధే అన్నింటికి మందని,దేశంలో రైతాంగాన్ని ఆదుకుంటున్నామని ప్రభుత్వం భావిస్తున్నది. గత రెండు సంవత్సరాలుగా నల్లతామర వైరస్‌సోకి మిర్చి పంట దారుణంగా దెబ్బతిని పదుల సంఖ్యలో మిర్చి రైతులు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం స్పందించిన పాపానపోలేదు. ఒకవైపు వ్యవసాయరంగం దివాలా తీస్తూ సంక్షోభంలో కూరుకుపోతున్న స్థితిలో అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటురాష్ట్ర ప్రభుత్వం కానీ వ్యవసాయ రంగాన్ని రైతులను ఆదుకోవడానికి పూనుకోవడం లేదు. కనీసం ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా జరిగిన నష్టాన్ని కూడా ప్రభుత్వాలవైపు నుంచి భర్తీచేసే స్థితి లేకపోవడంతో రైతాంగం దిక్కుతోచని స్థితిలో పడుతున్నారు. సమగ్ర పంటల బీమాపథకాన్ని ప్రవేశపెట్టి నష్ట పోయిన ప్రతి రైతుకు తగిన పరిహారం అందించే బాధ్యత ప్రభుత్వాలదే. రైతులను కాపాడుకోలేక పోతే సమీప భవిష్యత్తులోనే వ్యవసాయం కనుమరుగై తిండి గింజల కొరతను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే అనేక దేశాలలో ఎదురవుతున్న ఆహార సంక్షోభం మనదేశానికి కూడా ఎదురుకాక తప్పదు. ●

# మడ అడవుల విధ్వంసం ఆగాలి!

**పిట్టల రవిబాబు**

మడ అడవులలో ఉప్పు నీటిని తట్టుకునే వృక్షాలు ఉంటాయి. ఇలాంటి వృక్షాల సమూహాలనే మడ అడవులు అంటారు. ఇవి ఉష్ణమండల ప్రాంతాల్లో, సాగర సంగమ (నదీముఖ తలాల్లో) ప్రాంతాల్లో కనిపిస్తాయి. సుమారు 80రకాల వృక్షజాతులను మడ వృక్షాలుగా గుర్తించారు. ప్రపంచ వ్యాప్తంగా మడ అడవులు 18మిలియన్ హెక్టార్ల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్నాయి. వీటిలో ఎక్కువ భాగం ఇండోనేషియా, బ్రెజిల్, ఇండియా, బంగ్లాదేశ్‌లలో ఉన్నాయి. నదీజలాలు సముద్రంలో కలిసే చోట చిత్తడి నేలలో మడ అడవులు పెరుగుతాయి. తీర ప్రాంతానికి సహజసిద్ధ రక్షణ గోడగా ఇవి ఉంటాయి. మడ అడవులు అనేవి ఉష్ణ, సమశీతోష్ణ మండల తీర ప్రాంతాలలో ఉప్పునీటిలో పెరిగే చెట్లు, పొదల సముదాయం. ముఖ్యంగా 25 డిగ్రీల ఉత్తర 25 డిగ్రీల దక్షిణ అక్షాంశాల మధ్య ఉంటాయి. ఈ చెట్లు, పొదలు, ఉప్పునీటిలోనూ, సముద్రపు నీటిలోనూ, సముద్రపునీటి కంటే ఎన్నోరెట్లు ఉప్పుగా ఉండే నీటిలో కూడా పెరుగుతాయి. ఈ అడవులు ఎన్నో జీవరాసులకు జీవనాధారం. ఇవి సముద్ర తీర ప్రాంతాలకు రక్షణ కవచంగా నిలుస్తున్నాయి. ఈ అడవులు వరదల నుంచితుఫాను దాడి నుంచి ఆ ప్రాంతాన్ని నేల కోతకు గురికాకుండా కాపాడుతాయి. ఈ మడ ఆవాసాలలో మంచి జీవ వైవిధ్యం ఉన్న ఆహారపు గొలుసు కనిపిస్తోంది. ఒకదానిపై ఒకటి ఆధారపడిన ప్రే అండ్ ప్రిడేటర్ షిప్ బ్యాలెన్స్ చాలా చక్కగా కనిపిస్తుంది. ఈ మడ అడవుల్లో చాలా రకాలైన వృక్షజాతులు, జంతుజాతులు ఉన్నాయి. కోరంగి అభయారణ్యంలో 24 కుటుంబాలకు చెందిన 35 జాతుల మొక్కలు ఉన్నాయి. ఈ వృక్షజాతులతో పాటు చిల్లంగి, కళ్లతీగ, పెసంగి, దబ్బగడ్డ వంటి మూలికలు పెరుగుతున్నాయి. ఈ మొక్కల్లో చాలా వాటికి ఔషధ గుణాలున్నట్లు పరిశోధనల్లో వెల్లడయింది. గుగ్గిలంను ఆస్తమా, డయాబెటీస్ చికిత్సకు, తెల్లమడ నొప్పుల నివారణకు ఉపయోగపడతాయి. మడ అడవుల్లో నీటి కుక్కలు (స్మూత్ ఇండియన్ ఆటర్స్) మొసళ్లు, ఫిషిర్‌క్యాట్స్, తాబేళ్లు, నత్తలు, పీతలు, మొప్పలు, మొలస్కాలు, ఆల్చిప్పలు, మడపాములు, కప్పజాతులు వంటి జీవులు చాలా ఉన్నాయి. రకరకాల పక్షులు కూడా ఈ అభయారణ్యాలను సందర్శిస్తుంటాయి. కోరంగి అభయారణ్యంలో సుమారు 120జాతుల పక్షులు, యేటా విడిది చేస్తుంటాయి. ప్రయోజనాలు కలిగిస్తున్న మడ అడవులు యేటా అభివృద్ధి పేరుతో విధ్వంసానికి గురవుతున్నాయి. కోస్తాతీరంవెంబడి జనాభా పెరుగుదల, రొయ్యల చేపల సాగుకోసం వీటిని కొట్టేసి మడలుగా కడుతున్నారు. పామ్ ఆయిల్ చెట్ల పెంపకం వంటి కారణాల వల్ల మడ అడవులను నరికి వేయడం జరుగుతుంది. ఐక్యరాజ్యసమితి సర్వే ప్రకారం ఆగ్నేయాసియా, లాటిన్ అమెరికాలలో కేవలం రొయ్యల సాగుకోసం మడ అడవుల నరికివేతకు కారణమవుతున్నాయి.కలప సామాగ్రి కోసం, వాణిజ్యంగా అమ్మేసేందుకు నరుకుతున్నారు. నాటుసారా తయారీ దారులు వీటిని విచ్చలవిడిగా కాల్చేసి వారి స్థావరాలను ఏర్పాటు చేసుకుంటున్నారు. మడ అడవులు దాదాపు 20 బిలియన్ టన్నుల కార్బన్‌ను తమలో ఇముడ్చుకున్నందుకు ఈ అడవుల నరికివేత వల్ల వాటిలోని కార్బన్ పర్యావరణంలోకి ప్రవేశిస్తుంది. గ్లోబల్ వార్మింగ్ సమస్య మరింత తీవ్రతరం అవుతుంది. కాబట్టి మడ అడవులను సంరక్షించుకోవడం మన తక్షణ కర్తవ్యం. ●

# జ్ఞాన విస్తృతితోనే గద్దర్‌కు నిజమైన నివాళి!



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

ఒక దశలో గద్దర్ (గుమ్మడి విఠల్)ను ప్రజాయుద్ధ నౌకగా అభివర్ణించారు. ఇప్పుడు ఆ యుద్ధం ఆగిపోయింది. జీవితంలో ఆయన అలసిపోయి శాశ్వతంగా కన్నుమూశారు. ప్రజల గుండె చప్పుడు తన పాట అంటూ వేదికలపై ఆయన 'రణభేరి' మోగించారు. ఇప్పుడు ఆ పాట 'గుండె' ఆగిపోయింది. శృతిలయలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. ఆ హాస్యపుగుళికలు చెణకులు కరిగిపోయాయి. తన పాటకు అనువుగా ఆ గజ్జెల సవ్వడి, నృత్యకదలికలు కాలగర్భంలో కలిసిపోయాయి. ఆయనపట్ల ఎవరికెన్ని ఆక్షేపణలున్నా తెలంగాణనుంచి వచ్చిన ఆణిముత్యం లాంటి వాగ్గేయకారుడు అస్తమించడం ఆయన అభిమానులకు తీరనిలోటు అని చెప్పకతప్పదు. గుమ్మడి విఠల్ ప్రజాసాహిత్యం, కళారంగాల మాధ్యమం ద్వారా ప్రజారాజకీయా ల్లోకి వచ్చారు. కళ సాహిత్యానికి దూరమైమాత్రం కాదు. పేద ప్రజల దారిద్ర్యం, అజ్ఞానం, వనరుల లేమితోవారు ఎదుర్కొం టున్న తీవ్ర అణచివేత, దోపిడీ, దౌర్జన్యాల నుంచి 'విముక్తి' కల్పించాలన్న సత్సంకల్పంతో బలమైన కాంక్షతో అడుగిడారు. ఆ క్రమంలో అన్నీ వదులుకున్నారు. 1970 దశకం తొలినాళ్ల సాహి త్య-సాంస్కృతిక సందడి ఓ సంగ్రామాన్ని తలపించింది. ప్రత్యేక తెలంగాణ తొలిదశ ఉద్యమం అప్పుడప్పుడే ముగిసినా దాని ప్రభావం మాత్రం బలంగా ఉండటం విశేషం.ఆకాంక్షలు సజీవంగా పచ్చగా ఉండటంతో నవతరం ఉద్యమ వ్యాప్తికది ఎంతో తోడ్ప డింది. గద్దర్ రాజకీయ గురువు, ఆనాటి నక్సలైట్ నాయకుడు కొండపల్లి సీతారామయ్య (కె.ఎస్) వీరిద్దరి ముఖకవలికలు ఒకే తీరుగా ఉండటం యాదృచ్ఛికం. ముఖ్యంగా బాల్యంలో అదేదో వ్యాధి నివారణ కోసం పెద్దలు వారి నుదుటి మీద కాల్చిన గుర్తు లు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. గుండ్రని ముఖం, ఒత్తయిన జుత్తు, భారీఖాయం ఇలా వారిద్దరి మధ్య సామ్యాలు కొట్టొచ్చినట్లు కని పిస్తాయి. బహుశ ఆ కారణంగానేమో వారి మధ్య బంధం బలప డింది. వారు పరస్పర పూరకాలుగా పనిచేశారు, కనిపించారు. అలా ఆ జోడీ 'సూపర్ హిట్' అయింది. తొలిదశలో కేవలం పిడికెడు మందిగల రాజకీయ గ్రూపు పార్టీ జననాట్యమండలి (జె. ఎన్.ఎం) ఆవిర్భావంతో, ప్రజాకళల పునరుత్థానం, ప్రజాసాహిత్య సృజన జరగడంతో ఉవ్వెత్తున ఎగిసింది, ఎదిగింది. అప్పటి విప్లవ వీచికలన్నీ కలిసి ప్రభంజనమయ్యాయి. ఆ హోరు-జోరు జనాలను చుట్టేసింది. చివరకు జెఎన్ఎం జనం గుండె చప్పుడయింది. ఆనాడు తెలంగాణ గ్రామాల్లో పల్లెల్లో దొరల భూస్వాముల పెత్తనం, దౌర్జన్యం, దోపిడీ మిగితా ప్రాంతాల కన్నా కొంచెం ఎక్కువగా ఉండేది. ఆ అమానవీయ పరిస్థితులు నూతన సాంస్కృతిక, సాహిత్య, రాజకీయ ఉద్యమానికి గద్దర్ పాటకు మందుగుండులా పనిచేశాయి. భావాలకు భాస్వరం అం దించాయి. ప్రజారాజకీయాల్లో ఆనాటి స్తబ్దత సైతం బాగా కలి సొచ్చింది. ఆ



గద్దర్

వెలితిని, లోటును భర్తీ చేసేందుకు తొలిపొద్దులా పొడుచుకొచ్చి పరచుకోవడం జరిగింది. అలా ఊరు-వాడ ఏకమైంది. పాలేర్లు/ జీతగాళ్లను, రైతుకూలీలను, వ్యవసాయ మహిళా కూలీలను ఆట-పాట-మాట కదిలించింది.అప్పటికి రెండు తరాల క్రితం తెలంగాణ రైతాంగ ఉద్యమంలో 'బందగీ'తదితరులు చేసిన గొప్ప త్యాగాలనుస్మరించుకుంటూ, స్ఫూర్తిపొందుతూ సమకాలీన పరిస్థితుల నేపథ్యంలో వారి ఆశయాలను సాధించాలన్న సంకల్పంతో సాహిత్య-సాంస్కృతిక పందిరి నిర్మాణం గొప్పగా జరిగింది. అదే సమయంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవమైన 'మేడే'ను జంటనగరాలు హైదరాబాద్, సికింద్రాబాద్‌లోని బస్తీల్లోకి తీసుకెళ్లడం, వారి జీవన స్థితిగతులను పాట-నృత్యరూపం మిచ్చి మేల్కొల్పడం, ఉత్తేజకర వీధి ప్రదర్శనలిచ్చి సమీకరించి కొత్త ఉషోదయానికి స్వాగతం పలికారు. ఈ సందర్భంలో కవి చెరబండరాజు, పాటలు, గానం సైతం ప్రజల్ని విశేషంగా కదిలించాయి. ఒక పాటలో ఆయన 'వానొస్తే కప్పలు, పాములు, మా పక్కలోనాయే' అన్న భావ వ్యక్తీకరణ ఆనాటి పేదల బతుకులకు అద్దంపట్టింది. ఇలా సమస్త పార్శ్వాలను స్పృశిస్తూ సాంస్కృతికోద్యమ పాటలు మిణుగుపురుగుల్లా తెలంగాణ బొగ్గుగనుల దారిపట్టాయి. అక్కడి కార్మికుల్ని చైతన్యపరిచి విప్లవీకరించాయి. గనులకు ఆనుకుని ఉన్న అడవులవైపు 'చూపు' నిలిపే క్రమంలో కొందరు కార్యకర్తలు అమరులయ్యారు. వారిపై గద్దర్ రాసిన, పాడిన అమరత్వపు పాటల్లో (ఎలజాల్లో) ఆర్ద్రత-అనుబంధం, కార్యాకారణ సంబంధం చిక్కగా చోటు చేసుకుంది. ఆ ఆపాటలు విన్నవారెవరూ నిలకడగా ఉండలేకపోయారు. బలమైన పాటలు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని విద్యార్థి, ఉపాధ్యాయ, మేధావి, న్యాయవాద తదితర వర్గాలను అయస్కాంతంలా ఆకర్షించాయి. తూర్పునుంచి వీచేగాలి లాంటి గద్దర్ పాటను అందరు చెవియొగ్గి విన్నారు. ఆ పాటల్లోని తర్కం, తాత్వికత, హేతుబద్ధత, జనపద సహజత్వం, చిక్కదనం చైతన్యవంతమైన ప్రతి గుండెను తాకింది. అది లగాయతు అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అల్లకల్లోలమైంది. గద్దర్ సమకాలీన కవులు, వంగపండు, గూడ అంజయ్యలు రాసిన పాటలు సైతం ఫిరంగి గుళ్లల్లా పేలాయి. ఈ 'కవిత్రయం' పాటలు మూడు పాయల విప్లవ సాహిత్య జడలా పాటల జడలా వెల్లివిరిశాయి. పురివిప్పి ఆడిన నెమలిని తలపించాయి. అద్భుత ప్రజాసాహిత్యానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచాయి. నిజంగా అదో అద్భుత సందర్భం, సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ సన్నివేశం. ఇంతటి అద్భుత అసామాన్య, అపూర్వ వాగ్గేయకారునిగా, పాటల గనిగా నిలిచిన గద్దర్‌లోని నిలకడ లేనితనం ఆయనను అభాసుపాల్జేసింది. అన్యభావనలు పురివిప్పడానికి దోహదపడింది. ఆయన సమగ్రతకు గండిపడింది. దాంతో ఆయనలో ఉద్యమ గాఢత, తీవ్రత పలచబడింది. మసకబారింది. ద్వంద్వ ప్రమాణాలు పాటించడంతో ఆయనపై అనేక ప్రశ్నార్థకాలునిలిచాయి. 1975 సంవత్సరంలో ఎమర్జెన్సీ విధింపు ఉద్యమానికి పెద్ద కుదుపుగా మారింది. దాంతో గద్దర్ పూర్వపు విఠల్‌గా మారాడు. ఆనాడు ప్రభుత్వం కల్పించిన రిజర్వేషన్లు, ఇతర వెసులుబాట్లను వినియోగించుకుని ఆయన బ్యాంకు ఉద్యోగంలో చేరాడు. ఉద్యమంలో ఆయన పాత్రకు విరామం దొరికింది. సహజంగానే ఆయనలో అన్యధోరణులు పెరిగాయి. బలపడ్డాయి. నిలకడలేనితనం, చెంచల స్వభావం తన కుటుంబానికి పెద్ద పీట వేసేలా చేశాయి. అది కాస్త పరాకాష్ఠకు చేరి తాను నివసిస్తున్న వెంకటాపురం ప్రాంతంలోనే సువిశాలమైన స్థలంలో మహాబోధి పాఠశాలకు ప్రణాళిక రచించి అమలుపరిచాడు. 21వ శతాబ్దపు నాల్గవ పారిశ్రామిక విప్లవం పరిఢవిల్లుతున్న నేటి సందర్భంలో జ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానం ముఖ్యం. కీలకం. దాన్ని ప్రజల దగ్గరకు తీసుకెళ్లడం వారు దాన్ని అందుకునేలా చూడ్డం అత్యంత అవసరం. గతశతాబ్దం ప్రారంభంలోనే మహాకవి గురజాడ అప్పారావు అన్న మాటలు విలువైనవి, మరువలేనివి. మంచి అన్నది మాల అయితే మాల నేనగుదును అని ఆయన అన్నారు. అంతేగాక జ్ఞానమొక్కటే నిలిచి వెలుగును అని చాటి చెప్పారు. వాస్తవానికి నేడు సంపద సృష్టి కేవలం శ్రమవల్లనే జరగడం లేదు. జ్ఞానంతో అపార సంపద సృష్టి జరుగుతోంది. ఆ సంపద ప్రజలకు చేరాలంటే వారు జ్ఞానసంపన్నులు కావాలికదా? ఇప్పుడు గద్దర్ అభిమానులు ఈ విషయాన్ని గమనించి సమకాలీన జ్ఞానాన్ని బలంగా ప్రజల దగ్గరకు తీసుకెళ్లే ప్రయత్నం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అర్పించినట్టవుతుంది. ●

# తీర రక్షణకు ఐఎన్ఎస్ వింధ్యగిరి ప్రారంభించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

**కోల్‌కతా, ఆగస్టు 17:** భారత నౌకాదళంలో సేవలందించనున్న సరికొత్త యుద్ధనౌక ఐఎన్ఎస్ వింధ్యగిరిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారు. పశ్చిమబెంగాల్ పర్యటనలో భాగంగా రాష్ట్రపతి కోల్‌కతాలోని హుగ్లీ నది ఒడ్డునున్న గార్డెన్ రీచ్ షిప్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్స్ లిమిటెడ్‌ను సందర్శించారు.



ఈ సందర్భంగా అధునాతన స్టెల్త్ యుద్ధనౌకను నౌకాదళంలోకి ప్రవేశపెట్టారు. వింధ్యగిరి కర్ణాటక రాష్ట్రంలోని ఓ పర్వత శ్రేణి పేరు. ప్రాజెక్ట్ 17ఎలో భాగంగా రూపొందించిన ఆరో యుద్ధనౌక ఇది. ఇదే పేరుతో గతంలో ఉన్న యుద్ధనౌక 31 ఏళ్లపాటు సేవలందించింది. 2012 దాకా అది పలు క్లిష్టతరమైన ఆపరేషన్లలో పాల్గొని సత్తా చాటింది. భారత అమ్ముల పొదిలోకి చేరనున్న అత్యాధునిక నౌక ఐఎన్ఎస్ వింధ్యగిరిలో సరికొత్త గ్యాడ్జెట్‌లను అమర్చనున్నారు. దీనిని నౌకాదళానికి అప్పగించే ముందు విస్తృత స్థాయిలో వివిధ రకాలుగా పరీక్షించి చూస్తామని అధికారులు ఓ ప్రకటనలో తెలిపారు. కాగా పి17ఎ నౌకలన్నీ గైడెడ్ మిస్సైల్ సామర్థ్యం కలిగి ఉన్నాయి. ఒక్కో నౌక పొడవు 149 మీటర్లు ఉంటుంది. 6,670 బరువుతో ఇవి 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలవని ఓ అధికారి తెలిపారు. ఇవి శివాలిక్ క్లాస్ ప్రాజెక్ట్ 17 యుద్ధనౌకల కంటే మెరుగైనవని చెప్పారు. అధునాతన ఆయుధాలు, సెన్సార్లు, ప్లాట్‌ఫామ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లు వీటిలో పొందుపరిచినట్లు వెల్లడించారు. భూమి, ఆకాశం, నీటి లోపల నుంచి ఎదురయ్యే సవాళ్లకు ఇవి ధీటుగా బదులిస్తాయని రక్షణశాఖ తెలిపింది.



## ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే

# బిజెపి అభ్యర్థుల జాబితా!

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** ఛత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్ ఎన్నికలకోసం బిజెపి అభ్యర్థులను సిద్ధంచేసింది. ఎన్నికల తేదీలకు ముందే పార్టీ 21 మంది అభ్యర్థులను ఛత్తీస్‌ఘర్‌కోసం ఎంపికచేసింది. మధ్యప్రదేశ్‌లో 39 మంది అభ్యర్థులను ఖరారుచేసింది. వాస్తవానికి ఛత్తీస్‌ఘర్‌లో 90 మంది సభ్యులు మొత్తం ఉంటే మధ్యప్రదేశ్‌లో మొత్తం 230 అసెంబ్లీ స్థానాలున్నాయి. ఎన్నికల సంఘం పోలింగ్ తేదీలు ప్రకటించకముందే అభ్యర్థులను పార్టీ ఖఱారుచేయడాన్ని చూస్తే విజయం పై ఈ రెండురాష్ట్రాల బిజెపి అభ్యర్థులు ధీమాతో ఉన్నారు. ప్రధాని నరేంద్రమోడీ బిజెపి సెంట్రలఖ్ఎన్నికల కమిటీతో సమావేశం జరిగిన తర్వాత ఈ ఎంపిక జరిగింది. పార్టీ అత్యున్నతస్థాయి నిర్ణాయక కమిటీ ఈ అభ్యర్థులను ఖరారుచేసినట్లు తెలుస్తోంది. పార్టీలో అంతర్గతంగా ఉన్న కుమ్ములాటలు, అభిప్రాయబేధాలను గుర్తించేందుకే ఇలా ముందస్తుగా పేర్లనుప్రకటించిందని సమాచారం. ఎక్కడెక్కడ పార్టీలో అంతర్గత వైషమ్యాలున్నాయో ముందుగానే వాటిని గుర్తించి పరిష్కరించాలని బిజెపి హైకమాండ్ నిర్ణయించింది. కర్ణాటకలో ఇటీవల ఎదురయిన అనుభవం దృష్ట్యాయ పార్టీ మరో ఓటమికి సిద్ధంగా లేదు. ఛత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్‌లు ఈ ఏడాదిఎన్నికలకు వెళుతున్న ఐదురాష్ట్రాల్లో ఉన్నాయి. రాజస్థాన్, తెలంగాణ, మిజోరమ్ రాష్ట్రాలు కూడా ఈ ఏడాదే ఎన్నికలకు వస్తున్నాయి. వీటిలో ఛత్తీస్‌ఘర్, రాజస్థాన్,మధ్యప్రదేశ్‌లు విపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉన్నాయి. బిజోరమ్ బిజెపి అక్కడ ఎంఎన్ఎఫ్‌తో టైఅప్‌తో నడుస్తోంది. మణిపూర్ అశాంతి కారణంగా ఈశాన్య రాష్ట్రాల పరంగా ఈసారి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నది. మధ్యప్రదేశ్‌లో ఈసారి బిజెపి కాంగ్రెస్‌లకు పోటాపోటీ ఉంటుందని తెలుస్తోంది. ఇక ఛత్తీస్‌ఘర్‌పరంగా లోక్‌సభ ఎంపి విజయ్‌బాగెల్ పటాన్‌స్థానంనుంచి పోటీచేస్తున్నారు. ఆయన దుర్గ్ స్థానం ఎంపిగా ఉన్నారు. మాజీ ముఖ్యమంత్రి రమన్‌షింగ్ సీనియర్ పార్టీ నాయకులుసైతం ఈ మొదటిజాబితాలో లేరు. ఇక మధ్యప్రదేశ్‌లో సిఎం చౌహాన్, ఇతర ప్రముఖ మంత్రులు కూడా మొదటి జాబితాలో లేరు. ఛత్తీస్‌ఘర్ జాబితాప్రకారంచూస్తే ఐదుగురు మహిళలు, పది మంది ఎస్టీ అభ్యర్థులు, ఒకరు ఎస్సీ అభ్యర్థిని ఎంపికచేసారు. మధ్యప్రదేశ్‌లో అయితే పార్టీ ఐదుగురు మహిళలు, ఎనిమిది మంది ఎస్సీ అభ్యర్థులు, 13 మంది ఎస్టీ అభ్యర్థులను మొదటి జాబితాగా ఎంపికచేసింది.

# రెండురోజుల్లోనే ఇద్దరు పైలట్లు మృతి

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** భారత వైమానిక రంగంలో రెండురోజుల్లోనే ఇద్దరుపైలట్లు చనిపోయారు. ఇండిగో కెప్టెన్ నాగ్‌పూర్ ఎయిర్‌పోర్టు గేట్‌వద్ద అపస్మారకస్థితిలో పడిపోతే మరో ఖతార్ ఎయిర్‌వేస్ పైలట్ విమానం ఎగురుతుండగానే గుండెపోటుకు గురయి చనిపోయాడు. ఇండిగో కెప్టెన్ నాగ్‌పూర్‌నుంచి పూణెకు విమానం నడపాల్సి ఉంది. బోర్డింగ్ గేట్‌వద్దకు రాగానే ఆతడు అపస్మారకస్థితిలోకి వెళ్లిపడిపోయాడు. ఆసుపత్రికి తరలించగా చనిపోయినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈపైలట్ రెండు సెక్టార్లను ఆపరేట్‌చేస్తున్నాడు. త్రివేంద్రంనుంచి నాగ్‌పూర్ వయాపూణెకు వెళ్లాలి. మొదటి డిపార్చర్ కోసం డ్యూటికి రిపోర్టు చేసాడు. గేటువద్దనే పడిపోయాడు. మృతిపై ఇండిగో ప్రకటన విడుదల చేసింది. ఖతార్ ఎయిర్‌వేస్‌లో పైలట్ ప్యాసింజర్ కాబిన్‌లోనే ప్రయాణిస్తున్నాడు. ఢిల్లీ దోహా విమానంలో అదనపు క్రూ సభ్యునిగా ప్రయాణం చేస్తున్నాడు. గుండెపోటుతోచనిపోయాడు.

## పేరుతో కాదు, కృషితో ప్రసిద్ధి చెందిన నెహ్రూ



### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ పేరును మార్చడంపై కాంగ్రెస్ మండిపడింది. మోడీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించింది. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పందిస్తూ నెహ్రూ తాను చేసిన కృషితో ప్రసిద్ధి చెందారు. ఆయన పేరు వల్ల కాదు అని అన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం నెహ్రూ మెమోరియల్ మ్యూజియంకి కొత్తగా ప్రధానమంత్రి మ్యూజియం అండ్ లైబ్రరీగా నామకరణం చేసిన విషయం తెలిసిందే. దీంతో కాంగ్రెస్ నేతలు కేంద్ర ప్రభుత్వ తీరుపైతీవ్ర విమర్శలు చేస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాంరమేష్ ఘాటుగా స్పందిస్తూ ప్రధాని మోడీకి చాలా భయాలు, అభద్రతా భావాలు ఉన్నాయి. తొలి ప్రధానిగా దేశానికి ఎంతో సేవ చేసిన నెహ్రూ వారసత్వాన్ని నాశనం చేయడమే బిజెపి అజెండాగాపెట్టుకుంది. ప్రధాని మోడీ ఎన్‌ను పీగా మార్చారు. పీ అంటే చిన్నతనం అని విమర్శించారు.




## కేప్ వర్డె దీవుల్లో పడవ బోల్తా

# 60 మంది మృతి

**పశ్చిమాఫ్రికా, ఆగస్టు 17:** పశ్చిమాఫ్రికాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఇక్కడి కేప్ వెర్డే దీవుల్లో పడవ బోల్తాడడంతో ఘోర ప్రమాదం జరిగింది. ఈ దుర్ఘటనలో 60 మందికిపైగా మరణించారని, 38 మందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారని ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ఫర్ మైగ్రేషన్ (ఐఒఎం) అధికారులు తెలిపారు. మీడియా తెలిపిన వివరాల ప్రకారం, గినియా–బిస్సాకు చెందిన ఒక పౌరునితో సహా 38 మందిని అర్థరాత్రి వేళ పడవ ప్రమాదం నుంచి రక్షించినట్లు సెనెగల్ విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సాల్ ద్వీపానికి 320 కిలోమీటర్ల దూరంలో స్పెయిన్ ఫిషింగ్ బోట్ ఈ ఓడను గుర్తించింది. స్పానిష్ మైగ్రేషన్ అడ్వకేసీ గ్రూప్ వాకింగ్ బోర్డర్స్ ఈ ఓడను భారీ ఫిషింగ్ బోట్‌గా పేర్కొంది. ఈ పడవను పిరోగ్ అంటారు. ఇది 100 మంది శరణార్థులు, వలసదారులతో జులై 10న సెనెగల్ నుంచి బయలుదేరింది. ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కేప్ వెర్డేలో నెలకొన్న పేదరికం, యుద్ధ వాతావరణం కారణంగా వేలాది మంది ఇక్కడి నుంచి బయటపడేందుకు ఇటువంటి ప్రమాదకరమైన ప్రయాణం చేస్తూ, తమ ప్రాణాలను పణంగా పెడుతున్నారు. ఏ మాత్రం రక్షణలేని పడవలు లేదా స్మగ్లర్లు అందించే మోటరైజ్డ్ పడవలలో వీరంతా ప్రయాణిస్తుంటారని అల్ జజీరా తెలిపింది.

# దూసుకొస్తున్న కార్చిచ్చు.. ఖాళీ అవుతోన్న నగరం!

**ఒట్టావా, ఆగస్టు 17:** హవాయి ద్వీపంలో భీభత్సం సృష్టించిన కార్చిచ్చు, తాజాగా మరో కార్చిచ్చు కెనడాను వణికిస్తోంది. దాని దెబ్బకు ఓ నగరమే ఖాళీ అవుతోంది. శుక్రవారం మధ్యాహ్నం కల్లా ప్రజలంతా అక్కడి నుంచి వెళ్లిపోవాలని ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. కెనడాలోని నార్త్ వెస్ట్ టెర్రిటరీస్ రాజధాని ఎల్లోనైఫ్ నగరం వైపు కార్చిచ్చు దూసుకొస్తోంది. వెంటనే ప్రజలంతా ఖాళీ చేయాలంటూ స్థానిక ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. ఇప్పుడు ఆ దావానలం పదుల కిలోమీటర్ల దూరంలో ఉందని, ఈ వారాంతంలో ఎల్లోనైఫ్ శివార్లను సమీపిస్తుందని పేర్కొంది. ఆ నగరంలో అత్యవసర పరిస్థితిని ప్రకటించింది. 'మీరు ఇక్కడే ఉండాలనుకుంటే, మీతో పాటు ఇతరుల ప్రాణాలను ప్రమాదంలో పడేసినట్లే' అంటూ అప్రమత్తం చేసింది. ఎల్లోనైఫ్ నగరంలో 20వేల మంది నివసిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం నుంచి ప్రజలను తరలించేందుకు విమానాలు అందుబాటులో ఉంటాయని ఆ నగర మేయర్ తెలిపారు. అందరూ సురక్షిత ప్రాంతాలకు వెళ్లిపోవాలని ఆదేశించామన్నారు. 'ఇది ప్రతి ఒక్కరికీ అత్యంత క్లిష్ట సమయం. వీలైనంత వరకు ఒకరికొకరు




సాయం చేసుకోండి. మీ వాహనంలో ఖాళీ ఉంటే, ఇతరులను ఎక్కించుకోండి' అని కోరారు. అలాగే మూడు వేలమంది జనాభా కలిగిన హే రివర్ పట్టణంలో కూడా తరలింపు ప్రక్రియ జరుగుతోంది. బలమైన గాలుల కారణంగా అది వేగంగా వ్యాపిస్తోందని అధికారులు వెల్లడించారు. అలాగే పరిసర ప్రాంతాల్లో పొగ అలుముకున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. కొద్దిరోజుల క్రితం హవాయి దీవుల సమూహంలోని లహైనా రిసార్టు నగరంలో దావానలం వ్యాపించింది. అది సృష్టించిన విలయానికి 100 మందికిపైగా మృతి చెందారు. వేల సంఖ్యలో నివాసాలు, ఇతర భవనాలు కాలిబూడి దయ్యాయి. వందల సంఖ్యలో జంతువులు మంటల్లో కాలిపోయాయి.

# ఆడంబరంగా పెళ్లి చేసుకుంటే విడిపోవడం ఖాయం

## అమెరికా తాజా అధ్యయనంలో వెల్లడి



**వాషింగ్టన్, ఆగస్టు17:** పెళ్లంటే జీవితంలో ఎంతో ముఖ్యమైన వేడుక. సామాన్యులు సైతం గొప్పగా తమ వివాహ వేడుక నిర్వహించుకోవాలని ఆశిస్తుంటారు. ఎక్కువ మంది పెళ్లి కోసం భారీగా ఖర్చు చేస్తుంటారు. కొద్దిమంది పొదుపుగా వ్యవహరిస్తుంటారు. పెళ్లి గురించి అమెరికాలో జరిగిన అధ్యయనం ఫలితాలు వింటే భారీగా ఖర్చు చేసి, పెళ్లి పీటలు ఎక్కాలంటే భయడాల్సి వస్తుందేమో. పెళ్లి విషయంలో పెద్దగా ఖర్చు పెట్టన వారే జీవితాంతం కలిసి ఉండేందుకు ఎక్కువ అవకాశాలు ఉంటున్నట్లు విడాకుల రేటు తక్కువగా ఉంటున్నట్లు ఓ అధ్యయనం వెల్లడించింది. అమెరికాకు చెందిన ఎకనమిక్స్ ప్రొఫెసర్లు ఆండ్రూ ఫ్రాన్సిస్, హూగో మియాలన్ 3,000 మందికి పైగా వివాహాలను విశ్లేషించారు. వీరి అధ్యయనం నివేదికను సిఎన్ఎన్ వెలుగులోకి తీసుకొచ్చింది. వివాహానికి ఎంత ఎక్కువ ఖర్చు పెడితే, విడాకుల రిస్క్ అంతగా పెరుగుతుందని ఈ పరిశోధకులు తేల్చారు. 2,000 డాలర్ల నుంచి 4,000 డాలర్ల మధ్య నిశ్చితార్థం రోజున వేలి ఉంగరం కోసం ఖర్చు పెట్టిన వారిలో విడాకుల రిస్క్ 500, 2000 డాలర్ల మధ్య ఖర్చు పెట్టిన వారితో పోలిస్తే 1.3 రెట్లు అధికంగా ఉంటున్నట్లు గుర్తించారు. 1,000 డాలర్లకంటే తక్కువ వ్యయంతో పెళ్లిచేసుకున్న వారిలో విడాకుల అవకాశాలు, 20,000 డాలర్ల కంటే ఎక్కువ ఖర్చు పెట్టేవారితో పోలిస్తే తక్కువ. 20వ వేల డాలర్లకు మించి ఖర్చు చేసే వారిలో విడాకుల రిస్క్ 1.6 రెట్లు అధికంగా ఉంటుంది.

# పాకిస్థాన్‌లో చర్చిలపై దాడులు, ఇళ్ల విధ్వంసం

## 129 ముస్లిం ప్రతినిధుల అరెస్టు



**జరన్‌వాలా(పాకిస్థాన్):** తూర్పు పాకిస్తాన్‌లో పోలీసులు 129 మంది ముస్లింలను రాత్రికిరాత్రే అరెస్టులుచేసారు. పాకిస్థాన్‌లో ఖ/రాన్‌ను అపవిత్రంచేసారని ఆరోపిస్తూ చర్చిలు, ఇతర మైనార్టీ క్రిస్టియన్ల ఇళ్లపై దాడులుచేసి విధ్వంసం సృష్టించారు. ఫైసలాబాద్ జిల్లాలోని జరన్‌వాలాలో క్రిస్టియన్లు ఎక్కువ నివసిస్తున్నారు. వీరందరినీ సురక్షితప్రాంతాలకు తరలించారు. ఆ తర్వాత విధ్వంసంనుంచి రక్షించుకునేందుకు తర్వాత వారంత క్రమేపీ ఇళ్లకువెళ్లారు. ఒకచర్చి పూర్తిగా మంటల్లో కాలిపోగా మరో నాలుగు దెబ్బతిన్నాయి. మరో రెండుడజన్ల ఇళ్లను ముస్లిం మత ఛాందసవాదులు తగులబెట్టారు. పెద్దగా అరుస్తూ నినాదాలుచేస్తూ ఒక గుంపు తమ ప్రాంతంలో దాడులకు తెగబడిందని, తగులబడిపోతున్న తన ఇంటిని చూసి ఏడవడం మినహా మరేమీ చేయలేకపోయానని షాజియా అంజాద్ అనే మహిళ తెలిపింది. పెట్రోలును పోసి ఇళ్లను తగులబెట్టారని, ఆమె చెప్పింది. అంతేకాకుండా ఆందోళనకారులు వాహనాలు కూడా తీసుకువచ్చి క్రిస్టియన్ల ఇళ్లలోని విలువైన ఉత్పత్తులను తీసుకుపోయారని, మిగిలి వాటిని తగులబెట్టారని ఎందుకు ఇలా చేసారని, మేమేమీ తప్పుగా ప్రవర్తించలేదే అని అంజద్ ఆరోపించారు. స్థానిక మబతపెద్ద ఖలీద్‌ముక్తార్‌మాట్లాడుతూ 17 చర్చిలపై దాడులుచేసారని, తన సొంత ఇల్లుకూడా తగులబెట్టారని ఆరోపించారు. ముస్లిం మతపెద్దల బృందాలు జరన్‌వాలాకు వచ్చి శాంతిని నెలకొల్పేందుకు కృషిచేసారు. సైనికదళాలు, పోలీసులు ఆ ప్రాంతంలో పెట్రోలింగ్‌నిర్వహించారు. స్థానిక యంత్రాంగం స్కూళ్లు, ఆఫీసులు మూసివేసారు. ముందస్తు జాగ్రత్తచర్యలకోసం ర్యాలీలను నిషేధించారు. ఆపద్ధర్మ ప్రధానమంత్రి అన్వరుల్ హక్ కాకర్ నిందితులను ఉపేక్షించవద్దని తక్షణ చర్యలుతీసుకోవాలని ఆదేశించడంతో మొత్తం 129 మంది ముస్లింలను అరెస్టుచేసినట్లు ప్రాంతీయ పోలీస్‌చీఫ్ రిజ్వాన్‌ఖాన్ తెలిపారు. అంతకుముందు స్థాకి క్రిస్టియన్ రాజా అమిర్ ఆతని స్నేహితుడు పవిత్ర ఖురాన్‌లోని కొన్ని పేజీలను చించి రోడ్డుపైవేసారని, వాటిని క ఆలితో తొక్కడం, మిగిలినపేజీలపై అసభ్యకర రాతలు రాయడం, అసభ్య వ్యాఖ్యలుచేయడంతోనే ఈ సంఘటన తలెత్తినట్లు తేలింది. పోలీసీఉలు ఆమిర్‌ను అరెస్టుచేసేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.

# లడక్‌లో బిజెపి ఉపాధ్యక్షుడి సస్పెన్షన్

**లేహ్(లడక్), ఆగస్టు 17:** లడక్‌లోని బిజెపి సీనియర్‌నాయకుడిని హైకమాండ్ సస్పెండ్‌చేసింది. బిజెపినేత నజీర్ అహ్మద్ కుమారుడు ఒకబౌద్ధ మహిళను లేవదీసుకునిపోయి ఆమెను వివాహం చేసుకున్నందుకుగాను సీనియర్ నేతపై క్రమశిక్షన వేటు వేసారు. నెలరోజులక్రితమే ఈ సంఘటన జరిగినప్పటికీ పార్టీ లడక్ యూనిట్ ఈ సంఘటనపై ఆతని ప్రమేయం ఉన్నందున కాదని నిరూపించుకునేందుకు ఒక అవకాశం ఇచ్చినట్లు బిజెపి లడక్ యూనిట్ వివరించింది. కానీ వివరణ సంతృప్తికరంగా లేకపోవడంతో లడక్ బిజెపి చీఫ్ పున్‌చోక్ స్టాంజిన్ పార్టీ ప్రాథమిక సభ్యత్వంనుంచి సస్పెండ్‌చేస్తున్నట్లు ప్రకటించారు. ఇలా మహిళలను యువతులను లేవదీసుకునిపోవడం లడక్‌లో అన్ని కులాల్లోను తీవ్రంగా పరిగణిస్తారు. మతసామరస్యం పెంపొందించేందుకు లడక్‌ప్రాంతంలో అన్ని మతాలమధ్య ఐక్యతను దెబ్బతీయకుండా ఉండేందుకే సీనియర్ నాయకుడిని సస్పెండ్‌చేసినట్లు బిజెపి లడక్ యూనిట్ వివరించింది. అయితే బిజెపినేత కుమారుడు, బౌద్ధ యువతి ఇప్పటికీ ఆచూకీ తెలియరాలేదు. తనకుమారుడు మంజూర్ అహ్మద్ ఇలా పెళ్లిచేసుకోవడం తన కుటుంబానికి కూడా ఇష్టంలేదని, ఇపుడు ఎక్కడ ఉన్నారన్నది కూడా తెలియ రాలేదన్నారు. అహ్మద్ బిజెపికి అత్యంత విధేయునిగా పని చేసారు. తన కుమారుడు పెళ్లిచేసుకున్న సమయంలో ఆయన సౌదీ అరేబియా హజ్ యాత్రలో ఉన్నారు. తన కుమారుడికి 39 ఏళ్లని ఆ మహిళకు 35 ఏళ్లని అహ్మద్ చెప్పారు. 2011లోనే వారికి పెళ్లి జరిగింది. గతనెలలో కోర్టు సమక్షంలో వివాహం చేసుకున్నారు. సస్పెన్షన్‌కు ముందు అహ్మద్‌ను రాజీనామా చేయాలని కోరారు. తనకుమారుడుచేసిన పనికి తనను విమర్శిసుప్తున్నారో తెలియడం లేదన్నారు.

# ఎమర్జెన్సీ అలర్ట్.. సివియర్!

## మొబైల్‌ఫోన్లకు టెస్టింగ్‌మెసేజ్‌లు

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** దేశవ్యాప్తంగా కొందరు మొబైల్ యూజర్లకు గురువారం మధ్యాహ్నం ఒక అత్యవసర అలర్ట్ పేరిట సందేశం వచ్చింది. తీవ్రస్థాయి పరిస్థితి అన్న అర్థం స్ఫురించేలా ఈ ఫ్లాష్‌మెసేజ్ ఉంది. దీనితో అది ఎక్కడినుంచి వచ్చిందో ఎందుకు వచ్చిందో తెలియక వారంతా గందరగోళానికి గురయ్యారు. అయితే ఆ సందేశం కేంద్ర ప్రభుత్వమే పంపిందని తేలింది. భయపడాల్సిందేమీలేదు. ఎమర్జెనీ అలర్ట్ సిస్టమ్ టెస్టింగ్‌లోభాగంగా ఈసందేశం వచ్చినట్లు తెలిసింది. భూకంపాలు, సునామిలు ఆకస్మిక వరదల్లాంటి విపత్తుల సమయంలోప్రజలను అప్రమత్తంచేసేందుకు జాతీయ విపత్తునిర్వహణసంస్థతో కలిసి కేంద్రం ఈ అత్యవసర అలర్ట్ వ్యవస్థను ఏర్పాటుచేసింది. ఈక్రమంలోనే తాజాగా దీన్ని పరీక్షించగా గురువారం మధ్యాహ్నం 1.35 గంటలప్రాంతంలో దేశవ్యాప్తంగా కొంతమంది స్మార్ట్‌ఫోన్ యూజర్లకు పెద్ద సౌండ్‌తోఈ ఫ్లాష్‌మెసేజ్ వచ్చింది. ఎమర్జెన్సీ అలర్ట్ సివియర్ పేరుతో వచ్చిన ఈ సందేశంలో టెలికమ్యూనికేషన్ విభాగానికి చెందిన సెల్‌బ్రాడ్‌కాస్టింగ్ పంపించిన నమూనా టెస్టింగ్ మెసేజ్ ఇది. దీన్ని పట్టించుకోకండి జాతీయ విపత్తు నిర్వహణసంస్థ రూపొందించిన పాన్ ఇండియా ఎమర్జెన్సీ అలర్ట్ సిస్టమ్‌ను పరీక్షించేందుకు ఈమెసేజ్ పంపించాం. విపత్కర పరిస్థితుల్లో ప్రజలను హెచ్చరించేందుకు ఈ వ్యవస్థ ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ప్రజాభద్రతను మరింత మెరుగుపరుస్తుందని రాసి ఉంది తమఫోన్లకు వచ్చిన ఈ ఫ్లాష్ మెసేజ్‌ను కొంతమంది యూజర్లు నెట్టింటపోస్ట్‌చేస్తున్నారు. మొబైల్ ఆపరేటర్లు సెల్‌బ్రాడ్‌కాస్టింగ్ వ్యవస్థ అత్యవసర ప్రసార సామర్థ్యాలను అంచనావేసేందుకు ఈ పరీక్షలు చేపడుతున్నట్లు టెలికమ్యూనికేషన్‌శాఖ గతంలోనే వెల్లడించింది. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దశలవారీగా ఈపరీక్షలునిర్వహిస్తున్నట్లు తెలిపింది. గతంలోజులై 20వ తేదీ కూడా కొంతమంది యూజర్లకు ఈ తరహా సందేశాలు వచ్చాయి.

# కీలక కమిటీల్లో చోటుదక్కని మాజీ సిఎం

## నలుగురు స్టార్ నేతలకు దక్కనిచోటు



**జైపూర్, ఆగస్టు 17:** రాజస్థాన్‌లోజరగనున్న అసెంబ్లీ ఎన్నికలకోసం బిజెపి హైకమాండ్ రెండు కమిటీలను ఏర్పాటుచేసింది. మేనిఫెస్టో కమిటీ, ఎన్నికల కమిటీ రెండు కమిటీలు ఏర్పాటయ్యాయి. విచిత్రం ఏమిటంటే ఈ కమిటీల్లో మాజీ సిఎం వసుంధరరాజే, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు సిపిజోషి, ప్రతిపక్ష నేత రాజేంద్ర రాథోర్‌లపేర్లు ఎక్కడా లేవు. మరో ఇద్దరు కీలక నాయకులు కూడా ఈ రెండుకమిటీల్లోను లేరు. కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు సతీష్‌పూనియాలపేర్లుకూడా ఈ కమిటీలో ఎక్కడా లేకపోవడంపై పార్టీలో విస్తృతస్థాయి చర్చ జరుగుతోంది. ఈ ఐదుగురు బిజెపి స్టార్ లీడర్లు రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు ప్రచారం నిర్వహిస్తారని, మరో మూడునెలల్లో జరిగే ఎన్నికలకోసమే వీరిని ప్రచారంకోసం నియమించామని అందుకోసమే వారికి కమిటీల్లో ప్రాతినిధ్యం ఇవ్వలేదని హైకమాండ్ చెపుతున్నట్లు సమాచారం. రాష్ట్రఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీలో 21 మంది సభ్యులుంటారు. మాజీ ఎంపి నారాయన్‌లాల్ పంచారియా నాయకత్వం వహిస్తారు. ఇక ఎన్నికల మేనిఫెస్టో కమిటీకి కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ మరో 25 మందిసభ్యులుంటారు. వీరు మేనిఫెస్టో రూపకల్పనలో కీలకంగా వ్యవహరిస్తారు. ఈకమిటీలో మాజీ కేంద్ర మంత్రి రాజ్యవర్ధన్‌సింగ్ రాథోర్, ఎంపి కిరోడిలాల్‌మీనాల పేర్లు మాత్రమే ఉన్నాయి. ఎన్నికలకు సిద్ధం అవుతున్న తరుణంలో బిజెపి ఇప్పటికే రాష్ట్రంలో ప్రచారం నిర్వహించింది. అవినీతి, మహిళలపై నేరాలుపెరిగిపోయాయంటే అధికారంలో ఉన్న గెహ్లోత్‌ప్రభుత్వంపై విమర్శలు సంధిస్తోంది. బిజెపి మహిళామోర్చా ఎన్నికలప్రచారంలో మహిళలపై హింసను కీలక అజెండాగా చేసుకుంటున్నది. నహీసహేగా రాజస్థాన్‌ప్రచారం ప్రభుత్వంలో ఉన్న అవినీతి, పేపర్‌లీక్, రైతుల అంశాలపైనే దృష్టిపెట్టారు. ఆరోగ్యహక్కుబిల్లు, గిగ్ వర్కర్ల బిల్లు, పవర్, గ్యాస్ సబ్సిడీలపై బిజెపికి గెహ్లోత్‌ప్రభుత్వాన్ని విమర్శించేందుకు ఎక్కడా సందు దొరకడంలేదు. కర్ణాటకలో ఇచ్చిన ఐదు గ్యారంటీలతో కాంగ్రెస్ పార్టీ అనూహ్య విజయం సాధించింది. గెహ్లోత్‌ప్రభుత్వం కూడా ఇపుడు అవే హామీలపై ఎక్కువ దృష్టికేంద్రీకరించినట్లు తెలుస్తోంది.

# ఒంట్లో మాంసాన్ని తినేస్తున్న బ్యాక్టీరియాతో అమెరికాలో ముగ్గురి మృతి

**వాషింగ్టన్, ఆగస్టు 17:** అగ్రరాజ్యం అమెరికాలో కొత్త రకం బ్యాక్టీరియా బయటపడింది. మనిషి ఒంట్లోని మాంసాన్ని తినేసే బ్యాక్టీరియా కారణంగా న్యూయార్క్ కనెక్టికట్‌లో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఉప్పునీటిలో, సముద్ర సంబంధిత ఆహారంలో ఈ బ్యాక్టీరియా ఉంటుందని వైద్యులు తెలిపారు. నిపుణుల వివరాల ప్రకారం కలరా వ్యాధికి కారణమయ్యే బ్యాక్టీరియా కుటుంబానికి చెందిన విబ్రియో వల్నిఫికస్ సముద్ర సంబంధిత ఆహారంలో ఉంటుంది. ఇది మానవ శరీరంలోకి వెళ్లి వారి ప్రాణాలను తీసేస్తోంది. కనెక్టికట్ నగరం ప్రజారోగ్య అధికారి చెప్పిన వివరాల ప్రకారం లాంగ్ ఐలండ్ సౌండ్‌లో వేర్వేరు చోట్ల ఇద్దరు వ్యక్తులు ఈత కొట్టే క్రమంలో ఈ వైరస్ సోకి మరణించారు. మూడో వ్యక్తికి రా అయిస్టర్స్‌ను తిన్న తర్వాత జులైలో ఈ వైరస్ సోకింది. ఈ ముగ్గురి వయసు 60 నుంచి 80 సంవత్సరాల మధ్యలో ఉంటుందన్నారు. రా ఆయిస్టర్స్‌ను తినడం వల్ల, ఉప్పునీటిలో ఈతకొట్టడం వల్ల జరిగే నష్టాన్ని తెలుసుకోవాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు. ఈ బ్యాక్టీరియా న్యూయార్క్ జలాల్లో చేరిందా? మరొక చోట ఉందా? అనే అంశాలపై పరిశోధనలు జరుగుతున్నాయి. విబ్రియో బ్యాక్టీరియా చాలా అరుదైనదని, దురదృష్టవశాత్తూ అది న్యూయార్క్ ప్రాంతానికి వచ్చిందని న్యూయార్క్ గవర్నర్ కేథీ హోచుల్ తెలిపారు. గాయాలైనప్పుడు సముద్ర జలాలకు దూరంగా ఉండాలని తెలిపారు. విబ్రియో వల్నిఫికస్ అనే బ్యాక్టీరియా కారణంగా చర్మానికి గాయాలవుతాయి. చర్మం పగిలిపోతుంది. అల్సర్లు అవుతాయి. ఈ బ్యాక్టీరియా సోకినప్పుడు సాధ్యమైనంత త్వరగా చికిత్స పొందాలని వైద్యులు సలహా ఇచ్చారు. లేదంటే ఇది మనిషి ఒంట్లో ఉన్న మాంసాన్ని తినేస్తుందని తెలిపారు.

# మహిళా అభ్యర్థుల ఛాతీ పరీక్షలకు ప్రత్యామ్నాయం చూడండి: రాజస్థాన్ హైకోర్టు




**జైపూర్, ఆగస్టు 17:** ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలలో భాగంగా మహిళలకు ఛాతీ పరీక్షలను నిర్వహించడంపై రాజస్థాన్ హైకోర్టు విస్మయం వ్యక్తం చేసింది. అభ్యర్థినుల ఊపిరితిత్తుల సామర్థ్యం తెలుసుకోవడానికి ఈ పరీక్ష చేస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొనడాన్ని తప్పుబట్టింది. దానికోసం ఇతరత్రా మార్గాలను వెతకాలని, ఇందుకోసం వైద్య నిపుణుల సూచనలు తీసుకోవాలని సూచించింది. నియామక పరీక్షలలో ఛాతీ కొలతలు తీసే ప్రక్రియ మహిళల ఆత్మాభిమానాన్ని దెబ్బతీస్తుందని జస్టిస్ దినేశ్ మెహతా నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. ఇది పూర్తిగా సిగ్గుమాలిన చర్య అని మండిపడింది. పోలీస్, అటవీ శాఖ ఉద్యోగాలతో పాటు మరే ఇతర ఉద్యోగ నియమకాలైనా సరే మహిళా అభ్యర్థులకు ఛాతీ కొలతలు తీసే ప్రక్రియను తొలగించాలని సూచించింది. ఈ మేరకు ఫారెస్ట్ గార్డ్ నియామక పరీక్షలో తమను అనర్హులుగా ప్రకటించడంపై ముగ్గురు అభ్యర్థినులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ కేసు విచారణలో జస్టిస్ మెహతా ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఫారెస్ట్ గార్డ్ నియామకాల కోసం రాజస్థాన్ ప్రభుత్వం పరీక్ష నిర్వహించింది. ఈ పరీక్షలో తాము నెగ్గినా కూడా ఛాతీ పరీక్షలో ఫెయిలయ్యారని ప్రకటించడంతో ముగ్గురు అభ్యర్థినులు కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ విచారించిన జస్టిస్ దినేశ్ మెహతా ధర్మాసనం, మహిళా అభ్యర్థినులకు ఛాతీ పరీక్షలు నిర్వహించడం నిర్హేతుకమైన చర్య అంటూ ఆక్షేపించింది. అయితే ఇప్పటికే ఫారెస్ట్ గార్డ్ నియామకాలు పూర్తవడంతో ఆ ప్రక్రియలో జోక్యం చేసుకోరాదని నిర్ణయించింది. ముగ్గురు అభ్యర్థినులు అనర్హులేనంటూ బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించింది. అదేసమయంలో ఎంపిక ప్రక్రియలో నిర్వహిస్తున్న ఛాతీ కొలతలు తీసే పరీక్షను తప్పుబట్టింది. దానికి ప్రత్యామ్నాయం వెతకాలని ప్రభుత్వానికి సూచించింది.

# మలేసియాలో అత్యాచార నిందితుడికి 702 యేళ్ల జైలు

## 234 కొరడాదెబ్బలు శిక్ష విధించిన న్యాయమూర్తి

**కౌలాలంపూర్, ఆగస్టు 17:** తన ఇద్దరు కుమార్తెలపై అత్యాచారానికి పాల్పడినట్లు ఆరోపణలు రుజువుకావడంతో మలేసియాలో ఒక వ్యక్తికి 702 సంవత్సరాల కఠిన కారాగారశిక్షతో పాటు 234 కొరడాదెబ్బలు వేయాలని కోర్టు తీర్పుచెప్పింది..దక్షిణచైనా మార్నింగ్‌పోస్టు కథనం ప్రకారం 53 ఏళ్ల వ్యక్తిపై నమోదయిన ఈకేసులో నిందితుడు 2018 నుంచి 2023 మధ్యకాలంలో 30 సార్లు అత్యాచారంచేసినట్లు రుజువయింది. ఇద్దరు బాలికల వయసు 12 ఏళ్లు, 15 ఏళ్లు మాత్రమేజ. ఇలాంటి హేయకరమైన చర్యలు ఇకపై పునరావృతం కాకూడదనే కోర్టు భారీ శిక్షను విధించింద.ఇ నిందితునికి రెండుచోట్ల నివాసాలున్నాయి. జోహార్ రాష్ట్రంలోమువార్‌లో ఒకటి ఉంది. ఈచర్యలకారణంగా ఒక బాలిక గర్భం దాల్చింది. కేసు విచారణలో ప్రాసిక్యూషన్ కఠినస్థాయి నేరాలకు కఠినమైన శిక్ష ఉండాలని ఆదేశించింది. నిందితుడిచర్యల వల్ల బాధితురాళ్లకు జీవితకాలం పాటు బాధపడే పరిస్థితి ఎదురయిందన్నారు. తన చర్యలపై ఎంతో పశ్చాత్తాపం పడుతున్నట్లు వ్యక్తి క్షమాపణలు కోరినప్పటికీ జడ్జి ఆతని అప్పీలును తిరస్కరించారు. ఇలాంటినేరాలు అత్యంత ఘోరమైనవని అన్నారు. నిందితుడు పాల్పడిన అమానవీయ చర్యలకు ఈశిక్ష తక్కువేనని చెప్పారు. మలేసియా న్యాయవ్యవస్థలో చిన్నారులపై లైంగిక హింస రుజువయితే దీర్ఘకాలిక శిక్షలు ఉంటాయి. ఇలాంటి తరహా కేసులోనే జోహార్‌లో ఒక వ్యక్తికి 218 సంవత్సరాలు జైలుశిక్ష విధించారు. పైగా 75 కొరడాదెబ్బలు కూడా విదించారు. 15 ఏళ్ల కుమార్తెపై మూడేళ్లుగా అత్యాచారంచేసాడన్న అభియోగాలు రుజువుకావడమే ఇందుకు కారణం. ఇదే తరహా కేసుభారత్‌లోని ఉత్తరప్రదేశ్‌లోకూడా చోటుచేసుకుంది. చిత్రకూట్‌లో తన తండ్రి తనను పదేపదే అత్యాచారంచేసాడని, 38 ఏళ్ల తండ్రి తనపై ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ఆమె మావు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. మద్యం మత్తులో ఈ ఘాతుకానికి ఒడిగట్టినట్లు ఆమె వివరించింది. పోలీసులు కేసునమోదుచేసి చర్యలుచేపట్టారు.

# ఉన్నత విద్యలో రాష్ట్రం ప్రపంచంలోనే గేమ్ ఛేంజరుగా నిలుస్తుంది - సిఎం జగన్



ముఖ్యమంత్రి సమక్షంలో ప్రఖ్యాత ఎడెక్స్‌తో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంటున్న దృశ్యం

**విజయవాడ, ఆగస్టు 17, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోనే ఉన్నత విద్యలో ఏపీ గేమ్ ఛేంజర్‌గా నిలుస్తుందని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు. ఉన్నత విద్యలో ప్రపంచస్థాయి కోర్సులు, అత్యుత్తమ విశ్వవిద్యాలయాల సర్టిఫికేట్ కోర్సుల ను ఉచితంగా అందించేందుకు ఏపీ ప్రభుత్వం ప్రఖ్యాత సంస్థ ఎడెక్స్‌తో ఎంవోయూ కుదుర్చుకుంది. విద్యారంగంలో విప్లవాత్మక మార్పుల్లో భాగంగా ఏపీ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. గురువారం తాడేపల్లిలోని సీఎం జగన్ కార్యాలయంలో ప్రఖ్యాత మాసివ్ ఓపెన్ ఆన్లైన్ కంపెనీ(ఎంఓఓసీ) ఎడెక్స్‌తో రాష్ట్ర ప్రభుత్వం పరస్పర ఒప్పందానికి నిర్ణయం తీసుకున్నాయి. ఈ ఎంవోయూపై ఎడెక్స్ సీఈవో పద్మశ్రీ అనంత్ అగర్వాల్ స్వయంగా సంతకం చేసారు. ఈ ఒప్పందంలో భాగంగా హార్వర్డ్, ఎంఐటీ, ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జ్‌తో సహా పలు ప్రపంచ అత్యుత్తమ విశ్వవిద్యాలయాల నుంచి సంయుక్త సర్టిఫికెట్లును విద్యార్థులకు అందిస్తారు. ఈ సందర్భంగా నిరుపేద విద్యార్థులకు ఈ ఒప్పందం కారణంగా మరింత మేలు జరుగుతుందన్నారు. ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థికి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాల కోర్సులను నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. కోర్సులు చేసిన విద్యార్థులకు అత్యున్నత ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. శాస్త్ర, సాంకేతిక, సామాజిక, సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన వివిధ రకాల సబ్జెక్టులు, ఈ ఒప్పందం ద్వారా అందుబాటులోకి వస్తాయన్నారు. మన దేశంలో లభ్యంకాని ఎన్నో కోర్సులను కుడా నేర్చుకునే అవకాశం వస్తుందన్నారు. ఇంజినీరింగ్, మెడిసిన్ వంటి కోర్సులే కాదు, ఆర్ట్స్, కామర్స్‌లో పలు రకాల సబ్జెక్టులకు చెందిన కోర్సుల్లోను ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు పలు అంశాలు అందుబాటులోకి వస్తాయన్నారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం ప్రత్యేక కుంకుమార్చనలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 17, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్న ప్రసాద వితరణ ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 3.30 వరకు నిర్వహించడం జరుగుతున్నది. ప్రతి రోజు 3 వేల నుండి 3.5వేల మంది భక్తులు, శుక్ర, ఆది మరియు ప్రత్యేక పర్వదినాల్లో సుమారు. 4వేల నుండి 4.5వేల మంది అన్నప్రసాదమును స్వీకరిస్తున్నారు. అలాగే రాత్రిపూట నిద్ర చేయు భక్తుల కొరకు కూడా ప్రతి రోజు అన్నప్రసాద పంపిణీ చేయడం జరుగుతున్నది. అన్నదాన నిమిత్తం పలువురు భక్తులు విరాళాలు అందచేస్తున్నారు. ఇందులో భాగంగా విరాళం రశీదు ఇచ్చుటకు భక్తుల పేరు, ఫోన్ నెంబరు, ఆధార్ నెంబరు, అడ్రస్ తదితరములు నమోదు చేయడం జరుగుతున్నది. ఇన్‌కమ్‌టాక్స్ వారి నిబంధనల ప్రకారము అన్న ప్రసాదమునకు విరాళాలు సమర్పించే భక్తులు విధిగా వారి యొక్క ఆధార్ నెంబర్/ పాన్ కార్డు నెంబర్ / పాస్‌పోర్టు నెంబర్ / వోటర్ ఐడి నెంబర్ / రేషన్ కార్డు నెంబర్ నెంబర్/ డ్రైవింగ్ లైసెన్స్ నెంబర్‌ను తప్పనిసరిగా తెలియచేయాల్సి ఉంటుంది. పెద్ద మొత్తంలో విరాళాలు సమర్పించవలసిన భక్తులు నగదుగా బదులుగా ఆర్‌టిజిఎస్ / డి.డి / చెక్కు రూపకముగా అందచేయవలసినదిగా ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ భక్తులను కోరారు ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో శ్రావణమాస ప్రత్యేక కుంకుమార్చనలు గురువారం నుండి ఆరంభమయ్యాయి. శ్రావణమాసంలో శ్రీ లక్ష్మీదేవి కృపాకటాక్షాలతో సౌభాగ్యవంతులు అవడానికి ఆగస్టు 17 నుండి సెప్టెంబరు 15 వరకు రాజగోపుర మండపంలో నిత్యము లక్ష కుంకుమార్చన నిర్వహించే ప్రదేశములో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ప్రత్యేక కుంకుమార్చన పాల్గొనడానికి టికెట్ రుసుము ఇరువురికి రూ.1000/-లు నిర్ణయించడమైనది. కుంకుమార్చనలో పాల్గొన్న భక్తులకు అమ్మవారి డాలర్-1, కుంకుమ 150 గ్రాములు, శేషవస్త్రము-1, రవిక-1, పెద్ద లడ్డు-1, ఇరువురికి రూ.300/-లు దర్శనం కల్పించబడతాయని, టికెట్లు ఆన్‌లైన్ వెబ్‌సైట్ ద్వారా గాని లేదా ప్రత్యేక్షముగా ఆలయ కౌంటర్ నందు గాని పొందవచ్చునని ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ తెలిపారు. ఆక్రమంలో ప్రత్యేక కుంకుమార్చన పూజల్లో ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు, ఆలయ ఈవో దర్బముళ్ల భ్రమరాంబ పాల్గొన్నారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో నిత్యము నిర్వహించే అన్నదాన విరాళమునకు విజయవాడ మారుతీనగర్‌కు చెందిన బొడ్డ వెంకట నాగ నరసింహా పుల్లారావు బొడ్డు నవీన్ కుమార్, సుచరిత, శ్రీయ, విశాల్ పేర్లతో అన్నదానం నిర్వహించే నిమిత్తం రూ.1,00,116/-ల విరాళమును ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందచేశారు. దాతలకు శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనానంతరం ప్రసాదము, శేషవస్త్రం, అమ్మవారి చిత్రపటం అందచేయగా, వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.



ఆలయ చైర్మన్‌కు విరాళము అందిస్తున్న దాతలు

# సీనియర్ జర్నలిస్టు సిహెచ్‌విఎం కృష్ణారావు మృతి పట్ల సిఎం జగన్ ప్రగాఢ సంతాపం

**విజయవాడ,ఆగస్టు17, ప్రభాతవార్త ప్రతినిధి:** సీనియర్ జర్నలిస్టు సీహెచ్‌వీఎం కృష్ణారావు మృతిచెందారు. ఆయన మరణం పట్ల ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేసారు. ఆ మేరకు సీఎంవో కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేసారు. వివిధ ఆంగ్ల, తెలుగు దిన పత్రికల్లో పనిచేసిన పాత్రికేయునిగా పనిచేసిన సీహెచ్‌వీఎం కృష్ణారావు ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సామాజికంశాలపై విశ్లేషణకునిగా మంచి గుర్తింపు పొందారు. తెలుగు, ఇంగ్లీషు జర్నలిజంలో కృష్ణారావు మంచి ప్రావీణ్యం పొందారని సీఎం జగన్ వ్యాఖ్యానించారు. కింది స్థాయి నుంచి జర్నలిస్టుగా ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి కృష్ణారావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు.

**మంత్రి వేణు సంతాపం**

సీనియర్ జర్నలిస్టు సీహెచ్‌వీఎం కృష్ణారావు మృతి పట్ల రాష్ట్ర సమాచార, పౌరసంబంధాల శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ(వేణు) తీవ్ర విచారం వ్యక్తం చేసారు. కృష్ణారావు విలువల గల జర్నలిస్టు అన్నారు. నిష్పాక్షికంగా సామాజికంశాల విశ్లేషకులన్నారు. ఏపీ అసెంబ్లీ స్పీకరు తమ్మినేని సీతారామ్, ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి, ఏపీ మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఏపీ ప్రభుత్వ జాతీయ మీడియా సలహాదారు దేవులపల్లి అమర్, ఏపీ అధికార భాషాసంఘం అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు పి.విజయబాబు, ఏపీ ఐఅండ్ పీఆర్ కమీషనర్‌లు కృష్ణారావు మృతికిసంతాపం వ్యక్తం చేసారు.

# డ్వాక్రా మహిళలకు రూ.14 వేల కోట్లు రుణ మాఫీ ఎగ్గొట్టిన నయవంచకుడు చంద్రబాబు

## భారీ బహిరంగ సభలో డిప్యూటీ సిఎం కొట్టు

**తాడేపల్లిగూడెం,ఆగస్టు17,ప్రభాతవార్త** 2014 ఎన్నికలకు ముందు డ్వాక్రా రుణ మాఫీ చేస్తానని హామీ ఇచ్చి 14 వేల కోట్లు రూపాయలు ఎగ్గొట్టిన నయ వంచకుడు చంద్రబాబు అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ,ధర్మాదాయ శాఖ) కొట్టు సత్యనారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 90 లక్షల మంది మహిళల ఉసురు ఊరికే పోదని పేర్కొన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో గురువారం నియోజకవర్గ స్థాయి వైయస్సార్ సున్నా వడ్డీ లబ్దిదారులతో భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు సుమారు 12 వేల మందికి పైగా లబ్దిదారులైన మహిళలు హాజరయ్యారు. ఈ సభలో వేలాది మంది మహిళలను ఉద్దేశించి డిప్యూటీ సీఎం కొట్టు ప్రసంగించారు. 2014 లో డ్వాక్రా రుణాలు మాఫీ చేస్తానని మహిళలను నమ్మించి చంద్రబాబు అధికారంలోకి వచ్చాడని విమర్శించారు. అప్పటికి 90 లక్షల మంది మహిళలకు 14 వేల కోట్ల రూపాయల మేర డ్వాక్రా రుణాలు ఉన్నాయని మంత్రి కొట్టు తెలియజేసారు. మహిళల ఓట్లు కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఆ తర్వాత డ్వాక్రా రుణమాఫీ చేయకుండా మహిళలను ఉద్దేశించి దారుణంగా వంచించిన నయ వంచకుడని మంత్రి కొట్టు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రుణమాఫీ చేయకపోగా అసలుకు వడ్డీకి అపరాధ వడ్డీ కలిపి డ్వాక్రా మహిళలను చంద్రబాబు నిలువునా ముంచాడని విరుచుకుపడ్డారు. అపరాధ వడ్డీతో అప్పటికి ఉన్న రుణ భారం పెరిగిపోవడంతో కొత్త రుణాలు ఇవ్వంచి దాని నుంచి పాత రుణం మినహాయించి డ్వాక్రా మహిళలను మరింత అప్పుల పాటు చేసాడన్నారు. డ్వాక్రా రుణ మాఫీ చేస్తానని మాట ఇచ్చి తప్పిన చంద్రబాబుకు 90 లక్షల మంది మహిళల ఉసురు తలిగిందన్నారు. మహిళల ఉసురు పోసుకున్న తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు జీవితంలో తిరిగి అధికారంలోకి రాలేరని మంత్రి కొట్టు తెలియజేసారు. 2019 లో అధికారంలోకి వచ్చిన వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ చేసారని, హామీ ఇవ్వకపోయినా సున్నా వడ్డీ కూడా అమలు చేస్తున్నారని తెలియజేసారు. 2019 ఏప్రిల్ 11 నాటికి ఉన్న డ్వాక్రా రుణాలను మాఫీ చేసి నాలుగు విడతల్లో డ్వాక్రా మహిళల ఖాతాల్లో నేరుగా జమ చేస్తానని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే మూడు విడతల దిగ్విజయంగా అమలు చేసారన్నారు. 25 వేలకోట్ల రుణ మాఫీ నాలుగు విడతల్లో జమ చేయడంతో పాటు మరో 7 వేల కోట్లు సున్నా వడ్డీ ఇచ్చి మొత్తం 32 వేల కోట్ల రూపాయలు ఆర్థిక లబ్దిని డ్వాక్రా మహిళలకు చేకూర్చిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కుతుందన్నారు. రుణ మాఫీ చేస్తానని డ్వాక్రా మహిళలకు 14 వేల కోట్లు ఎగ్గొట్టిన చంద్రబాబు ఎక్కడ, ఇచ్చిన మాటకు కట్టుబడి రుణమాఫీ, సున్నా వడ్డీ రూపంలో డ్వాక్రా మహిళలకు 32 వేల కోట్లు రూపాయలు ఇస్తున్న వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఎక్కడ అని మహిళలు ఆలోచించాలని మంత్రి కొట్టు కోరారు. ఈ విషయంలో చంద్రబాబుకు, జగన్‌కు నక్కకు నాగ లోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. ఇంతే కాకుండా 32 లక్షల మందికి జగనన్న ఇంటి స్థలాలు ఇచ్చి సొంత ఇంటి కల నెరవేరుస్తున్నారన్నారు. దీనికోసం 72 వేల ఎకరాలు భూమి కొనుగోలు చేసి లేఅవుట్లు వేసి అన్ని మౌలిక సదుపాయాలతో జగనన్న కాలనీలను తీర్చిదిద్దుతున్నారన్నారు. తాడేపల్లిగూడెంలో 5376 టిడ్కో గృహాలను ఇస్తున్నామన్నారు. మిగిలిన పనులు పూర్తి చేయడానికి రూ.42 కోట్లు మంజూరయ్యాయని, అక్టోబర్ 2వ తేదీ గాంధీ జయంతి నాటికి లబ్దిదారులక టిడ్కో గృహాలను అందజేయనున్నట్లు మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రకటించారు. రాష్ట్రంలో ఇంత పెద్ద ఎత్తున సంక్షేమం జరుగుతుంటే ప్రతిపక్ష తెలుగుదేశం, చంద్రబాబు, దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ చూసి ఓర్వలేకపోతున్నారన్నారు. ఎలాగైనా ఈ సంక్షేమ ప్రభుత్వాన్ని దింపేయాలని, ప్రజలకు మేలు జరగకూడదని రకరకాల కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. దుష్ట శక్తులన్నీ ఏకమ సంక్షేమ ప్రభుత్వాన్ని పడగొట్టాలని చూస్తున్నాయన్నారు. మన రాష్ట్రంలో జరుగుతున్న సంక్షేమ పాలనను చూసి దేశం మొత్తం గర్వపడుతుందన్నారు. అన్ని రాష్ట్రాలు మన వైపే చూస్తున్నాయన్నారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి తమ రాష్ట్రంలో అమలు చేయడానికి అధ్యయనం కోసం ఉన్నతాధికారుల బృందాలను పంపిస్తున్నారు అంటే మన ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదర్శ పాలనకు నిదర్శనమన్నారు. 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి కౌంటర్ గ్యారంటీ ఇచ్చిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆ తర్వాత ఆ ప్రభుత్వాన్ని గాని, చంద్రబాబు ను గాని ఎందుకు నిలదీయలేదని మంత్రి కొట్టు ప్రశ్నించారు. డ్వాక్రా మహిళలకు రుణ మాఫీ ఎందుకు చేయలేదని ఏనాడైనా చంద్రబాబును పవన్ కళ్యాణ్ ప్రశ్నించాడా అని నిలదీసారు.

# సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్‌కు మహబూబ్ నగర్‌లో ఎగ్మోర్‌ఎక్స్‌ప్రెస్‌కు షాద్ నగర్‌లతో హాల్టింగ్‌లు

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 17 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాల మీదుగా వివిధ ప్రాంతాల మధ్య రాకపోకలు సాగించే, కర్ణాటక సంపర్క్ క్రాంతి, చెన్నై ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ప్రయాణికుల సౌకర్యార్థం ఈనెల 20 నుంచి మహబూబ్ నగర్, షాద్‌నగర్ రైల్వే స్టేషన్లలో ప్రయోగాత్మకంగా హాల్టింగ్/స్టాపింగ్ సదుపాయాన్ని కల్పిస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. దక్షిణ మధ్య రైల్వే హైదరాబాద్ డివిజన్ పరిధిలో.. యశ్వంతపూర్ నుంచి హజరత్‌నిజాముద్దీన్ వెళ్లే నెంబర్ 12649 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు మహబూబ్‌నగర్ కేంద్రానికి ప్రతి రోజు ఉదయం 06-14/15 గంటలకు బయల్దేరుతుంది. తిరుగు ప్రయాణంలో హజరత్ నిజముద్దీన్ నుంచి యవశ్వంతపూర్ వెళ్లే నెంబర్ 12650 కర్ణాటక సంపర్క్ క్రాంతి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు మహబూబ్ నగర్‌కు ప్రతిరోజు మధ్యాహ్నం 12-29/30 గంటలకు బయల్దేరుతుంది. కాచిగూడ నుంచి చెంగల్పట్టు వెళ్లే నెంబర్ 17652 ఎగ్మోర్‌ఎక్స్‌ప్రెస్ రైలు షాద్ నగర్‌కు ప్రతిరోజు సాయంత్రం 05-44/45 బయల్దేరుతుండగా, తిరుగు ప్రయాణంలో చెంగల్పట్టు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17651 ఎగ్మోర్ ఎక్స్‌ప్రెస్ రైలు సాద్‌నగర్‌లో ప్రతిరోజు ఉదయం 05-59/06-00గంటలకు బయల్దేరుతుందని రైల్వే అధికార వర్గాల సమాచారం.

# విశాఖలో పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమం పలువురి నుంచి వినతులు స్వీకరణ

**విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త** విశాఖపట్నంలోని ఒక ప్రముఖ హోటల్ నందు జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జనవాణి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని మండిపడ్డారు. వారికి ఉన్న సెంట్లులో వున్న భూములు రాజకీయ నాయకులు, తోడుగా ఉండవలసిన అధికారులు రాజకీయ నాయకుల కొమ్ముకాస్తున్నారని వివరించారు. ఆయన జనవాణిలో పలువురి నుంచి ఆయన వినతులు స్వీకరించారు. కరోనా సమయంలో ప్రభుత్వం ప్రైవేటు భూములను ప్రభుత్వ భూములని కబ్జాలకు పాల్పడినట్లు ఎక్కువగా వినతలు అందినట్టు వెల్లడించారు. ఒక ఫిర్యాదులో వచ్చిన ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నీరు గారుస్తున్నారని ఆ చట్టాలను అడ్డగోలుగా ప్రత్యర్థి పార్టీలను బెదరించడానికి ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. విశాఖను రాజధాని చేస్తాను అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉవ్విలురుతున్నారని ముందు ఎల్జీ పాలిమర్స్ బాధితులకు న్యాయం చేయలేనివాడు విశాఖకు రాజధాని తీసుకువచ్చి ఏం చేస్తాడని నిలదీశారు. భీమిలి నియోజకవర్గం లక్ష్మీపురం, మండలం నారాయణరాజు పేటలోని 5 గ్రామ పంచాయితీలో 600 కుటుంబాలకు చెందిన కొన్ని ఎకరాల ఇనాం భూములపై ఇప్పటి రైతులకు హక్కు కల్పించలేదని కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టు రావడం తమకు శాపంగా మారిందని పేద ప్రజల వద్ద నుంచి లాక్కోవడానికి చూస్తున్నారని, తమ వ్యవసాయ భూముల్లో పనులు చేయనివ్వడం లేదని ఫిర్యాదు చేశారు. గొలుగొండ పంచాయితీ రాజుపేటలో సర్వే నెంబర్ 16 నుంచి 48 వరకు సుమారు 70ఏళ్ల నుంచి సాగు చేస్తున్న 800 కుటుంబాల రైతులకు ఇప్పటికి భూమిపై హక్కు కల్పించడం లేదని రైతులు వినతి పత్రం అందజేశారు. టీడీపీ ప్రభుత్వంలో సర్వే చేసి ఇనాం అనంతరం ఈ ప్రభుత్వ ఎమ్మెల్యే ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇనాం భూములుగా సృష్టిస్తున్నారని తమ భూములకుపట్టాలు వచ్చేలా చూడాలని కోరారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలోని ఉషోదయ జంక్షన్‌లో వున్న దివ్యాంగుల జీవీఎంసీ స్థలం లీజుకు తీసుకుని హాస్టల్ నడపుతున్నామని లీజ్ గడువు ముగిసిన 2021లో అక్కడ వైసీపీ నాయకులు అండతో ఆస్థలంపై కన్ను వేసి సదరు హాస్టల్ ను కూల్చేశారని నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. అనకాపల్లి నియోజవర్గం తగరంపూడికి చెందిన నడిగట్ల శ్రీనివాసరావు తన కుమార్తె (మైనర్) బాలిక అదృశ్యం అయిందని ప్రెసిడెంట్ కొడుకుపై అనుమానం ఉందని కాల్‌డేటా తీసి పోలీసులు కేసు నమోదు చేసిన న్యాయం జరగలేదని వాపోయారు. పాడేరు నియోజకవర్గం చింతపల్లి పంచాయితీ గొందు పాలెంలో ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వలన 4పంచాయితీలకు చెందిన 32గ్రామాల్లో జీవనం పొందుతున్న గిరిజన కుటుంబాలకు చెందిన 3వేల ఎకరాల భూమి ముంపుకి గురి అవుతున్నాయని బాధితులు తెలిపారు. గ్రామసభలు నిర్వహించకుండా అనుమతులు ఇవ్వడానికి లేదని కానీ వారికి పవన్‌కళ్యాణ్ స్వయంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఎల్‌జీ పాలిమర్స్ ప్రమాదం జరిగిన నాడు ముఖ్యమంత్రి వచ్చి చనిపోయిన వారికి కోటి రూపాయలు నష్ట పరిహారం ఇచ్చారని అయిన అక్కడ బాధితులకు ఇంకా అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయని అన్ని వైద్య పరీక్షలు చేస్తామని ఎటువంటి వైద్య పరీక్షలు చేయించలేదని వాపోయారు. ఇప్పటికి 190మందికి ఎటువంటి సహాయం హామీలు నెరవేర్చలేదని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల మీద ఆయన సానుకూలంగా స్పందించారు.

# చిత్రకారుడి భావోద్వేగానికి ప్రతిరూపం ఛాయాచిత్రం

- రాజ్యసభ సభ్యుడు జె.సంతోష్‌కుమార్
- తెలంగాణ ఫొటోజర్నలిస్టుల సంక్షేమనిధి ఏర్పాటుకు రూ. 2 లక్షలు అందజేత
- వైభవంగా ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం



ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకిస్తున్న ఎంపి సంతోష్‌కుమార్, అల్లం నారాయణ, మామిడి హరికృష్ణ, భాస్కర్, యాదగిరి, గౌరీశంకర్ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 17, ప్రభాతవార్త :** ఫొటోగ్రఫీ అనేది ఒక గొప్ప కళని, ఎంతో మానసికధారుద్యం, శక్తి, సమయోచిత అవగాహన చైతన్యం ఉంటేనే సరైన సమయంలో అత్యంతస్వారూప్యమైన ఫోటోను తీయగలరని, చిత్రకారుడి భావోద్వేగానికి ప్రతిరూపమే ఛాయాచిత్రమని అభివర్ణించిన రాజ్యసభ సభ్యుడు జోగినిపల్లి సంతోష్‌కుమార్ చిత్రకారుడు అంత భావోద్వేగానికి లోనుకాకపోతే అద్భుత ఛాయాచిత్రం రాదనంటూ స్వతహాగా తానూ ఛాయాచిత్ర కారుడు, అభిమానినని అన్నారు. భవిష్యత్తులో తెలంగాణ ఫోటోజర్నలిస్టుల కోసం సంక్షేమనిధిని ఏర్పాటు చేసేందుకుగాను తన వంతుగా 2లక్షల రూపాయలను అందజేస్తున్నానని ప్రకటిస్తూ, మరికొంత మంది దాతలను కూడా ఆహ్వానిద్దామని, ఫొటో జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బంది లొచ్చినా వారిని ఈ నిధి ద్వారా ఆదుకొనేందుకు మీడియా చైర్మన్ బాధ్యతలు తీసుకోవాలని సంతోష్ కుమార్ కోరారు. ఈ ఛాయాచిత్ర ప్రదర్శన చాలా అద్భుతంగా ఉందని కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, తెలంగాణ ఫొటో జర్నలిస్ట్ టిపిజెఎ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని రవీంద్ర భారతిలోని ఫోయర్‌లో నేటి నుండి 4రోజుల తెలంగాణ ఫొటో జర్నలిస్టుల ఛాయాచిత్ర ప్రదర్శన నేత్రపర్వంగా ప్రారంభమైంది. రాష్ట్ర భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజ్యసభ సభ్యుడు జె.సంతోష్‌కుమార్, విశిష్ట అతిథులు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, క్రాంతికిరణ్, సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, సంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.భాస్కర్, జి.చిన్నయాదగిరిగౌడ్ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి ఛాయాచిత్ర ప్రదర్శనను ప్రారంభించి ప్రదర్శనలోని ప్రతీఫోటోను పరిశీలించారు. ఈ సందర్భంగా అల్లం నారాయణ మాట్లాడుతూ ఫొటోగ్రఫీ అంటే నూరు పదాల, వార్తలపెట్టు, ఫొటోగ్రఫీ అందించినంత సమాచారం ఇంకేదీ అందించలేదని, గత 10ఏళ్లుగా టిడబ్ల్యుజె అనుబంధ సంస్థ తెలంగాణ ఫోటోజర్నలిస్టుల అసోసియేషన్ సంయుక్తంగా ఛాయాచిత్ర ప్రదర్శన, పోటీలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. బెస్ట్‌న్యూస్ పిక్చర్స్, తెలంగాణ అభివృద్ధి, చరిత్ర, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పండుగలు, గ్రామీణ సౌందర్యాన్ని ప్రతిబింబించే 355 ఛాయాచిత్రాలు ఈ ప్రదర్శనలో ఉంచడం జరిగిందన్నారు. ఈ ప్రదర్శనలో న్యాయనిర్ణేతలు ఎంపికచేసిన ఉత్తమ ప్రథమ, ద్వితీయ, తృతీయ చిత్రకారులకు 10, 5, 3వేలతోపాటు 30మందికి ప్రోత్సాహ బహుమతి అందచేస్తామన్నారు



రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కూలీలు

# మహేంద్ర వ్యాన్ - లారీ ఢీ, ఒకరు మృతి

**నల్లచెరువు, ఆగస్టు 17, ప్రభాతవార్త:** మండల పరిధిలోని జోగన్నపేట ఫ్లైఓవర్ వద్ద గురువారం వేకువజామున లగేజీ మహేంద్ర వ్యాన్ 18 మంది కూలీలలో కడప నుండి నల్లచెరువుకు వేప గింజల లోడు తీసుకొని వస్తుండగా మండల పరిధిలోని జోగన్నపేట ఫ్లైఓవర్ వద్ద ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో వ్యాన్ నుజ్జు నుజ్జు కావడంతో ఈ ఘటనలో బీహార్ రాష్ట్రానికి చెందిన హరిల్ యాదవ్ (24) బలమైన గాయాలతో అక్కడిక్కడే మృతి చెందడం జరిగింది.

బీహార్ వాసులు 10 మంది, నల్లచెరువు వాసులు 8 మంది, ఇందులో 17 మంది గాయాలతో బయటపడ్డారు. ఘటన విషయం తెలుసుకున్న ఎస్సై వరలక్ష్మీ తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రులను 108వాహనం ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఎస్సై తెలిపిన వివరాల మేరకు బీహార్ రాష్ట్రానికి చెందిన వారు రాజేష్ యాదవ్, నాగేంద్రసా, దుర్గ షా, హనుమంత్ కుమార్, మాన్‌మోద్ పటేల్, సోనీ లాల్ పాస్తాన్, బికాస్ యాదవ్, అరుణ్‌కుమార్, నల్లచెరువు మండలానికి చెందిన కూలీలు నరసింహులు, మస్తాన్, వెంకటేష్, రమణ, ఇస్మాయిల్, కుంట్లవాండ్లపల్లి కి చెందిన హరిలకు స్వల్ప గాయాలతో బయటపడ్డారని, ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొవడం జరిగింది పొట్ట కూటి కోసం వచ్చిన బీహార్ వాసులు, నల్లచెరువు మండలానికి చెందిన కూలీలకు ఈ ఘటన జరగడంతో కుటుంబ సభ్యులు క్షతగాత్రులను పరామర్శించి ఊపిరి పీల్చుకున్నారు. బలమైన గాయాలు అయిన వారిని మెరుగైన చికిత్స కోసం అనంతపురంకు తరలించారు.

# కోటి ఎకరాల మాగాణిగా తెలంగాణ

**వానాకాలం 1.01 కోట్ల ఎకరాల్లో సాగు**

**అత్యధికంగా 44.19 లక్షల ఎకరాల్లో పత్తి**

**41.74 లక్షల ఎకరాల్లో వరి నాట్లు**

**హైదరాబాద్, ఆగస్టు 17, ప్రభాతవార్త:** తెలంగాణ మరోసారి కోటి ఎకరాల మాగాణిగా మారింది. రాష్ట్రంలో ప్రస్తుత వానాకాలం సాగు విషయంలో మరోసారి పంటల సాగు కోటి ఎకరాలు దాటింది. ప్రస్తుత వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా సాధారణ విస్తీర్ణం 1,24,28,723 ఎకరాలు కాగా, ఇప్పటి వరకూ 1,01,72,383 ఎకరాల్లో వివిధ పంటలు సాగయినట్లు వ్యవసాయ శాఖ రాష్ట్ర సర్కార్‌కు తాజాగా నివేదికను సమర్పించింది. గత ఏడాది దే సమయానికి 94,93,027 ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేయగా, ఈ ఏడాది అంతకంటే ఎక్కువగా 7 లక్షల ఎకరాల్లో పంటలు సాగు చేసినట్లు వెల్లడించింది. రాష్ట్ర వ్యాప్తంగా సాగైన అన్ని పంటల్లో కెల్లా పత్తి అత్యంత ఎక్కువగా 88.10 శాతం చొప్పున 44,57,396 ఎకరాల్లో సాగైంది. ఇక రెండో అతి పెద్ద పంట వరి విషయానికి వస్తే సాధారణ విస్తీర్ణం 49,86,634 ఎకరాలకు గాను, 83.70 శాతం మేర 41,73,997 ఎకరాల్లో నాట్లు పడ్డాయి. మొక్కజొన్న సాగు 71.04 శాతం చొప్పున 5,06,853 ఎకరాల్లో సాగు చేయడం జరిగింది. మొత్తంగా వరి, కంది, పెసర, జొన్న, మొక్కజొన్న తదితర ఆహార ధాన్యాలన్నీ కలిపి సాధారణ విస్తీర్ణం 67,29,477 ఎకరాలు కాగా, 52,29,856 ఎకరాల్లో సాగయ్యాయి. వేరుశెనగ, సన్‌ఫ్లవర్, ఆముదం, సోయాబీన్ తదితర ఆయిల్ పంటలు 87.15 శాతం మేర 4,52,759 ఎకరాల్లో వేశారు. కాగా జిల్లాల వారీగా పంటల సాగైన తీరును పరిశీలిస్తే రాష్ట్రంలో రెండు జిల్లాలు మినహా మిగిలినవన్నీ 50 శాతం నుండి 121 శాతం వరకూ సాగయ్యాయి. అత్యధికంగా మెదక్ జిల్లా 121.29 శాతం మేర వివిధ పంటలు వేశారు.

అలాగే ఆదిలాబాద్‌లో 104.17 శాతం, ఆసిఫాబాద్‌లో 104.53 శాతం, నిజామాబాద్‌లో 103.68 శాతం చొప్పున పంటలు సాగయ్యాయి. రాష్ట్రంలోనే అత్యంత తక్కువగా వనపర్తి జిల్లాలో 25.96 శాతం, ములుగు జిల్లాలో 36.86 శాతం మేర వానాకాలం పంటలు సాగయ్యాయి.

# మానవ శరీరంలో పదిరోజులు పనిచేసిన పంది కిడ్నీ!

## న్యూయార్క్ వైద్యుల అద్భుత పరిశోధనలు

**న్యూయార్క్, ఆగస్టు 17:** కిడ్నీ మార్పిడి చరిత్రలో పెద్ద ముందడుగు పడింది. శాస్త్రవేత్తల పరిశోధనలు, వైద్యనిపుణుల అకుంఠిత ప్రయోగాలు విజయవంతం అయ్యాయి. అమెరికా న్యూయార్క్ లోని ఎన్‌వైయు లాంగ్‌వన్ హెల్త్ సంస్థ వైద్యులు ఒక బ్రెయిన్‌డెడ్ రోగికి పంది కిడ్నీ అమర్చగా అది ఏకంగా నెల రోజుల పాటు చక్కగా పనిచేసింది. మనిషికి పందికిడ్నీ



ఇన్ని రోజులపాటు పనిచేయడం ఇదే తొలిసారి. గతంలో న్యూయార్క్ వర్సిటీ, అలబాబా వర్సిటీచేసిన కిడ్నీ మార్పిడులు రెండుమూడురోజులపాటు మాత్రమే పనిచేసాయి అన్నీ కుదిరితే త్వరలో సాధారణ రోగులకు కూడా పంది కిడ్నీ అమరుస్తామని వైద్యబృందంచెపుతోంది. అయితే మనిషి వ్యాధి నిరోధకతకు పందిక ఇడ్నీ ఎలా పనిచేస్తుందోకూడాచూస్తామని చెపుతోంది.



## అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలు

శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి 11లో

రసాయన అవశేషాలు లేకుండా చేసే సేంద్రియ సాగు అభిలాషణీయమే గాని

## అందరికీ అలా తిండి గింజలు సరఫరా సాధ్యమయ్యే పనికాదంటున్న నిపుణులు



విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

పర్యావరణానికి, మానవుల ఆరోగ్యానికి హాని జరగకుండా నివారించడానికి సేంద్రియ వ్యవసాయం చక్కటి మార్గమనే ప్రచారం కొన్ని దశాబ్ధాలుగా జరుగుతోంది. ప్రపంచ ప్రజలందరికీ సేంద్రియ సాగు పద్ధతుల ద్వారా ఆహార ధాన్యాలు పండించి సరఫరా చేయడమే అత్యుత్తమ పరిష్కారమనే అభిప్రాయం సర్వత్రా వ్యాపించింది. ప్రపంచ జనాభా మిగతా 11లో

## 2024 ఎన్నికల్లో 151 పైచిలుకు సీట్లతో వైసీపీ ఘనవిజయం

- బాపట్ల పార్లమెంట్ స్థానంతో పాటు 6 నియోజక వర్గాల్లోనూ విజయం తధ్యం
- క్షేత్రస్థాయిలో వైకాపా పూర్తి బలం - 2024 ఎన్నికల తర్వాత టీడీపీ కనుమరుగు
- దేశ ద్రోహానికి వెనుకాడని టీడీపీ - టీడీపీ గుర్తింపు రద్దు... ఎన్నికల కమీషన్ రద్దు చేయాలి
- దక్షిణ కోస్తా జిల్లా వైకాపా రీజనల్ కో-ఆర్డినేటర్ ఎంపీ విజయసాయిరెడ్డి



11లో

# గంగవరం పోర్టు వద్ద హైటెన్షన్

- తొలగించిన ఉద్యోగులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని పోర్టు ముట్టడి - కార్మికులు, పోలీసుల మధ్య తోపులాట - కార్మికులతో పాటు పోలీస్‌లకు గాయాలు - కార్మికులను నిలువరించేందుకు ఇనుప కంచె ఏర్పాటు - గంగవరం పోర్టు వద్ద కొనసాగుతున్న హైటెన్షన్ - భారీగా తరలివచ్చిన కార్మిక సంఘం నేతలు - డిమాండ్లపై కార్మిక సంఘాలతో చర్చించిన ఆర్డీఒ







11లో

## విశాఖలో పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమం నిర్వహణ

- ఉత్తరాంధ్రలో భూములు అన్యాక్రాంతం - జనవాణిలో పలువురి నుంచి వినతులు స్వీకరణ





11లో

## అభివృద్ధి అంటే మౌళిక పురోగతికి మూలం

డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు



విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

దేవరాపల్లి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎంపిటిసిగా ఎంపీపీ గా, జెడ్పీటీసీగా, ప్రస్తుతం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి సర్వసభ్య సమావేశాలకు హాజరుకావడం ఎంతో ఆనందంగా వుందని మంత్రి తెలిపారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధిని చూడలేని మిగతా 11లో

## సచివాలయ కన్వీనర్లకు బీమా సదుపాయం : కె కె రాజు



11లో

## రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి గవర్నర్‌కు వివరణ



జగదాంబ, ఆగస్టు17, ప్రభాతవార్త

రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలపై ఒక శ్వేతపత్రాన్ని అభ్యర్థించండి రుణాలు,చెల్లించని బిల్లులు, తనఖా ఆస్తులు, నిధుల మళ్ళింపు విషయాలపై మేము మీ దృష్టికి తీసుకురావాలను కుంటున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందరేశ్వరి రాష్ట్ర గవర్నర్ అబ్దుల్‌నాజర్‌కు రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలపై ఒక శ్వేత పత్రాన్ని అభ్యర్థించారు. దీనిలో భాగంగా కొన్ని ఆర్థిక క్రమరాహిత్యాలు దీంతో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందని తెలుస్తుంది. ఇది ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. మన రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, మన రాష్ట్రాన్ని ఉచ్చులోకి నడిపించడం లో గత నాలుగేళ్ళలో రుణభారం మిగతా 11లో

## మౌళిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత

- కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడం

: పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి



11లో

## ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేయాలి

- 86వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

: గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



8లో



## సిరులు.. కురిపించే శ్రావణ లక్ష్మి పూజలు నేటి నుంచే

ప్రారంభమైన నిజ శ్రావణమాసం

శ్రావణమాసం విశిష్టత తెలుసుకుందాం

10లో

## ఏపి ఛాంబర్స్ మహిళా పారిశ్రామికవేత్తల నెట్‌వర్కింగ్ సమావేశం





11లో

## సమాజ అభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర కీలకమైనది

జిల్లా కలెక్టర్ రవిపట్టంశెట్టి, ఎస్పీ కేవి మురళీకృష్ణ



10లో

అరకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో

## ఘనంగా ఏపీయుడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం



10లో

## గోదావరి టైటాన్స్ జట్టు విజయం

- మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన గోదావరి టైటాన్స్ కెప్టెన్ సిఆర్ జ్ఞానేశ్వర్



8లో

# ఓటర్ల జాబితాల డోర్ టు డోర్ వెరిఫికేషన్ పక్కాగా నిర్వహించాలి

## 18 ప్లస్ యంగ్ ఓటర్లను ఎక్కువగా నమోదు చేయాలి : జిల్లా సంయుక్త కలెక్టర్ శివ శ్రీనివాసు

పాడేరు, ఆగస్టు 17,ప్రభాతవార్త

జిల్లాలో నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా డోర్ టు డోర్ వెరిఫికేషన్ ఇప్పటివరకు సుమారు 49శాతం వెరిఫికేషన్ పూర్తయిందన్నారు. జిల్లాలో 2,87,252 గృహాలలో 7,28,803 మంది ఓటర్లకు 1008 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓటరు జాబితాలో 18,19 సంవత్సరాల వయసు గల ఓటర్లు మూడు శాతం ఉండాల్సి ఉండగా కేవలం 1.25 శాతం మాత్రమే ఉన్నందున కాలేజీ విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకొని ఓటరు నమోదు చేయాల్సి ఉంది. ఓటరు నమోదుకు వి.హెచ్.ఎల్ యాప్, నేషనల్ ఓటర్ సర్వీస్ పోర్టల్ వెబ్సైట్ వినియోగించవచ్చు. అదేవిధంగా హౌస్ టు హౌస్ వెరిఫికేషన్‌కి ఇంటికి వచ్చే బి.ఎల్.ఓలకు ఫారం-6 ఇవ్వడం లేదా నేరుగా తహశీల్దార్‌కు అందజేస్తే ఇ.ఆర్.ఓనెట్‌లో నమోదు చేస్తారు.

### కొత్తగా నమోదైన ఓటర్లకు ఎపిక్ కార్డుల పంపిణీ...

కొత్తగా ఓటరుగా నమోదైన 12,364 మంది ఓటర్లకు పోస్టు ద్వారా వారి ఇళ్లకే ఎపిక్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు జేసి తెలిపారు. ఎపిక్ కార్డు బాగు లేకపోయినా, పేరు, ఫోటో తప్పులున్నా, ఫారం-8లో దరఖాస్తుసుకోవాలన్నారు. మైగ్రేషన్ ఓటర్ల విషయంలో పంచనామా నిర్వహించి, సరిగా నిర్ధారించుకుని తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు. ఒక నియోజక వర్గం నుండి మరొక నియోజకవర్గానికి, ఒకే నియోజకవర్గంలో వేరే పోలింగ్ బూత్‌కు మార్పు చేయాల్సి వచ్చిన సందర్భంలో ఫారం.8లో దరఖాస్తు చేయించి, సరైన ధృవీకరణ పత్రాలు తీసుకుని, మార్పులు చేర్పులకు చర్యలు తీసుకోవాలన్నారు.

### తొలగింపులు....

మరణించిన, డూప్లికేట్, శాశ్వతంగా షిఫ్ట్ అయిన ఓటర్ల గూర్చి తగు విచారణ జరిపి పక్కా ఆధారాలతో ఫారం-7 ద్వారా తొలగించాలని సూచించారు. ఓటర్ల జాబితాలో మృతులను గుర్తించినప్పుడు నిబంధనల మేరకు ఫారం 7 జనరేట్ చేసి, ఓటరు మరణ ధృవీకరణ పత్రం సేకరించి, తప్పనిసరిగా నోటీసు ఇచ్చి తొలగించాలని అన్నారు. మరణ ధృవీకరణ పత్రం లేని సందర్భంలో పంచనామ తప్పనిసరి, పంచనామాలో కుటుంబ సభ్యుని సంతకం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. గత జనవరి ఐదు నుండి నేటి వరకు తొలగించిన ఓటర్ల వివరాలు ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పునః సమీక్షించి నిర్ధారణ చేసుకోవాలన్నారు. అదేవిధంగా డూప్లికేట్ ఫోటో, పేర్ల తప్పులు, ఒకే నియోజకవర్గం పరిధిలో ఒకే పేరు, వేర్వేరు పేర్లతో ఒకే ఫోటో తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

### జీరో నంబర్ గృహాలు.....

జీరో డోర్ నంబర్, ఒకే డోర్ నంబర్‌లో పది కన్నా ఎక్కువ ఓటర్లు, తదితర అంశాలు క్షుణ్ణంగా పరిశీలించి ఇంటిపన్ను రశీదు ఆధారంగా వాస్తవికతను గుర్తించాలని సూచించారు. జిల్లాలో 13,269 జీరో నంబర్ గృహాలుండగా ఇప్పటి వరకు హౌస్ టు హౌస్ వెరిఫికేషన్ ద్వారా 7,903 నంబర్లను సవరించారు. అదేవిధంగా మరో 65 జంక్ కేరక్టర్లు ఉండగా ఐదు సవరణలు పూర్తీ చేశారు. ఒకే ఇంట్లో పది మంది కన్నా ఎక్కువ ఓటర్లు ఉన్న 3,645 గృహాలలో 1,969 గృహాలు వెరిఫికేషన్ పూర్తీ చేసి 2,541 సవరణలు చేశారు. అదేవిధంగా వందేళ్ళు పైబడిన 68 మంది ఓటర్లను గుర్తించి 62 మందిని వెరిఫై చేసి 43 సవరణలు చేశారు.

### పివిటిజి ఓటర్లు....

పివిటిజి ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు గత మూడు నెలల్లో 18 వేల మంది పివిటిజిలను ఓటరుగా నమోదు చేసారు. పివిటిజిల జనాభా 2.33 లక్షల మంది ఉండగా అందులో 18 ఏళ్ళు పై బడిన వారు 1.52 లక్షల మంది ఉన్నారు. కాగా 1.34 లక్షల మందిని ఓటరుగా నమోదు చేయడం జరిగింది. మిగిలిన 18 వేల మందిని కూడా ఓటరుగా నమోదు చేయటానికి చర్యలు తీసుకున్నారు.

### జేసి శివ శ్రీనివాసు చేసిన సూచనలు....

బి.ఎల్.ఓలు తప్పని సరిగా ప్రతి ఇంటినీ సందర్శించాలి. సర్వే ద్వారా ఓటర్ల జాబితా సవరణకు, సజావు పరచటానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలి. రాజకీయ పార్టీల ప్రతినిధులు వారి తరుపున నియమించిన బూత్ లెవల్ ఏజంట్లను బిఎల్ఒలతో పంపించి సహకరించాలి. హౌస్ టు హౌస్ సర్వేకు వచ్చిన ఎన్నికల సిబ్బందికి ప్రజలు సహకరించాలి. కొత్తగా ఓటరు నమోదుకు యువత ముందుకు రావాలి. బి.ఎల్.ఓ.లు ఎటువంటి పొరపాట్లు జరగకుండా హౌస్ టు హౌస్ సర్వే పక్కాగా నిర్వహించాలి. థర్డ్ పార్టీ వేర్ఫికేషన్ ఉన్నందున బిఎల్వోలు రికార్డు పక్కాగా సిద్ధం చేసుకోవాలి.

# ఆదివాసీ హక్కులు రక్షణకై ఉద్యమం

## జీవో నెం.3 రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించాలి -అధిక ధరలు, విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి -జగన్ ప్రభుత్వంలో రద్దు చేసిన ఆదివాసీ పథకాలు పునర్దురణ చేయాలి -సి.పి.ఎం పార్టీ జిల్లా ప్లీనరీ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కె.లోకనాధం డిమాండ్

పాడేరు, ఆగస్టు17, ప్రభాతవార్త




ఆదివాసి హక్కులు రక్షణ కోసం ఆదివాసీ పోరాటాన్ని ఉధృతం చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కె.లోకనాథం పిలుపునిచ్చారు. పిఎంఆర్‌సి కాలనీలో ఉన్న సిపిఎం ఆఫీస్‌లో అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు కమిటీ జిల్లా ప్లీనరీ సమావేశం నిర్వహించింది. కిల్లో సురేంద్ర అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ప్లీనరీ సమావేశంలో జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స ప్రారంభించారు. ప్లీనరీ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కె.లోకనాథ మాట్లాడుతూ జీవో నెం.3 రిజర్వేషన్‌కు చట్టబద్ధత కల్పించకపోవడం వల్ల గిరిజన ప్రాంతంలో సుమారు 2000 ప్రభుత్వ ఉద్యోగ అవకాశాల్లో స్థానిక గిరిజనులకు తీవ్రమైన అన్యాయం జరిగిందని, చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రూల్ రిజర్వేషన్ అమలు చేయడం దారుణమని అన్నారు. ఐదో షెడ్యూల్ ప్రాం తాలను పరిరక్షించవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్న మోడీ ప్రభుత్వం జీవో నెం.3 రిజర్వేషన్ రద్దైన కనీసం నేటికీ స్పందించకపోవడం దారుణమని అన్నారు. సుప్రీంకోర్టులో రివ్యూ పిటేషన్ పెండిం గ్లో ఉండగా మరోపక్క అడ్డగోలుగా ఏజెన్సీ ప్రాంత పోస్టులను మైదాన ప్రాంతాలకు బదిలీ చేయడం కాకుండా, గిరిజనేతరులతో భర్తీ చేయడం ఆదివాసులకు తీవ్ర నష్టం చేకూరుస్తుందని సిపిఎం పార్టీ భావిస్తుందని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని అధికారంలో రాకముందు మోడీ ప్రకటించి నేటికి 9సం. అయిందని కానీ ఇచ్చిన హామీ అమలు చేయడం లేదని, భర్తీ చేసి ఉంటే 16 కోట్ల ఉద్యోగాలల్లో నిరుద్యోగులకు ఉపాధి లభించేది దాని అన్నారు. మరో పక్క కేంద్ర ప్రభుత్వం ఖాళీలను భర్తీ చేయకుండా వివిధ చిన్న తరహా పరిశ్రమలు మూసేసి సుమారు రెండు కోట్ల మంది చిన్న ఉద్యోగాలు, కార్మికులను రోడ్డుపాలు చేసిందని, సైన్యంలో కూడా కాంట్రాక్ట్ ప్రాతిపదిన అగ్నిపత్ పేరుతో నాలుగు సంవత్సరాల కాల పరిమితితో కాంట్రాక్ట్ పద్ధతిలో రిక్రూట్మెంట్ చేయడం చాలా దారుణమైన చర్యాన్ని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రోజూ రోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెంచుతుందని, కృత్రిమ కొరతను సృష్టించే కార్పోరేట్ కంపెనీలకు అదుపు చేయడానికి అవసరైన చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. గ్యాస్ ధర 450 నుండి 1150 రూపాయలకు పెరిగిందని, ఉల్లి, టమాట ధర ప్రజలపై మోపి కార్పొరేట్ శక్తులకు రూ.20 లక్షల కోట్ల రాయితీ, రుణమాఫీ కల్పించడం అన్యాయం అని విమర్శించారు. సి.పి.ఎం జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స మాట్లాడుతూ విద్యుత్ రంగాన్ని సంస్కరణలు పేరుతో ముక్కలు చేసి అదాని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం, దానికి తోడు జగన్ ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా హైడ్రో పవర్ ప్రాజెక్టు పేరుతో అడవులను కార్పొరేట్ అప్పగించడం కోసమే అటవీ సంరక్షణ చట్టాన్ని ఏకపక్షంగా సవరణలు చేశారని అన్నారు. స్మార్ట్ మీటర్ పేరుతో విద్యుత్ ఛార్జీలు వసూలు చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదని అన్నారు. ప్రజలపై భారాలు మోపారనీ, రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలు అమలు చేయకపోతే రుణాలు ఇచ్చే ప్రసక్తి లేదని కండిషన్స్ పెట్టి కేంద్ర ప్రభుత్వం తన ప్రజావ్యతిరేక విధానాలను రాష్ట్రాలపై అమలు చేస్తే కనీసం జగన్ ప్రభుత్వం వ్యతిరేకించలేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మరింత దూకుడుగా ప్రజలపై భారం మోపుతోందని అన్నారు. మణిపూర్‌లో కార్పొరేట్, మతోన్మాద శక్తులు ఎజెండా అమలు చేసి ప్రజలను ఊచకోతకు గురిచేశారని విమర్శించారు. అనంతగిరి జెడ్పీటీసీ డి.గంగరాజు, బి.సి.హెచ్.పడాల్,ఉమ,పార్టీజిల్లాకమిటీ సభ్యుల, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భార్యను కడుపులో కర్రతో కొట్టి చంపిన భర్తను అరెస్ట్ చేసిన పాడేరు పోలీసులు

పాడేరు, ఆగస్టు17, ప్రభాతవార్త



అయినాడ పంచాయతీ పెద్ద పొలం గ్రామంలో శనివారం రాత్రి 9గం.కి భార్య భర్తలు గొడవ పడుతుండగా భర్త తమర్ల బాలరాజు (38) పెద్ద పొలం, అయినాడ పంచాయి తీ తన భార్య అయిన తమర్ల చిత్రో(30)ను చంపాలని ఉద్దేశంతో భార్యకు ఉన్న పొట్టలో ఉన్న కాయ గురించి తెలిసి అక్కడ కర్రతో కొట్టగా మరణించింది. ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూ పాడేరు పోలీసుల భర్త తామర్ల బాలరాజును గురువారం అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశ పెట్టి రిమాండ్‌కు తరలించామనీ పాడేరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ తెలిపారు.

# క్రిష్టియన్ మైనార్టీ ఫైనాన్స్ డైరక్టర్‌కు ఘనసన్మానం



రాజవొమ్మంగి, అగష్టు 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి పాస్టర్ సిహెచ్.జకరయ్య మందిరంలో గురువారం ఇటీవల ఆంధ్రప్రదేశ్ క్రిష్టియన్ మైనార్టీ ఫైనాన్స్ డైరక్టర్‌గా భాధ్యతలను స్వీకరించిన కుండా జాన్‌వెస్లీని సన్మానించారు. ఏయస్ఆర్ జిల్లా కోర్ కమిటీ యం.బాబూరావు అద్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాస్టర్ల అసోసియేషన్ తరుపున జాన్‌వెస్లీకి పూలమాలలు వేసి శాలువాలను కప్పి సత్కరించారు. ఈకార్యక్రమంలో వి.తిమోతి, మణికుమార్, ఆర్.చంద్రపాల్, ఎటపాక కృపారత్నం, గంగాధర్, రాజవొమ్మంగి మండల గౌరవ అద్యక్షులు డి.సత్యానందం,, ప్రెసిడెంట్ పి.బాబూరావు, వైస్ ప్రసిడెంట్ కె.అబ్రహాం, బి.ప్రసాద్, బి.శోభన్‌బాబు, కె.శ్యామూల్, ఏయస్.ఆర్.జిలా కోర్‌కమిటీ యం.బాబూరావు పాల్గొన్నారు,.

# పచ్చదనానికి పాతరేసారు

## గోపాలపట్నం వుడాకాలనీలో చెట్ల నరికివేత

## ప్రయివేట్ కేటరర్ నిర్వాకం : సహకరించిన స్థానికులు



గోపాలపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

ఒకపక్క ప్రభుత్వం మొక్కలు నాటండి, చెట్లను పెంచండి అని నినాదాలిస్తుంటే స్థానికంగా వున్న గోపాలపట్నం వుడాకాలనీ లో ఇందుకు విరుద్ధంగా పచ్చగా ఏపుగా పెరిగిన చెట్లను నరికివేయడం స్థానికంగా చర్చనీయాంశమయ్యింది. గ్లోబల్‌వార్మింగ్ కారణంగా వాతావరణం వేడెక్కిపోతున్న తరుణం లో చెట్ల ఆవశ్యకత గురించి పర్యావరణ వేత్తలు అహర్నిశలు ప్రజలను అప్రమత్తం చేస్తుంటే ఇక్కడ మాత్రం చెట్లను నరికివేయడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జివిఎంసి 92 వార్డు పరిధి గోపాలపట్నం పెట్రోల్‌బంకు వద్ద నున్న వుడాకాలనీలో పార్కును నగరపాలక సంస్థ వారు పర్యవేక్షిస్తున్నారు. పలుమార్లు లక్షలాది రూపాయలతో అభివృద్ధి చేయడంతో పాటు ఉద్యానవన శాఖ సహకారంతో మొక్కలు నాటి వాటిని సంరక్షించే భాధ్యతను చేపడుతున్నారు. ఇందుకు గాను బోరుబావిని ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్‌ను సమకూర్చడం గమనార్హం. ఈ నేపధ్యంలో పార్కులో పచ్చదనం వికసించడంతో స్థానికులు ఆహ్లాదం వ్యక్తం చేస్తుండడంతో పాటు సాయం సంధ్య వేళల్లో సేదతీరుతుంటారు.

### రాత్రికి రాత్రే చెట్ల నరికివేత

సదరు పార్కును స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా గుర్తించి గత వారం రోజులుగా జివిఎంసి, సచివాలయం సిబ్బంది పరిశుభ్ర పనులను చేపడుతున్నారు. చెత్త చెదారాలను తొలగించడంతో పాటు చిన్న చిన్న పిచ్చి మొక్కలను తొలగించి పార్కును సుందరంగా తీర్చిదిద్దే చర్యలు చేపడుతున్నారు. ఇదే అదనుగా భావించిన కాలనీలోనే నివాసముంటున్న ఒక ప్రయివేటు కేటరర్ బుధవారం రాత్రి చెట్లను నరికివేసి కలపను తన షెడ్డుకు తరలించేసాడు. ఏపుగా పెరిగిన పెద్ద పెద్ద చెట్లను నరికివేయడంతో పాటు కొమ్మలను కూడా ఇష్టారాజ్యంగా నరికేసి తరలించాడు. వంట సరుకుగా ఉపయోగపడే దుంగలను వ్యాను సాయంతో తీసుకుపోయిన సదరు కేటరర్ మిగిలిన చెత్తా చెదారాన్ని పార్కులోనే వదిలివేయడం దారుణం.

### సహకరించిన స్థానికులు

సదరు క్యాటరర్‌ను చెట్లను నరికి తీసుకుపొమ్మని స్థానికంగా నివాసముంటున్న కాలనీవాసులే చెప్పినట్టు వినికిడి. అర్ధం పర్ధం లేకుండా బరి తెగించి చేసిన ఈ నిర్వాకానికి కొందరు కాలనీవాసులే అసలు కారణమన్న విమర్శలు వినవస్తున్నాయి. ఎటువంటి అనుమతులు తీసుకోకుండా వృక్షాలుగా ఎదిగిన చెట్లను మొదళ్ళకు నరికివేయడం పర్యావరణానికి తూట్లు పొడిచినట్టేనని పర్యావరణవేత్తలు విమర్శిస్తున్నారు. సంవత్సరాలకు తరబడి ఎదిగిన చెట్లను ఒక్క రాత్రిలో మిషన్ల సాయంతో తొలగించడం, దీనికి కారణమైన వారిపై చర్యలు చేపట్టాలన్న డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

### ఖంగు తిన్న జివిఎంసి సిబ్బంది

స్వచ్ఛసర్వేక్షణ్‌లో భాగంగా గుర్తించి పనులు చేపడుతున్న పార్కులో రాత్రికి రాత్రి చెట్లను నరికివేయడంతో జివిఎంసి, సచివాలయ సిబ్బంది ఖంగు తిన్నారు. గురువారం ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో సమీక్ష చేపట్టనున్న నేపథ్యంలో పార్కు అంతా నరికిన కొమ్మలతో నిండిపోవడంతో యుద్ధప్రాతిపదికన ఉదయం నుంచి తరలింపు చేపట్టారు. యంత్రాల సాయంతో మొత్తం నాలుగు లారీలకు సరిపడా చెట్ల కొమ్మలను తరలించారు. అర్ధాంతరంగా ఎవరి వద్ద అనుమతి తీసుకోకుండా రాత్రికి రాత్రి చెట్లను నరికివేడయం క్షమించరాని నేరమని, అందుకు భాధ్యులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని సిబ్బంది తెలిపారు.

### జెడ్సీ వివరణ

ఈ వ్యవహారంపై 8వ జోన్ కమీషనర్ మల్లయ్యనాయుడును వివరణ కోరగా చెట్లను నరకడం దారుణమన్నారు. అందుకు భాధ్యులైన వారిపై చర్యలు చేపడతామన్నారు. అవసరమైతే పోలీసులకు ఫిర్యాదు చేస్తామని, పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి భాధ్యతగా గుర్తించాల్సి వుందన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేయాలి

## - 86వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

## గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

ఫకీర్‌తఖీయా ఎస్సీ కాలనీ సచివాలయం పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని 86వ వార్డు డ్యాక్‌యార్డ్ సచివాలయం పరిధిలోని రాజీవ్ నగర్‌లో గాజువాక శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర అదనపు కార్యదర్శి 86వ వార్డు వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దామా సుబ్బారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాజువాక వైఎస్సార్సీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం వార్డు అధ్యక్షులు వెలుగుల పరుశురాముడు జిల్లా కార్యదర్శి చేగొండి శ్రీనివాసరావు, జెసిఎస్ మండల కన్వీనర్లు వాడపల్లి రామచంద్ర రాజు సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ పట్నాయక్, బాలకృష్ణ వార్డు మహిళా అధ్యక్షురాలు నిర్మల కన్వీనర్లు రాజ్యలక్ష్మీ పత్తిపాటి శ్రీనివాసులు నజీర్, కాసిం గణేష్ వరలక్ష్మీ, సుబ్బరాజు, మస్తాన్ అర్జున్ భారతి తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి టైటాన్స్ జట్టు విజయం

## - ఏపీఎల్ మ్యాచ్‌లో వైజాగ్ వారియర్స్-గోదావరి టైటాన్స్ జట్లు

## - 56 పరుగులు తేడాతో ఆరు వికెట్లు నష్టానికి విజయం సాధించిన గోదావరి టైటాన్స్ జట్టు

## - మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన గోదావరి టైటాన్స్ కెప్టెన్ సిఆర్ జ్ఞానేశ్వర్

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైజాగ్‌లోని డాక్టర్ వైఎస్సార్ ఏ సిఏ విడిసి ఏ క్రికెట్ స్టేడియంలో ఏపీ ఎల్ లీగ్ మ్యాచ్‌లు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం జరిగిన మొదటి మ్యాచ్లో వైజాగ్ వారియర్స్ గోదావరి టైటాన్స్ జట్లు తలపడ్డాయి. 56 పరుగులు తేడాతో గోదావరి టైటాన్స్ ఘన విజయాన్ని సొంతం చేసుకుంది తొలత టాస్ గెలుచుకున్న వైజాగ్ వారియర్స్ ఫీల్డింగ్ ఎంచుకుని బరిలోకి దిగారు బ్యాటింగ్ తీసుకున్న గోదావరి టైటాన్స్ బ్యాట్స్ మాన్లు మైదానంలో చెలరేగిపోయారు. 20 ఓవర్లలో ఆరు వికెట్లు నష్టానికి 191 పరుగులు సాధించారు. ఓపెనర్‌గా దిగిన గోదావరి టైటాన్స్ కెప్టెన్ సిఆర్ జ్ఞానేశ్వర్ 53 బంతులలో ఆరు సిక్స్‌లు మూడు ఫోర్లతో 80 పరుగులు చేసి చివరి వరకు మైదానంలో నిలిచి అవుట్ ఆయ్యాడు. తరువాత దిగిన బ్యాట్స్ మాన్యన్లు వెంటనే అవుట్ అయిన పరిస్థితి నెలకొంది. నాలుగో స్థానంలో మిడిల్ ఆర్డర్లో దిగిన వై.సందీప్ కెప్టెన్‌తో దీటుగా 38 బంతులలో మూడు సిక్స్‌లు ఐదు ఫోర్లుతో 63 పరుగులు చేశాడు. వీరిద్దరూ జత కలిసి ఆర్ధ సెంటరీలు పూర్తిచేసుకుని 91 బంతులలో 144 పరుగులు చేసి బలమైన పార్ట్నర్షిప్‌గా నిలిచి గోదావరి టైటాన్స్ జట్టుకు అత్యధిక స్కోర్‌ని అందించారు. చివరి ఓవర్ల సమయంలో ఇద్దరు అవుట్ అయిన పరిస్థితి నెలకొంది, దీంతో గోదావరి టైటాన్స్ బ్యాట్స్ మ్యాన్లు ఆరు వికెట్ల నష్టానికి వైజాగ్ వారియర్స్ ముందు 192 పరుగుల టార్గెట్ ని నిలిపారు. వైజాగ్ వారియర్స్ బౌలర్లు సమిష్టిగా రాణించేలేది పరిస్థితి నెలకొంది. బ్యాటింగ్ బరిలోకి దిగిన వైజాగ్ వారియర్స్ క్రీడాకారులు 192 పరుగులు టార్గెట్ సుపూర్తి చేయలేకపోయారు. కేవలం 17 ఓవర్ల వద్దే 135 పరుగులు చేసి ఆల్ అవుట్ అయిన పరిస్థితి నెలకొంది. వైజాగ్ వారియర్స్ కెప్టెన్ కె అశ్విన్ హెబ్బార్ 19 బంతుల్లో 36 పరుగులు చేసి ఔట్ అయ్యి నిరుత్సాహపరిచారు. మిడిల్ ఆర్డర్లో దిగిన బ్యాటెక్స్మన్లు కె కరణ్‌షిండే కె ఎస్ ఎన్ రాజు పార్ట్నర్ షిప్‌లో 68 పరుగులు చేసినప్పటికీ వారు కూడా అవుట్ అవ్వడంతో తర్వాత దిగిన వారందరూ వరుసగా ఓటమి పాలయ్యారు. గోదావరి టైటాన్‌స బౌలర్ షేక్ ఇస్మాయిల్ మూడు ఓవర్లలో 13 పరుగులు ఇచ్చి 3 వికెట్లు కైవసం చేసుకున్నాడు తర్వాత బౌలర్ కెవి శశికాంత్ 3 ఓవర్లలో 11 పరుగులు ఇచ్చి 2 వికెట్లు సొంతం చేసుకున్నాడు అదేవిధంగా టి విజయ్ 4ఓవర్లలో కేవలం 19 పరుగులు ఇచ్చి 2వికెట్లు కైవసం చేసుకుని చక్కని బౌలింగ్ చేశారు. గోదావరి టైటాన్‌స బౌలర్లు అందరూ సమిష్టిగా రానివ్వడంతో వైజాగ్ వారియర్స్ 17 ఓవర్లకే ఆల్ అవుట్ చేసి విజయం కైవసం చేసుకున్నారు. గోదావరి టైటాన్స్ కెప్టెన్ సిఆర్ జ్ఞానేశ్వర్ వీరోచిత ఆటతీరు ప్రదర్శనతో అత్యధిక పరుగులు చేసిన నేపథ్యంలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచారు.

# జనసేన పార్టీలో చేరిన అంగురి లక్ష్మిశివకుమారి

## కండువావేసి పార్టీలోనికి ఆహ్వానించిన పవన్‌కళ్యాణ్



పాయకరావుపేట, ఆగష్టు 17

ప్రభాతవార్త

టిడిపి రాష్ట్రమహిళా ఉపాధ్యక్షురాలుగా 2011నుంచి 2019వరకూ ఎంఎల్‌సిగా గతంలో పనిచేసిన అంగురి లక్ష్మిశివకుమారి గురువారం జనసేన సీనియర్‌నాయకులు ఆపార్టీ రథసారధి గెడ్డంబుజ్జి ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. జనసేనపార్టీరాష్ట్రఅధ్యక్షులు పవన్‌కళ్యాణ్ అంగురిలక్ష్మికి పార్టీ చిహ్నాంగల కండువావేసి పార్టీలోనికి సాదరంగా ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో కుందుల దుర్గేష్, జగ్గన్నదొర, సూర్యనారాయణ, నల్లలరాజు తదితరులు ఉన్నారు.

# సీనియర్ జర్నలిస్టు ప్రసాద్‌కు సన్మానం

పాయకరావుపేటరూరల్, ఆగష్టు 17 ప్రభాతవార్త




సీనియర్ జర్నలిస్టు పాయకరావుపేట టౌన్‌వార్తవిలేఖరి గెద్దాడవెంకటదుర్గాప్రసాద్‌బాబును ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ నాయకులు గురువారం సన్మానించారు. ఏపియూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా ఎస్‌రాయవరం మండలం అడ్డురోడ్డులో కొంతమంది ఉత్తమసీనియర్ పాత్రికేయులను సన్మానించారు. ఇందులో భాగంగా పాయకరావుపేటకు చెందిన ఏపియూడబ్ల్యూజే మాజీకౌన్సిల్ మెంబర్‌గా పనిచేసిన వార్తవిలేఖరి జివిడి ప్రసాద్‌బాబును అనకాపల్లి జిల్లా అక్రిడేషన్ మెంబర్ కోరాడచంద్రరావు,ప్రెస్‌క్లబ్ గౌరవఅధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి దాసరిశ్రీనివాసకుమార్,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు కుందూరురాణా, కార్యదర్శి లోవరాజు, జిల్లాయూనియన్ నాయకులు రాయవరం మండలం ఎంఈఓ, ఆదర్శకాలేజీ కరస్పాండెంటు రాజు తదితరులు సన్మానించారు. సన్మానగ్రహీత ప్రసాద్ 15ఏళ్ళకు పైగా ఆంధ్రప్రభ విలేఖరిగాను 10ఏళ్ళు టివి5 విలేఖరిగా పనిచేసారు. ప్రస్తుతం గత 10ఏళ్ళుగావార్త విలేఖరిగా పనిచేస్తున్నారు. అనేక వార్తాకధనాల ద్వారా అధికారులలో చైతన్యం తీసుకువచ్చి పలుసమస్యల పరిష్కారానికి కృషిచేసారు. ఈ సందర్భంగా సన్మానగ్రహీత ప్రసాద్‌ను పలువురు అభినందించారు.

# రెండు రిజర్వాయర్లను పరిశీలించిన ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్

## సాగునీటి పరిస్థితిని ఉన్నతస్థాయి అధికారులకు తెలియజేస్తాం : ఇఇ కె.సుబ్బయ్య



రాజవొమ్మంగి, అగష్టు 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం రాజవొమ్మంగి పంచాయతీ అప్పలరాజుపేట సమీప వట్టిగడ్డ రిజర్వాయిరు, జెడ్డంగిలో మదేరువాగు ఎడమ కాల్వలను గురువారం రంపచోడవరం చిన్నతరహా నీటిపారుదల శాఖ ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్ కె.సుబ్బయ్య, ఇన్‌చార్జి ఏఇ హరి పరిశీలించారు. వట్టిగడ్డ రిజర్వాయిర్ ద్వారా సుమారు 3వేల ఎకరాల సాగు భూమి నీరు అందాలి. కాలువ గండ్లు పడి మూడు పంచాయతీల పరిధిలో సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీ ఏడాది అధికారులు వచ్చి రిజర్వాయిర్లు, గండ్లు ప్రాంతాలను చూసి వెళ్తున్నారని లబ్బర్తి యంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు ఇఇకి తెలిపారు. తాను కాకినాడ నుండి నెల రోజులు క్రితమే బదిలీపై వచ్చానని, గతంలో పూడిక తీతకు రూ.10.38 లక్షలు, ట్రఫ్‌లీకేజీ వద్ద కాంక్రీట్ పనులకు రూ.23.10 లక్షలు అంచనా వేసి ప్రతిపాదనలను ఉన్నతస్థాయి అధికారులకు పంపారన్నారు. ఈపనుల చేసే ప్రాంతాలను చూడటానికి వచ్చానని, ఐటిడిఏ పిఓవారికి సాగునీటి సమస్యల వివరాలను తెలుపుతానని ఇఇ సుబ్బయ్య వెల్లడించారు. జెడ్డంగి మదేరు ఆనకట్ట ఎడమ కాలువ పూడికతీతను రైతులు స్వచ్ఛందంగా చేసుకోవడం జరిగింది. ఈకాలువ ద్వారా 1,400 ఎకరాల సాగు భూమికి నీరు అందాల్సి ఉంది, ఈప్రాంతాలను ఆయన చూసారు. పూడికతీతకు రూ.9.68 లక్షలు, కాంక్రీట్ పనులకు రూ.13.30 లక్షలుతో ప్రతిపాదనలు ఇప్పటికే ఉన్నతస్థాయి అధికారుల వద్ద ఉన్నట్లు చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావుకు ఇఇ వివరించారు. ఈకార్యక్రమంలో రంపచోడవరం ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్ కె.సుబ్బయ్య, ఇన్‌చార్జి ఏఇ హరి, లబ్బర్తి యంపిటిసి గొల్లపూడి పెద్దిరాజు, దూసరపాము యంపిటిసి నల్లా సత్యనారాయణ, చెరుకుంపాలెం సర్పంచ్ దాసరి నాగేశ్వరరావు, లస్కర్ నజీముల్లా, తోలాటి దుర్గాప్రసాద్, రైతులు పాల్గొన్నారు.



# రాజవొమ్మంగి సాయిబాబా ఆలయంలో అన్నదానం

రాజవొమ్మంగి, అగష్టు 17, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి సాయిబాబా ఆలయంలో అన్నదాన కార్యక్రమం జరిగింది. కృష్ణవేణి (ఎపిఎఫ్‌డిసి ప్లాంటేషన్ మేనేజర్), సాయి బ్రహ్మేంద్ర, శ్రీదేవి, రామోజి పోతురాజు మాష్టారు, ముత్తుర్తి సత్యనారాయణ మూర్తి దాతలు అన్నదానానికి సహాకారం అందించారని కమిటీ సభ్యులు తెలిపారు. ప్రతీ గురువారం జరిగే అన్నదాన కార్యక్రమంలో దాతలు ఉంటే ముందుగా కమిటీని సంప్రదించాలని కోరుతున్నారు.

# సిఐ పదోన్నతిపై అభినందనలు తెలిపిన ప్రజాప్రతినిధులు



రాజవొమ్మంగి, అగష్టు 17, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి ఎస్ఐ పనిచేస్తూ సిఐగా పదోన్నతి పొందిన తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్‌ను గురువారం పోలీస్‌స్టేషన్‌లో దూసరపాము సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, పార్టీ శ్రేణులు కలిసి పుష్పగుచ్చాలను ఇచ్చి అభినందనలు తెలిపారు. ఈసందర్భంగా సర్పంచ్ శివ మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో గోపి నరేంద్రప్రసాద్ ప్రజలకు అందించిన సేవలు అమోఘమని అన్నారు. గ్రామాల్లో యువకులు చెడు మార్గాల వైపు వెళ్ళకుండా క్రీడలు పట్ల ఆశక్తి కలిగించడానికి వాలీబాల్ కిట్లు ఇవ్వడం, పోటీలను నిర్వహించారని ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ వెల్లడించారు. దిశ యాప్, రోడ్ల ప్రమాదాల నివారణకు పాటించాల్సిన జాగ్రత్తలపై విస్రృతంగా గోపి నరేంద్రప్రసాద్ అవగాహన కల్పించారన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చీడి శివ, ఉపసర్పంచ్ అధికారి సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్ మంతెన ముసలయ్య, వైసిపి నాయకులు పోతంశెట్టి ప్రసాద్, ఆవాల ఏసు పాల్గొన్నారు.

# గ్రూప్ 1 ఆఫీసరుగా ఎటిడబ్ల్యూఓ ఎంపిక

రాజవొమ్మంగి, అగష్టు 17, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల గిరిజన సంక్షేమ సహాయాధికారి హాసిని గ్రూపు..1 ఆఫీసరుగా ఎంపికయ్యారు. 17 తేదీన వెలువడిన ఫలితాలు వెలువడ్డాయి. 2 లక్షలు మంది పరీక్షలు వ్రాయగా, 110 మంది ఎంపికయ్యారని హాసిని అన్నారు. జిల్లా మెడికల్ అండ్ హెల్త్‌లే ఆఫీసరుగా కేటగిరీకి ఎంపిక కావడం జరిగిందని హాసిని తెలిపారు. కొద్దిరోజుల్లో అధికారుల నుండి వెలువడిన ప్రాంతాల ప్రకారం జిల్లాస్థాయి అధికారిగా బాధ్యతలను స్వీకరించనున్నట్లు ఆమె వెల్లడించారు..

# రైతు ఉత్పాదక సంఘాల్లో మహిళారైతులతో కమిటీని చేయండి

## ఏపిఎం ఆదినారాయణ



రాజవొమ్మంగి, అగష్టు 17, ప్రభాతవార్త

మహిళా రైతులు 15 మంది గ్రూపుగా ఏర్పాటు చేయాలని విఓఏలకు రాజవొమ్మంగి వెలుగు ఏపియం ఆదినారాయణ సూచించారు. గురువారం రాజవొమ్మంగి వెలుగు కార్యాలయంలో మండల మహిళా సమైఖ్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి అద్యక్షతన విఓఏలతో సమావేశం జరిగింది. స్త్రీనిధి, టియస్‌పి రుణబకాయిలు వసూలు లక్ష్యం పూర్తి చేయాలని స్త్రీ నిధి మేనేజర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. లోకోస్ యాప్‌లో ఆన్‌లైన్‌పై సమీక్షించారు. సభ్యత్వ వాటా ధనం జండర్ పొదుపులు కట్టించాలని ఏపియం అన్నారు. ఈకార్యక్రమంలో మండల మహిళా సమైఖన్య అద్యక్షురాలు కొనకం వరలక్ష్మి, ఏపియం ఆదినారాయణ, స్త్రీ నిధి మేనేజర్ ప్రవీణ్‌కుమార్, సిసిలు పూర్ణిమ, గైరమ్మ, నిర్మల, సింహాచలం, సూర్యనారాయణ, నానిబాబు, సిబ్బంది రాజశేఖర్, అనూష, విఓఏలు పాల్గొన్నారు..

# జగనన్న సైనికుల భవిష్యత్తు బీమాతో భరోసా

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త



జగనన్న సైనికుల భవిష్యత్తు కు బీమా తో భరోసా కలిగే విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి , జెసిఎస్ ఇంచార్జి లకు సచివాలయ కన్వీనర్లకు గృహ సారధులకు భీమా అందజేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని టెక్కలి నియోజకవర్గం ఇంచార్జి దువ్వాడ వాణి , టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు మారిటైమ్ బోర్డు చైర్మన్ కాయల వెంకటరెడ్డి పాల్గొన్నారు. గురువారం టెక్కలిలో నియోజకవర్గం లోని జెసిఎస్ ఇంచార్జి లు సచివాలయ కన్వీనర్లతో భీమా నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా 2024ఎన్నికల్లో టెక్కలి లో వైఎస్సార్సీపీ విజయానికి అంతా సమిష్టిగా కృషి చేయలని వైఎస్సార్సీపీ అభ్యర్థి దువ్వాడ వాణి గెలిపించడానికి ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో భాగంగా టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు, మారిటైమ్ బోర్డు చైర మ్‌న్ కాయల వెంకటరెడ్డి



ఎంపీపీ లు ఆట్ల సరోజినమ్మ మేరుగు అప్పారావు పెద్దలు సీనియర్ నాయుకలు టెక్కలి మాజీ ఎంపీపీ సంపతిరావు రాఘవరావు, జిల్లా ఆగ్రికల్చర్ బోర్డు మెంబర్ కవిటి రామరాజు నాలుగు మండలాల జెసిఎస్ ఇంచారి . లు సిగిలిపల్లి మోహన్ గడ్డవలస నాగభూషణ్ జడ్యాడ జయరాం , మోడీ భాస్కర్ జెడ్‌పిటిసి పాల వసంత్‌రెడ్డి పిఏసిఎస్ అధ్యక్షులు కెల్లి గోవింద్ బాలక మధు మండల పార్టీ అధ్యక్షులు నూక సత్యరాజ్, కోట సతీష్, తమిరి ఫాల్గుణ, వైస్ ఎంపీపీలు బోయిన నాగేశ్వరరావు, మన్నెల కిషోర్ పొందల రామకృష్ణ దుక్క రామకృష్ణ ఎంపిటీసీలు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల రహిత నియోజకవర్గం నా ధ్యేయం

## దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త



సమస్యల రహిత నియోజకవర్గం నా ధ్యేయం అని మాజీ శాసనసభ సభ్యులు దక్షిణ నియోజకవర్గం ఇన్‌చార్జి గండి బాబ్జి అన్నారు. సమస్యలపై సెల్ఫీ కార్యక్రమం దక్షిణ నియోజకవర్గంలో భాగంగా గురువారం 34వ వార్డు మనోరమ థియేటర్ వద్ద ఎన్ టి ఆర్ విగ్రహం నుంచి అచ్చయమ్మపేటకొబ్బరి తోట అంబేద్కర్ కోలనీ తదితర ప్రాంతాలలో పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాతపడ్డ జివిఎంసీ పాఠశాల 5ఏళ్లగా కడుతున్న కళ్యాణ మండపం పేరుకు పోయిన కాలవలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ నియోజకవర ్గంలో తెలుగుదేశం పార్టీ ని గెలిపించి తద్వారా నియోజకవర్గాన్ని సమస్యల రైతుల నియోజకవర్గంగా తీర్చిదిద్దడానికి చేయూత నివ్వాలని అన్నారు. ఈ నియోజకవర్గమే కాదు రాష్ట్ర ం యావత్తు సమస్యల సుడిగుండంలో మునిగిపోయిందని అన్నారు సమస్యల పరిష్కారానికి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు అధ్యక్షులు రామ్‌కుమార్, క్లస్టర్ ఇంచార్జి రాజేశ్వరి, సత్యవతి , ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పాత్రికేయునిపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

## చినగదిలి తహాశీల్దార్‌కు ఎడబ్ల్యూజెవిఎ మెమోరాండం



ఆరిలోవ, ఆగస్టు 17, ప్రభాతవార్త

పాత్రికేయునిపై దాడికి పాల్పడిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై చర్యలు తీసుకోవాలని గురువారం చినగదిలి తహాశీల్దార్ కార్యలయం వద్ద ఆరిలోవ వర్కింగ్ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఎడబ్ల్యూజెవిఎ) సభ్యులు తహాశీల్దార్ ననపల రమణయ్యకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 15వ తేదీన విశాఖ ఆర్ కె బీచ్ రోడ్డులో నిర్వహించిన మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో విధులు నిర్వహిస్తున్న ఆరిలోవ చెందిన సాక్షి టీవీ ఛానల్ రిపోర్టర్ సురేష్ పై కొందరు టీడీపీ కార్యకర్తలు దాడి పాల్పడ్డారని, ఈ దాడిలో సురేష్‌ను పిడి గుద్దులు గుద్ది గాయపరచడంతో పాటు అతని సెల్‌ఫోన్ లాక్కొని దౌర్జన్యానికి పాల్పడ్డారని తెలిపారు. మీడియా స్వేచ్ఛను హారిస్తూ, విధులు నిర్వహిస్తున్న పాత్రికేయునిపై చేసిన దాడిని ఖండిస్తూ ... గాయపరిచినవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆరిలోవ జర్నలిస్ట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున స్థానిక పాత్రికేయులు చినగదిలి తహీశీల్దార్ రమణయ్యకు మెమోరాండం అందజేశారు. ఈ విషయంపై తహాశీల్దార్ సానుకూలంగా స్పందించి ఉన్నతధికారుల దృష్టికి తీసుకెళ్ళి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# సత్యాలు తెలుసుకోకుండా అసత్య ప్రచారం తగదు అంటున్న రైతులు

## భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం లో గల పర్యాటక ప్రదేశాలు లో గల పర్యాటక ప్రదేశాలు లలో గాని ఇతర ప్రాంతాలు లో ఉన్న భూములు ఏవి కూడా అణ్యాక్రాంతులు ద్వారా ఎలాంటి అక్రమణకు గురి కాలేదని రైతులు అయిన మేమంతా స్వచ్ఛందంగా వారి భూములు ప్రభుత్వానికి ల్యాండ్ పూలింగ్ ద్వారా ఇవ్వడం జరిగింది. ఏ రైతులు దగ్గర బలవంతంగా తీసుకునే పరిస్థితి లేదు ఎకరానికి 900గజాలు రైతులకు ఇవ్వడం జరిగింది. ఇది కూడా మా పిల్లలు భవిష్యత్తు బాగుండాలని ఇవ్వడం జరిగిందని ఇది ఎ ర్రమట్టి నేల వలన పంటలు పండటం లేదని మేము ఇవ్వడం జరిగింది. ఇన్నాళ్ళు భీమిలి ఎలా ఉంది భీమిలిలో రైతులు ఎలా ఉన్నారు. ప్రజలు ఎలా ఉన్నారో ఏనాడు పట్టించుకొని మీకు ఈరోజు వచ్చి మేము బాగండటం ఇష్టం లేకో మా పొట్టలు కొట్టడానికి వచ్చి అసత్య ప్రచారాలు చేయడం సరైనది కాదని అడగటం జరిగింది. నీవు ఏవైతే భూములు చూసావో అవే భూములు గత ప్రభుత్వంలో టిడిపి ధరకు డిఫామ్ భూములు కొనేసశారు మా ప్రభుత్వం వచ్చాక ల్యాండ్ పూలింగ్ ద్వారా రైతులకు మేలు చేసాము అందులో ఎక్కువ గా గతంలో తక్కువ ధరకు రైతులు దగ్గర కొన్న టిడిపి నాయకులు కే మేలు జరిగింది. అయ్యా పవన్ కళ్యాణ్ గత ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎన్నో భూ కబ్జాలు జరిగాయి వాటి గురించి అప్పుడు మాట్లాడ లేదు ఇప్పుడు మాట్లాడ లేదు మాపై ఆంధ్ర ప్రజలుపై అంత ప్రేమే ఉంటే వాటిపై ముందు మాట్లాడండి ఈ ఎర్ర మట్టి నేలను చూసి తూతూ మంత్రంగా ఏదో మాట్లాడాలని మాట్లాడి మాభవిష్యత్తు కు అడ్డు తగలడం మీకు సరికాదు మీరు ఏపార్టీతో జత కట్టారో ఆ పార్టీతోనే భూకబ్జా దారులు ఉన్నారు. ముందు వారిని అడగండి వైసీపీ నాయకులు కు సెంటు భూమి అయినా ఇందులో లేదు మీకు ఎవరో తప్పుడు సమాచారం ఇస్తే ఏది నిజమోఏది అబద్ధమో తెలుసుకోకుండా రావడం ఎర్ర మట్టి దిబ్బలు కాని వాటిని ఎర్రమట్టి దిబ్బలు గా అసత్య ప్రచారాలు గా వేయడం తగదని ఎద్దేవా చేశారు.

# ఆన్‌లైన్ గేమింగ్ పేరిట నివేదిక విడుదల

జగదాంబ, ఆగస్టు17, ప్రభాతవార్త

ఆన్‌లైన్ గేమింగ్లో రోజుకు గంటకంటే తక్కువ, నెలకు రూ.100 కంటే తక్కువ ఖర్చుచేస్తున్నారని ఇస్యా సెంటర్ డైరెక్టర్ అమ్జద్‌ఆలీఖాన్ తెలిపారు. టెక్,పాలసీ థింక్ ట్యాంక్ అయిన ఇసా ్యసెంటర్ 'న్యూ-ఏజ్ డిజిటల్ కన్స ంప్షన్, ఎసర్వే ఆఫ్ సోషల్ మీడియా, ఒటిటి కంటెంట్, ఆన్‌లైన్ గేమింగ్' పేరుతో ఒక నివేదికను విడుదల చేసింది. ఈ సందర ంగా ఆయన ఆట్లాడుతూ మూడు డిజిటల్ వినోద మార్గాల్లో ఒకటి రియల్ మనీ గేమింగ్ అన్నారు. ఈ నివేదికను అకడమిక్ వెఉర్షన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్‌రజత్‌శర్మసహారచయిత ఐఐఎం-ఎ వర్కింగ్ పేపర్‌లో ప్రచురించారన్నారు. ఐఐఎం అహ్మదాబాద్, డాక్టర్ వికాస్ గౌతమ్ కూడా ఉన్నారన్నారు. ఆన్‌లైన్ గేమింగ్లో వినియోగదారుల సమయం-ఖర్చు లేదా డబ్బుఖర్చు చేసే డేటాకు మద్దతు ఇవ్వబడదని పేపర్ వివరిస్తుందన్నారు. ఢిల్లీ ఎన్‌సిఆర్, బెంగుళూరు, చెన్నై, ముంబై, కోల్‌కతతా, పాట్నా, మైసూరు, లక్నో, జూపూర్, భోపాల్ అనే పది ప్రధాననగరాల్లో నిర్వహించిన సమగ్ర సర్వేలో రెండు వేల మంది పాల్గొన్నారన్నారు. 143 మొబైల్ అప్లికేషన్లలో విస్తరించి ఉన్న 20.6 లక్షలమంది వినియోగదారుల నుంచి యాప్‌లోని డేటా ద్వారా మరింత మద్దతు లభించిందన్నారు.

# క్రీడా ప్రతిభా అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

ఆరిలోవ, ఆగస్టు 17, ప్రభాతవార్త

ప్రభుత్వ, ప్రైవేటు యాజమన్యాల ఉన్నత పాఠశాలల నుంచి క్రీడా ప్రతిభా అవార్డుల కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్. చంద్రకళ, జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి చిల్ల వెంకటరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మేజర్ ధ్యాన్చంద్ జయంతిని పురష్కరించికొని ఈ నెల 29వ తేదీన నిర్వహించే జాతీయ క్రీడా దినోత్స వంలో భాగంగా ఈ అవార్డులు ప్రధానం చేస్తారన్నారు. దరఖాస్తు చేసుకొనే పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వ్యాయమోపాధాయులు సంబంధిత స్పోర్ట్స్, గేమ్స్ సర్టిఫికేట్లనున కౌంటర్ సైన్ చేయాలని సూచించారు. అధిక స్కోర్ సాధించిన ఐదు పాఠశాలలను ఈ అవార్డుకు ఎంపిక చేస్తారన్నారు. ఈ నెల 19వ తేది లోపు ధరఖాస్తును స్కూల్ గేమ్స్ సెక్రటరీకి అందజేయాలని కోరారు. మరిన్ని వివరాలకు 9866401002 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

# నాణ్యతతో కూడిన సేవలు అందించడమే గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం లక్ష్యం

## -55, 43 వార్డులలో గపడ గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కె కె రాజు

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త



గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా విశాఖ ఉత్తర నియోజకవర్గం 55, 43వ వార్డు అబీద్ నగర్ 2 సచివాలయం రెడ్డి తాటిచెట్లపాలెం రైల్వే న్యూ కోలని వెంకటేశ్వరకోలసి ప్రాంతంలో విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు కెవియన్ శశికళ 43వ వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ తో కలిసి పర్యటించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రాజకీయ నాయకులను చూసాము కేవలం రాజకీయాలు కోసం స్వార్థం కోసం రాజకీయాలు కోసం సా ్వర్థం కోసం రాజకీయాలు చేస్తే ఈయన పూర్తిగా సంపూర్ణ మనసుతో ప్రజలకు మంచి చేయాలని దృఢ సంకల్పంతో ఆయనకు ఉన్న సమయాన్ని మొత్తం కూడా ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం వెచ్చిస్తున్న నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమేనని అన్నారు. ఈకార్యక్రమంలో డిపూ ్యటీ మేయర్ కటుమూరి సతీస్, వార్డు అధ్యక్షులు కె పి రత్నాకర్, దుప్పలపూడి శ్రీనివాసరావు, డైరెక ్టర్లు రాయుడు శ్రీనివాసరావు కాయిత వెంకటలక్ష్మి, జెసిఎస్ మండల కన్వీనర్ అమర్‌రెడ్డి 55, 43వవార్డుల నాయకులు గంగామహేష్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహాలు జరగకుండా కఠిన చర్యలు

## -జిల్లా కలెక్టర్ రవిపట్టన్ శెట్టి



అనకాపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త

జిల్లాలో బాల్య వివాహాలు చేయకుండా అందిరికీ అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రవిపట్టన్‌శెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్ట ర కార్యాలయంలో బాల్య వివాహాలను అడ్డుకునేందుకు ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబర్ 31అమలపై జరిగినసమీక్ష సమావేశంలో ఆయన బాలల హక్కుల కమిషన్ మెంబర్ గొందు సీతారాంతో కలిసి పాల్గొన్నారు. కలెక్ట ర మాట్లాడుతూ బాల్య వివాహం జరిగినట్లు తెలిసిన వెంటనే పోలీసులకు రిపోర్ ్ట ఇవ్వాలన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ అంగన్వాడి డిఆర్‌డిఎ కి చెందిన వీఆర్పీ గ్రామ సచివాలయం మహిళా పోలీస్ బాల్య వివాహాలపై నిఘా పెట్టాలన్నారు. విద్యాశాఖ అధికారి ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేసి ఎంఈఓల ద్వారా పాఠశాలలల్లో బాలబాలికలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామాభ్యుదయ శాఖ స్వయం సహాయక సంఘాల సమావేశాల్లో చర్చించాలన్నారు. గ్రామ మండల స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహం ఆపలేకపోయినట్యైయితే సంబంధిత అధికారులపై చర్య తీసుకోక తప్పదు అన్నారు రెవెన్యూ పోలీస్ శాఖల అధికారుల సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. బాలల హక్కు పరిరక్షణ కమిషన్ సభ్యుడు గొందు సీతారాం మాట్లాడుతూ ఎటువంటి రాజకీయ ఒత్తిడి లకు తలవంచవలసిన పనిలేదన్నారు. పోలీసు కి ఫిర్యాదు చేసి వెళ్లాలన్నారు కమిటీ వారు ఎక్కడైనా ఉదాసీనంగా వ్యవహారించినట్లు తెలిసినట్లయితే కఠిన చర్యలు చేపట్టవలసి వస్తుందని హెచ్చరించారు. ఈసమావేశ ంలో అడిషనల్ ఎస్పీ విజయభాస్కర్, అనకాపల్లి నర్సీపట్నం ఆర్డిఓలు చిన్నికృష్ణ జయరాం, డా.హేమంత్ డిపిఓ శిరీషరాణి డిఎస్‌డబ్ల్యూ ఎస్‌స్పెషల్ ఆఫీసర్ మంజులవాని స్త్రీ శిశు సంక్షేమ శాఖపిడి అనంతలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# 19న పంచాయితీ ఉప ఎన్నికలలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు




## జిల్లా ఎస్పీ కె వి మురళికృష్ణ

అనకాపల్లి , ఆగస్టు 17, ప్రభాతవార్త

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కె వి మురళీకృష్ణ నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించి దర్యాప్తు లో ఉన్న సాధారణ తీవ్రమైన కేసలు 174కేసులు పోక్ ్స యాక్ ్ట కేసులు గంజాయి కేసులు మిస్సి ంగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారాసమీక్షించి ఆయా కేసుల్లో దరా ్యప్తు పెండింగులో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకుని త్వరితగతిన దరా ్యప్తు పూర్తి చేయడానికిపలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చైల్ ్డ మెరేజ్ యాక్ట ప్రకారం 18సంవత్స రాలలోపు బాలికలకు వివాహం వారి అంగీకారం ఉన్నా లేకున్నా అట్టి వివాహం భాదితులకు రక్షణ సహాయాన్ని అందించాలని జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టి బాలికల తల్లిదండ్రులకు మహిళా సంరక్షణ కార్యదర్శిలతో కౌన్సి లింగ నిర్వహించి చట్టం గూర్చి తెలియజేయాలన్నారు. జిఆర్‌పి ఆర్‌పిఎఫ్, సిబ్బంది ట్రెయిన్ లో గస్తీ తిరుగుతూ అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించి జిల్లా పోలీసులకు సమాచారం ఇస్తే తక్షణమే సంబంధిత పోలీస్ స్టేసన్ అధికారులు స్పందించి సహాయ సహకారం అందించాలన్నారు. జిల్లాలో 19వ తేదీన సర్పంచ్ 8వార్డుల సభ్యుల ఉప ఎన్నికల సందర్భంగా ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆధార్ కార్డు కు అనుసంధానమైన బ్యాంక్ అకౌంట్లు నుంచి డబ్బు దోచుకోవడము వగైరా సైబర్ నేరాలు పెరుగుతున్నందున ప్రజలు అప్రమత్తత కలిగి ఉండాలని సూచించారు. పోలీస్ అధికారులు మహిళా సంరక్షణ కార్యదర్శులు ప్రజలతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఈ విధమైన సైబర్ నేరాలను అరికట్టే చర్యలు తీసికోవాలని ఆదేశాలు ఇచ్చారు. విధులలో ప్రతిభ కనబరిచిన 32మంది అధికారులు సిబ్బంది, గ్రామ మహిళా సంరక్షణ కార్యదర్శులకు ప్రశంసాపత్రాలతో పాటు నగదు రివార్డు లతో జిల్లా ఎస్పీ సత్కరించార ఈసమావేశంలో అదనపు ఎస్పీ బి విజయభాస్కర్, అదనపు ఎస్పీ పి సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ అదనపు ఎస్పీ అధిప్‌రాజుసింగ్, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ వి సుబ్బరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ సత్యనారాయణ, దిశాడీఎస్పీ మళ్ల మహేశ్వరరావు, ఎస్పీ ఎస్టీ సెల్ డీఎస్పీ పి శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్ లక్ష్మణ్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యలో ఏపీ మోడల్ దేశానికే ఆదర్శం

## -ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ప్రెస్ ఇండియా ప్రతినిధి సుమంత దత్తా

విశాఖపట్నం ఆగస్టు 17, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఆంగ్ల భాషలో ప్రావీణ్యం పొందేందుకు ఏపీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలను ఇస్తున్నాయని ఆక్స ఫర్ ్డ యూనివర్సి టీ ప్రెస్ ఇండియా హెడ్ సుమంత దత్తా అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ఆరు నుంచి పదమ తరగతి విద్యార్శులకు జగనన్న విద్యా కానుక ద్వారా పంపినీ చేస్తున్న ఇంగ్లీషు తెలుగు ద్విభాషా నిఘంటువు ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు దోహదం చేస్తోందన్నారు. ఏపీ ఈ వినూత్న ఆంగ్ల భాషా అభ్యాస నమూనా సాధించిన విజయాన్ని భారతదేశం అంతటా ఇతర రాష్ట్రాల్లో పునరావృత్తం చేయవచ్చని అభిప్రాయపడ్డారు. విద్యార్థులను ఉన్నత ఉద్యోగాలకు సిద్ధం చేయడమే లక్ష్యంగా ఏపీ రాష్ట్ర ప్రభుత్వం వరుసగా నాలుగవ సారి 2023 ఏడాది కి కూడా జగనన్న విద్యా కానుక కిట్లతో పాటు ద్విభాషా ఆక్స్ఫర్ ్డ ఇంగ్లీషు తెలుగు నిఘంటువును పంపిణీ చేసినట్లు వివరించారు.

# జగద్దాత్రి కథానికం ప్రారంభం

ఆరిలోవ, ఆగస్టు 17, ప్రభాతవార్త

మహిళలు తను ఎలాంటి బాధ్యతలైనా ఎలా స్వీకరిస్తారు, కర్తవ్యసాధన కోస ం ఎలా పోరాడుతారు అనే అంశం ఆధారంగా రూపొందిన దీప్తిమన్నె, దర్శి చంద్రప్ప ప్రధాన పాత్రలలో నటించిన జగద్ధాత్రి సీరియల్ ఈ నెల 21 నుంచి ప్రతి రోజు రాత్రి 7.30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుందని మీడియా ప్రతినిధి తెలిపారు. జగధాత్రి అనే ప్రధాన పాత్ర, మహిళ సీక్రెట్ ఏజెంట్ చుట్టు ముడిపడిన పరిస్థితులలో ఈ సీరియల్ కద అన్నారు. సమాజంలో ఆదర్శవంతమైన మహిళగా జీవిస్తూనే సత్యాన్వేషణ సాగిస్తూ న్యాయంకోసం పాటుపడే ఓ శక్తి వంతమైన మహిళ కథగా ఈ సీరియల్ రానుందని, ప్రతి ఒక్కరి జీవితంలో ఉండే సున్నితమైన అంశాలను స్పృశిస్తూ , భావోద్వేగాల సమ్మేళనంగా సాగే ఓ చక్కని కథ జగద్దాత్ర అని అన్నారు.

# యువజన విద్యార్థులకు పోటీపరీక్షల పుస్తకాలు అందచేసిన విశాఖపట్నం స్మార్ట్‌సిటి లయన్స్‌క్లబ్

జగదాంబ, ఆగస్టు17, ప్రభాతవార్త



విశాఖపట్నం స్మార్ట్‌సిటీ లయన్ ్సక్లబ్ ఆద్వర్యంలో'యువజన విద్యార్థులకు' ప్రోత్సా హకాలు అమోఘం అనిర్వచనీయం అని సభాధ్యక్షతవహించిన లయన్ ఎఎస్ శర్మ పేర్కొన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు 'యువజన' నినాదంతో విద్యార్థులకు విద్య ఆవశ్యకత, పురోభివృద్ధి, అవగాహన వివిధ అంశాలు తెలియచేసారు. అధేవిధంగా ఎంపిపి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు రాము, చైర్మన్ గోపాల్ పై కార్యక్రమాలు నిర్వహించాలని విశాఖపట్నం స్మార్ట్ సిటి లయన్స్‌క్లబ్ సభ్యులను లయన్ ఎం.టి.త్రినాధ్‌రావు అధ్యక్షతవహించి సూచించారు. లయన్ ప్రొఫెసర్ వల్లీ కుమారి,కార్యదర్శి లయన్ ఐఎస్ఎన్ రాజు ట్రెజరర్ విద్యార్థులకు అందచేసిన పుస్తకాలు పోటీ పరీక్షలకు అవసరమైన నవోదయ, ఎన్ఎంఎస్, జికె, డిక్షనరీలు, గణిత, గ్రామర్‌పుస్తకాలు 85 మంది విద్యార్థులకు ఉచితంగా అందచేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య ఆహ్వానితులు లయన్ ఇందిరా, లయన్ జానకీప్రకాష్,లయన్ రోహిణిరాజు అందచేసారు. ఈ కార్యక్రమాన్ని శ్రద్ధతో లయన్ దిలీప్, లయన్ శంకర్‌లు విజయవంతంగా నిర్వహించారు.

# మహీంద్రా నుంచి లైట్‌వెయిట్ 4 డబ్ల్యూ డి ట్రాక్టర్‌లు విడుదల

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

మహీంద్రా గ్రూప్‌లో భాగామైన మహీంద్రా ట్రాక్టర ్స భవిష్యత్ సిద్ధమైన ట్రాక్టర్ల శ్రేణి మహీంద్రా ఓజా ను విడుదల చేసింది. మహీంద్రా అత్యంత ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ లైట్ వెయిట్ ట్రాక్టర్ ఫ్లాట్ ఫారమ్ ఓజా అని మహీంద్రా మహీంద్రా ఫార్ ్మ ఎక్విప్‌మెంట్ సెక్టార్ ప్రెసిడెంట్ హేమంత్ సిక్కా తెలిపారు. దేశంలోని మహీంద్రా ఏ ఎఫ్ ఎస్ కోసం ఆర్ అండ్ డీ కేంద్రం మహీంద్రా రీసెర్చ్ వ్యాలీకి చెందిన ఇంజనీరింగ్ బృందాలు జపాన్ లోని మిత్సుభిషి మహీంద్రా అగ్రికల్చరల్ మెషినరీల సహాకారంతో 1200కోట్ల రూపాయలు పెట్టుబడితో ఇది అభివృద్ధి చేయబడిందన్నారు. కొత్త ఓజా శ్రేణి డిజైన్ ఇంజనీరింగ్ ట్రాక్ ్టర్ టెక్నాలజీలో అత్యాధునిక ఆవిష్కరణలను అందించడానికి లైట్ వెయిట్ 4డబ్ల్యూ డీ ట్రాక్టర్‌లో మార్పును తీసుకువచ్చిందన్నారు. 3ఓజా ప్లాట్‌ఫారమ్ లు సబ్ కాంపాక్ట్ స్మాల్ యుటిలిటి పై మహీంద్రా యుటిలిటీ పై మహీంద్రా కొత్త ట్రాక్టర్ ్స లను అవిష్కరించారు.

# సెబీ వద్ద డీఆర్‌హెచ్‌పిని ఫైల్ చేసిన ఆర్కే స్వామి లిమిటెడ్

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

అత్యధిక మొత్తంలో భారతీయ యాజమాన్యంలోని అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ మార్కెటింగ్ సేలు ప్రదాత ఆర్కేస్వామి లిమిటెడ్ సృజనాత్మక మీడియా డాటా అనలిటిక్స్ మార్కెట్ రీసెర్చ్ సేవలకు సింగిల్ విండో పరిష్కారాన్నిఅందిస్తోంది. ఈసంస్థ తమ డ్రాఫ్ ్ట రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ ని మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్సేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా వద్ద సమర్పించింది. ఐపీఓ ద్వారా సేకరించిన నిధులను వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు డిజిటల్ వీడియో కంటెంట్ ప్రొడక్షన్ స్టూడియో ఏర్పాటు కోసం ఆర్కేస్వామి ఐటీ ఎన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ లో పెట్టుబడి కొత్త కస్టమర్ల అనుభవ కేంద్రాలు కంప్యూటర్ ఎయిడెడ్ సెటప్‌కు నిధులు సమకూర్చడంతో పాటు సాధారణ కార్పొరేట్ ప్రయోజననాలు కోసం వినియోగించనున్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

జగదాంబ, ఆగస్టు17, ప్రభాతవార్త



భారత్‌వికాస్ పరిషత్ విశాఖపట్నం శాఖ,ఝాన్సీ లోక్మిబాయి శాఖసంయుక్త ఆధ్వర్యంలో శ్రీకన్యథియేటర్ సమీపంలో గల జివిఎంసి హైస్కూల్లో వికాస్ సప్తాహ్ భాగంగా విదా ్యర్థిని,విద్యార్థులకు 'జాతీయసమైక్యత' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సన్యాసిరావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్యతోనే ఏదైనా సాధ్యపడుతుందని, విద్యార్థులు బాగా చదువుకునిఉన్నత శిఖరాలను చేరుకోవాలనిఅన్నారు.మంచికార్యక్రమాన్ని నిర్వహించిన భారత వికాష్‌పరిషత్‌కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. గౌరవ అతిథిగా పాల్గొన్న జాతీయస్థాయి ప్రతినిధి రమేస్‌చంద్‌జైన్ భారత్ వికాస్ పరిషత్ చేపడుతున్న సేవా కార ్యక్రమాలను వివరించారు. ప్రత్యే ్యక ఆహ్వానితులుగా భారత్ వికాష్‌పరిషత్ అధ్యక్షులు వంకాయల సన్యాసిరాజు, ప్రాంతీయస్థాయిప్రతినిధి ఎంవివి సత్యనారాయణ, రాష్ట్ర సంస్కార్ ప్రముఖ్ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్ తదితరులు ప్రసంగింఆరు. విజేతలకు అతిధుల చేతుల ఈదుగా బహుమతులు అందచేసారు. ఈకార్యక్రమంలో భారత్‌వికాస్ పరిషత్ విశాఖనగరశాఖ అధ్యక్షులు పంపాన వెంకటేశ్వరరావు, కార్యదర్శి పి.భాస్కరరావు, ప్రోగ్రాం కన్వీనర్ ఎంవి.రాజశేఖర్, సీనియర్ సభ్యులు సత్యనారాయణ,రఘువీర్ పాఠశాల పిటి మాస్టర్ సురేష్ ,ఉపాధ్యాయులు,అధిక సంఖ్యలో విద్యార్థులు, స్కూలుసిబ్బంది పాల్గొన్నారు.

# దివ్యాంగులతో ముచ్చటించిన పవన్ కళ్యాణ్





విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

విశాఖలోని ఒక ప్రముఖ హోటల్ నందు జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ ఏర్పాటు చేసిన జనవాణి కార్యక్రమంలో దివ్యాంగులతో పవన్‌కళ్యాణ్ ముచ్చడించారు. ఈ సందర్భంగా ఆయన నేరుగా దివ్యాంగులతో మాట్లాడారు. దివ్యాంగుల సమస్యలు చాలా తనను చేరాయిని ఇలా పుట్టాలని ఎవరూ కోరుకోరు వీరి ని చూస్తే మనస్సు కలిచివేసింది అని అన్నారు. పిల్లలను రోడ్డుపై పట్టాలపై వదిలేస్తున్నారు. కొంతమంది దివ్యాంగులకు సర్టిఫికేట్లు వున్నాయని మరికొందరికి సర్టిఫికేట్లు వున్నా న్యాయం జరగడం లేదని ఆవేదన చెందారు. ఉన్నతమైన పరిపక్వంతో వారిని చూడాలని అన్నారు. దివ్యాంగులకు చట్టం ఉంది అది సరిగా అమలుకావడం లేదన్నారు. దివ్యాంగులను ఇబ్బంది పెట్టేవారిని శిక్షించే చట్టం రావాలి అని కోరారు. ప్రభుత్వ కూడా 3వేలు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నాయిని అని అన్నారు. మనవాల్లనైతే ఇలా వదిలేస్తామా....సమాజంలో ఇలాంటి వారిని ఆదుకునే వారు ముందుకు రావాలి. మీతో మాట్లాడే తప్పుడు ఓటు అనే భావన లేదు. నేను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే మీలాంటి వారిని గుండెల్లో పెట్టుకుంటానని తెలిపారు. ప్రభుత్వం మీ దగ్గరికి వచ్చేలా చేస్తాను. విదేశాల్లో దివ్యాంగులను ప్రభుత్వాలు ప్రత్యేకంగా చూస్తాయని ఆత్మనూన్యత భావం ఉండకూడదనే అనుకుంటాను. ఎన్‌డిఏ మీటింగ్‌కి వెళ్లినప్పుడు ప్రధానమంత్రితో మాట్లాడి న్యాయం చేస్తాను. అప్పు సోప్పో చేసైనా ఆదుకుంటానని మాటిచ్చారు. ఉద ్యమాలు చేసే పని లేకుండా చేస్తాను. ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు లోన్‌లు ఇచ్చి ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. అందరిని ఎడ్యుకేట్ చేసే బాధ్యత తీసుకుంటానని తెలిపారు.






## విశ్వ కర్మ పథకంపై హర్షం...

ఎటపాక, ఆగస్టు 17, ప్రభాతవార్త

ప్రధాన మంత్రి మోడీ ప్రవేశ పెట్టిన విశ్వ కర్మ పథకంపై చింతూరు డివిజన్ విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీనివాస చారి, కార్యదర్శి చారి గౌరవ అధ్యక్షులు గుంటుపల్లి రామకృష్ణ హర్షం వ్యక్తం చేస్తున్నట్లు గురువారం పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్ణకారులు కంసాలి, వడ్రంగి, కమ్మరి శిల్పి వంటి చేతి వృత్తుల వారికి ప్రధాన మంత్రి మోడీ విశ్వకర్మ పథకం ద్వారా పదమూడు వేల కోట్లు కేటాయించిన ఘనత వారిదే అని అన్నారు. 30లక్షల కుటుంబాలకు, 2లక్షల ఆర్థిక సహాయం అందించి, వారికి నైపుణ్య శిక్షణ, మార్కెటింగ్ సదుపాయం అందించి, వారి నైపుణ్యాలను, ప్రపంచానికి పరిచయం చేసి వారికి సమాజంలో అత్యుతమ్మ గౌరవం, కళను ముందు తరాల వారు కొనసాగించే విధంగా విశ్వకర్మ పథకం దోహదపడుతుంది అని అన్నారు. ఈ అవకాశాన్ని అర్హులు అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

## సమాజ అభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర కీలకమైనది : జిల్లా కలెక్టర్ రవి పట్టంశెట్టి, ఎస్పీ కేవి మురళీకృష్ణ

నక్కపల్లి, ఆగస్టు 17, ప్రభాతవార్త

అనకాపల్లి మండలం శంకరం గ్రామం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అనకాపల్లి ప్రెస్ క్లబ్ (ఏపీయూడబ్ల్యూజే) ఆధ్వ ర్యంలో ఘనంగా నిర్వహించారు. ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రవి పట్టంశెట్టి, ఎస్పీ కేవీ మురళీకృష్ణలు మొక్కలు నాటారు. అనంతరం పాఠశాలలోని పిల్లలకు నోట్ బుక్స్, స్వీట్లను కలెక్టర్ రవి పటం శెట్టి, ఎస్పీ కేవీ మురళీకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భం గా కలెక్టర్ రవి పట్టం శెట్టి, ఎస్పి కెవి మురళీకృష్ణలు మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైనదని అన్నారు. నిజాయితీగా నిర్భయంగా వాస్తవాలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యత జర్నలిస్టులకు ఉందని తెలిపారు. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మద్దాల రాంబాబు, జిల్లా కార్యదర్శి పెంటకోట జోగినాయుడు అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కోయిలాడ చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్ల భాస్కరరావు, సీనియర్ జర్నలిస్టు మద్దాల కృష్ణ, అనకాపల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు మోల్లేటి గంగాధర్, కార్యనిర్వహణ కార్యదర్శి ఎల్లపు రమణాజీ, కార్యవర్గ సభ్యులు భీమర శెట్టి గణేష్, కర్రి గంగాధర్ శీల్పరశెట్టి ప్రసాద్ బాబు, బొద్దపు కిరణ్ కుమార్, జనార్ధన్ మణికుమార్ నాయుడు, గ్రామ సర్పంచ్ పసుపులేటి లక్ష్మీ రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలేసిన వైసీపీ సర్కారు

### చెక్ డ్యామ్‌ల నిర్మాణాలు చేపట్టకపోవడంతో సాగు నీరు లేక బీటలు వారిన పంట పొలాలు



గూడెంకొత్తవీధి, ఆగస్టు 17, ప్రభాతవార్త

మండలంలో రింతాడ పంచాయితీ పరిధిలో గొడిచింత గ్రామంలో చెక్ డ్యామ్ నిర్మాణం చేపట్టకపోవడంతో సాగునీరు లేక పంట పొలాలు బీటల వారి ఎండిపో తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వైసీపీ ప్రభుత్వం గాలికొది లేసి అభివృద్ధి చేస్తున్నామని ఆర్భాటాలు చేయడం హాస్యస్పదంగా ఉందని గత ఎన్నికలలో మా గ్రామానికి ఓట్ల కోసం వచ్చిన నాయకులు చెక్ డ్యాం నిర్మాణం చేపట్టి పంట పొలాలకు సాగునీరు అందిస్తామని హామీ లు ఇచ్చారని నాలుగేళ్లు అవుతున్న చెక్ డ్యామ్ నిర్మాణా నికి కనీసం సందర్శించిన దాఖలాలు కూడా లేవని ఎన్నిసార్లు ప్రజాప్రతినిధులకు అడిగిన స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పంట పొలాలపై ఆధార పడి జీవిస్తున్న గిరిజన రైతాంగం ఎంతగానో నష్టపోతుందని ఓట్ల కోసం హామీలు ఇచ్చి గాలికొదిలేసే నాయకులకు మా బాధలు అంతుపట్టవా అంటూ ప్రశ్నించారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వ హయాంలో గ్రామాలలో అభివృద్ధి జాడ ఎక్కడ కనిపించడం లేదని భవిష్యత్తులోనైనా గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు ఉన్నాయా లేదా అంటూ వైసిపి నాయకులకు సూటిగా అడుగుతున్నారు. రాబోయే 2024 ఎన్నికలలో ఓట్ల కోసం మా గ్రామాలకు వస్తే సరిగ్గా బుద్ధి చెప్తామని హెచ్చరిస్తున్నారు.

ఏబులం గ్రామంలో పొలంబడి కార్యక్రమం

## వరిసాగుపై చేపట్టాల్సిన జాగ్రత్తలను అవగాహన

### కల్పించిన మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు

గూడెంకొత్తవీధి, ఆగస్టు 17, ప్రభాతవార్త



మండలంలో ఏబులం ప్రాంతంలో పొలం బడి కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి మధుసూదన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడుతూ వరి పంట ఏఏ దశాలలో ఎటువంటి జాగ్రత్తలు తీసు కోవాలో అవగాహన కల్పించారు. అధికంగా పురుగు మందులు వాడకుండా ఎరువులు వాడకుండా పంటను కాపాడే లక్షణాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు భరోసా కేంద్ర ఇన్‌చార్జ్, విఏఏలు, ఏపీసిఎన్ఎఫ్ సిబ్బంది పొలంబడి రైతులు పాల్గొన్నారు.

## టిడిపి- వైసీపీపై నమ్మకం లేదంటున్నా సీలేరు ప్రజానీకం

### 14, 15 ఆర్థిక సంఘం పంచాయితీ నిధులు వైసిపి ప్రభుత్వం దోచుకుంది : కూడా కృష్ణారావు పాడేరు బిజెపి అసెంబ్లీ కన్వీనర్



గూడెంకొత్తవీధి, ఆగస్టు 17, ప్రభాతవార్త

మండలంలోని సీలేరు పంచాయితీలో జరు గుతున్నటువంటి సర్పంచ్ ఉప ఎన్నికల ప్రచారంలో బిజెపి విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజల ఆదరణ అభిమానాన్ని అందుకుంటూ గెలుపు దిశగా ముందుకు సాగుతుందని ఏమైనా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి పాంగి సుమిత్ర సీలేరులో గెలుపు ఖాయమని బిజెపి పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు తెలియజేశారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీలేరు లో బహుముఖ పోటీ నెలకొన్నప్పటికీ ప్రస్తుతం రాష్ట్రంలో వైఎస్ఆర్సిపి పరిపాలనతో విసిగి పోయిన ప్రజలు గ్రామపంచాయితీలో కూడా వైఎస్ఆర్సిపి నాయకత్వం అంటే ఛీదరించుకుంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో సీలేరు జరుగుతున్నటువంటి సర్పంచ్ ఉప ఎలక్షన్ లో భారతీయ జనతా పార్టీ పోటీ చేయడం తో ప్రజలలో ఒక నమ్మకం కలిగి భారతీయ జనతా పార్టీకి ఓటు వేయాలని ప్రజలకు సాభిప్రాయం కలిగి ఉన్నారని ఆశా భావం వ్యక్తం చేశారు. అధికార పార్టీ తరఫున గెలిచిన సర్పంచ్‌లకు పంచాయితీ అభివృద్ధి పనులు లేక పంచాయితీలు చీకటి మయం కావడమే కాకుండా అభివృద్ధికి నోచుకోకుండా ఎటువంటి సేవలు పంచాయితీలకు పంచాయితీ ప్రజలకు అందకపోవడంతో ప్రజలు విసుగుచెంది వైఎస్ఆర్ సిపీకి ఇంకెంత కాలం సాగనిస్తారని ప్రశ్నిస్తున్నారు. ఏవైతే వైఎస్ఆర్సిపి పంచాయితీ అభివృద్ధికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ సర్పంచులకు అందించినటువంటి 14,15 కమిషన్ నిధులను కూడా ప్రజల అభివృద్ధి జరగకుండా ఈ రాష్ట్ర ప్రభుత్వం దొడ్డిదారిన నిధులు దారి మళ్లించి పంచాయితీలను దిగజార్చి... చేసిన పరిస్థితి ప్రజలు కళ్లారా చూసి ఈరోజు ఎంతో ఆవేదన చెందుతున్న పరిస్థితి అలాంటి పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం సర్పంచ్‌లు ఎంపీటీసీలు పార్టీ పేరు చెప్పుకొని కనీసం జగన్మోహన్ రెడ్డి వేదిలో ఈ కేలిబహ్బ... ఆట పాడించే పాట ఉండటంవల్ల పంచాయితీలకు తీవ్ర నష్టం వాటిల్లిందని వైఎస్ఆర్సీపీ నుంచి ప్రజలు విముక్తి పొంది భారతీయ జనతా పార్టీకి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలకు అవకాశం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. రాష్ట్రంలో అధికార వ్యవస్థ దివాలా తీయడానికి గల కారణాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం దోపిడీ దారి వ్యవస్థ కొనసాగుతోందని ఆ వ్యవస్థనే వైఎస్ఆర్సిపి నాయకులు దాని నుంచి ప్రజలను తమను తాము రక్షించుకోవడానికి తమ పంచాయితీల అభివృద్ధి చేసుకోవడానికి సీలేరులో భారతీయ జనతా పార్టీకి అధిక మెజారిటీతో గెలిపించుకుని పట్టం కట్టాలని భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు కోరారు. భారతీయ జనతా పార్టీ అల్లూరి జిల్లా ప్రెసిడెంట్ బోండ్ల చిరంజీవి యువ మోర్చా ప్రధాన కార్యదర్శి కాకూరి శేఖర్ సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ పండ ఈశ్వర్ వరుణ్ రాజ్ లకే ప్రసాద్ పార్టీ కుమ్మరు ముంది చిన్నబాబు సతీష్ దోర ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్ఐటి గిరిజన విద్యార్థికి ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ఆర్థిక సహాయం

అరకులోయ, ఆగస్టు 17, ప్రభాతవార్త



హిమాచల్ ప్రదేశ్, హమీర్ పూర్‌లో ప్రభుత్వ కోటాలో సీటు సంపాదించి ఎన్ఐటి కంప్యూటర్ సైన్స్, డ్యూయల్ డిగ్రీ, బీటెక్, ఎంటెక్ చదువుతున్న స్థానిక శరభగుడ హౌసింగ్ కాలనీకి చెందిన కొర్రా కుమార్ తనయుడు అవినాష్‌కు గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద స్థానిక శాసనసభ్యులు చెట్టి పాల్గుణ ఆర్థిక సహాయం చేసి తనవంతు ప్రోత్సాహాన్ని అందించారు. దీనిలో భాగంగా అవినాష్ ప్రోత్సాహిస్తూ ఎనిమిది వేల రూపాయల నగదును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గిరిజన విద్యార్థి అవినాష్ హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్ఐటి కంప్యూటర్ సైన్స్, డ్యూయల్ డిగ్రీ బీటెక్, ఎంటెక్ చదవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అవినాష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత చదువులు చదివి, మంచి స్థాయిలో స్థిర పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అల్లూరి సీతారామరాజు జిల్లా యువజన విభాగ అధ్యక్షులు ఎల్బి కిరణ్ కుమార్, అరకు వ్యవసాయ సర్పంచుల మార్కెట్ కమిటీ చైర్మన్ రాజా రాజేష్ బోస్, బిఎస్ఎన్ఎల్ కమిటీ అడ్వైజరీ మెంబర్ వెంకట్రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పాడి రమేష్, పార్టీ మండల అధ్యక్షుడు కొర్ర గాసి, వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, ఎంపీటీసీఎల్ బి.భీమరాజు, ముఖి సాంబయ్య, నగేష్ చిన్నారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## అరకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం

### రోగులకు రొట్టెలు పండ్లు పంపిణీ

అరకులోయ, ఆగస్టు 17, ప్రభాతవార్త

అరకులోయ మండల కేంద్రంలో గురువారం అరకు ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎల్‌బి వెంకటేశ్వర రావు, రావుపల్లి రవి ఆధ్వర్యంలో ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర జిల్లా నాయకుల పిలుపుమేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొని ఆవిర్భావ దినోత్సవంను ఘనంగా జరిపారు. దీనిలో భాగంగా అరకులోయ ఏరియా ఆసుపత్రిలో రోగులకు, బాలింతలకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఎల్‌బి వెంకటేశ్వరరావు రావు పల్లి రవి మాట్లాడుతూ పాత్రికేయుల సమస్యలపై ఏపీయూడబ్ల్యూజే గత 66 ఏళ్లుగా పోరాటం చేస్తుందని చెప్పారు. భవిష్యత్తులో కూడా పత్రికల సంక్షేమం కోరుతూ మరిన్ని ప్రణాళికలతో ఏపీయూడబ్ల్యూజే ముందుకు వెళుతుందని వారు చెప్పారు. ఈ కార్యక్ర మంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కాపుగంటి హరిబాబు, కొల్లా రమేష్ బాబు, సోమేశ్వరరావు, ఎస్‌ఏ రెహమాన్, సంతోష్, పైడి రాజు, టీవీ 9 జగదీష్ ఈశ్వరరావు, రామారావు, జగదీష్, రహీం, అప్పారావు, భూపతి లెనిన్‌రాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సంస్థల్లో జెఏసి చీకటి ఒప్పందం రద్దు పరచాలి

మోతుగూడం, ఆగస్టు 17, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా దిగువ సీలేరు డొంకరాయి, మోతుగూడెం ఏపీ జెన్ కో విద్యుత్ సంస్థ ఉద్యోగులు యుఇ ఇయు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెల పడం జరిగింది. పిఆర్‌సి కమిటీలో కొన్ని కార్మిక సంఘాలు మేనేజ్‌మెంట్‌తో కుమ్మకు అయి ఒక చీకటి ఒప్పందం కుదు ర్చుకున్నారు. ఈ చీకటి ఒప్పందంలో కార్మికులు ముఖ్యంగా కాంట్రాక్ట్ కార్మికులు తీవ్రంగా నష్టపో తున్నారు. 2014 పిర్‌సిలో 35 శాతం ఇవ్వగ 2018 పిఆర్‌సిలో 2శాతం అదనంగా కలిపి 37శాతం ఇచ్చారని అని డబ్బాలు కొట్టు కుంటున్న యాజమాన్యం దానికి వత్తాసు పలుకుతున్న కొన్ని కార్మిక సంఘాలు ఈ విధమైన నిరంకుశ పోకడలను ఎండగట్టాలని ఆ చీకటి ఒప్పందం రద్దు చేయాలని, స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేయుచున్నారు. ఈ నిరసనకు అన్ని కార్మిక సంఘాలు, ప్రజా సంఘాలు అండగా ఉంటారని కోరుచున్నారు. పర్మినెంట్ కార్మికులకు 45 శాతం ఫిట్మెంట్ ఇవ్వాలని మూడు వెయిట్‌లు ఇవ్వాలని, అలవెన్స్ యధావిధిగా కొనసాగించాలని స్ట్రగుల్ కమిటీ డిమాండ్ చేస్తుంది. ఈ నిరసన కార్యక్రమంలో యుఇఇయు రాష్ట్ర కమిటీ సభ్యులు చింతా రాంబాబు. రీజనల్ సెక్రటరీ జె.రత్నాకర్, కోశాధికారి బివి రమణ, డొంకరాయిలో కార్మికుల ప్రెసిడెంట్ జగదీశ్వరరావు సెక్రెటరీ రమణబాబు పాల్గొన్నారు.

## 67వ ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం

### వ్యాసరచన పోటీలో గెలుపొందిన కళాశాల విద్యార్థులకు బహుమతులు అందజేసిన మండల ప్రెస్ క్లబ్ సభ్యులు

ముంచంగిపుట్టు, ఆగస్టు 17, ప్రభాతవార్త



ఏపీయూడబ్ల్యూజే 67వ దినోత్సవాన్ని పురస్కరించుకుని ముంచింగిపుట్టు మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సర్నీ సురేష్, కాంతారు మోహన్‌ల ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు సమాజంలో పాత్రికేయుల ప్రాముఖ్యతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ వ్యాస రచన పోటీల్లో పాత్రికేయుల ప్రాముఖ్యతపై చక్కటి వ్యాసరచన వ్రాసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో బహుమతులు అంద జేశారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల వర్తక సంఘ అధ్యక్షుడు సోనియా ప్రసన్న కుమార్ మాట్లాడుతూ పాత్రికేయుల ప్రాముఖ్యతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండేవారే పాత్రికేయులని ఆయన అన్నారు. ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలను వెలికి తీసి వార్త పత్రికలలో ప్రచురితమైతేనే ప్రభుత్వాలు అధికారులు స్పందించి సమస్యలు పరిష్కారం అవుతుందని ఆయన అన్నారు. ఇలాంటి కార్యక్రమానికి మండల ప్రెస్‌క్లబ్ సభ్యులు నాకు ఆహ్వానించడం సంతోషకరమన్నారు. కళాశాల అధ్యాపకులు లక్ష్మణరావు, దామో దరం, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యులు, శంకర్రావు, కే.ఈశ్వరరావు, పి.విజయ వెంకట్, బి.శ్రీనివాసరావు, బి.ప్రసాదరావు, కే.మోహన్, అనిల్ కుమార్, జి.కోటిబాబు, ఉదయ్‌కుమార్‌లతోపాటు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## గిరిజనుడి ఆత్మహత్య



హుకుంపేట, ఆగస్టు 17, ప్రభాతవార్త

మండలంలోని తడిగిరి పంచాయితీ ముల్లుమేట్ట గ్రామంలో గిరిజనుడు ఆత్మహత్య పాల్పడ్డాడు. దీనికి సంబంధించిన వివరాల ప్రకారం ముల్లు మేట్ట గ్రామానికి చెందిన కిల్లో లక్ష్మణరావు(38) కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ ఉండడమే కాకుండా మతిస్థిమితం లేకుండా తన గ్రామంలో తిరుగుతూ ఉండేవాడు అతని భార్య ఝాన్సీ రాణి రెండు రోజుల కిందట బంధువులు ఊరు వెళ్ళింది. గురువారం లక్ష్మణరావు ఇంటి నుండి బయటకు రాకపోవడంతో గ్రామస్తులు ఇంట్లో చూసేసరికి తన ఇంటి దూలానికి వేలాడుతూ కనిపించాడు. వెంటనే గ్రామస్తులు తమ సహచరులకు చెప్పి హుకుంపేట పోలీస్ వారికి ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసు సిబ్బంది జి.గాంధీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తరలించి పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు.

## నేటి నుంచే... సిరులు కురిపించే శ్రావణ లక్ష్మి పూజలు

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

సృష్టి, స్థితి, లయ కారకులైన త్రిమూర్తులలో స్థితికారుడు, దుష్టశిక్షకుడు, శిష్టరక్షకు ఉండు అయిన శ్రీమహావిష్ణువుకు, ఆయన దేవేరి అయిన శ్రీమహాలక్ష్మికి అత్యంత ప్రీతికరమైన, వివిధ వ్రతాలు, పూజలు ఆచరించడం వలన విశేష ఫలితాలు, సకల సౌభాగ్యాలను ప్రసాదించే దివ్యమైన మాసం బిశ్రావణ మాసం చాంద్రమానం ప్రకారం శ్రావణమాసం ఐదవ మాసం. ఈ మాసంలోని పూర్ణిమనాడు చంద్రుడు శ్రవణ నక్షత్రం సమీపంలో ఉంటాడు కనుక ఈ మాసానికి శ్రావణమాసం అని పేరు వచ్చింది. శ్రీ మహా విష్ణువు జన్మ నక్షత్రం శ్రవణా నక్షత్రం అటువంటి శ్రవణా నక్షత్రం పేరుతో ఏర్పడిన శ్రావణ మాసం శ్రీమహావిష్ణువు పూజకు ఉత్కృష్టమైన మాసం శ్రావణమాసంలోని మూడు వారాలు అత్యంత పుణ్యప్రదమై నవి. మంగళ, శుక్ర, శనివారాలు ఈ మాసంలో అత్యంత ప్రధానమైనవి... మహత్తును కలిగినవి. శ్రావ ణమాసంలోని మంగళవారాలు శ్రీగౌరీ పూజకు, శుక్రవారాలు శ్రీలక్ష్మీ పూజకు, శనివారాలు శ్రీమహా విష్ణువు పూజకు ముఖ్యమైన దినాలు. వీటికితోడు శ్రావణమాసంలోని శుక్లపక్షంలో గల పదిహేను రోజు లు ఎంతో విశేషమైన రోజులనీ, ఒక్కోరోజు ఒక్కో దేవుని పూజ చేయాలని శాస్త్ర వచనం. పాడ్యమి–బ్రహ్మదేవుడు, విదియ–శ్రీయఃపతి, తదియ–పార్వతీదేవి, చవితి–వినాయకుడు, పంచమి, షష్టి నాగదేవ తలు, సప్తమి –సూర్యుడు, అష్టమి–దుర్గాదేవి, నవమి–మాతృదేవతలు, దశమి–ధర్మరాజు, ఏకాదశి మహా ర్షులు, ద్వాదశి–శ్రీమహావిష్ణువు,త్రయోదశి–అనంగుడు, చతుర్దశి–పరమశివుడు, పూర్ణిమ– పితృదేవతలు

### మహిళలకు సౌభాగ్యానిచ్చే శ్రావణ మాసవ్రతాలు...

శ్రావణమాసం మహిళలకు అత్యంత ముఖ్యమైనది... మహిళలు పాటించే వ్రతాల్లో అధికంగా ఈ మాసంలోనే ఉండడంవల్ల వ్రతాలమాసమని, సౌభాగ్యాన్ని ప్రసాదించే మాసమని కూడా పేర్కొనబడింది.

### మంగళగౌరీ వ్రతం...

శ్రావణమాసంలో ఆచరించే వ్రతాల్లో ముఖ్యమైనది ఈ వ్రతం. ఈ వ్రతాన్ని కొత్తగా పెళ్ళైన ముత్తైదువలు చేయాలి. నెలలోని అన్ని మంగళవారాలు దీనిని చేయవలెను.

### వరలక్ష్మీ వ్రతం ...

మహిళలకు అత్యంత ముఖ్యమైన శ్రావణమాసంలో ఆచరించే మరో ప్రధానమైన వ్రతం శ్రీ వరలక్ష్మీ వ్రతం. దీనిని పూర్ణిమ ముందు వచ్చే శుక్రవారం ఆచరింపవలెను. శ్రావణమాసంలో వచ్చే పండుగలు శుక్ల చవితి–నాగులచవితి. మన రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజు నాగులచవితి పండుగను జరుపుకుంటారు. ఉపవాసం ఉండి పుట్ట వద్దకు వెళ్ళి పాలు పోసి పూజిస్తారు.

### శుక్ల ఏకాదశి - పుత్రదా ఏకాదశి....

ఈ ఏకాదశికే లలితా ఏకాదశీ అని కూడా పేరు. పుత్ర సంతానం కావాలనుకునేవారు ఈనాడు ఏకాదశీ వ్రతాన్ని ఆచరించడం మంచిది.

### శ్రావణ పూర్ణిమ - రాఖీపూర్ణిమ

సోదరుడి సుఖసంతోషాలు కోరుతూ అక్కాచెల్లెళ్ళు సోదరుడి చేతికి రాఖీ కడతారు. నుదుట బొట్టు పెట్టి, అనంతరం మిఠాయిలను తినిపిస్తారు. సోదరుడు సోదరి ఆశీర్వాదం తీసుకుని కానుకలివ్వడం ఆనవాయితీ. అంతే గాక ఈ దినం పాత యజ్ఞోపవీతాన్ని విసర్జించి కొత్తది ధరించడం ఆచారం.

### పూర్ణిమ - హయగ్రీవ జయంతి...

వేదాలను రక్షించేందుకు శ్రీమహావిష్ణువు హయగ్రీవ రూపం ధరించినట్లు పురాణ కథనం. హయగ్రీవ జయంతిన హయగ్రీవుడిని పూజించి శనగలు, ఉలవలతో గుగ్గిళ్ళు తయారుచేసి నైవేద్యం సమర్పిస్తారు. కృష్ణ విదియ–శ్రీరాఘవేంద్రస్వామి జయంతి.క్రీ.శ.1671వ సం.లో విరోధికృత్ నామ సంవత్సరం శ్రావణ బహుళ విదియనాడు శ్రీరాఘవేంద్రస్వామి వారు సజీవంగా సమాధిలో ప్రవేశించారు.

### కృష్ణపక్ష అష్టమి - శ్రీకృష్ణాష్టమి...

శ్రీమహావిష్ణువు ధరించిన అవతారాల్లో ఎనిమిదో అవతారమైన శ్రీకృష్ణపరమాత్మ జన్మించిన దినం. దీనినే కృష్ణాష్టమి లేదా జన్మాష్టమి అని పేర్లు. ఈ రోజు పగలంతా ఉపవాసం ఉండి సాయంత్రం కృష్ణుడిని పూజించి నైవేద్యంగా పాలు, పెరుగు , మీగడ, వెన్నలను సమర్పించడం ఆచారం.

### కృష్ణపక్ష అమావాస్య - పోలాల అమావాస్య...

ఇది వృషభాలను పూజించే పండుగ. కాగా కాలక్రమంలో పోలేరమ్మ అనే గ్రామ దేవతలను ఆరాధించే పర్వదినంగా మార్పు చెందింది. ఇది ఆచరించడం వల్ల పిల్లలకు అకాల మృత్యు భయం తొలగిపోతుందని శాస్త్రాలు చెబుతున్నాయి.

## ఘనంగా ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవం



గొలుగొండ, ఆగస్టు 17, ప్రభాతవార్త

ఏపీయూడబ్ల్యూజే 67వ ఆవిర్భావ దినోత్సవం నర్సీ పట్నం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సకిరెడ్డి నానాజీ ఆధ్వర్యం లో గొలుగొండ మండల విలేకర్ల స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఏపీయూడబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. పిహెచ్‌సి వైద్యాధికారులు అశ్విని శైలజ, ధనుంజయ ద్వారా రోగులకు పండ్లు రొట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎస్.నానాజీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎస్.చిన్నయ్యనాయుడు ప్రెస్‌క్లబ్ సహాయ కార్యదర్శి ఈ వరహాలు బాబు ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యుడు సిహెచ్ రాజు, బి.సత్యనారాయణ, ఏ.దుర్గాప్రసాద్, పి.వెంకట రమణ, నర్సింగరావు, కె.సోమలింగం ఇతర విలేకరులు పాల్గొన్నారు.

## పార్టీకి నష్టం కలగకూడదనే... రాజీనామా వాపస్ : ఉప సర్పంచ్ సత్యనారాయణ

గొలుగొండ, ఆగస్టు 17, ప్రభాతవార్త



తన రాజీనామా పార్టీకి నష్టం చేస్తుందని వాపస్ తీసుకుంటున్నట్లు చీడిగుమ్మల ఉప సర్పంచ్ కామి రెడ్డి సత్యనారాయణ అన్నారు. మండల పరిషత్‌లో జడ్పిటిసి సుర్ల వెంకటగిరి బాబు, పార్టీ అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ, చీడిగుమ్మల ఎంపీటీసీ లెక్కలు అప్పలనాయుడుతో కలిసి ఆయన విలేకరు ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పంచాయితీలో పదవి ఉన్న లేకున్నా నిత్యం ప్రజలతో ఉండే నాకు పని భారం పెరిగిందని కుటుంబ అవసరాలకు తగిన సమయం కేటాయిం చలేక ఆలోచన చేసి పదవికి రాజీనామా చేసినట్లు స్పష్టం చేశారు. తన రాజీనామా పార్టీలో ఇటువంటి నష్టం జరక్కుండా ఉండేందుకే తిరిగి ఉపసంహారణ నిర్ణయం తీసుకున్నామని అన్నారు.అయితే పార్టీలో తన బంధువు జడ్పిటిసితో కానీ, ఎంపీటీసీతో కానీ తనకి ఎటువంటి విభేదాలు లేవని ఈ సందర్భంగా తెలియజేశారు. తన రాజీనామా పత్రాన్ని బుధవారం సాయంత్రం ఎంపీడీవో డేవిడ్ రాజుకు అందించాలని తెలిపారు. ఈ పత్రం అందించేటప్పుడు మా గ్రామ నాయకులకు ఎవరికీ తెలియదు అన్నారు. కొన్ని గంటల్లోనే పలు అభిప్రాయాలు వ్యక్తం అవుతుంటే సహించలేకే తన రాజీనామాని వెనకకి తీసుకుంటు న్నట్లు సత్యనారాయణ తెలిపారు. గ్రామాల్లో గాని పార్టీలో గాని ఇప్పటివరకు తనకి ఇచ్చిన స్థానం, ప్రజలు చూపుతున్న ఆదరణ ఇకపై ఇటువంటి తొందరపాటు నిర్ణయాలు లేకుండానే కొనసాగుతాని చెప్పుకొచ్చారు. అనంతరం జడ్పిటిసి మాట్లాడుతూ ఈ రాజీనామా విషయం సామాజిక మాధ్యమాల్లో చూసి వెంటనే తన బంధువు సత్యనారాయణతో మాట్లాడి ఇది మరో విమర్శకు తావు తీస్తుందని చర్చిం చుకొని, తన రాజీనామా తమ మధ్య విభేదాలకు తావివ్వకూడదనే ఉద్దేశంతోనే వెంటనే ఉపసంహారణ చేసుకుంటున్నట్టు చెప్పారు. మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు నల్లబెల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## మండల పీఆర్టియు సభ్యత్వం క్యాంపెయిన్ ప్రారంభం

గొలుగొండ, ఆగస్టు 17, ప్రభాతవార్త



గొలుగొండ మండల పీఆర్టియు సభ్యత్వం క్యాం పెయిన్‌ను పీఆర్టియూ జిల్లా అధ్యక్షుడు గోపీనాథ్ ప్రారంభించారు. శివపురం ఆంజనేయస్వామి గుడి దగ్గర మొదలైన ఈ కాంపైన్ అల్లూరి సీతా రామరాజు సన్నిధిలో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉద్దేశం సభ్యత్వ నమోదు, ఉపాధ్యాయుల పలు సమస్యలపై చర్చ, సంఘం పటిష్టత పలు అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుల కురచ వెంకట రమణ, మండల అధ్యక్షులు జి.శ్రీరామమూర్తి, ప్రధాన కార్యదర్శి ఎ.రమణమూర్తి, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.అప్పారావు, కె.సన్యాసి నాయుడు, గోవిందు మాస్టారు, దేముడు, లోవ మాష్టారు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండలంలో అన్ని ప్రధాన జిల్లా పరిషత్ హైస్కూలు టీచర్లు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సంఘీభావం తెలుపుతూ సభ్యత్వ నమోదు జరిగింది. ఈ క్యాంపెయిన్లో దాదాపు 40 మంది వరకు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో సీనియర్ ఉపాధ్యాయులు, మహిళ ఉపాధ్యాయులు అందరూ పాల్గొని విజయవంతం చేశారు. పిఆర్‌టియు బలం మన సంకల్ప ఫలం అని మరో మారు పిఆర్టియు సంఘపటిష్టతను తెలియ చెప్పారు.

## సీఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం



నర్సీపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

డిఆర్ డిఏ ఐకెపి ఉద్యోగులకు 23శాతం పిఆర్సీ ఇవ్వడంపై గురువారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ క్యాంపు కార్యాలయం వద్ద ముఖ్య మంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే గణేష్‌ను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో ఐకెపి ఉద్యోగులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం రోడ్డు విస్తరణ పనులు 21న పునఃప్రారంభం

### ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్



నర్సీపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

నర్సీపట్నంలో రోడ్డు విస్తరణ పనులు సజావుగా సాగేందుకు ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ చేస్తున్న కృషి అభినందనీయమని వ్యాపారస్తులు పేర్కొన్నారు. గురువారం సాయంత్రం మున్సి పల్ సమావేశ మందిరంలో వ్యాపారస్తులతో ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ సమావేశమయ్యారు. వ్యాపార స్తులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. 15 రోజుల్లోగా టిడిఆర్ బాండ్లు ఇచ్చేందుకు అంగీకరిం చారు. పాత భవనాలను తొలగించేటప్పుడు పక్క భవనాలకు ఇబ్బంది కలగకుండా కట్టర్లను వినియోగిం చాలని తీర్మానించారు. నాలుగు రెట్లు విలువతో కూడిన టిడిఆర్ బాండ్లు, ఒక విలువకు సంబంధించి మార్కెట్ వ్యాల్యూ నగదును ఇచ్చేందుకు అవగా హన కల్పించారు. కరెంట్ మీటర్లు మార్పు విషయంలో సహకరిస్తామన్నారు. రేపటి నుండి 90అడుగులకు మార్కింగు పూర్తి చేసే పనిలో ఉంటామని అధికారుల హామీ ఇచ్చారు. 21న విస్తరణ పనులు పునః ప్రారంభిస్తామని ఎమ్మెల్యే చెప్పారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ. తమరాన అప్పలనాయుడు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుడబండి ఆదిలక్ష్మి, కమిషనర్ కనకారావు, కౌన్సిలర్లు, భవన యాజమానులు పాల్గొన్నారు.

## పాడేరులో ఘనంగా ఏపియుడబ్ల్యుజె ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



పాడేరు, ఆగస్టు 17, ప్రభాతవార్త

పాడేరు పట్టణంలోని శ్రీ అక్షర పబ్లిక్ స్కూల్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా గిరిజన సంక్షేమ శాఖ డీడీ కొండలరావు హాజరయ్యారు. ఏపియు డబ్ల్యుజె పాడేరు ప్రెస్ క్లబ్ ప్రతినిధుల ఆధ్వ ర్యంలో ఆవిర్భావ కేక్‌ను కట్ చేసి సభ్యులకు తినిపించారు. అనంతరం విద్యార్థులకు నేటి సమాజంలో పాత్రికేయుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన ఎనిమిది మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ఆవరణలో డీడీ కొండలరావు, ఏపియుడబ్ల్యు జె సభ్యులు మొక్కలు నాటారు. విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ అక్షర పాఠశాల చైర్మన్, హుకుంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.సింహాచలం నాయుడు, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు నవర మోద కొండబాబు, కొంటా దుర్గారావు, నేషనల్ కౌన్సిల్ మెంబెర్ బి.నాగరాజు, జిల్లా అక్రిడిటేషన్ సభ్యులు జే.శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి.రాజేష్, అక్రిడిటేషన్ కమిటీ మాజీ సభ్యులు సీనియర్ పాత్రికేయులు కె.ప్రభుదాస్, ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షులు, సీనియర్ పాత్రికేయులు పి.సత్యనారాయణ, సీనియర్ పాత్రికేయులు, ఏపియుడబ్ల్యుజె సభ్యులు ఎం.మహేష్, ఎస్.కొండలరావు, శ్రీ అక్షర పాఠశాల ప్రిన్సిపాల్ రాజేష్, అధిక సంఖ్యలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, పాత్రికేయులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో నిర్మాణపు పనుల్లో అవగాహన

పాడేరు, ఆగస్టు 17, ప్రభాతవార్త



సచివాలయంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ సహాయకులకు క్షేత్రస్థాయిలో ఆయా నిర్మాణపు పనుల్లో పాటించాల్సిన నాణ్యతా ప్రమాణాలుపై అవగాహన పెం పొందించే కార్యక్రమంలో భాగంగా శిక్షణా కార్యక్రమం నిర్వహిం చారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు, హుకుంపేట, జి.మాడుగుల మండలాల్లోని సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు పాడేరు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఆవరణలో గురువారం ఒకరోజు శిక్షణ ఇచ్చారు. విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ డిఈఈ ఏ.శ్రీనివాసరావు, జేఈ ఎస్.కాంతరాజు సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ప్రత్యేక శిక్షణ ఇవ్వగా, పాడేరు మండల ఇంజనీరింగ్ అధికారి ఎస్‌విబి బాబుప్రసాద్, జి.మాడుగుల మండల ఇంజనీరింగ్ అధికారి సమరెడ్డి మాణిక్యం, హుకుంపేట మండల ఇంజనీరింగ్ అధికారి ఎస్.సంజీవరావు, పాడేరు గిరిజన సంక్షేమ ఎఇ కె.ధృవకుమార్, జి.మాడుగుల, పాడేరు, హుకుంపేట మండలాల గ్రామ సచివాలయాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చింతపల్లి, జి.కె.వీధి, కొయ్యూరు మండలాల ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఈనెల 22న చింతపల్లి ఎంపీడీఓ కార్యాలయం వద్ద శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు విజిలెన్స్ అండ్ క్వాలిటీ కంట్రోల్ డిఈఈ ఏ.శ్రీనివాసరావు తెలిపారు.

## రసాయన అవశేషాలు లేకుండా చేసే సేంద్రియ సాగు అభిలాషణీయమే గాని

### అందరికీ అలా తిండి గింజలు సర్ఫరా సాధ్యమయ్యే పనికాదంటున్న నిపుణులు

7వ పేజీ తరువాయి

300 కోట్లు దాటిన నేపధ్యంలోనే గాక, సేంద్రియ వ్యవసాయం విస్తరణ, ఇందులో సాధించిన ప్రగతిని దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తే కొన్ని వాస్తవాలు కనిపిస్తాయి. జన సంఖ్య 140 కోట్లు దాటిన ఇండియాలో ఇప్పుడిప్పుడేసేంద్రియ సాగు నెమ్మది నెమ్మదిగా ప్రాచుర్యం పొందుతోంది. ఈ తరహా సాగు విస్తీర్ణం కూడా చాలా తక్కువ. ఈపరిస్థితుల్లో సేంద్రియ వ్యవసాయం ద్వారా తిండి గింజలను పండించి కనీసం నాలుగో వంతు భారత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సమీప భవిష్యత్తులో జరిగే పనికాదని వ్యవసాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అసలు సేంద్రియ సాగు అంటే ఏమిటో మొదట తెలుసుకుందాం. కృత్రిమ పురుగుమందులు, రసాయన ఎరువులు వాడకుండా ఆహార ధాన్యాలు పండించడాన్ని సేంద్రియ వ్యవసాయం అంటారు. జన్యుపరమైన మార్పులతో రూపొందించిన మొక్కలను కూడా ఈ సేంద్రియ సాగులో ఉపయోగించరు. ప్రకృతి సిద్ధమైన ఎరువులు, క్రిమి సంహారకాల ద్వారా తిండిగింజలు, ఆహార ధాన్యాలు, కూరగాయలు సాగు కొనసాగుతుంది. ఈ పద్దతి వల్లనే నాణ్యత బావుంటుంది. ఇలా రసాయనాల అవశేషాలు ఆహార పదార్థాల్లో రాకుండా నివారించవచ్చు. కాని, సేంద్రియ వ్యవసాయంతో భారీ దిగుబడులు ఇంకా సాధ్యం కావడం లేదు. మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో సేంద్రియ వ్యవసాయం వాటా చాలా తక్కువ. ప్రజలందరికీ సేంద్రియ ఆహారం అందించడం ఇప్పట్లో సాధ్యం కాదని, ఈ తరహా సాగు పరిమిత పరిమాణంలోనే సాగుతుందని, ఇది ఇంకా ప్రయోగాత్మక దశలో ఉందని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారు.

**ఐరోపా దేశాల్లో తగ్గుతున్న సేంద్రియ వ్యవసాయ విస్తీర్ణం..**

బాగా పారిశ్రామికీకరణ లేదా యాంత్రీకరణ జరిగిన వ్యవసాయ పద్ధతులున్న పాశ్చాత్య దేశాల్లో మాత్రమే అతి స్వల్ప స్థాయిలో సేంద్రియ వ్యవసాయం సాధ్యమవుతుందని ఐరోపా దేశాల అనుభవాలు చెబుతున్నాయి. రసాయనిక ఎరువులు, క్రిమి సంహారకాలు లేకుండా చేసే ఈ సాగు దిగుబడులు అతిచిన్న స్థాయిలో ఉండవు, సేంద్రియ సాగు రైతులు తమ ఉత్పత్తులకు అధిక ధరలు వసూలు చేయడం ద్వారా గిట్టుబాటు అయ్యేలా ప్రయత్నిస్తున్నారు. సాధారణ ప్రజలు సేంద్రియ ఆహార ఉత్పత్తులకు ఎక్కువ ధరలు చెల్లించడానికి ఇష్టపడని కారణంగా సేంద్రియ వ్యవసాయం విస్తీర్ణం అతి స్వల్ప స్థాయిలో ఉంది. ఇక కూరగాయలు, పళ్లు, ఇతర ఆహార పంటల సేంద్రియ సాగు ప్రపంచ వ్యాప్తంగా తగ్గిపోతుంది. కొన్నేళ్ల క్రితం సేంద్రియ పంటలపై వ్యక్తమైన ఉత్సాహం ఇప్పుడు కనిపించడం లేదు. అభివృద్ధి చెందిన ఐరోపా దేశమైన ఫ్రాన్స్‌లో సేంద్రియ సాగు విస్తీర్ణం వాటా 2021 వరకూ 13.5 శాతం వరకు పెరిగింది. ఐరోపా ఈ దేశంలో సేంద్రియ సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గిపోయింది. పాశ్చాత్య దేశాల్లో ముఖ్యంగా ఇతర ఐరోపా దేశాల్లో సేంద్రియ వ్యవసాయం విస్తీర్ణం బాగా తగ్గిపోతుంది. ఈ రంగంలో ఇప్పటి వరకు సాధించిన అనుభవాన్ని బట్టి చూస్తే ఇండియా సహా అనేక దేశాల వాతావరణ పరిస్థితుల్లో సేంద్రియ వ్యవసాయం విస్తరించడం, ఇందులో దిగుబడులు అభిలాషణీయ స్థాయిలో సాధించడం కుదిరే పని కాదని తాజా కూరగాయలు, పండ్ల ఉత్పత్తి చేసే, రిటైల్ మార్కెట్ల ద్వారా వినియోగదారులకు అందించే నాంధారీ గ్రూప్ సీఈఓ గురుమీత్ రూపాల జీవితం ఒక ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు. సేంద్రియ సాగు స్థిరంగా లేదా నిలకడగా చేయడం సాధ్యం కాదు. ఈ రంగంలో తక్కువ దిగుబడులు, అధిక ధరల కారణాలతో సేంద్రియ సాగు పద్ధతులు కొనసాగించడం కుదరదని భావిస్తున్నాను అని రూపా అన్నారు. అదే గాక సేంద్రియ పద్ధతిలో పండించామని చెప్పి టమోటాలు, మిరపకాయలను పరీక్షించి అది నిజమేనని నిర్ధారించే పరీక్షా పద్ధతులు ఇంకా అందుబాటులోకి రాలేదు. కొంతవరకు రసాయన అవశేషాలు ఉండని ఆహార ధాన్యాలు, కూరగాయలు, పండ్ల సాగు కోసం రైతులు ప్రయత్నించడం మంచిదేనని ఆయన అభిప్రాయపడ్డారు.

## అభివృద్ధి అంటే మౌళిక పురోగతికి మూలం

7వ పేజీ తరువాయి

ప్రతిపక్ష నాయకులు కళ్ళు లేని కబోదులని, వాళ్ళ దృష్టిలో అభివృద్ధి అంటే నీరు, చెట్టు జన్మభూమి కమిటీల నుంచి దోచుకోవడమే అని మంత్రి ఎద్దేవా చేశారు. శాఖల వారీగా ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు సాగుతున్నాయని గ్రామాలను అనుసంధానం చేస్తూ నూతనంగా వేస్తున్న గ్రావెల్, తారురోడ్డు ప్రతి ఇంటికి త్రాగు నీరు అందించే విధంగా కొళాయిలు ఏర్పాటు చేస్తున్నామని, మండల కేంద్రంలో నూతన ప్రాధాన్యత భవనాలైన మండల పరిషత్ భవనం అనుసంధానంగా బస్ స్టాప్ ఆధునీకరణ, రోడ్ల విస్తరణ, పార్క్ ఏర్పాటు వంటి వాటిని కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. జగనన్న భూ హక్కు-భూ రక్ష ద్వారా భూముల సర్వేలు పారదర్శకంగా నిర్వహిస్తున్నామని సర్వేలు నిర్వహించే సమయంలో స్థలవివాదాలు తలెత్తకుండా ఉండేందుకు ఇరుగు పొరుగు వారిని సమక్షంలో సమస్యలేకుండా సర్వే నిర్వహణ చేయాలని ఎమ్మార్వో అధికారులను ఆదేశించారు. మండలంలోని అన్నీ గ్రామాలలో స్పందన ద్వారా అందిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఎంపీడీఓ తెలిపారు. మండలంలో 20 గ్రామ సచివాలయాలకు 7.85 కోట్ల రూపాయలతో 20 రైతు భరోసా కేంద్రాలకు 4.36 కోట్ల రూపాయలతో 17హెల్త్ సెంటర్లకు 3.53 కోట్ల రూపాయలతో 6 డిజిటల్ లైబ్రరీలకు 96 లక్షల రూపాయలతో ఎంపీ ఎంపిపి, జెడ్పీటీసీ ద్వారా 2.70 కోట్ల రూపాయలతో మండలం వారీగా 801 అభివృద్ధి పనులు సాగుతున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి కర్రి సత్యం, ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి భాస్కరరావు, ఎండిఓ ఎమ్మార్వో ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# గంగవరం పోర్టు వద్ద హైటెన్షన్

**- తొలగించిన ఉద్యోగులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని పోర్టు ముట్టడి - కార్మికులు, పోలీసుల మధ్య తోపులాట - కార్మికులతో పాటు పోలీసులకు గాయాలు - కార్మికులను నిలువరించేందుకు ఇనుప కంచె ఏర్పాటు - గంగవరం పోర్టు వద్ద కొనసాగుతున్న హైటెన్షన్ - భారీగా తరలివచ్చిన కార్మిక సంఘం నేతలు - డిమాండ్లపై కార్మిక సంఘాలతో చర్చించిన ఆర్డీఓ**


విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

అదాని గంగవరం పోర్టు వద్ద గురువారం ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. అదాని గంగవరం పోర్టులో తొలగించిన ఉద్యోగులను తక్షణం విధుల్లోకి తీసుకోవడంతో పాటు అక్కడ పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.36వేలు చెల్లించాలని కార్మిక సంఘం నేతలు పోర్టు ముట్టడికి పిలుపునిచ్చిన క్రమంలో పోర్టువైపుకు ఎవరూ రాకుండా పోలీసులు భారీగా మోహరించారు. అదాని పోర్టు పరిసర ప్రాంతాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. ఇప్పటికే పోర్టు ప్రధాన ద్వారం వద్దకు కార్మికులు, కార్మిక సంఘం నేతలు భారీగా చేరుకున్నారు. పెద్దఎత్తున తరలివచ్చిన కార్మికులను నిలువరించేందుకు ముందుగానే గేటుకు ఇరువైపులా ఇనుప కంచెను ఏర్పాటు చేశారు. కార్మికులు తమ కుటుంబాలతో కలిసి ఇనుపకంచెను దాటుకుని ముట్టడికి ప్రయత్నించారు. వారిని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. కార్మికులకు పోలీసులకు మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ దాడుల్లో దాదాపు పది మంది పోలీసులతో పాటు పలువురు కార్మికులకు కూడా గాయాలయ్యాయి. పలువురు మహాళలు కళ్లు తిరిగి పడిపోయారు. గాజువాక సిఐ కాలికి ముళ్ల కంచె దిగగా.. ఇద్దరు కానిస్టేబుళ్లకు తలకి తీవ్ర గాయాలయ్యాయి. పోర్టు వద్ద బారికేడ్లు పెట్టి మరీ పోలీసులు అదుపు చేసుందుకు యత్నిస్తున్నారు. కార్మికులు చేపట్టే బంద్‌కు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ప్రకటించాయి. గంగవరం పోర్టు కార్మికుల అంశంపై గతంలో పలుమార్లు జిల్లా కలెక్టర్లతో పాటు పలువురు అధికారులతో సమావేశం జరిగింది. ఈ సమావేశాల్లో అఖిలపక్ష కార్మిక సంఘాలు పాల్గొన్నాయి. కార్మికుల డిమాండ్లను పలుమార్లు అధికార్లు ముందుంచినప్పటికీ బుధవారం జరిగిన ఉద్రిక్తత పరిస్థితుల నేపధ్యంలో కలెక్టర్ మల్లికార్జున ఆదేశాల మేరకు స్వయంగా ఆర్డీఓ హుస్సేన్ సాహెబ్ సంఘటన స్థలికి చేరుకుని కార్మికుల డిమాండ్లపై చర్చించారు. వివిధ అంశాలను కార్మిక సంఘాల ముందుంచారు. ఆ చర్చలు నేపథ్యంలో కార్మిక సంఘాలు ఏ నిర్ణయం తీసుకుంటాయో తెలియాల్సి ఉంది. కాగా, గంగవరం పోర్టు గేట్ వద్ద మాత్రం హైటెన్షన్ కొనసాగుతోంది.

## అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలు

### శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే వాసుపల్లి

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త



విశాఖ దక్షిణ నియోజక వర్గం పరిధిలో బురుజు పేటలో ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు శ్రీ కనక మహాలక్ష్మి అమ్మ వారి దేవస్థానంలో శ్రావణ మాసం సందర్భంగా జరుగు శ్రావణలక్ష్మి ప్రత్యేక పూజలు నేడు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే శ్రావణ లక్ష్మీ పూజలను వేదమంత్రములతో నాదస్వర సుస్వరాలు మధ్య దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ దంపతలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గణపతి పూజ నిర్వహించి తదుపరి శ్రీ అమ్మవారికి విశేష పూజ నిర్వహించారు ఈ విశిష్ట శ్రావణ లక్ష్మీ పూజలో 122 మంది భక్తులకు పూజలు చేయించుట జరిగింది. ఈనెల రోజులు శ్రావణలక్ష్మి పూజకు అవసరమగు పూజా సామాగ్రి అంతయు దేవస్థానం వారే సమకూర్చేదరు ఈ ప్రత్యేక పూజా రుసుము రూ.400లు పూజా అనంతరం ఉభయదాతలకు శేషవస్త్రంగా కండువా, జాకెట్లు ముక్క, రాగి స్ధాండు యంత్రం ప్రసాదంగా ఇవ్వబడును కావున భక్తులు పవిత్ర శ్రావణమాసంలో శ్రీ అమ్మవారికి పూజించి దర్శించి తరించవలసింది కోరారు. ఈ ప్రత్యేక పూజలు శ్రావణ మాసం నెలరోజులు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుంచి 10.30 వరకు, గురువారం, శుక్రవారం లలో ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు ఒక బ్యాచ్, జి 9.30 నిమిషాల నుంచి 10.30 నిమిషాలవరకు రెండోవ బ్యాచ్ జరుగునని ఆలయ ఈవో శిరీషా తెలిజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కె సింహాచలం ధర్మకర్తలు బొదిలపాటి సత్యరూపవాణి, బుద్దల అనురాధ, ఎస్ సతీష్, మీసాల అశోక్‌కుమార్ ఎన్ఎస్ఎస్ సుబ్రహ్మాణ్యం ప్రత్యేక ఆహ్వానితులు ఏ వి రామకృష్ణరావు, జి ప్రకాష్, కార్యనిర్వాహక ఇంజనీరు సిహెచ్ వి.రమణ, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి కె తిరుమలేశ్వరరావు, వేదపండితులు అర్చకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమం నిర్వహణ

### -ఉత్తరాంధ్రలో భూములు అన్యాక్రాంతం

### -జనవాణిలో పలువురి నుంచి వినతులు స్వీకరణ

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

విశాఖపట్నంలోని ఒక ప్రముఖ హోటల్ నందు జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ జనవాణి అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని మండిపడ్డారు. వారికి ఉన్న సెంట్లులో వున్న భూములు రాజకీయ నాయకులు, తోడుగా ఉండవలసిన అధికారులు రాజకీయ నాయకుల కొమ్ముకాస్తున్నారని వివరించారు. ఆయన జనవాణిలో పలువురి నుంచి ఆయన వినతులు స్వీకరించారు. కరోనా సమయంలో ప్రభుత్వం ప్రైవేటు భూములను ప్రభుత్వ భూములని కబ్జాలకు పాల్పడినట్లు ఎక్కువగా వినతలు అందినట్టు వెల్లడించారు. ఒక ఫిర్యాదులో వచ్చిన ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నీరు గారుస్తున్నారని ఆ చట్టాలను అడ్డగోలుగా ప్రత ్యర్థి పార్టీలను బెదరించడానికి ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. విశాఖను రాజధాని చేస్తాను అని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉవ్విలురుతున్నారని ముందు ఎల్జీ పాలిమర్స్ బాధితులకు న్యాయం చేయలేనివాడు విశాఖకు రాజధాని తీసుకువచ్చి ఏం చేస్తాడని నిలదీశారు.

**జనవాణిలో స్వీకరించిన ప్రధాన వినతులు**

భీమిలి నియోజకవర్గం లక్ష్మీపురం, మండలం నారాయణరాజు పేటలోని 5 గ్రామ పంచాయితీలో 600 కుటుంబాలకు చెందిన కొన్ని ఎకరాల ఇనాం భూములపై ఇప్పటి రైతులకు హక్కు కల్పించలేదని కొందరు ఆవేదన వ ్యక్తం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టు రావడం తమకు శాపంగా మారిందని పేద ప్రజల వద్ద నుంచి లాక్కోవడానికి చూస్తున్నారని, తమ వ ్యవసాయ భూముల్లో పనులు చేయనివ్వడం లేదని ఫిర్యాదు చేశారు. గొలుగొండ పంచాయితీ రాజుపేటలో సర్వే నెంబర్ 16 నుంచి 48 వరకు సుమారు 70ఏళ్ల నుంచి సాగు చేస్తున్న 800 కుటుంబాల రైతులకు ఇప్పటికి భూమిపై హక్కు కల్పించడం లేదని రైతులు వినతి పత్రం అందజేశారు. టీడీపీ ప్రభుత్వంలో సర్వే చేసి ఇనాం అనంతరం ఈ ప్రభుత్వ ఎమ్మెల్యే ఎటువంటి సమాచారం ఇవ్వకుండా ఇనాం భూములుగా సృష్టిస్తున్నారని తమ భూములకుపట్టాలు వచ్చేలా చూడాలని కోరారు. విశాఖ తూర్పు నియోజకవర్గం లోని ఉషోదయ జంక్షన్‌లో వున్న దివ్యాంగుల జీవీఎంసీ స్థలం లీజుకు తీసుకుని హాస్టల్ నడపుతున్నామని లీజ్ గడువు ముగిసిన 2021లో అక్కడ వైసీపీ నాయకులు అండతో ఆస్థలంపై కన్ను వేసి సదరు హాస్టల్ ను కూల్చేశారని నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. అనకాపల్లి నియోజవర్గం తగరంపూడికి చెందిన నడిగట్ల శ్రీనివాసరావు తన కుమార్తె (మైనర్) బాలిక అదృశ్యం అయిందని ప్రెసిడెంట్ కొడుకుపై అనుమానం ఉందని కాల్‌డేటా తీసి పోలీసులు కేసు నమోదు చేసిన న్యాయం జరగలేదని వాపోయారు.పాడేరు నియోజకవర్గం చింతపల్లి పంచాయితీ గొందు పాలెంలో ఎర్రవరం హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వలన 4పంచాయితీలకు చెందిన 32గ్రామాల్లో జీవనం పొందుతున్న గిరిజన కుటుంబాలకు చెందిన 3వేల ఎకరాల భూమి ముంపుకి గురి అవుతున్నాయని బాధితులు తెలిపారు. గ్రామసభలు నిర్వహించకుండా అనుమతులు ఇవ్వడానికి లేదని కానీ వారికి పవన్‌కళా ్యణ్ స్వయంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఎల్‌జీ పాలిమర్స్ ప్రమాదం జరిగిన నాడు ముఖ్యమంత్రి వచ్చి చనిపోయిన వారికి కోటి రూపాయలు నష్ట పరిహారం ఇచ్చారని అయిన అక్కడ బాధితులకు ఇంకా అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయని అన్ని వైద్య పరీక్షలు చేస్తామని ఎటువంటి వైద్య పరీక్షలు చేయించలేదని వాపోయారు. ఇప్పటికి 190 మందికి ఎటువంటి సహాయం హామీలు నెరవేర్చలేదని ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల మీద ఆయన సానుకూలంగా స్పందించారు.

## రాష్ట్ర ఆర్థిక వ్యవహారాలపై బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి గవర్నర్‌కు వివరణ

7వ పేజీ తరువాయి

రూ 7,44,000 కోట్లు ఉంటే ఈ మునుపటి టిడిపి ప్రభుత్వానికి రూ 3,68,000 కోట్లు రుణాన్ని జోడించారు. ఇది ఎపి రాష్ట్రానికి రూ.10,77,000 కోట్ల రుణభారం, ఎఫ్‌ఆర్‌బిఎం పరిమితుల ప్రకారం ఏ రాష్ట్రానికైనా రుణాలు తీసుకోవడానికి అధికారం ఉంది. దాని జిఎస్టీపిలో 3.5శాతం వరకు, కరోనా సమయంలో రాష్ట్రాలకు అనుమతి జిఎస్టీపిలో మరో 0.5లక్షల కోట్ల రూపాయలు, నేడు,వర్తమానం ఎపి ప్రభుత్వం తనజిఎస్టీపి సుమారు రూ14 కోట్లు అని పేర్కొంది. ఎపిలోని కుటుంబాల ఆదాయం సుమారుగా పెరిగిందనిసూచిస్తుంది. రూ.85,000 సంవత్సరానికి రూ.2,15,000, సంవత్సరానికి,. నిబంధనలు బిపిఎల్ రూ.1,50,000, గ్రామీణప్రాంతాలకు రూ.పట్టణ ప్రాంతాలకు రూ.2,00,000. కుటుంబంకోసం ఇదికేవలం ప్రతి ఆండ్రైడ్ పైన ఉందని సూచిస్తుందని తెలిపారు. పేదరిక రేఖ.అయితే తెల్లరేషన్‌కార్డులు పేదలకు ఉద్దేశించినవి రాష్ట్రం ఇప్పటికి కోటి 45 లక్ష వద్ద ఉంది. ఇది గతంలోఅధేవిధంగా ఉందిన 10 సంవత్సరాలు అందువల్ల రాష్ట్రప్రభుత్వం మెరుగైన జిఎస్టిపి సంఖ్యల గురించి వారి వాదనలను సమర్థించండి జిడిపి సంఖ్యలు, తలసరి ఆదాయం పెరగడంకోసం పెంచబడ్డాయని, రాష్ట్రాలు రుణ పరిమతులు. ఇదికూడా ఇక్కడ ప్రస్తావించడం ముఖ్యం ఏ కొత్త పెట్టుబడి లేదా ఏ కొత్త పరిశ్రమ ఉంది రాష్ట్రంలోకి రండి. ఇన్వాక్ట్ పెట్టుబడులు ఉపసంహారిచబడ్డాయి. ఎపిలో భూమిలాగ ఉండే అనుకూలత లేని వాతావరణం కారణంగా రాష్ట్రం పట్టుకోవడం, బెదిరింపులు, దోపడీలు మొదలైనవన్నారు. రుణాలనను పెంచడానికి ప్రభుత్వం కూడా సందేహాస్పదమైన మార్గాలను ఉపయోగిస్తుంది. రుణాలు ఏవీలేని కార్పొరేషన్ల ద్వారా పెంచబడుతున్నాయి.ఆదాయం ఇటీవల ఎపియొక్క బ్రేవరేజెస్ కార్పొరేషన్లు, ఎఎప్లస్ లభించింది. అక్యూట్ అనే ఏజెన్సీ మరియు ఎపిసిఆర్డిఎ వంటి కార్పొరేషన్ల ద్వారా ర్యాంకింగ్ మరియు ఎపిఎస్డిసిఎల్‌ను బికి తగ్గించారు. బ్రేవరేజీల వెనుక ఉన్నఉద్దేశ్యం మార్కెట్ నుంచి 11,600 కోట్ల సేకరించాలని కార్పొరేషన్‌కు ఎఎప్లస్ పురస్కారం లబించింది. బాండ్లద్వారా, కానీ ఏ పెట్టుబడిదారుడు వీటిని సబ్‌స్క్రైబ్ చేయడానికి సిద్దంగా లేనందువల్ల బాండ్లు, ప్రభుత్వం ఇబ్బంది భాధపడుతున్నారు. వచ్చింది ఆసక్తికరంగా, అధికారంలో ఉన్నా ప్రజల తమ జేబులను నింపడానికి మద్యం ఒక వనరు. అనేక మంది అమాయకుల మరణానికి ప్రభుత్వం భాధ్యత వహించింది. ప్రజలు, వినియోగంకోసం చౌకగా మద్యం సరఫరా ద్వారా దీని అర్థం ప్రజల ఆరోగ్యం, సంపదలను ప్రభుత్వమే నాశనం చేసు ్తందని పురందేశ్వరి ఆరోపించారు. ఒకవైపు , ఇతర వైపు దాని ఉచిత మద్దతు ధర వద్ద జీవితాలు అనేకం నాశనం అన్నారు.రాష్ట్రప్రభుత్వానికి చెల్లించాల్సి న బకాయిలు ఉన్నాయి.చిన్న ప్రభుత్వ పనులను చేపట్టిన కాంట్రాక్టర్లు, ఎస్సీఎస్, జిపిఎస్ ప్రభుత్వ ఉద్యోగుల పిఎఫ్‌లను కూడా దారి మళ్ళిస్తున్నారు. నిధులు అంటే కేంద్ర ప్రభుత్వం అందించిన గ్రామ పంచాయతీలకు మళ్లించారు. విపత్తు నిర్వహణ నిధులు (ఎస్డీఆర్ఎఫ్), ఇది మద్దతు ఇవ్వడానికి ఉద్దేశించబడింది. విపత్తుల సమయంలో రాష్ట్రాన్ని కూడా మళ్ళించారు. ప్రభుత్వం సర్క్యూట్‌హౌస్‌లు, బస్‌డిపోలు, కలెక్ట రేట్‌లు, ఆర్ అండ్ బి క్వార్టర్లు వంటి ఆస్తులు,ఈ రోజు దేశవా ్యప్తంగా రూ28,469 కోర్టు అవమానకర కేసులు ఉంటే, 11,348 మంది ఎపి నుండి మాత్రమే వచ్చారు. ఇది విచారకరమైన పరిస్థితుల గురించి మాట్లాడుతుంది ఎపి.పైన పేర్కొన్న విచారకమరమైన పరిస్ ్థితులను దృష్టిలో ఉంచుకుని మేము మీ కోసం చూస్తున్నాము , రాష్ట్రానికి ఒక శ్వేతప త్రాన్ని సమర్పించాలని డిమాండ్ చేస్తు జోకం అన్ని రాష్ట్ర రుణాలపై ప్రభుత్వం, బకాయిలు, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తనఖా ఆస్తులు,నిధుల మళ్లింపు ప్రదేశ్‌గా ఉందని దగ్గుబాటి పురందేశ్వరి రాష్ట్ర గవర్నర్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిస్థితిని వివరించారు.

## సచివాలయ కన్వీనర్లకు బీమా సదుపాయం : కె కె రాజు

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సచివాలయ కన్వీనర్లకు పార్టీ తరపున బీమా సౌకర్యం కల్పిస్తున్నట్టు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు వెల్లడించారు. ఈమేరకు అక్కయ్యపాలెం షాదీఖానా కళ్యాణమండపంలో సచివాలయం కన్వీనర్లుకు బీమా రిజిస్ట్రేషన్ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కె కె రాజు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసి అభివృద్ధిని సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృ ్తంగా తీసుకొనివెళ్లి 2024 ఎన్నికల్లో ప్రతి ఒక్కరు పార్టీ విజయానికి కృషి చేయాలని కృషి చేయాలని అన్నారు. ఎన్నికల పరిశీలకు చిక్కాల రామారావు డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావు, స్టాండింగ్ కమిటీ మెంబర్లు చల్లా రజిని ఈశ్వరరావు, కంటిపాము కామేశ్వరి, కార్పొరేటర్లు కె అనిల్‌కుమార్‌రాజు, సాడి పద్మారెడ్డి సారిపల్లి గోవింద్ ఆళ్ల లీలావతి పెద్దిశెట్టి ఉషశ్రీ, వావిలపల్లి ప్రసాద్, రెయ్యి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత

### - కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడం

### : పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆడారి

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

89వ వార్డు అధ్యక్షులు అయితంశెట్టి గోపి, కొత్తపాలెం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఆళ్ల పైడిరాజు, ఆధ్వర్యంలో గురువారం ఉదయం గణేష్ నగర్ ఆర్చ్ నుంచి సాయిగణేష్ మెడికల్ షాప్ వరకు రూ. 4 లక్షల రూపాయలతో నిర్మించే సిసి రోడ్డు, డ్రైన్లకు పశ్చిమ నియోజకవర ్గం సమన్వయకర్త ఏపిఎంఎస్ఎంఈడిసి చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. మౌలిక సదుపాయాలు అధిక ప్రాధాన్యత ఇవ్వలని కోరారు. కోట్ల రూపాయలతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. 89వ వార్డు చంద్రనగర్ లో రూ. 20 లక్షల రూపాయలతో నిర్మించే డ్రైన్లుకు సిసి రోడ్లులకు శంకుస్థాపన చేశారు. అనంతరం వార్డు నాయకులు అయితంశెట్టి గోపి ఆళ్ల పైడిరాజు రైతు సంఘాల నాయకులతో కలిసి కొత్తపాలెం ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగనో ్మహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందన్నారు. కొత్తపాలెం ప్రాంతంలో ముంపుకు గురవుతున్న ప్రాంతాలను పంట కాలువలు పూడిక తీసిన ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ గ్రామరైతులు అందరూ కలిసి చాలా సంతోషం తెలిపారు. ఈ సంవత్సరం సంతోషకరంగా పంటలు పండించుకుంటామని ఆనందం వ్యక్త పరిచారు. మిగిలిన పెండింగ్ పనులు ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌తో మాట్లాడి త్వరగా పూర్తి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. నీటిపారుదల వ్యవస్థ సక్రమంగా ఉండే విధంగా చర్యలు తీసికోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యులు బెహరా భాస్కరరావు దాడి భాస్కరరావు బూర్ల నాయుడు నమ్మి శ్రీను, స్థానిక కన్వీనర్లు, షోషల్ మీడియా కో కన్వీనరు స్పందన బాబురావు వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో 151 పైచిలుకు సీట్లతో వైసీపీ ఘనవిజయం

### బాపట్ల పార్లమెంట్ స్థానంతో పాటు 6 నియోజకవర్గాల్లోనూ విజయం తథ్యం : క్షేత్రస్థాయిలో వైకాపా పూర్తి బలం -2024 ఎన్నికల తరువాత టీడీపీ కనుమరుగు -దేశ ద్రోహానికీ వెనుకాడని టీడీపీ -టీడీపీ గుర్తింపు రద్దు ఎన్నికల కమీషన్ రద్దు చేయాలి -దక్షిణ కోస్తా జిల్లా వైకాపా రీజనల్ కో-ఆర్డినేటర్ ఎంపీ విజయసాయి రెడ్డి

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పాలనతో రాష్ట్రంలో 87% కుటుంబాలకు వివిధ సంక్షేమ పథకాల కింద లబ్ధి చేకూరిందని, ఫలితంగా రాష్ట్రంలో 51% పైచిలుకు ప్రజలు వైకాపాకు ఓటు వేసేందుకు సిద్దంగా ఉన్న తరుణంలో 2024 ఎన్నికల్లో 151 సీట్లకు ఎట్టిపరిస్థితుల్లోనూ తగ్గకుండా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని దక్షిణ కోస్తా జిల్లా వైకాపా రీజనల్ కోఆర్డినేటర్ ఎంపీ విజయసాయి రెడ్డి పేర్కొన్నారు. బాపట్ల జిల్లా పరిధిలోని బాపట్ల, పర్చూరు, రేపల్లె, అద్దంకి, చీరాల, వేమూరు అసెంబ్లీ నియోజకవర్గాల సమీక్షా సమావేశాలు నియోజిక వర్గల వారిగా గురువారం బాపట్లలోని స్థానిక కోన భవన్లో వైఎస్సార్ సిపి పార్టీ రీజినల్ కో–ఆర్డినేటర్ వి.విజయసాయిరెడ్డి నిర్వ హించారు. బాపట్లలో గురువారం కోన భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పార్టీ అత్యంత ప్రజాధరణతో పూర్తి బలంగా ఉందని అన్నారు. తేదేపా అగ్రనేతలు చంద్ర బాబు, లోకేష్‌లు చెప్పే అబద్దాలు రాష్ట్ర ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ప్రజలందరూ జగన్మోహన్ రెడ్డి పక్షాన ఉన్నారని అన్నారు. బాపట్ల జిల్లా క్లిష్టమైన జిల్లా అని, గతంలో అద్దంకి, చీరాల, పర్చూరు, రేపల్లె పోగొట్టుకున్నామని అయితే ఇప్పుడు వేమూరు, బాపట్లతో పాటు గతంలో పోగొట్టుకున్న 4 నియోజక వర్గాల్లోనూ విజయకేతనం ఎగురవేస్తామని అన్నారు. జిల్లా నేతలు, నియోజకవర్గ నేతలు, ముఖ్య నాయ కులతో సమావేశాలు నిర్వహించిన తరువాత ఈ నమ్మకం మరింత బలపడిందని అన్నారు. చంద్రబాబు ప్రతి రాజకీయ పార్టీతోనూ పొత్తు పెట్టుకోడానికి సిద్ధంగా ఉన్నాడని, బీజేపీతోనూ పొత్తు పెట్టుకోవాలని కోరుకుంటున్నాడని అన్నారు. చంద్రబాబు ఎందరితో పొత్తు పెట్టుకున్నా వైకాపా ఒంటరిగా బరిలోకి దిగి 151 స్థానాలకు తగ్గకుండా విజయం సాధించి ఆ గ్రాండ్ అలయన్స్‌కు గుణపాఠం చెబుతుందని అన్నారు.చంద్రబాబు తనను తాను సింహంగా అభివర్ణించుకుంటుంటాడని అయితే ఆ సింహం గర్జించే స్థితిలో ఈ రోజు లేదని అన్నారు. ఉదయం లేచిన దగ్గర్నుంచి రాత్రి పడుకునే దాకా చంద్రబాబు కేవలం అబద్దాలతోనే రోజుగడుపుతూబయట ప్రపంచానికి తాను సత్యహరిశ్చంద్రుడిగా నమ్మించేందుకు ప్రయత్నిస్తుంటాడని అన్నారు. ఎంతలా ప్రయత్నించినా ప్రజలు మాత్రం ఆయన్ని అసత్యహరిశ్చంద్రుడి గానే చూస్తారని అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటే తెలుగు దొంగల పార్టీ, తెలుగు డెకాయిట్ల పార్టీ తెదేపా నేతలు అధికార దాహం దేశ ద్రోహానికి సైతం వెనుకాడరని, దేశ వ్యతిరేక శక్తులతో చేతులు కలుపుతున్నారని విజయసాయి రెడ్డి చెప్పారు. వేర్పాటు వాదులు, వేర్పాటు శక్తులు, వేర్పాటు తత్వంతో ఉన్న రాజకీయ పార్టీలు, ప్రాంతీయ పార్టీల స్నేహం కోసం ఉవ్విళ్లూరుతున్నారని అన్నారు. పోలీసుల పైనా, పోలీస్ వ్యవస్థపైనా దాడి చేయించిన తెలుగుదేశం పార్టీ తెలుగు ద్రోహుల పార్టీ కూడా అని అన్నారు. ఈ నాటి వరకు ఏపీలో స్థిరనివాసం లేని చంద్రబాబును ప్రవాసాంధ్రుడు కాక ఇంకేమి అనాల ని ప్రశ్నించారు. ప్రక్క రాష్ట్రం తెలంగాణలో నివాసం ఉంటా ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయం చేస్తున్న వ్యక్తి నడుపుతున్న పార్టీని ప్రజలు ఎందుకు ఎన్నుకోవాలని ప్రశ్నించారు. సామాజిక న్యాయానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెట్టింది పేరని, కులాలు, మతాలు, రాజకీయాలకు అతీతంగా నిష్పక్షపాతంగా, పార దర్శకంగా అందరికీ సంక్షేమ ఫలాలు అందించారని అన్నారు. చంద్రబాబు మాత్రం కులాన్ని, మతాన్ని బూతద్దంలో చూస్తాడని అన్నారు. మీడియా వ్యవస్థల్నీ, సోషల్ మీడియాను మేనేజ్ చేసుకొని తనను తాను గొప్ప విజనరీగా చిత్రీకరించుకుంటాడని, మొదట విజన్ 2020 అన్నాడని, ఇప్పుడు 2047 అం టున్నాడని అన్నారు. 2047 చంద్రబాబు ఏ పరిస్థితుల్లో ఉంటాడో ఊహించుకోవచ్చని ప్రజలను మోసం చేసేందుకు ఆయన ఇటువంటి ప్రయత్నాలు చేస్తున్నాడని అన్నారు. 2024తో చంద్రబాబు కథ ముగు స్తుందని, కల చెదిరిపోతుందని ఫలితంగా కన్నీటితో ఆయన శేష జీవితం గడపాల్సివస్తుందని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ అసాంఘిక శక్తులతో స్నేహం చేస్తున్న తెలుగుదేశం పార్టీ అసలు రాజకీయ పార్టీనే కాదని, ఆ పార్టీ గుర్తింపును కూడా ఎన్నికల కమీషన్ రద్దు చేయాలని కోరుతు న్నానని అన్నారు. చంద్రబాబు, లోకేష్‌లు పూనకం వచ్చినట్లు మాట్లాడుతున్నారని, ప్రజలను రెచ్చగొ డుతూ మాట్లాడుతున్నారని అన్నారు. ఇటీవల టౌమ్స్ నౌ, ఇండియా టుడే చేపట్టిన సర్వేల్లో రాష్ట్రంలో 25 పార్లమెంట్ స్థానాలకు వైకాపా 24 నుండి 25 కైవసం చేసుకుంటుందని వెల్లడైందని అన్నారు. 2024 తరువాత తేదేపా కనుమరుగైపోతుందని, కొత్తపార్టీలు పుట్టుకొస్తాయని అన్నారు. చంద్రబాబు, లోకేష్‌లకు రాజకీయ భవిష్యత్ ఉండదని చెప్పారు. 2014 ఎన్నికల్లో 151 పైచిలుకు సీట్లతో వైకాపా తిరిగి అధికారం కైవసం చేసుకుంటుందని అన్నారు. ఎన్నికల ప్రణాళికల్లో భాగంగా మొదటి విడలతో అన్ని జిల్లాల్లో పర్యటించి, రెండవ విడతలో అన్ని నియోజకవర్గాల్లో పర్యటించి పార్టీ నేతలతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు విజయసాయి రెడ్డి తెలిపారు. జగనన్న సురక్ష కింద ప్రజల సమస్యలను పరిష్కరించామని అన్నారు. మూడవ విడతలో ప్రతి మండలంలోనూ ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేందుకు లక్ష్యంతో వాలంటీటర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులతో సమన్వయ సమావేశం నిర్వహిస్తామని అన్నారు. అనంతరం మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డికి పూర్తి అవగాహన ఉందని, సర్వే రిపోర్టులు కూడా ఉన్నాయని పార్టీ అభ్యర్దులును ఆయనే ప్రకటిస్తారని అన్నారు. పార్టీ నేతల మధ్య ఎటువంటి విభేదాలు లేవని, పార్టీ ఆదేశాల మేరకు అందరూ పని చేస్తున్నారని అన్నారు. పార్లమెంటు సభ్యులు ఆ పార్లమెంట్ పరిధిలో ఏ అసెంబ్లీ నియోజకవర్గంలో నైనా పర్యటించవచ్చని, సమావేశాలు నిర్వహించవచ్చని, ఆపే అధికారం ఎవ్వరికీ లేదని అన్నారు. అయితే పార్లమెంటేరియన్‌గా సురేష్ ఏ ప్రాంతంలోనైనా పర్యటించవచ్చని, దేశవ్యాప్తంగా పర్యటించ వచ్చని విధి విధానాల్లో రూపొందించబడిందని అన్నారు. బాపట్ల జిల్లాలో నిర్వహించే అన్ని సమావేశాల్లో సురేష్ పాల్గొంటారని అన్నారు. జిల్లాలో అత్యధికంగా ఉన్న రెడ్డి సామాజిక వర్గానికి సామాజిక భవనం కోసం స్థలాన్ని అడిగారని, ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టి పరిశీలించడం జరుగుతుందని అన్నారు. అలాగే అంబేద్కర్ భవన్ మరమ్మత్తులకు తన ఎంపీ ల్యాడ్స్ నుంచి రూ.25 లక్షలు మంజూరు చేస్తున్నానని అన్నారు. అర్ధాంతరంగా నిలిచిపోయిన ముస్లిం సోదరుల షాదీఖానా పనులు తిరిగి ప్రారంభిస్తామని అన్నారు. పాత్రికేయుల ఇళ్ల స్థలాలు కేటాయింపు పరిశీలనలో ఉందని విజయసాయి రెడ్డి అన్నారు.

## ఏపి ఛాంబర్స్ మహిళా పారిశ్రామికవేత్తల నెట్‌వర్కింగ్ సమావేశం

విశాఖపట్నం, ఆగస్టు 17, ప్రభాతవార్త

అల్లా లీలా రాణి అధ్యక్షతన ఏపి ఛాంబర్స్ మహిళా పారిశ్రామికవేత్తల విభాగం గురువారం వాల్తేర్ క్లబ్‌లో మహిళా సభ్యుల నెట్‌వర్కింగ్ సమావేశాన్ని నిర్వహించింది. ఎ.లీలారాణి ప్రసంగిస్తూ మహిళా విభాగం నిర్వహించిన వివిధ విజయవంతమైన కార్యక్రమాలను వివరించారు. మహిళా విభాగం బలం 20 మంది సభ్యుల నుంచి 88 మందికి పెరిగింది. ఎపి ఛాంబర్స్ ప్రెసిడెంట్ పైడా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మహిళా పారిశ్రామిక వేత్తలకు అపారమైన అవకాశాలు ఉన్నాయని సమయపాలన విషయంలో మహిళలు మెరుగైన పనితీరు కనబరుస్తున్నారని అన్నారు. జి.సాంబశివరావు మాట్లాడుతూ మహిళా పారిశ్రామికవేత్తలకు ఏపీ ఛాంబర్ ్స అవసరమైన సహాయాన్ని అందిస్తాయన్నారు. ఈ సందర్భంగా యార్లగడ్డ గీత, డా. కె కుమార్ రాజా, విశాఖ జోన్ చైర్మన్ కె ఆర్ బి ప్రకాష్ మాట్ల ాడారు. 9సెప్టెంబర్ 2023న పదవీకాలం పూర్తి కానున్న సందర్భంగా ఏపి ఛాంబర్స్ అధ్యక్షులు పైడా కృష్ణ ప్రసాద్‌ను మహిళా విభాగం సత్కరించింది.

## 110 ఏళ్ళు దాటినా..

### ఆగని మలేరియా మరణ మృదంగం.. దోమల పట్ల అప్రమత్తతే రక్ష

విశాఖపట్నం, ప్రభాతవార్త

ప్రపంచాన్ని జయించిన అలెగ్జాండర్ చక్రవర్తి చివరకు దోమకాటుకు గురై మరణించాడని చరిత్ర చెబుతున్న సత్యం. రోనాల్డ్‌రాస్ అనే శాస్త్రవేత్త మలేరియా దోమలద్వారా ప్రబలుతున్నట్లు తొలిసారిగా మన హైదరాబాద్‌లోనే గుర్తించి ప్రపంచానికి చాటిచెప్పి దాదాపుగా 112ఏళ్ళు దాటినా నేటికీ మలేరియాకు మాత్రం నూరేళ్ళు నిండలేదు. తరచూ మలేరియా జ్వరంతో ప్రాణాలు విడవడం దేశంతోపాటు చాలా జిల్లాల్లోను పెరుగుతున్న మలేరియా ఉధృతిని సూచిస్తోంది. ఒకవైపు గోరువెచ్చని వాతావరణం, చీకటి పడుతున్న కొలది కొద్దికిద్దిగా చల్లదనం పెరుగుతూ, రాత్రి 10 గంటలయ్యేసరికి పూరి ్త చలిపరిస్థితి కలగడంతో ఫ్యానులు లేకుండా నిద్రిస్తుండడం వలన దోమలు విజృంభించే అవకాశాలు ఉన్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. దీనివలన మలేరియా తదితర జ్వరగ్రస్తులు ఎక్కువుగా నమోదయ్యే అవకాశాలు ఉన్న నేపధ్యంలో అధికారులను, ప్రజలను అప్రమత్తం చేసేందుకై ఈ ప్రత్యేక కథనాన్ని ప్రభాతవార్త మీముందుంచుతుంది.

**మలేరియా వ్యాప్తి :** మలేరియా దోమలద్వారా వ్యాపించే ఒక రోగం. మనిషి రక్తంలో పరాన్నజీవులు చేరినప్పుడు మలేరియా సోకుతుంది. పరాన్నజీవులు తమ అహారంకోసం తాము నిశిస్తున్న ఇళ్ళలోని మనుషులపైనే అధారపడతాయి.ప్లాస్మోడియం అనే ప్రోటోజోవా పరాన్నజీవి మలేరియా వ్యాధి కారకము. ప్రోటోవాలు ఏకకణజీవులు. కాని వీటి నిర్మాణము బ్యాక్టీరియా కంటే క్లిష్టమైనది. వివిధ ప్లాస్మోడియం స్పీసీస్లు మనుషులలో వివిధ రకాల మలేరియాలను కలుగచేస్తున్నాయి.

**మలేరియాలలో ముఖ్యమైనవి:** మలేరియాలో ముఖ్యమైనవి అరు రకాలుగా చెప్పవచ్చు. అవి. 1. ప్లాస్మోడియం పాల్సిఫారం 2. ప్లాస్మోడియం వైవాక్స్ 3. ప్లాస్మోడియం మలేరియై 4. ప్లాస్మోడియం ఒవేల్ 5. ప్లాస్మోడియం సెమీఒవేల్ 6. ప్లాస్మోడియం నోవెస్లీ. వీటిలో ప్లాస్మోడియం వైవాక్స్ మరియు ప్లాస్మోడియం పాల్సిఫారం ఎక్కువమంది ప్రజలకు సోకుతాయి. వీటిలో ప్లాస్మోడియం పాల్సిఫారం అన్నిటికంటే ప్రాణాంతకమైనదిగా వైద్యనిపుణులు అనుమానిస్తున్నారు.

**మలేరియా చరిత్ర ఏమిటి :** 50వేల సంవత్సరాల క్రితం నుండి మలేరియా మానవజాతిని పట్టిపీడిస్తోన్నట్లుగా చరిత్రలు చెబుతున్నాయి. క్రీ.పూ 2700 మొదలుకొని చైనాలో చాలాసార్లు మలేరియాలింటి జ్వరాలు వచ్చినట్లుగా అధారాలు ఉన్నాయి. మలేరియా అనే పేరు మల అరియ అనే ఇటాలియన్ పదాలనుండి పుట్టినట్లుగా తెలుస్తుంది. మల అరియా అంటే చెడిపోయిన గాలి అని అర్థం. చిత్తడి నేల ఉన్న చోట్ల మలేరియా అధికంగా ఉండడంవల్ల ఈజ్వరాన్ని మార్స్‌ఫీవర్(చిత్తడి జ్వరం) అనికూడా పిలిచేవారు. 1880లో ఫ్రెంచి సైన్యలో వైద్యుడైన చార్లెస్ లూయీ అల్ఫోన్స్ లావెరస్ అల్జీరియాలో పనిచేస్తున్నపుడు ఎర్రరక్త కణాలలో పరాన్నజీవులను కనుగొన్నాడు. ఈ పరాన్నజీవులే మలేరియా కారకాలని మొట్టమొదటిసారిగా ప్రపంచానికి చాటిచెప్పాడు. ఈ పరాన్నజీవికి ప్లాస్మోడియం అనే పేరును ఎట్టోర్ మర్చేయఫవా మరియు ఎంజల్లో చెల్లి అనే ఇద్దరు ఇటలీ శాస్త్రవేత్తలు నిర్ణయించారు. ఇది జరిగిన తర్వాత సంవత్సరానికి కార్లోసి ఫిన్లే అనే క్యూబా డాక్టరు ఈపరాన్నజీవులు వోమలద్వారా వ్యాపిస్తాయని ప్రతిపాదించాడు.

# టైగర్ నాగేశ్వరరావు గ్లింప్స్ రిలీజ్

ఫస్ట్‌లుక్ పోస్టర్, టైటిల్ గ్లింప్స్ యావత్‌దేశాన్ని షేక్ చేశాయి.. ఇపుడు ది గ్లోరీ ఆఫ్ ఇండియాస్ బిగ్గెస్ట్ థీఫ్ 'టైగర్ నాగేశ్వరరావు' గ్లింప్స్ విడుదలైంది... మాస్ మహారాజా రవితేజ క్రేజీ పాన్‌ఇండియా ప్రాజెక్టు టైగర్ నాగేశ్వర రావు ..వంశీ దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రం నుంచి ఎంతో ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న టైగర్ దండయాత్ర టీజర్ ఇపుడు విడుదలైంది.. హైదరాబాద్, ముంబై, ఢిల్లీ, దేశంలోని అనేక ప్రాంతాల్లో దొంగతనాలు చేసిన స్టూవర్టుపురం దొంగ టైగర్ నాగేశ్వర రావు.. మద్రాసు సెంట్రల్ జైలు నుంచి పరారీలో ఉన్నారనే వార్త కథనంతో టీజర్ ప్రారంభం అవుతుంది.. మునుపెన్నడూ ఇలాంటి ఘటన జరగకపోవటంతో పోలీసులు షాక్



అవుతారు.. టైగర్‌జోన్‌లో పనిచేసిన మురళీశర్మ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా టైగర్ నాగేశ్వర రావులోని అరుదైన నైపుణ్యాలను వివరిస్తారు. ఇందులో రవితేజను చూసిన తర్వాత టైటిల్ రోల్‌లో మరే ఇతర స్టార్‌ను మనం ఊహించలేమని అంటున్నారు.. ట్రాన్స్‌ఫార్మేషన్ చెందటం నుంచి, పాత్రను పోషించటం వరకు రవితేజ ఎక్స్‌ట్రార్డినరీగా చేశారు.. తన వైల్డ్ పెర్ఫామెన్స్‌తో కట్టిపడేశారు.. దర్శకుడు వంశీ బ్రిలియెంట్ రైటింగ్, అద్భుతమైన దర్శకత్వాన్ని అభినందించాలని అంటున్నారు. రవితేజ సరసన నూపూర్ సనన్, గాయత్రి భరద్వాజ్ హీరోయిన్లుగా నటిస్తున్న ఈచిత్రం దసరా కానుకగా అక్టోబర్ 20న విడుదల కానుంది.




# 18న స్కంద సెకండ్ సింగిల్

'స్కంద' సెకండ్ సింగిల్ గందారబాయ్ ఆగస్టు 18న విడుదల కానుంది.. మాస్ మేకర్ బోయపాటి శ్రీను, అఖండ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత ఉస్తాద్ పోతినేనితో మాస్ యాక్షన్ పాన్‌ఇండియా ఎంటర్‌టైనర్ స్కంధ.. మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల ఇందులో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇటీవలే షూటింగ్ పార్ట్ పూర్తయింది.. సినిమాకు సంబంధించిన ప్రమోషనల్



కార్యక్రమాలు జరుపుకుంటున్నాయి.. ఆగస్టు 18న స్కంద సెకండ్ సింగిల్ గందారబాయ్‌ను విడుదల చేస్తున్నారు.

# జరవానలనూ... కలెక్షన్లవర్షం

22 ఏళ్ల క్రితం గద్దర్ చిత్రంతో సెన్సేషనల్ హిట్ అందుకున్న సన్నీ లియోన్, ఇపుడు దీని సీక్వెల్‌తో బ్లాక్‌బస్టర్ సూపర్‌హిట్ అందుకున్నారు. అనిల్ శర్మ డైరెక్టు చేసిన గద్దర్ 2 ఆగస్టు 11న విడుదలై బాలీవుడ్ బాక్సీ ఫీసు వద్ద కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. విడుదలైన 5



రోజుల్లరు రూ.229 కోట్ల కలెక్షన్లతో రికార్డు స్థాయి అందుకుంది. పదేళ్లకాలంలోనే బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచిందన్నారు.

# లవ్ అండ్ ఎంటర్‌టైనింగ్ ఎలిమెంట్స్‌తో...

**సంతోష్ శోభన్ హీరోగా, రాశీసింగ్, రుచిత సాదినేని హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ప్రేమ్‌కుమార్'... సారంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పై శివ ప్రసాద్ పన్నీరు ఈచిత్రాన్ని నిర్మించారు..రైటర్ అభిషేక్ మహార్షి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. లవ్ అండ్ ఎంటర్‌టైనింగ్ ఎలిమెంట్స్‌తో తెరకెక్కిన ఈసినిమా ఈనెల 18న విడుదల అవుతోంది.. ఈసందర్భంగా హీరో సంతోష్ శోభన్ మీడియాతో మాట్లాడారు.**



**ప్రేమ్‌కుమార్ కథ గురించి చెప్పండి?**

చాలా కాలం , చాలా తెలుగు సినిమాల్లో కళ్యాణ మండపం మీద క్లైమాక్స్ ఉండే సినిమాలు కొన్ని ఉన్నాయి.. అక్కడకు హీరో వచ్చి హీరోయిన్‌కి, ఆమె ఫాదర్‌కి కలిపి ఏవో నాలుగు నీతులుచెప్పి హీరోయిన్‌తో వెళ్లిపోతాడు. కానీ అక్కడొకడు మిగిలిపోతాడు.. వాడు పరిస్థితి ఏంటో తెలీదు.. ఎంత మందికి కార్డులిచ్చాడో. ఎన్ని అప్పులు చేశాడో బట్టలు ఎలా కొనుకున్నాడో..అనే విషయాలను ఎవరూ పట్టించుకోరు.. అలాంటి వాడిపై దర్శకుడు చేసిన సినిమానే ప్రేమ్ కుమార్.. వందేళ్ల ఇండియన్ సినిమాల్లో ఎన్నో క్యారెక్టర్లు , ఎన్నో సినిమాలు వచ్చాయి.. ఓ ఆర్టిస్టు లైఫ్‌లో ఇప్పటి వరకు చెప్పని కథో, ఎవరూ చేయని పాత్రను ఎలివేట్ చేయటం అనేది పూర్తిగా కొత్తగా ఉంటుంది.. ఉదాహరణకు ఏక్ మినీ కథ పాయింట్ అనేది తెలుగు సినిమాలో చెప్పటం నాకు తెలిసి ఫస్ట్‌టైమ్. అలా మండపంపై మిగిపోయే వాడి కథ ఇప్పటి వరకు ఎవరూ చెప్పలేదు.. అలాంటి వ్యక్తికి కూడ ఓ ఎమోషన్ ఉంటుంది.. దాన్ని డైరెక్టర్ గారు చక్కగా రాసు కున్నారు.. అది కూడ ఎంటర్ టైనింగ్ వేల ..

**ప్రేమ్ కుమార్ మూవీని చేయటానికి ఇన్‌స్పిరేషన్ ఏమైనా ఉందా?**

ప్రేమ్‌కుమార్ కథకు అసలైన ఇన్‌స్పిరేషన్ ఏంటో నాకు తెలియదు.. కానీ డైరెక్టర్ అభిషేక్ తనకు తెలిసిన కొందరు వ్యక్తులు అలాంటి సిట్యువేషన్ ఫేస్ చేశారనైతే చెప్పారు. ఇక ప్రేమ్‌కుమార్ టైటిల్ ఎందుక పెట్టారంటే రాశీ ప్రొడక్షన్స్ నూర్జ్ భరజ్‌త్యాగారి సినిమాల్లో హీరో పేరు ప్రేమ్. అని ఉంటుంది. టైటిల్ ఆలోచన మాత్రం అక్కడి నుంచి వచ్చింది.. ప్రేమ్‌కుమార్ అనే యువకుడు అతితెలివి. అది వాడికి పనికిరాదు.. దురదృష్టవంతుడు.. ఏది స్టార్ట్ చేసినా వర్కవుట్ కాదు. చివరకు అనే రిస్కులు చేసి పెళ్లి చేసుకుంటారు.

**పెళ్లిపైనా సినిమాలు చేస్తుంటే మీ పెళ్లి గురించి ఇంట్లో అడగటం లేదా?**

లేదండి.. నెక్ట్స్ సినిమా ఎపుడు అని ఇంట్లో వాళ్లు అడుగుతున్నారు. ఇప్పటికైతే ఆ ఆలోచన లేదు.. పెళ్లిబట్టలు చూస్తుంటలే డిప్రెషన్ వచ్చేస్తుంది.. పెళ్లి తతంగం వద్దనిపిస్తుంది.. చేసుకుంటే రిజిస్టర్ మ్యారేజ్ చేసుకుంటాను (నవ్వుతూ)

**ఇప్పటి వరకు లైట్ థియేట్రికల్ సక్సెస్ రాలెందుకు?**

నేను ఇప్పటి వరకు చాలా మంచి డైరెక్టర్స్‌తో కలిసి పనిచేశాను.. ఎంజాయ్ చేశాను. నేను చేసిన సినిమాలన్నీ కరెక్టుగానే ఎంచుకున్నానా? అంటే లేదనే అంటారు.. అయితే ఇంతకు ముందు చెప్పినట్టు నందినీగారు, గాంధీగారు, మారుతిగార్లు వంటి డైరెక్టర్స్‌తో వర్క్‌చేయటం చాలా హ్యాపీ అన్పించింది.. అయితే ప్రేమ్‌కుమార్ ఆ కొరత తను తీరుస్తుందని అనుకుంటున్నాను.. ఇందులో నా బాడీ లాంగ్వేజ్, డైలాగులు అన్నీ కొత్తగా ఉంటాయి.. నేను, అభిషేక్, శివ, .సినిమా స్టార్ట్ చేయటానికి ముందే మంచి ఫ్రెండ్స్. జంధ్యాల, వంశీ, ఇవివి వంటి వార్ల స్టైల్‌లోనే ఆకట్టుకుంటుందని అనుకుంటున్నాను.

# 'కింగ్ ఆఫ్ కోథా' మాసివ్ ఎంటర్‌టైనర్

దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మాస్ ఎంటర్‌టైనర్ కింగ్ ఆఫ్ కోథా.. ఐశ్వర్యలక్ష్మి హీరోయిన్‌గా నటిస్తోంది.. జీస్టూడియోస్, వేఫేరర్ ఫిల్మ్స్ నిర్మించిన ఈచిత్రానికి అభిలాష్ జోషి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల విడూదలైన ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది.. ఆగస్టు 24నీ చిత్రం విడుదల కానుంది. ఈనేపథ్యంలో హీరోయిన్ ఐశ్వర్యలక్ష్మి మీడియాతో మాట్లాడారు. ఆమె మాటల్లోనే.. కెరీర్ బిగినింగ్ నుంచి మలయాళంలో సినిమాలు చేస్తున్నాను. ఎప్పటి నుంచో దుల్కర్‌తో సినిమా చేయాలని ఉండేది. ఇది వరకు కొన్ని ప్రాజెక్టులు కోసం చర్చలు జరిగాయి.. కానీ కుదరలేదు. ఫైనల్‌గా ఈసినిమాతో కుదిరింది.. దర్శకుడు ఈసినిమా స్కిల్ గురించి చెప్పినపుడు చాలా ఆసక్తికరంగా అన్పించింది.. చాలా బిగ్గెస్ట్ సినిమా ప్రొడక్షన్ పరంగా భారీ చిత్రం.. చాలా మాసీవ్ సెట్స్ వేశాం.. ప్రతిషాట్ చాలా నిండుగా ఉంటుంది. అచ్చమైన తెలుగు సినిమాగా ఉంటుంది.. ఇంతపెద్ద స్కిల్‌లో మలయాళీ సినిమాలో భాగం కావటం నాకు ఇదే తొలిసారి.. చాలా మంచి టీం.. నేను పనిచేసిన చిత్రాలన్లో ఇదొక టెస్ట్ ప్రొడక్షన్స్ హౌస్.. ఈచిత్రంలో చాలా కీలకమైన పాత్రలో కన్పిస్తాను. మట్టికుస్తీ లాంటి చిత్రాలతో పోల్చుకుంటే ఇందులో నా పాత్ర స్క్రీన్ టైం తక్కువగానే ఉన్నప్పటికీ కథలో చాలా ప్రాధాన్యత ఉంటుంది.. ఇందులో ఎమోషనల్ సీన్స్ చేసినపుడు చాలా ఛాలెంజింగ్‌గా అన్పించింది.. ఇందులో నా పేరు తార .. దుల్కర్ పేరు రాజు, వారి మధ్య అందమైన లవ్‌స్టోరీ కూడ ఉంది..చాలా ఆసక్తికరంగా ఉంటుంది..






# ఘనంగా 'రాక్షస కావ్యం' టీజర్

నవీన్ బేతిగంటి, అన్వేష్ మైఖేల్, పవన్ రమేష్, దయానంద్‌రెడ్డి, కుశాలిని, రోహిణి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం రాక్షసకావ్యం.. ఈచిత్రాన్ని గరుడ ప్రొడక్షన్స్, సింగో పిక్చర్స్, సినీ వ్యాలీ మూవీస్ బ్యానర్లపై దాముెరెడ్డి, శింగనమల కల్యాణ్ నిర్మిస్తున్నారు.. నవీన్‌రెడ్డి, వసుంధర దేవి సహనిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు.. రాక్షసకావ్యం చిత్రాన్ని దర్శకుడు శ్రీమాన్ కీర్తి రూపొందిస్తున్నారు. గురువారం ఈచిత్రం టీజర్‌ను విడుదల చేశారు.



బలగం దర్శకుడు వేణు యెల్దండి, యంగ్ హీరో తిరువీర్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. నిర్మాత దాము రెడ్డి మాట్లాడుతూ, ఈచిత్రంతో ఒక భిన్నమైన ప్రయత్నం చేశామన్నారు. మైథాలజీ నేటి సామాజిక పరిస్థితులను అన్వయించి ఒక కొత్త తరహా సినిమాను నిర్మించామన్నారు. మా మూవీ ఒక డార్క్ కామెడీగా అన్పించవచ్చునానరు. కానీ మంచి హ్యూమన్ ఎమోషన్స్ ఉన్నాయన్నారు. ప్రతి క్యారెక్టర్ మీకు పరిచయం ఉన్నట్టు , కథ మన చుట్టూ జరుగుతున్నట్టు అన్పిస్తుందన్నారు. ఇవాళ కొత్త కంటెంట్‌ను ప్రేక్షకులు ఆదరిస్తున్నారని అన్నారు. మా సినిమాలు కూడ ఇష్టపడతారని ఆశిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు రాజీవ్‌రాజ్, హీరోయిన్ కుశాలిని, హీరోయిన్ రోహిణి, నటులు పవన్ రమేష్, అన్వేష్ మైఖేల్, యాదమ్మ రాజు, హీరో నవీన్‌బేతిగంటి, దర్శకుడు శ్రీమాన్ కీర్తి, హీరో తిరువీర్, బలగం దర్శకుడు వేణు, లిరిక్ రైటర్ మిట్టపల్లి సురేందర్ తదితరులు నటించారు.

# నా కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ మూవీ

బిగ్‌బాస్ ద్వారా ఫేమ్ అయిన సయ్యద్ సోహైల్ రియాన్ చిత్రాలు క్రేజీ మూవీస్‌తో టాలెంటెడ్ యంగ్ హీరోగా ప్రూవ్ చేసుకున్నారు. నేను బిగ్ బాస్ ద్వారా ప్రేక్షకులకు దగ్గరయ్యానని పేర్కొన్నారు.. మేల్ ప్రెగ్నెంట్ క్యారెక్టర్‌లో నటించటం నాకొత డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ అన్నారు. మా ఇంట్లో ఇద్దరు సిస్టర్స్ నేను ఈ సినిమా ఒప్పుకునేటప్పటికీ ప్రెగ్నెంట్‌గా ఉన్నారు వాళ్లుఎలా నడుస్తున్నారు. ఎలా మాట్లాడుతున్నారు. ఎలా పనులు చేస్తున్నారు. అంతా గమనించానని అన్నారు.



# హారర్ థ్రిల్లర్ చిత్రాల కోసం


ప్రత్యేకంగా హారర్, థ్రిల్లర్ జానర్ చిత్రాలను నిర్మించటానికి నిర్మాత చక్రవర్తి రామచంద్ర స్థాపించిన నైట్ షిఫ్ట్ స్టూడియోస్ నిర్మాణ సంస్థ .. ఆగస్టు 17న ప్రారంభమైంది. నైట్ షిఫ్ట్ స్టూడియోస్ నిర్మిస్తున్న మొదటి చిత్రం.. భ్రమయుగం... ప్రముఖ నటుడు మమ్ముట్టి నటిసున్నారు. రాహుల్ సదాశివన్ రచన, దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని నైట్‌షిఫ్ట్ స్టూడియోస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. కార్యక్రమంలో నరచయిత, దర్శకుడు రాహుల్ సదాశివన్, నైట్‌షిఫ్ట్ వ్యవస్థాకుడు



నిర్మాత చక్రవర్తి రాఘుచంద్ర, నిర్మాతలు చక్రవర్తి రామచంద్‌ఎస్, శశికాంత్ తదితరులు మాట్లాడారు. ఈచిత్రాన్ని కొచ్చి, ఒట్టపాలంలో భారీస్థాయిలో

# 'లవ్ గురు' ఫస్ట్‌లుక్

బిచ్చగాడు సినిమాతో ఇండియన్ స్క్రీన్‌పై సెన్సేషన్ క్రియేట్ చేశారు కోలీవుడ్ స్టార్ విజయ్ అంటోనీ,, ఆయన నటించిన బిచ్చగాడు 2 సినిమా ఇటీవలే రిలీజై తెలుగులోనూ మంచి సక్సెస్ అందుకుంది.. విజయ్ అంటోనీ తొలిసారి నటిస్తున్న రొమాంటిక్ ఎంటుర్‌టైనర్ మూవీ రోమియో, తెలుగులో లవ్‌గురు పేరుతో తెర పైకి



18-8Pg 9cheli :Layout 1 1/1/02 6:26 AM Page 1



# ఆరోగ్యానికి ఇవి అవసరం



ప్రతి ఒక్కరు ఆహారం విషయంలో మాత్రం శ్రద్ధ వహించాలంటున్నారు పోషకాహార నిపుణులు. ఈ క్రమంలో ఐదు రకాల పదార్థాలను రోజూ తప్పకుండా తీసుకోవాలని సూచిస్తున్నారు. మరి, ఏంటా పదార్థాలు? వాటి వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలేంటి తెలుసుకుందాం.



**తాజా పండ్లు ...** అరటి మొదలైన పండ్లతో చేసిన మిల్క్‌షేక్ తీసుకోవాలి. దీన్ని భోజన సయంలో తీసుకోవచ్చు. లేదా పోహా/ఉప్మా/ఇడ్లీ/దోసె.. ఇలా వీటిలో ఏదో ఒక బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు తీసుకోవచ్చు.

**ఎందుకు తీసుకోవాలి?** పండ్లలో విటమిన్లు, పాలీఫినోల్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇవి జీర్ణశక్తి మెరుగుపడేందుకు దోహదం చేస్తాయి. ఏకాగ్రతను పెంచుతాయి. జంక్‌ఫుడ్ తినాలన్న కోరికను తగ్గిస్తాయి.

**భోజనానికి పప్పన్నం....** శెనగలు/రాజ్మా/కాబూలీ శెనగలు/పెసలు.. వంటి ధాన్యలను రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు వాటితో కూర చేసుకొని భోజన సమయంలో అన్నంతో పాటు



తీసుకోవాలి. ఆపై గ్లాసు మజ్జిగ తాగాలి.

**ఎందుకు తీసుకోవాలి...** ప్రి-బయోటిక్, ప్రొ-బయోటిక్, ఖనిజాలు, అమైనో ఆమ్లాలు.. వంటి పోషకాలన్నీ ఈ పదార్థాల్లో ఎక్కువగా లభిస్తాయి. వీటన్నింటినీ కలిపి తీసుకోవడంవల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది.

**3. పెరుగు-ఎండుద్రాక్ష:** రోజులో ఏదో ఒక సమయంలో కప్పు పెరుగు, కొన్ని నల్ల ఎండుద్రాక్ష తీసుకోవాలి.

**ఎందుకు తీసుకోవాలి....** బి 12 ఐరన్ పుష్కలంగా లభించే ఈ పదార్థాలు బద్ధకాన్ని దరిచేరనివ్వవు. అలాగే ఆకలిని, శరీర ఉష్ణోగ్రతను అదుపులో ఉంచుతాయి. అంతేకాదు. హార్మోన్ల ఆరోగ్యానికి ఇవి చాలా అవసరం.

**డిన్నర్ కోసం....** రాత్రి 7 గంటల్లోపే భోంచేసేయాలి. పనీర్ పరాఠా/పూరీ సబ్జీ (సబ్జీ అంటే కాయగూరలన్నీ కలిపి తయారు చేసే కూర)/రోటీ సబ్జీ రోల్/వాము పరాఠా / జొన్న రొట్టె ఆలూ కర్రీతో కలిపి తీసుకోవాలి/ వెజ్ పులావ్। రైతా/ఇంట్లో తయారుచేసిన అప్పడాలు.. ఇలా వీటిలో ఏదైనా మీరు భోజనం సయంలో తీసుకోవచ్చు.

**ఎందుకు తీసుకోవాలి? .....** ఇలాంటి ఆరోగ్యకరమైన ఇంటి ఇలాంటి ఆరోగ్యకరమైన ఇంటి భోజనంతో మన శరీరానికి కావాల్సిన పోషకాలన్నీ లభిస్తాయి. ఇక వారానికోసారి ఇంట్లోనే తయారుచేసి పిజ్జా/పాస్తా/ పావ్ భాజీ.. ఇలా మీకు నిచ్చన ఆహార పదార్థమేదైనా తీసుకోవచ్చు. అది కూడా ఇంట్లో తయారు చేసుకోవడంతో పాటు రాత్రి ఏడింటిలోపే తినేయడం మంచిదన్న విషయం గుర్తుపెట్టుకోండి.

**పడుకునే ముందు ...** రాత్రి 7 గంటల్లోపే భోజనం చేసేయడం వల్ల రాత్రి పడుకునే ముందు



ఆకలేస్తుంటుంది. అలాంటప్పుడు పసుపు కలిపిన పాలు / మిల్క్‌షేక్ / అరటిపండు. ఇలా ఏదో ఒకటి తీసుకోవాలి.

**ఎందుకు తీసుకోవాలి?** ఇవి తీసుకోవడం వల్ల రాత్రుళ్లు చక్కగా నిద్ర పడుతుంది. ❑

# ఒంటె, ఆవుపాల ఉత్పత్తిలో మహిళా సాధికారత..

ఎడారి ప్రాంతంలో నివసించే పశుపోషకుల జీవితాల్లో రంగులు పూయిస్తోందీమె. ఒంటె, ఆవుపాల త్పత్తుల తయారీతో మహిళా సాధికారతను కల్పిస్తోంది. రాజస్థాన్ నుంచి దేశమంతా పాల ఉత్పత్తులను విక్రయిస్తూ.. వేలమందికి ఉపాధినందిస్తున్న 27 ఏళ్ల ఆకృతి శ్రీవాస్తవ స్ఫూర్తి గూర్చి తెలుసుకుందాం.



మధ్యతరగతి కుటుంబంలో పుట్టింది ఆకృతి. ఢిల్లీకి చెందిన ఈమె గురు గోవింద్‌సింగ్ ఇంద్రప్రస్థ యూనివర్సిటీలో డిగ్రీ చేసింది. పర్యాటకమంటే ఆసక్తితో థార్ ఎడారిలోని పశువులు, ఒంటెల పోషకులపై డాక్యుమెంటరీ తీసింది. మొదట ఇండియా-పాకిస్థాన్ సరిహద్దులోని బిజ్జు గ్రామాని కెళ్లిన ఈమె అక్కడివారి జీవనశైలిని రికార్డు చేయడం మొదలుపెట్టి, రాజస్థాన్‌లోని బికనీర్ చుట్టుపక్కల ప్రాంతాలన్నీ తిరిగింది. వారి జీవన విధానం, సంప్రదాయాలు ఆకర్షించడంతో డాక్యుమెంటరీ తీస్తూ మూడేళ్లపాటు అక్కడే ఉంది. అప్పుడే ఒంటెపాల విశిష్టత తెలుసుకుంది. ఆరోగ్యపరిరక్షణలో ఉపయోగపడే ఈ పాలతో ఉత్పత్తులు చేయాలనుకుంది.

**ససేమిరా...** ఆ ఎడారిలోని పశుపోషకులతో మాట్లాడుతూ.. వారికెదురయ్యే కష్టాలనూ తెలుసుకొనేది. వారందరికీ ఉపాధి కల్పించాలనుకున్నా. పాల డెయిరీ ప్రారంభించి ఉత్పత్తులు తయారుచేయడానికి పాలను విక్రయించమని అడిగా. దానికెవరూ ఒప్పులేదు. ఒంటెపాలను అమ్మడమంటే వారి సంప్రదాయానికి విరుద్ధమని కనుమరుగుతున్న ఒంటె జాతిని పరిరక్షిచాలనేవారు. ఆ అపోహను దూరం చేయడానికి జోధ్‌పూర్, బికనీర్, జైసల్మేర్ తిరిగా. 4వేమందికిపై పశుపోషకులను కలుసుకొన్నా. పాలను విక్రయించడంవల్ల వాటి సంరక్షణకు ఎటువంటి లోటు ఉండదనే అవగాహన కలిగించడానికి రెండేళ్లు పట్టింది. చివరికి ఒప్పుకొన్నారంటుంది ఆకృతి.



**సేకరించి...** 2021లో ఆకృతి బహుళా నేచురల్ అగ్రి డెయిరీ సంస్థ ప్రారంభించిందీమె. ఉత్పత్తుల తయారీ కోసం పాల సేకరణ కోసం 7వేల లీటర్ల సామర్థ్యం ఉన్న పాల కేంద్రాన్ని నిర్మించిందీమె. పాలను భద్రపరచడానికి బికనీర్, జోధ్‌పూర్‌లలో 500 లీటర్ల ఒంటెపాలను సేకరిస్తోందిప్పుడు

**పర్యావరణహితంగా...** జీరో కార్బన్ ఉత్పత్తుల తయారీకే ప్రాధాన్యతనిచ్చింది ఆకృతి. దీనికోసం సౌరశక్తిని వినియోగిస్తున్నాం. ఒంటెలకు ఆహార కొరత రాకుండా హైడ్రోఫోనిక్స్ పద్ధతిలో గడ్డి పెంచడానికి రైతులకు శిక్షణనిప్పించా. రోజుకి 3 నుంచి 4 టన్నుల గడ్డిని పశువులు, గొర్రెలు, మేకలకు పంపిణీ చేయగలుగుతున్నాం. పశు వ్యర్థాలను వృథా చేయకుండా బికనీర్, జోధ్‌పూర్‌ల్లో 55 బయోగ్యాస్ ప్లాంట్స్ ఏర్పాటు చేశాం. వీటి నిర్మాణంలో ఐసిఐసిఐ ఫౌండేషన్, అటల్ ఇన్నోవేషన్ మిషన్ సహకారం ఉంది. పలు ఎన్జీవోలు, ప్రభుత్వసంస్థలు కూడా బాగస్వాములుగా ఉంటూ.. రూ. 4కోట్లు పెట్టుబడిని మాకు సమకూర్చుయి. ఒంటే పాలవల్ల ఆరోగ్యకరమైన ప్రయోజనాలెన్నో ఉన్నాయి. తల్లిపాలు సరిపోని శిశువులకు, పాలవల్ల అలర్జీలొచ్చేవారికి వైద్యులు ఈ పాలనే సిఫారసు చేస్తారు. రక్తంలో చక్కెర స్థాయిలు తక్కువ ఉన్నవారికి, వ్యాధినిరోధక శక్తి పెరగడానికి ఉపయోగపడతాయని చెబుతోంది ఆకృతి.

**దేశవ్యాప్తంగా...** ఒంటెపాల వెన్న మజ్జిగ, నెయ్యి, పెరుగు వంటి ఉత్పత్తులను బికనీర్‌లోని రిటైల్ అవుట్‌లెట్స్ ద్వారా ఆకృతి విక్రయిస్తోంది. ఈ కామర్స్ వెబ్‌సైట్ ద్వారా రాష్ట్రేతర ప్రాంతాలకూ బిస్కట్లు, ఆర్టిసనల్ చీజ్, ఫెటా చీజ్ వంటివీ పంపిణీ చేస్తోంది. ఆర్నెల్లు నిల్వ ఉండే చీజ్‌ను ఢిల్లీ, గోవా, ముంబయి నగరాలకు స్టార్ హోటల్స్‌కు అందిస్తోంది. వెయ్యిమంది రైతులకు సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కలిగించి నల్లగోధుమను పండించేలా చేస్తోంది. గ్లూటెన్ ఫ్రీ కావడంతో మార్కెట్‌లో దీనికీ గిరాకీ ఎక్కువంటోంది ఆకృతి. ❑

# విడిపోయే ముందు !



**ఇద్దరి మధ్యా ప్రేమ లేదు. కలిసి ఉంటే ఒత్తిడి, భారమే తప్ప ఆనందానికి తావు లేదు అన్నప్పుడు విడిపోవడం మంచిదే! అయతే దాన్నుంచి తేరుకోవడమే సమస్య. అదీ సులువవ్వాలంటే. ఈ సూత్రాలు పాలించండి.**

1. కలిసి చేసిన ప్రయాణం. ఎంత విడిపోవాలని నిర్ణయ తీసుకున్నా.. మనసులో ఏదో మూల బాధ తప్పక ఉంటుంది. కలిసున్నప్పుడు ఎన్ని గొడవలైనా, ఎదుటివారిపై ఎంత కోపమున్నా విడిపోయేప్పుడు గౌరవం పాటించండి.
2. పిల్లలున్నారా? వాళ్ల బాధ్యత ఎవరిది? కలిసి కొన్న ఆస్తుల మాటేంటి? వీటి గురించీ చర్చించుకోండి. పిల్లల ఫీజులు ఎవరు చెల్లించాలి? వాళ్లను కలుసుకునే సమయాలు.. ఆస్తుల నుంచి వచ్చే రాబడి పంపకాలు వంటివి ముందే మాట్లాడుకుంటే తర్వాత ఇబ్బంది ఉండదు.
3. ఎప్పుడైనా మాట్లాడాల్సి వస్తే? విడిపోయాక మాటలేంటి అనుకోకండి. బంధంలోంచి బయటపడినంత మాత్రాన శత్రువుల్లా మారాల్సిన పనిలేదు. ఈమెయిల్, మెసేజ్, ఫోన్ అయితే ఏ సమయాల్లో చేయొచ్చో చెప్పండి. లేదా స్నేహానికీ ఆస్కారం లేనంత విభేదాలే వచ్చాయనుకుందాం. అసలు మాట్లాడే అవకాశమే లేదా చెప్పేయండి. మరీ అవసరమైతే ఎవరిని సంప్రదించాలో చెబితే సరి.
4. విడాకుల తర్వాత దాన్నుంచి బయటపడటం అంత సులువు కాదు. తెలియని బాధ.. ఎవరేమంటారోనన్న భయం. రకరకాల భావోద్వేగాలు ఉక్కిరిబిక్కిరి చేస్తాయి. అలాంటప్పుడు గదిలోనే ఉండి బాధపడుతూ కూర్చోవద్దు. బయటపడటానికి స్నేహితులు, దగ్గరివారి సాయం తీసుకోండి. అయితే అక్కడ ఎవరిది తప్పు అన్న చర్చలు రానీయొద్దు. దృష్టంతా భవిష్యత్తేంటి అన్నదానిపైనే ఉండాలి. ఎవరైనా టాపిక్ తీసినా సున్నితంగా ఆ ఊసు తీయొద్దని చెప్పేయండి. అప్పుడు కొత్త జీవితంపైకి మనసు మళ్లించుకోగలరు.

# పట్టుచీరెపై మరకా?

పట్టుచీరలు కట్టుకున్నప్పుడు హుందాగా ఉన్నా.. వీటి జాగ్రత్త విషయంలో తెలియని భయం, పూజలోనో, వంట చేసేప్పుడు నూనె పడటం, కూర, టీ, కాఫీ మరకలు.. ఎంత జాగ్రత్తగా ఉన్నా పలకరిస్తుంటాయి. తొందరపడి ఏదైనా చేస్తే చీరే పాడవ్వొచ్చు. అలా కాకుండా ఉండాలంటే.



- పట్టుచీరల్ని నీటిలో నానబెట్టడం, వాషింగ్ మెషిన్‌లో ఉతకడం వంటివి వద్దు. డ్రైక్లీనింగ్‌కే ఇవ్వాలి. నూనె మరకలేమైనా పడితే డిటర్జెంట్‌తో ఉతికేయొద్దు. ముందు దనిపై కాస్త పౌడర్ చల్లండి. పౌడర్ నూనెను పీల్చుకున్నాక చల్లటి నీటిలో ముంచిన దూదితో రుద్దితే సరిపోతుంది. అయినా మరక ఇంకా కనిపిస్తోంటే.. అర మగ్గు నీటిలో పిల్లల షాంపూ కలిపి ఆ నీటిలో ముంచిన వస్త్రం లేదా దూదితో రుద్ది చూడండి.
- కూర లాంటి మరకలు పడి ఎండిపోతే ఓ పట్టాన వదలవు. ముందు చల్లటి నీటిలో ముంచి పిండిన స్పాంజితో నెమ్మదిగా అద్దండి. మరక ఆనవాళ్లు చనిపిస్తోంటే సమపాళ్లలో నీరు, వెనిగర్ తీసుకోండి. దానిలో ముంచిన దూదితో అద్దండి కానీ దీంతో కొన్ని చీరలు రంగుపోయే ప్రమాదముంది. అందుకే కట్టు చెంగు దగ్గర కొద్ది అద్ది 5-10 నిమిషాలు వేచి చూడండి. సమస్య లేదన్నాకే ప్రయత్నించండి.
- కొన్ని మొండి మరకలకు వెనిగర్ మిశ్రమం సరిపోదు. అలాంటప్పుడు గ్లాసు నీళ్లలో స్పూను డిష్ వాషింగ్ సొల్యూషన్‌ను కలిపి దాంతో రుద్ది చూడొచ్చు.
- చీర విప్పేయగానే కుర్చీలో కుప్పగా పడేయొద్దు. జరీదెబ్బతింటుంది. మెటల్ కాకుండా తాడు లాంటి దానిపై ఆరేయండి.కట్టిన ప్రతిసారీ డ్రైక్లీనింగ్‌కి ఇవ్వొద్దు. మూడు, నాలుగుసార్లు కట్టాకే ఇవ్వడం మేలు. నేరుగా ఎండ పడే ఓటా పట్టుచీరల్ని ఆరేయొద్దు. రంగును కోల్పోయే ప్రమాదవం ఉంది. అందుకే నీడలోనే అరబెట్టాలి. ఆపై రోలింగ్‌కి ఇచ్చి పేపర్‌లేదా వస్త్రంలో ఉంచి భద్రపరిస్తే సరిపోతుంది. నేరుగా ఇస్త్రీ చేయడమూ మంచిది కాదు. చీరమీద ఏదైనా వస్త్రం వేసి, దాని మీద రుద్దాలి. ❑


## చెలిచిట్కా



లెదర్ బ్యాగులను అరటి తొక్కలతో రుద్ది పొడివస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# కొబ్బరి పోహా

కావాల్సినవి : కొబ్బరి కోరు-అర కప్పు, అటుకులు, ఒకటిన్నర కప్పులు (వాడుకునే 2 నిమిషాల మంఉదు జల్లెడ తొట్టెలో వేసుకుని నీళ్ల పోసి, 2 సార్లు కడిగి, అరబెట్టుకోవాలి) ఆవాలు, జీలకర్ర-పావుటీస్పూన్ చొప్పున, శనగపప్పు-1 టీస్పూన్. పచ్చిమర్చి-2 లేదా 3 (నిలువుగా కట్ చేసుకోవాలి). నూనె-సరిపడా, ఉప్పు-రుచికి తగ్గట్టుగా. అల్లం తరుగు-కొద్దిగా, పసుపు-అర టీ స్పూన్. కరివేపాకు- 2 రెబ్బలు, జీడిపప్పు, వేరు శనగలు-కొన్ని చొప్పున (దోరగా వేయించి పెట్టుకోవాలి) ఎండుమిర్చి-2.



**తయారీ విధానం :** ముదుగా నూనెలో జీలకర్ర, ఆవాలు, శనగపప్పు వేసుకుని తిప్పుతూ పచ్చిమిర్చి ముక్కలు, అల్లం తరుగు, పసుపు, కరివేపాకు, ఎండుమిర్చి వేసుకుని గరిటెతో బాగా తిప్పాలి. అందులో జీడిపప్పు, వేరుశనగలు, తగినంత ఉప్పు, కొబ్బరికోరు వేసుకుని మూత పెట్టి 2 నిమిషాలు చిన్నమంట మీద ఉడకనివ్వాలి. అనంతరం అటుకులు వేసుకుని బాగా కలిపి.. స్టవ్ ఆఫ్ చేసుకోవాలి. వేడివేడిగా సర్వ్ చేసుకుంటే భలే ఉంటుంది ఈ పోహా. ❑

# మాతృత్వాన్ని సంతోషంగా..

**కాబోయే తల్లి ప్రసవం తర్వాత మాతృత్వాన్ని సంతోషంగా ఆస్వాదించాలంటే శారీరక, మానసికారోగ్యం తప్పనిసరి అంటున్నారు మానసిక నిపుణులు. అదెలాగో చెబుతున్నారు.**

**ఒత్తిడి..** కాబోయే తల్లిలో ఒత్తిడి సహజం. మనసులో ఎన్నో భయాలుంటాయి. వీటితోపాటు ప్రస్తుత ఆహారవపుటలవాట్లు, జీవనవిధానంతోడై మరింత ఒత్తిడి పెరిగే ప్రమాదం ఉంది. దీన్నుంచి బయటపడాలంటే మెడిటేషన్' చాలా మంచిదని పలు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇది ఒత్తిడిని దూరం చేయడంతోపాటు భావోద్వేగాలను అదుపులో ఉంచుతుంది. అలాగే ఆందోళన, మానసికంగా దిగులు ప్రతికూల ఆలోచన లను దరిచేరకుండా కాపాడుతుంది. సానుకూలంగా ఆలోచించేలా చేసి, మనసును ఉల్లాసంగా మారుస్తుంది.



**యోగా..** శరీరాన్ని, మనసునూ తేలికగా ఉంచే శక్తి యోగాకు ఉంది. అవయవాలన్నీ ఆరోగ్యంగా, రక్తప్రసరణ సవ్యంగా జరిగేలా చేయగలదు. శ్వాస సమస్యలను దూరంగా ఉంచుతుంది. అతి నీరసం, కండరాలు పట్టేయడం, పాదాల వాపు వంటి సమస్యలను దరి చేరనివ్వదు. మెదడును ప్రశాంతంగా ఉంచు తుంది. గర్భం దాల్చిన ప్పుడు సాధారణంగా కనిపించే రక్తంలో పెరిగే చక్కెర స్థాయిలు, అధిక రక్తపోటు వంటి సమస్యలను అదుపులో ఉంచుతుంది. శరీరంలోని ప్రతి కణాన్నీ రిలాక్స్‌డ్‌గా మార్చే స్తుంది. శరీరంలోని వేడిని సమతుల్యం చేస్తూ, గర్భంలోని శిశువుకు ఆక్సిజన్ తగినంతగా అందేలా తోడ్పడు తుంది. అధిక బరువుని అదుపులో ఉంచుతుంది.

**సంగీతంతో..** మ్యూజిక్ థెరపీని అలవరుచుకోవాలి. నిద్రకు ముందు, ఖాళీ సమయంల్లో మనసుకునచ్చిన సంగీతాన్ని వింటే శరీరం, మనసు రిలాక్స్‌డ్‌గా ఉంటాయి. ఒత్తిడి, ఆందోళనను దూరం చేస్తుంది. అలాగే కెరోటినాయిడ్స్, పొటాషియం, ఔఇ,సి విటమిన్లు, సెరటోనిన్ ఉండే ఆహార పదార్థాలు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పరిరక్షి స్తాయి. పుట్టబోయే పాపాయి ఆరోగ్యంగా ఉంటుంది. ❑

# పరమేశ్వరిదేవి వైభవం



**ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ కన్యకా పరమేశ్వరిదేవి.** ఆంధ్రప్రదేశ్‌లోని పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ పట్టణంలో శ్రీకన్యకా పరమేశ్వరిదేవిగా అవతరించింది. ఆర్యవైశ్యభక్తులు ఈ తల్లిని ప్రతి నిత్యం భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. కన్యకాపరమేశ్వరి దేవి దుష్టశిక్షణ విష్ట రక్షణ నిమిత్తం ఇక్కడ వెలసిందని ప్రతీతి. అమ్మవారిని ఆర్యవైశ్య మహిళలు ఆరాధిస్తారు. పూజిస్తారు. ప్రతి నిత్యం ప్రత్యేక అర్చనలు, పూజలు చేస్తారు. అమ్మ అదిశక్తి స్వరూపం ఏ రూపంలో వున్నా విశ్వమాత వాసవీమాతగా, వాసవాంబ, వాసవీదేవిగా అవతరించింది. ఆర్య వైశ్యుల ఆరాధ్య దేవతగా ప్రతినిత్యం పూజలందుకుంటోంది. వాసవీ మూలధారణ పేరిట వాసవీ భక్తులు ఏటేటా నియమనిష్టలతో వాసవీ మాల ధరిస్తారు. వాసవాంబను ప్రార్థించి వాసవీవ్రతం కూడా చేస్తారు. 10,11 శతాబ్దాలలో ఈ ప్రాంతానికి చెందిన కుసుమ శ్రేష్టి, కుసుమాంబ దంపతులకు సంతానం లేకపోవడంతో దేవి యాగం చేసారు. వారు వైశ్య కులానికి చెందిన వారు, కొద్ది రోజులకు వారికి కవలలు పుట్టారు. వారికి వాసవి, విరూపాక్షుడు అని పేర్లు పెట్టారు కొన్నాళ్లకు వారు పెరిగి పెద్ద అయ్యాక వాసవీ కన్య అందమైన కన్యగా కనిపించడంతో అటు వైపుగా వచ్చిన విష్ణువర్ధనుడు అనే రాజు ఆమెను చూసి మోహించాడు ఆమెను పెళ్లిచేసుకుంటానని కబురు పంపాడు. అందుకు కుసుమ శ్రేష్టి నిరాకరించాడు. తాము వైశ్యుల కులానికి చెందినవారిమని, క్షత్రియ కులానికి వివాహా సంబంధం ఎలా కుదురుతుందని ఎదురు చెప్పడంతో రాజు విష్ణువర్ధనుడు ఆగ్రహిం చాడు. పెనుగొండ రాజ్యంపై దండయాత్ర చేసేందుకు వచ్చి భంగప డ్డాడు. దుష్టబుద్ధి కల రాజుకు బుద్ధి చెప్పినది. భద్రకాళీమాత రూపంలో అమ్మ వారు వచ్చి దుష్టబుద్ధి కల ఆ రాజు శిరస్సు నరికివేసింది. క్షత్రియులకు లొంగ కుండా తాను అగ్ని ప్రవేశం చేస్తానని చెప్పిన సాక్షాత్తు అమ్మవారి రూపంలో వున్న ఒక కన్య అగ్ని ప్రవేశం చేసి ప్రాణత్యాగం చేసింది. ఆదిశక్తిగా వెలసిన ప్రతి రూపమే శ్రీ వాసవీకన్యకా పరమేశ్వరిదేవిగా అవతరిం చింది. ఆమెకు ఎన్నో నామధేయాలు అమ్మవారుగా, వాసవీ మాతగా పెనుగొండలో వెలసింది. అనేకమంది భక్తుల హృదయాలలో చిర స్థాయిగా నిలిచి పోయింది వాసవీ అమ్మ వారుగా, వాసవీమాతగా పెనుగొండలో వెలసింది. వాసవీ అమ్మవారు. వాసమీమాతగా, వాసవాంబగా, వైశ్య కులదేవతగా ఆరాధ్యదేవతగా ప్రతి నిత్యం అనేక పూజలందుకుంటోంది. వాసవీమాత జన్మదినోత్సవం, ఆత్మార్పణ దినోత్సవంలను అత్యంతభక్తిశ్రద్ధలతో ఆర్యవైశ్యసోదర, సోదరీమణులు ప్రతీ ఏటా ఈ ఉత్సవాలను వైభవంగా చేస్తారు. ❑

ఆధ్యాత్మికం

# నేటినుంచే ఐర్లాండ్ వర్సెస్ భారత్ టి20 సిరీస్



## హాట్‌కేకుల్లా అమ్ముడుపోయిన టికెట్లు

**డబ్లిన్:** ఐర్లాండ్ భారత్ జట్లమధ్య ప్రారంభం కానున్న టి20 సిరీస్‌పై అభిమానులు ఆతృతగా ఉన్నారు. చాలా రోజుల గ్యాప్ తర్వాత స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా టీమిండియాలోకి రీఎంట్రీ ఇస్తున్నాడు. అయితే ఈ సిరీస్‌కు దాదాపు తృతీయ శ్రేణి జట్టుతో బరిలోకి దిగుతోంది. బుమ్రా, సంజూశాంసన్ మినహా మిగిలిన వారంతా గడిచిన రెండేళ్లలో అరంగేట్రంచేసిన వారే. అయినా ఐర్లాండ్‌లో భారత్‌క్రేజ్ మామూలుగా లేదు. ఇప్పటికే అక్కడికి చేరుకున్న భారత ప్లేయర్లు ప్రాక్టీసు ముమ్మరంచేసారు. సిరీస్‌లోని మూడు మ్యాచ్‌లు ఐర్లాండ్‌లోని డబ్లిన్‌లో ఉన్న దివిలేజ్ మలాహైడి క్రికెట్‌క్లబ్ మైదానంలో జరుగుతున్నాయి. టీమిండియా ఇప్పటికే ఐర్లాండ్‌చేరుకుని ప్రాక్టీసు ముమ్మరంచేస్తోంది. 12వేల సామర్థ్యం ఉన్న ఈస్టేడియంలో టికెట్లు హాట్‌కేకుల్లా అమ్ముడుపోయాయి. మొత్తంమూడు మ్యాచ్‌లకు సైతం టిక్కెట్లు అమ్ముడుపోయాయయని ఐర్లాండ్‌క్రికెట్‌బోర్డు స్వయంగా తన అధికారిక వెబ్‌సైట్‌లో ఈ అంశాలను వెల్లడించింది. 2018నుంచి మొత్తం మూడు సార్లు భారత్ ఐర్లాండ్‌లో పర్యటించింది. ఇరుదేశాలమధ్య ఇప్పటివరకూ ఐదు మ్యాచ్‌లుజరిగితే అన్నింటా భారత్ విజయం సాధించింది. ఈపర్యటనలోభాగంగా ఆగస్టు 18,20,23 తేదీల్లోమూడు మ్యాచ్‌లు జరగనున్నాయి. రిజల్ట్‌కంటే ముఖ్యంగా బుమ్రా రీఎంట్రీపైనే ఎక్కువ చర్చజరుగుతోంది. శుక్రవారం నుంచి జరిగే ఈ మ్యాచ్‌లో రుతురాజ్ గైక్వాడ్, యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ, రింకూసింగ్, వాషింగ్టన్‌సుందర్, శివమ్‌దూబె, షాబాజ్ అహ్మద్, సంజూశాంసన్, జితేశ్‌శర్మ, జస్‌ప్రీత్‌బుమ్రా, రవిబిష్ణోయ్, ప్రసిద్‌కృష్ణ, అర్షదీప్‌సింగ్, ముకేష్‌కుమార్, ఆవేశ్‌ఖాన్‌లు ఉంటారు.



## ప్రపంచ షూటింగ్‌లో భారత్‌కు కాంస్యం

**బాకు(అజర్‌బైజాన్):** అంతర్జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ తొలిపతకం సాధించింది. గురువారం అజర్‌బైజాన్‌లోని బాకులోప్రారంభం అయిన ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో పదిమీటర్ల ఎయిర్ పిస్టల్‌పోటీల్లో భారత పురుష షూటర్ల బృందం కాంస్యపతకం సాధించింది. సరబ్‌జ్యోత్‌సింగ్ 578, శివసర్వాల్ 579, అర్జున్‌సింగ్ చీమా 577పాయింట్లుసాధించారు.

మొత్తం 1734 పాయింట్లతో భారత బృందం కాంస్యపతకంసాధించింది. చైనా షూటింగ్ బృందం జాంగ్‌బోవెన్ 587, లియుజున్‌హుయ్ 582, షీయు 580, 1749 పాయింట్లతో స్వర్ణపతకం సాధించింది. జర్మన్‌షూటింగ్‌బృందం రాబిన్ వాల్టర్ 586, మైఖేల్ స్క్వాడల్డ్ 581, పాల్‌ప్రోహ్లిచ్ 576, 1743 స్కోరుతో రజతపతకం కైవసం చేసుకుంది.

## వచ్చే పొట్టి ప్రపంచకప్‌లో

# కోహ్లీ ఆడాల్సిందే

## మాజీ బ్యాటర్ సంజయ్ బంగర్



**న్యూఢిల్లీ:** టి20 వరల్డ్‌కప్‌లో పూర్తిగా యువకులతోనే ఆడించాలని బిసిసిఐ భావిస్తుంటే విరాట్‌కోహ్లీ వంటి సీనియర్‌ప్లేయర్ టోర్నీలో ఖచ్చితంగా ఉండాలని టీమిండియా మాజీ బ్యాటర్ సంజయ్ బంగర్ చెపుతున్నాడు. వచ్చే ఏడాదిజూన్ 4నుంచి 30వరకూ వెస్టిండీస్ యుఎస్ వేదికగా ఈ మెగా టోర్నీ జరుగుతోంది. ఇలాంటి టోర్నీలో కోహ్లీ వంటిసీనియర్‌ప్లేయర్ చాలా అవసరం అని బంగర్ అన్నాడు. గత టి20 ప్రపంచకప్‌లో సెమీస్‌చేరిన టీమ్‌లో కోహ్లీకూడా ఉన్నాడని గుర్తుచేసాడు. వచ్చే పొట్టిప్రపంచకప్‌లో కోహ్లీని ఆడించాలని బంగార్ చెపుతున్నాడు. చివరి వరల్డ్‌కప్‌లో తను ఎలా ఆడాడో మరిచిపోకూడదని వచ్చే ఏడాది ఆతడిని వద్దనడానికి ఎలాంటి కారణంలేదన్నాడు. పాకిస్థాన్‌పై కోహ్లీ ఇన్నింగ్స్ మరెవరూ ఆడలేరని అక్కడే ఆతడు ఎంత కీలకమో తెలుసుకోవాలని బంగర్ అన్నాడు. ప్రతి బ్యాటర్‌కు ఒక్కో స్టైల్ ఉంటుందని, కేవలం బిగ్ హిట్టర్లే మ్యాచ్‌లు గెలిపిస్తారని భావించకూడదన్నాడు. అదే నిజమైతే టి20 ప్రపంచకప్‌లు అన్నీ వెస్టిండీస్ గెలవాలి కదా కోహ్లీ ఒక్కసిక్సర్‌కూడా బాదకుండా సెంచరీ చేయగలడు. అదిచాలాసార్లుచేసి చూపించాడని అదే అతని సత్తాకు నిదర్శనం అని బంగర్‌మెచ్చుకున్నాడు.



## రికవరీ బ్యాటర్లకంటే యువ క్రికెటర్లు మేలు!

### ఆసియాకప్ జట్టు ఎంపికపై మాజీ చీఫ్‌లు

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ 2023 టోర్నీకి రంగం సిద్ధమైంది. మరో 13 రోజుల్లో ఈ మెగా టోర్నీకి తెరలేస్తోంది. ఇప్పటికే ఈటోర్నీలో పాల్గొనే జట్లన్నీ కసరత్తులుప్రారంభించాయి. భారత సెలక్షన్‌కమిటీ మాత్రం ఇంకా జట్టునుప్రకటించలేదు. సీనియర్ బ్యాటర్లు కెఎల్‌రాహుల్, శ్రేయస్‌అయ్యర్‌ల రీఎంట్రీ కోసం ఎదురుచూస్తోంది. గాయాలతో జట్టుకు దూరం అయిన ఈ ఇద్దరూ ఎన్సీఎలో ఫిట్‌నెస్ సాధించేకృషిలో ఉన్నారు. మాజీ హెడ్‌కనోచ్, మాచీ చీఫ్‌సెలక్టర్ ఎమ్మెస్కే‌ప్రసాద్‌లు మాత్రం ఈ ఇద్దరినీ జట్టుకు దూరంగా ఉంచాలని సూచిస్తున్నారు. వీరిద్దరి బదులుగా తిలక్‌వర్మను జట్టులోకి తీసుకోవాలని సూచించారు. వెస్టిండీస్ పర్యటనతో అంతర్జాతీయ టి20ల్లోకి అరంగేట్రంచేసిన తిలక్ వర్మ అద్భుత ప్రదర్శన చేసాడు. నాలుగోస్థానంలో అసాధారణ బ్యాటింగ్‌తోకీలక ఇన్నింగ్స్ ఆడిన దాంతో తిలక్‌వర్మనరే నాలుగోస్థానానికి సరైన వాడని ఎమ్మెస్కే, రవిశాస్త్రిలు అన్నారు. జట్టులో శుభ్‌మన్‌గిల్, రోహిత్‌శర్మ, తిక్‌వర్మ, కోహ్లీ, సూర్యకుమార్, ఇషాన్‌కిషన్, రవీంద్రజడేజా, అక్షర్‌పటేల్, శార్దూల్‌ఠాకూర్, యుజ్వేంద్రచాహల్, కుల్దీప్‌యాదవ్, మహ్మద్ షమీ, మహ్మద్‌సిరాజ్, జస్‌ప్రీత్‌బుమ్రాలు తన జట్టులో ఉన్నారని అన్నాడు. గాయాలనుంచి రికవరీ అయిన వారికంటే యువబ్యాటర్లను ఆడించడం మేలని వీరిద్దరూ చెపుతున్నారు. మరో రెండురోజుల్లో బిసిసిఐ అధికారికంగా ఆసియాకప్ జట్టునుప్రకటించే అవకాశం ఉంది. 23నుంచి బెంగళూరు వేదికగా ప్రాక్టీస్ క్యాంప్‌కూడా నిర్వహిస్తారు. ఈనేపథ్యంలోనే వీరిద్దరూ తమ జట్టు అంచనాలను వెల్లడించారు.

## సౌదీ క్లబ్‌కోసం నేమార్‌కు

# భారీ వేతనం

## సంవత్సరానికి 100 మిలియన్ డాలర్లు



**దుబాయి:** సాకర్ అభిమానులకు నైమార్ పేరు చిరపరిచితమే. ఈసారి ఈ బ్రెజిల్ సాకర్‌స్టార్‌ను సౌదీ క్లబ్ సొంతంచేసుకుంది. నేమార్‌కు సౌదీ ప్రోలీగ్‌కోసం భారీ పారితోషికంతో కొనుగోలుచేసింది. సౌదీకి చెందిన అల్‌హిలాల్‌క్లబ్ నేమార్ బదలీకోసం పిఎస్‌జి క్లబ్‌కు 98 మిలియన్ డాలర్లను చెల్లించింది. సౌదీ సాకర్‌లో ఇప్పటివరకూ ఆఅల్‌హిలాల్‌జట్టు 18సార్లు నేషనల్ ఛాంపియన్‌గా నిలిచింది. ఈలీగ్‌లో మొత్తం నాలుగుజట్లు పాల్గొంటాయి. పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ ద్వారా ప్రభావవంతంగా జాతీయంచేసిన నాలుగు సౌదీ క్లబ్‌లలో అల్‌హిలాల్ ఒకటి.మొత్తం 700 బిలియన్ డాలర్లమేర ఈ క్లబ్‌కు ఆస్తులున్నట్లు ప్రచారం. 31 ఏళ్ల నేమార్‌కు రెండేళ్ల కాంట్రాక్టుపై సంతకంచేసాడు. నేమార్‌కు మొత్తం 100 మిలియన్ డాలర్ల వార్షిక వేతనం అందుతుంది. అల్‌నసర్ జట్టుకు ఆడుతున్న మరో స్టార్‌క్రిస్టియానో రొనాల్డో పొందుతున్న వేతనంలో ఇది సగం ఉంటుంది. ఈ ఏడాదిజనవరిలో సౌదీ ప్రోలీగ్‌లో క్రిస్టియానో ప్రవేశించాడు. ప్రస్తుతం ఆల్‌హిలాల్‌క్లబ్‌లో బ్రెజిల్‌స్టార్ మాల్కమ్, పసోర్చుగల్‌మిడ్‌ఫీల్డర్‌రూబెన్‌సేవ్స్, సెనెగల్ డిఫెండర్ కాలిడోకోలిబాలిలున్నారు.

# వాణిజ్యం

## బులియన్ మార్కెట్ వెలవెల

**ముంబై, ఆగస్టు 17:** దేశంలో బంగారం విక్రయ ధరలు గతంలో ఎన్నడూ చూడని రీతిలో పడి పోతున్నాయి. దీంతో బులియన్ మార్కెట్లోని వ్యాపారులు కూడా ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 10 రోజులుగా ఇదే ధోరణి కొనసాగుతోంది. శ్రావణ మాసం ప్రారంభంతో మధ్యతరగతి ప్రజలు కొనుగోళ్లపై దృష్టి పెట్టారు. 22 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ.350 మేర తగ్గింది. 24క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.380 మేర పడి పోయింది. చెన్నైలో 22 క్యారెట్లు రూ.54,560, ముంబైలో రూ.54,100, ఢిల్లీలో రూ.54,250, కోల్‌కతాలో రూ.54,100, బెంగళూరులో రూ.54,100, కేరళలో రూ.54,100, వడోదరలో రూ.54,510, జైపూర్‌లో రూ.54,250, మధురైలో రూ.54,560, నాగపూర్‌లో రూ.54,100, సూరత్‌లో రూ.54,150, నాసిక్‌లో రూ.54,130 వద్ద కొనసాగుతున్నాయి. ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర చెన్నైలో రూ.59,520, ముంబైలో రూ.59,020, ఢిల్లీలో రూ.59,170, కోల్‌కతాలో రూ.59,020, బెంగళూరులో రూ.59,020, కేరళలో రూ.59,020, వడోదరలో రూ.59,070, జైపూర్‌లో రూ.59,170, మధురైలో రూ.59,520, నాగపూర్‌లో రూ.59,020, సూరత్‌లో రూ.59,070, నాసిక్‌లో రూ.59,020గా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.54,100, 24 క్యారెట్లు రూ.59,020గా జరుగుతున్నాయి. హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్, వరంగల్, నిజామాబాద్‌లలో కూడా ఇవే రేట్లకు విక్రయాలు జరుగుతున్నాయి. వెండిధర కూడా రూ.500 పడిపోయి రూ.75,700లుగా కొనసాగుతున్నాయి.



## 35 లక్షల మంది కోటీశ్వరుల సంపద ఆవిరి

**వాషింగ్టన్, ఆగస్టు 17:** భారీగా పెరుగుతున్న వడ్డీ రేట్లు, ద్రవ్యోల్బణం దెబ్బకు ప్రపంచ వ్యాప్తంగా పెద్దసంఖ్యలో కోటీశ్వరులు కనుమరుగయ్యారు. 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత కుటుంబాల సంపద ఈ స్థాయిలో పతనం కావడం ఇదే మొదటి సారి. ఈ విషయాన్ని క్రెడిట్ సూయిజ్, యుఎస్‌బి గ్లోబల్ వెల్త్ వార్షిక నివేదిక చెబుతోంది. ప్రపంచవ్యాప్తంగా ప్రైవేట్ వ్యక్తుల సంపద 2.4శాతం కరిగిపోయి 454.4 లక్షల కోట్ల డాలర్లకు చేరినట్లు పేర్కొంది. వీటిల్లో చాలా వరకు స్టాక్ బాండ్ మార్కెట్ల కారణంగా ఆవిరైపోయిందని వివరించింది. కాకపోతే ప్రపంచ మధ్యతరగతి ఆదాయ వర్గాల సంపదమాత్రం 3శాతం వృద్ధి సాధించడం సానుకూలాంశంగా ఉంది. ఈ శతాబ్దంలో మధ్య తరగతి వర్గాల ఆదాయం ఐదు రెట్లు పెరిగింది. దీనికి చైనాలో వృద్ధే ప్రధాన కారణంగా నిలిచిందని నివేదిక వెల్లడించింది. తాజాగా గతేడాది గడ్డు పరిస్థితుల కారణంగా డాలర్ల ప్రామాణికంగా చూస్తే ప్రపంచవ్యాప్తంగా 35 లక్షల మంది కోటీశ్వరులు తగ్గిపోయారని ఈ నివేదిక వెల్లడించింది.



ప్రస్తుతం ప్రపంచవ్యాప్తగా 60 మిలియన్ల మంది కోటీశ్వరులున్నారని తెలిపింది. ఒక్క అమెరికాలోనే 18 లక్షల మంది కోటీశ్వరులు తగ్గారు. వీరిలో కూడా 50 మిలియన్ డాలర్ల కంటే అధిక సంపదతో అల్ట్రా రిచ్ కిందకు వచ్చే వారి సంఖ్యలో కూడా 17,260 మేరకు తగ్గుదల కనిపించింది. అయినా కానీ, 1,20,000 మంది భారీ సంపన్నులతో అమెరికా అగ్రస్థానంలో ఉన్న చైనాలో 33వేల మంది ఉన్నారు. 2021లో ప్రపంచ సంపదలో 45,6 శాతం కేవలం ఒకశాతం కుటుంబాల వద్దే పోగుపడింది. కానీ 2022లో ఈ మొత్తం 44.5 శాతానికి తగ్గింది. దీనిపై యుబిఎస్ గ్లోబల్ వెల్త్ మేనేజ్‌మెంట్ అధిపతి పాల్ డానోవాన్ మాట్లాడుతూ, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ఆశ్చర్యకరమైన మార్పులకు లోనవుతోంది అని నివేదికలో వ్యాఖ్యానించారు. క్రెడిట్ సూయిజ్ భవిష్యత్తు అంచనాల ప్రకారం 2027 నాటి ప్రపంచ సంపదలో 38 శాతం వృద్ధి నమోదై 629 లక్షల కోట్ల డాలర్లకు చేరనుంది. ఈ వృద్ధి మొత్తాన్ని మధ్యశ్రేణి ఆదాయ దేశాలు నడిపిస్తాయని పేర్కొంది.

## అదానీలో గోల్డ్‌మన్ శాక్స్ పెట్టుబడులు

**ముంబై, ఆగస్టు 17:** అదానీ పవర్ కంపెనీ షేర్లలో రెండు అతిపెద్ద బల్క్ డీల్స్ జరిగాయి. ఇందులో ఒకటి జిక్యూజి పార్టనర్స్ ఎమర్జింగ్ మార్కెటింగ్ ఈక్విటీ ఫండ్ చేపట్టింది. ఈ క్రమంలో ఫండ్ 4.90 కోట్ల షేర్లను ఒక్కోటి రూ.279.15 చొప్పున కొనుగోలు చేసింది. దీనికి తోడు మరో ప్రఖ్యాత ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ కూడా అదానీ పవర్ షేర్లపై పందెం వేసింది. గోల్డ్‌మన్ శాక్స్ జిక్యూజి పార్టనర్స్ ఇంటర్నేషనల్ ఆపర్చునిటీ ఫండ్ 10.30 కోట్ల షేర్లను బల్క్ డీల్‌ద్వారా కొనుగోలుచేసింది. రూ.2,876 కోట్ల విలువైన అదానీ పవర్ షేర్లను గోల్డ్‌మన్ శాక్స్ తాజాగా కొనుగోలుచేసింది. ఇదే క్రమంలో



ఆఫ్రో ఏసియా ట్రేడ్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిటెడ్ 26.54 కోట్ల షేర్లను రూ.279.18 చొప్పున విక్రయించింది. ఇదే సమయంలో వరల్డ్ వైడ్ ఎమర్జింగ్ మార్కెట్ హోల్డింగ్ లిమిటెడ్ అదానీ పవర్‌కు చెందిన 4.66 కోట్ల షేర్లను రూ.279.16 రేటుకు విక్రయించినట్లు బిఎస్‌ఇ అధికారిక డేటా వెల్లడించింది. అయితే అంతర్జాతీయ సంస్థల పెట్టుబడి నేపథ్యంలో స్టాక్ 1.47శాతం పెరిగి రూ.283.4 వద్ద ట్రేడయింది. అదానీ పవర్‌లో 8.1 శాతం ఈక్విటీ వాటాలను సొంతంచేసుకుంది. బల్క్ డీల్ ద్వారా భారీగా షేర్లు చేతులు మారాయని వెల్లడైంది. ఈ డీల్ విలువ విలువ రూ.9వేల కోట్లుగా ఉన్నట్లు తెలిసింది. హిండెన్‌బర్గ్ రీసెర్చ్ రిపోర్టు విడుదల తర్వాత అదానీ గ్రూప్ మార్కెట్ విలువలో సగానికిపైగా నష్టపోయిన విషయం విదితమే. ఆ తర్వాత మార్చి నెలలో యుఎస్-ఆధారిత జిక్యూజి భాగస్వాములు అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, అదానీ ట్రాన్స్‌మిషన్, అదానీ గ్రీన్ ఎనర్జీ కంపెనీల్లో మొత్తంగా 1.87 బిలియన్ డాలర్లను పెట్టుబడిగాపెట్టింది. ఆ తర్వాత జూన్ నెలలో మరో ఒక బిలియన్ డాలర్లను ఇన్వెస్ట్ చేయగా, తాజాగా మరోసారి పెట్టుబడులను పెంచుకున్నట్లు డీల్ వెల్లడించింది.

## స్విగ్గీతో గొగోరో భాగస్వామ్యం

**బెంగళూరు, ఆగస్టు 17:** ఫుడ్ డెలివరీ సేవల ప్లాట్‌ఫామ్ స్విగ్గీతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ప్రముఖ ఈవీ బ్యాటరీ స్వాపింగ్ సొల్యూషన్స్ ప్రొవైడర్ కంపెనీ గొగోరో ప్రకటించింది. ఈ ఒప్పందం ద్వారా స్విగ్గీ డెలివరీ సేవలందించే రైడర్లు గొగోరో స్కూటర్లు, బ్యాటరీ స్వాపింగ్ ద్వారా మెరుగైన కార్యకలాపాలను నిర్వహించేందుకు దోహదపడుతుందని గొగోరో వ్యవస్థాపకుడు, సిఇఒ హోరెస్ లూక్ అన్నారు. గొగోరో స్మార్ట్ స్కూటర్ల యాక్సెస్, బ్యాటరీ స్వాపింగ్‌తో దేశ వ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో ఈవీ వినియోగం పెరుగుతుందని ఆయన తెలిపారు. గొగోరోతో భాగస్వామ్యం ద్వారా తమ డెలివరీ సేవలను గ్రీన్ ఎనర్జీకి మారడంతో పాటు తక్కువ ఖర్చుతో సేవలందించే అవకాశం లభిస్తుందని స్విగ్గీ ఆపరేషన్స్ హెడ్ మిహిర్ షా పేర్కొన్నారు. కొత్తజనరేషన్ ఎలక్ట్రిక్ రీఫ్యూయలింగ్ అయిన గొగోరో బ్యాటరీ స్వాపింగ్ టెక్నాలజీ హైపర్ లోకల్ డెలివరీలను సమర్థవంతంగా నిర్వహించేందుకు వీలవుతుందని మిహిర్ షా వివరించారు.



## క్షీణించిన స్టాక్ మార్కెట్లు


**ముంబై, ఆగస్టు 17:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయమార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో మన సూచీలూ నష్టపోయాయి. చైనా ఆర్థిక వ్యవస్థపై నెలకొన్న భయాలు, అమెరికా ఫెడరల్ రిజర్వ్ మరోసారి వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉందన్నసంకేతాలు అంతర్జాతీయ మార్కెట్ల నష్టాలకు కారణమయ్యాయి. చివరికి సెన్సెక్స్ 388.40 పాయింట్లు క్షీణించి 65,151.02 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 99.75 పాయింట్లు క్షీణించి 19,365.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.15గా ఉంది. ఐటిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, రిలయన్స్, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా ఇంటి షేర్లు క్షీణించాయి. టైటాన్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా,బజాజ్ ఫిన్‌సర్వ్, యాక్సిస్ బ్యాంకు, టాటా స్టీల్ వంటి షేర్లు పుంజుకున్నాయి. ప్రముఖ పాదరక్షల సంస్థ బాటా ఇండియా షేర్లు పుంజుకన్నాయి. భారత మార్కెట్ కోసం అడిడాస్‌తో ఆ సంస్థ చర్చలు జరుపుతోందన్న వార్తలు ఇందుకు కారణం. ప్రస్తుతం ఈ రెండు సంస్థలు వ్యూహాత్మక భాగస్వామ్యం కోసం చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. ప్రీమియం ఉత్పత్తులపై దృష్టిసారించడంలో భాగంగా బాటా అడిడాస్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవాలనుకుంటోంది. ఈ నేపథ్యంలో బాటా షేర్లు 5.27 శాతం పెరిగి 1,734 రూపాయల వద్ద నిలిచింది.





## సత్వర రుణ మంజూరుపై ఆర్‌బిఐ దృష్టి

**ముంబై, ఆగస్టు 17:** రుణాల మంజూరుకు అవసరమైన డిజిటల్ వివరాలను బ్యాంకులు సులువుగా పొందేందుకు, తద్వారా రుణ లభ్యతను మెరుగుపర్చేందుకు రిజర్వ్ బ్యాంకు చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా 'పబ్లిక్ టెక్ ప్లాట్‌ఫామ్) పైలట్ ప్రాజెక్టును ఆవిష్కరిస్తోంది. ఈ ప్రాజెక్టులో భాగంగా ఒక్కో రుణ గ్రహీతకు రూ.1.6 లక్షల వరకు కిసాన్ క్రెడిట్ లోన్‌లు, డెయిరీ రుణాలు, చిన్న, మధ్య తరహా సంస్థలకు రుణాలు, వ్యక్తిగత, గృహరుణాలు వంటి వాటిపై ప్రధానంగా దృష్టి పెట్టనున్నట్లు ఆర్‌బిఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఆధార్ ఇ-కెవైసి, శాటిలైట్ డేటా, పాన్ ధృవీకరణ, ప్లాట్‌ఫామ్‌లో చేరిన రాష్ట్రాల్లో భూమీ రికార్డులు మొదలైన వాటిని అనుసంధానించేందుకు ఇది ఉపయోగపడగలదని పేర్కొంది. పైలట్ ప్రాజెక్టు ఫలితాలను పరిశీలించిన తర్వాత మరిన్ని సాధనాలు, ఆర్థిక సంస్థలకు దీన్ని విస్తరించనున్నట్లు వివరించింది. ప్రస్తుతం డిజిటల్‌గా రుణలివ్వాలంటే రుణ దరఖాస్తు దారు సామర్థ్యాల మదింపు ప్రక్రియను అవసరమైన వివరాలు, కేంద్ర, రాష్ట్రాల ప్రభుత్వాలు, అకౌంటు అగ్రిగేటర్లు, బ్యాంకులు, క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీల్లాంటి వివిధ సంస్థల దగ్గర వేర్వేరుగా ఉంటున్నాయి. దీనితో ఆ వివరాలంటినీ సేకరించి రుణం మంజూరు చేయడానికి జాప్యం జరుగుతోంది. అలాకాకుండా కీలక సమాచారాన్ని నిరాటంకంగా అందుబాటులోకి తేవడం ద్వారా రుణ మంజూరు ప్రక్రియను వేగవంతం చేసేందుకు పబ్లిక్ టెక్ ప్లాట్‌ఫామ్ ఉపయోగపడనుంది.



## ఇతర కంపెనీల కొనుగోలుకు టాటా స్టీల్ నో

**న్యూఢిల్లీ, ఆగస్టు 17:** కొత్తగా ఏ ఇతరకంపెనీలనూ కొనుగోలు చేసే యోచనలో లేమని ప్రైవేట్ రంగ మెటల్ దిగ్గజం టాటా స్టీల్ సిఇఒ టివి నరేంద్రన్ తాజాగా పేర్కొన్నారు. ఇటీవల స్టీల్, స్టీల్ తయారీ ముడిసరుకుల తయారీ బిజినెస్‌ల నిర్వహణపై బిలియనీర్ అనిల్ అగర్వాల్ గ్రూప్ కంపెనీ వేదాంతా, సమీక్షను చేపట్టిన నేపథ్యంలో నరేంద్రన్ ప్రకటకు ప్రాధాన్యత ఏర్పడింది. స్టీల్ బిజినెస్‌పై పునఃసమీక్షతో పాటు, విలువ మదింపును చేపట్టినట్లు జూన్‌లో వేదాంతా ప్రకటించింది. తద్వారా విడిగా లేదా పూర్తి స్టీల్ సంబంధ విభాగాల వ్యూహాత్మక విక్రయానికి తెరతీసే వీలున్నట్లు వెల్లడించింది. అయితే ఈ అంశంపై విలేకరుల ప్రశ్నలకు స్పందిస్తూ నరేంద్రన్ కొత్తగా ఇతర కంపెనీల కొనుగోళ్లపై అంతగా ఆసక్తి లేదని స్పష్టం చేశారు. కంపెనీ సొంత బిజినెస్‌ల విషయంలో ఇంకా చేయవలసినది చాలా ఉన్నట్లు పేర్కొన్నారు. స్టీల్ తయారీలో 2023కల్లా దేశీయంగా 4 కోట్ల టన్నుల వార్షిక సామర్థ్యాన్ని అందుకోవలసి ఉన్నట్లు తెలియచేశారు. టాటా స్టీల్ ప్రస్తుతం 2.2 కోట్ల టన్నుల వార్షిక సామర్థ్యాన్ని కలిగి ఉన్న విషయం విదితమే.



కాగా దివాలా పరిష్కారంలో భాగంగా 2018 జూన్‌లో వేదాంతా జార్ఖండ్‌లోని ఇఎస్‌ఎల్ స్టీల్ లిమిటెడ్‌ను సొంతం చేసుకుంది. తదుపరి 2.5 మిలియన్ టన్నుల వార్షిక సామర్థ్యంతో కొత్త ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.